ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం | f: fb.com/vaartha

PUBLISHED FROM SRIKAKULAM ,VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM

4-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 185, పేజీలు : 10+6 వెల : 6.50

హర్యానాలో మళ్లీ ఘర్షణలు.. తృటిలో తప్పించుకున్న జడ్జి

జ్ఞానవాపి మసీదులో సర్వేకు హైకోర్టు అనుమతి

5లో

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం



## ● పాఠశాలల్లో బాలికల భద్రత కోసం ప్రత్యేక చర్యలు ● రాష్ట్రంలో నాడు, నేడు కింద 468 జూనియర్ కళాశాలల అభివృద్ధి ● ప్రతి స్కూల్‌లో కంటింజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలి: సిఎం జగన్

**విజయవాడ,ఆగను3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఇంటర్నెట్ (అంతర్జాలం) సదుపాయం కల్పించనున్నట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.తద్వారా అత్యంత ఖరీదైన విద్య ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా లభిస్తోందన్నారు.ఏ కార్పోరేట్ పాఠశాలల్లోను లేని సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలోకి అందుబాటులోకి వస్తాయని తెలిపారు.పాఠశాల విద్య,బాలిక సంరక్షణ,డిజిటలైజేషన్, బాలికల సంరక్షణ,భద్రత తదితర అంశాలపై సిఎం జగన్ అధికారలుకు పలు కీలకాదేశాలు జారీ చేసారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ అధికారులకు వివరిస్తూ ప్రతి పాఠశాలల్లో అన్ని తరగతుల్లో డిజిటల్ పద్దతిలో విద్యాబోధన కోసం టీవీలు ఏర్పాటుచేస్తామన్నారు. దశల వారిగా అన్ని పాఠశాలల తరగతి గదుల్లో డిజిటల్ స్క్రీన్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.ఇందుకు సంబంధించి తాను విద్యా అధికారులతో నిరంతరం పర్యవేక్షణలో ఉంటానన్నారు. విద్యావ్యస్థ అభ్యున్నతిని మనం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ప్రణాళిక కచ్చితంగా అమలు కావాలన్నారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో నిర్వహణ వచ్చే ఏడాది విద్యాకానుక ఈ విద్యాసంవత్సరమే అందించిన క్రమంలో ఎక్కడైన విద్యార్థులకు ఈ కిట్ అందకుంటే,ఆ దిశలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో బాలిక భద్రత కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పాఠశా లలనిర్వహణ,నూతనంగా అందుబాటులో తెచ్చిన సాంకేతిక సదుపాయాలపై పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారికి బాధ్యతలు అప్పగిస్తామ న్నారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు. అలా చేయడంవలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధి కారులను ఆదేశిస్తున్నారు.ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఉపాధ్యాయులను మంచి చదువుల కోసం వాడుకోవాలని, అందుకనే నూతన విద్యావిధానమని సిఎం జగన్మోహనరెడ్డి స్పష్టం చేస్తున్నారు. విద్యార్థులకు మనం 8వ తరగతిలోనే ట్యాబ్స్ ఇస్తున్నామన్నారు. ఇవి మంచి ఎడ్యుకేషనల్ కంటెంట్‌తో ఉంటాయి.

మారే తరగతికి అనుగుణంగా కంటెంట్ ఉంటుందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. అమలులోకి వచ్చిన నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయ కూడద

≫2



ఢిల్లీ ఆర్డినెన్స్‌కు

# లోక్‌సభ ఓకే

## బిల్లుపై చర్చలో ఆప్, విపక్ష సభ్యుల రభస

**న్యూఢిల్లీ,ఆగస్టు 3:** ఢిల్లీ కేంద్రపాలిత ప్రాంతం దేశరాజధాని ప్రాదేశిక ప్రాంతంలో అధికారుల నియామకాలు, బదలీలకు సంబంధించి ప్రవేశపెట్టిన సవరణ బిల్లుకు మూజువాణి ఓటుతో లోక్‌సభ అమోదం తెలిపింది. మొత్తం విపక్షం వాకౌట్‌చేయడంతో అధికార పక్ష సభ్యుల మెజార్టీతో ఈ బిల్లును ఆమోదించారు. ఢిల్లీలో పాలనా సేవల నియంత్రణ బిల్లును ఆమోదిస్తున్నట్లు స్పీకర్‌ప్రకటించారు. తీవ్రస్థాయిలో వాగ్యుద్ధం, చర్చలుజరిగిన అనంతరం ప్రతిపక్షం సభనుంచి వాకౌట్‌చేసింది. బిల్లును ఏకపక్షంగా లోక్‌సభ ఆమోది స్తోందని చెపుతూ బిల్లు ఆమోదం పొందిన తర్వాత విపక్షం బాయ్‌కాట్‌చేసింది. అంతకుముందు నుంచి కూడా ప్రతిపక్షకూటమి ఇండియాలో భాగస్వామిగా

≫2

# వర్సిటీలు, ట్రిపుల్ ఐటిలలో నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

**3295 మంది అధ్యాపక పోస్టులకు 23న నోటిఫికేషన్ జారీ**

**సెప్టెంబరు 3,4 వారాల్లో ఆన్‌లైన్ పరీక్షలు**

**అక్టోబరు 10 నాటికి ఫలితాలు విడుదల**

**నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తి**

**విజయవాడ.ఆగస్టు 3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు.ట్రిపుల్ ఐటీలలో అధ్యాపకులు నియామకాలపై సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో విశ్వవిద్యాలయాలు, ట్రిపుల్ ఐటీల్లో 3295 పోస్టుల భర్తీకి సీఎం జగన్ ఆమోదం తెలిపారు.నవంబరు నాటికి నియామక ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. విశ్వ విద్యాలయాల్లో ప్రొసెసర్ పోస్టుల భర్తీపై ఆగస్టు 23న నోటిఫికేషన్ జారీ అవుతుంది. మొత్తం 3295 అధ్యాపక పోస్టులకు సంబంధించి ఈ నోటిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబరు 3,4 వారాల్లో పరీక్షలు నిర్వహిస్తారు.అక్టోబరు 10 నాటికి పరీక్షా ఫలితాలు విడుదల చేస్తారు.రిటన్ టెస్ట్ ఫలితాలు విడుదల అనంతరం నెల రోజుల్లో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.నవంబరు 15 నాటికి ఇంటర్వ్యూలు సహా నియామక ప్రక్రియ పూర్తవుతుంది.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఈ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుంటారు.ఆన్‌లైన్ పరీక్షా విధానంలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విశ్వవిద్యాలయాల్లో పూర్తి స్థాయి రెగ్యులర్ సిబ్బంది నియామకానికి సమావేశంలో సిఎం జగన్ అంగీకరించారు. విశ్వవిద్యాలయాల్లో 2635 అసిస్టెంట్ ప్రొపెసర్లు, అసోసియేట్ ప్రొపెసర్లు, ప్రొపెసర్లుతో పాటు ట్రిపుల్ ఐటీల్లో 660 పోస్టుల భర్తీ చేస్తారు. ఇప్పటికే వైద్య ఆరోగ్యశాఖలో దాదాపు 51వేల పోస్టులను భర్తీ చేస్తారు.ఉన్నత విద్యాశాఖలో అత్యున్నత ప్రమాణాల కల్పనలో భాగంగా ఇప్పటికే ప్రపంచ స్థాయి కరిక్యూలమ్ ఏర్పాటు దిశగా సన్నాహాలు చేస్తున్నారు.ఈ అంశాలన్నింటి ఉటంకిస్తూ సీఎం జగన్ సమావేశంలో మాట్లాడుతూ ట్రిపుల్‌ఐటీలో 660 అధ్యాపక, సహాయక ప్రొపెసర్లు, సంయుక్త ప్రొపెసర్లు, ప్రొఫెసరు పోస్టుల భర్తీకి అధికారులు చేసిన ప్రతిపాదనలకు అంగీకరిస్తున్నట్లు తెలిపారు.

≫2

# ఆర్-5 జోన్‌లో ఇళ్ల నిర్మాణంపై స్టే

## రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు షాక్

**విజయవాడ,ఆగస్టు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వానికి రాష్ట్ర హైకోర్టు ఉహించని షాకిచ్చింది.అమరావతిలో సిఆర్డీఎ పరిధిలో ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణంపై రాష్ట్ర హైకోర్టు స్టే విధించింది. ఇళ్ల నిర్మాణాలు నిలిపివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. గురువారం ఆ మేరకు హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది.ఆర్-5 జోన్ ఇళ్ల నిర్మాణాన్ని నిలువరించాలని కోరుతూ దాఖలైన వ్యాజ్యాలపై జస్టిస్ డీవీఎస్ఎస్ సోమయాజులు, జస్టిస్ సీహెచ్ మానవేంద్రరాయ్, జస్టిస్ రవినాథ్ తిల్హరిలతో కూడిన హైకోర్టు త్రిసభ్య ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. రాజధానేతర ప్రాంత వాసులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు అమరావతి ఆర్-5 జోన్ ఏర్పాటు చేసారు. 1402 ఎకరాలను గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టరుకు బదిలీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.హైకోర్టు,సుప్రీం కోర్టుల్లో రైతులు దాఖలు చేసిన పిటిషన్లుపై విచారించిన అనంతరమే ఆ న్యాయస్థానాల ఆదేశాలను అనుసరించి ప్రభుత్వం ఆ స్థలాల్లో ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసింది.ఈ స్థలాల్లో సిఎం జగన్ గత నెలలో ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపనచేసారు. గుంటూరు, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్లులకు బదిలీ చేస్తూ ఇచ్చిన జీవో ఇచ్చారు. అయితే ఆర్-5

≫2

# పవన్ మూడోవిడత వారాహి యాత్ర 10 నుంచి

## విశాఖలో యాత్ర మొదలు: నాదెండ్ల

**విజయవాడ.ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ మూడో విడత వారాహి విజయయాత్ర ఈ నెల 10 నుంచి విశాఖపట్టణంలో మొదలవుతుందని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. వారాహి యాత్ర ఏర్పాట్లపై ఉమ్మడి విశాఖపట్టణం జిల్లా నాయకులతో ఆయన గురువారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గత రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్రను

≫2



సాగునీటి ప్రాజెక్టులపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇస్తున్న చంద్రబాబు నాయుడు

# గోదావరి నీళ్లు సీమకు ఇవ్వడమే నా లక్ష్యం

## మూడు నెలల్లో వైఎస్సార్సీ పని ఖాళీ: మాజీ సిఎం చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** గోదావరి నీళ్లను రాయలసీమకు ఇవ్వటమే తన జీవిత లక్ష్యం అని, మూడు నెలల్లో వైఎస్సార్సీ పని అయిపోతుందని మళ్లీ ఎప్పుడు వైఎస్సార్సీ అధికారంలోకి రాదని టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా అనంతపురంలోని వైవిఆర్ కళ్యాణ మండపంలో గురువారం సాగునీటి ప్రాజెక్టులపై టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేశారు. అనంతపురం జిల్లాలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులకు టిడిపి హయాంలోనే ఎక్కువ నదులు ఖర్చు చేశామని వైఎస్సార్సీ హయాంలో ఏమి చేయలేదని పలు లెక్కలతో చంద్రబాబు వివరించే ప్రయత్నం చేశారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకంలో భాగంగా జీడిపల్లి రిజర్వాయర్‌ను నిర్మించి నీళ్ల ఇవ్వడం వల్లే కియా కార్ల ఫ్యాక్టరీ వచ్చిందని అది టిడిపి వల్లే సాధ్యమైందని ఆయన వెల్లడించారు. వైఎస్సార్సీ హయాంలో ప్రాజెక్టులకు చేసింది ఏమీ లేదని ఆయన దుయ్యబట్టారు. సిఎం జగన్ ప్రాజెక్టుల కోసం ఏం చేయకపోగా

≫2



# ఇసుక తవ్వకాలు ఆపండి

## ఎన్జీటీ ఆదేశం


**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఇసుక తవ్వకాలు వెంటనే ఆపాలని నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ (ఎన్‌జిటీ) తీర్పును వెల్లడించింది. నాగేంద్రకుమార్ ధాఖలు చేసిన పిటిషన్‌పై విచారణను

≫2



గురువారం మన్యం బంద్ కారణంగా పాడేరులో రోడ్లు నిర్మానుష్యంగా మారిన దృశ్యం

- '3'లో





గురువారం న్యూఢిల్లీలో ప్రధాని మోడీకి తన సోదరుడు ఆర్‌కె చక్రవర్తి ఆత్మకథను బహూకరిస్తున్న బిజెపి ఎంపి, ప్రముఖ నటి హేమమాలిని

# లోక్‌సభ ఓకే

≫ ఉన్న ఆమ్ ఆద్మీపార్టీ సభ్యులు సభలో తీవ్ర అభ్యంతరాలు లేవనెత్తారు. విపక్ష కూటమి సైతం ఢిల్లీసేవలు బిల్లు కేంద్రం పరిధిలో ఉంటే ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను నియంత్రించడమే అవుతుందని, నిష్క్రియ ప్రభుత్వాలుగా మార్చడానికి, అధికార పక్షం రాజకీయ లబ్దికే చేపట్టిందని విమర్శలు చేసారు. మణిపూర్ హింస పైనా చర్చజరగాలని డిమాండ్‌తోపాటు సేవల నియంత్రణ బిల్లును వెనక్కితీసుకోవాలంటూ విపక్షాలు నిరసనలు ప్రకటించాయి. బిల్లు ప్రవేశపెట్టడంలోని ఆంతర్యాన్ని వివరిస్తూ హోంమంత్రి సుదీర్ఘ ప్రసంగంచేసారు. ప్రతిపక్షాలు అడ్డుకోవడం అర్థరహితమని, ఈ బిల్లుతో పర్యవేక్షక అధికారాలు మొత్తంకేంద్రం పరిధిలోనే ఉండాలని స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి కొనసాగుతోందని ఆనాటి రాజకీయ ఉద్దండులు సైతం ఇదే చెప్పారని, ఢిల్లీకి రాష్ట్రహోదాను కూడా వ్యతిరేకించారని అమిత్‌షా తన ప్రసంగంలో విపక్షాలను దుయ్యబట్టారు. ఎట్టకేలకు ప్రతిపక్షం వాకౌట్‌తో ఢిల్లీ సేవల నియంత్రణ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది.

**నెహ్రూ, అంబేద్కర్‌లే ఢిల్లీకి రాష్ట్రహోదా వ్యతిరేకించారు: అమిత్‌షా**

ప్రతిపక్ష పార్టీలు తమ కూటమి గురించి మాత్రమే కాకుండా ఢిల్లీ గురించి ఆలోచించాలని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సూచించారు. కేంద్రం పార్లమెంటులోప్రవేశపెట్టిన ఢిల్లీ అధికారుల నియంత్రణ బిల్లుపై జరుగుతున్న చర్చలోభాగంగా ఆయన విపక్షాలకూటమి ఇండియాపై చురకలువేసారు. జవహర్‌లాల్ నెహ్రూ, అంబేద్కర్ వంటి నాయకులే ఢిల్లీకి రాష్ట్రహోదాను వ్యతిరేకించారని గుర్తుచేసారు. మీకూటమిలో ఉన్నారన్న ఒక్క కారణంచేత ఢిల్లీలో జరుగుతున్న అవినీతికి మద్దతు పలకవద్దని అన్ని పార్టీలను కోరుతున్నానని, ఎందుకంటే ఈకూటమి ఉన్నప్పటికీప్రధానిమోడీ రాఉన్న ఎన్నికల్లో పూర్తి మెజార్టీతో విజయం సాధిస్తారని ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఆమ్ ఆద్మీపార్టీ అధికారంలో ఉందని, ఆపార్టీ కొత్తగా ఏర్పడిన ప్రతిపక్షాలకూటమి ఇండియాలోభాగం అయింది.

ఈక్రమంలోనే అమిత్‌షా ఈసూచనలుచేసారు. అలాగే ఆప్‌పై తీవ్ర స్థాయి విమర్శలుకూడాచేసారు. 2015లో ఢిల్లీలో ఆపార్టీ అధికారంలోకి వచ్చింది. వారి ప్రధన ఉద్దేశ్యం ఘర్షణ పడటమే. ఇక్కడ బదిలీల అంశం సమస్యకాదని, వారి బంగ్లాల నిర్మాణం వంటి వాటిలో జరుగుతున్న అవినీతిని దాచేందుకు విజిలెన్స్ విభాగాన్ని నియంత్రిస్తుండటమే అసలు సమస్య అని అన్నారు. 2015 ముందువరకూ వివిధ ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఢిల్లీలోని పాలనా వ్యవహారాలు సజావుగా కొనసాగాయని ఆప్‌పై విమర్శల దాడిచేసారు. నెహ్రూ, సర్దార్ పటేల్, సి.రాజగోపాలాచారి, రాజేంద్ర ప్రసాద్, బిఆర్ అంబేద్కర్ వంటి నాయకులు ఢిల్లీకి పూర్తిస్థాయి హోదా ఇవ్వాలన్న ఆలోచనను వ్యతిరేకించారని ఆయన సభలో ప్రస్తావించారు.

# ప్రతి ప్రభుత్వ బడికి అంతర్జాలం

≫ న్నారు. ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ వారంలో ప్రతిపాదనలను ఖరారు చేయాలని ఆయన ఆదేశించారు. నూతన విద్యావిధానం అమలుకు తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్‌ఇపి) ప్రకారం.. నాణ్యమైన విద్య, నాణ్యమైన బోధన, నాణ్యతతో కూడిన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా నూతన విద్యావిధానం అమలు చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. విద్యార్థుల నిష్పత్తికి తగినట్టుగా ఉపాధ్యాయులు ఉండాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేశారు.నాడు-నేడు పనులు నిధుల విడుదల దగ్గర నుంచి పనుల వరకు షెడ్యూల్ ప్రకారం నిర్ణీత సమయంలోగా అన్నీ జరగాలని సిఎం చెప్పారు. దీనివల్ల ఫలితాలు త్వరగా పిల్లలకు అందుతాయన్నారు. నూతన విద్యావిధానం ప్రతిపాదనల ప్రకారం అంగన్‌వాడీ సెంటర్లను మ్యాపింగ్ చేసిన అధికారులు వాటి వివరాలను సిఎంకు తెలిపారు. నూతన విద్యావిధానం కోసం కొత్త తరగతి గదుల నిర్మాణం వల్ల రెండో దశ నాడు-నేడుకు ఎలాంటి భంగం రాకూడదని సిఎం స్పష్టం చేశారు.చదువు మాత్రమే సామాజిక రుగ్మతలను,అసమానతలను తొలిగిస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి ఒక్కరు విద్యను అభ్యసించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టింద న్నారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులను నూతన విద్యావిధానం దోహదం చేస్తోందన్నార నాడు,నేడు మొదటి విడుతలో రూ.4000కోట్లకు పైగా వ్యయంతో ఇంచుమించు 16వేల విద్యాలయాల రూపురేఖలు మార్చివేసామన్నారు.ప్రభుత్వ బడులన్ని ఇప్పుడు కార్పోరేట్ పాఠశాలకు మించిన మౌలిక వసతులు కలిగి వున్నాయన్నారు.పిల్లలు ఇప్పుడు తాము ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులమని ఘనంగా చెప్పుకుంటున్నారన్నారు.నాడు,నేడు రెండో దశ ఖర్చు అంచనా రూ.11,267కోట్లు అని తెలిపారు నాడు,నేడు కింద 468 జూనియర్ కళాశాలలు అభివృద్ధి చేస్తామన్నారు. నాడు,నేడు పనులకు సంబంధించి సచివాలయంలో 12వేల మంది ఇంజినీర్లు,సిబ్బందికి శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. స్కూల్‌లో శానిటేషన్ వ్యవస్థ అత్యంత స్వచ్ఛంగా సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. టాయిలెట్ల నిర్వహణపై ప్రత్యేక శ్రద్దను చూపించాలన్నారునాడు-నేడు యథావిధిగా కొనసాగించాలని ఆదేశించారు. కనీసం 21,654 తరగతిగదులు నిర్మించాల్సి ఉంటుందన్నది ప్రాథమిక అంచనా అని అధికారులు తెలిపారు. మొదటి విడత నాడు-నేడు, రెండవ విడత నాడు-నేడు ఇది అదనం అని చెప్పారు. దీనిపై సమగ్ర నివేదిక తయారు చేయాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ స్కూళ్లలో పిల్లలు ఉండే వాతావరణం కల్పించడానికే నాడు-నేడు మౌలిక వసతులను కల్పిస్తున్నామని, ఈ విషయంలో రాజీపడరాదని చెప్పారు. పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులు వర్క్‌బుక్ యాక్టివిటీస్ నిర్వహిస్తారు. వర్క్‌బుక్స్ ద్వారా పిల్లలకు బోధిస్తారు. వర్క్‌బుక్స్‌ను కరెక్ట్‌చేసి పిల్లలకు తగిన సూచనలను అందులోనే పొందుపరుస్తారు.గ్రామీణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలన్నింటిని పూర్వ ప్రాథమిక విద్యాలయాలుగా మనం మారుస్తున్నామంటే అక్కడ ఆటపాటలతో పాటు విద్యాబుద్ధులు నేర్చుకునే పిల్లలకు ఆంగ్లమాధ్యమం కీలకంగా బోధన చేస్తామన్నారు,తెలుగుభాష పట్ల వారిలో మక్కువను పెంచుతామన్నారు. ఈ ఏడాది విద్యాకానుక కింద నూటికి నూరుశాతం పంపిణీ పూర్తయినట్లు అధికారులు సిఎం జగన్ దృష్టికి తీసుకుని వచ్చారు.కోవిడ్ పరిస్థితులు తగ్గుముఖం పడుతున్నందున వచ్చే విద్యాసంవత్సరంలో పిల్లలు పాఠశాలలకు వెళ్లేనాటికే విద్యాకానుక అందించాలన్నారు.వచ్చే ఏడాది విద్యాకానుకను పాఠశాల తెరిచే నాటికే అందించాలన్నారు.వచ్చే ఏడాదినుంచి విద్యాకానుకలో భాగంగా స్పోర్ట్స్ షూస్.స్పోర్ట్స్ డ్రస్,మంచి నాణ్యతతో కూడి ఉండే విధంగా చూడాలన్నారు. స్కూళ్లలో చేరిన ప్రతి విద్యార్థికి డిక్షనరి తప్పని సరిగా అందివ్వాలన్నారు. పాఠ్య ప్రణాళికలో ఒక భాగంగా డిక్షనరీలో ఒక పదాన్ని తెలుగు,ఇంగ్లీషుల్లో విద్యార్థి అధ్య యనం చేసేదిశలో శిక్షణ ఇవ్వాలన్నారు.8,9,10 తరగతివిద్యార్థులు డిజిటల్ లెర్నింగ్‌కు వీలైనపరిస్థితులుండాలన్నారు.రాష్ట్రంలో ప్రతిపార్లమెంటు నియోజకవర్గానికి ఒక నైపుణ్యాభివృద్ధి కళాశాల ఏర్పాటు వేగవంతంగా జరగాలన్నారు.

పాఠశాలల నిర్వాహణ కీలక బాధ్యత కావాలన్నారు.పాఠశాలల్లో ఎటువంటి మరమ్మత్తులు వచ్చినా, ఏదైనా సమస్యలు వచ్చినా వెంటనే పరిష్కరించుకోవడానికి కంటిజెన్సీ ఫండ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు.ప్రతి పాఠశాలల్లోను విధిగా ఈ ఫండ్ ఉండాలన్నారు.దీనిపై ఎస్‌ఒపీలను తయారు చేసుకోవాలన్నారు.నూతన విద్యావిధానం అమలుపై అన్ని రకాలుగా సిద్ధం కావాలని,ఆ దిశగా అడుగులు ముందుకేయాలన్నారు, పాఠ్యపుస్తకాల ముద్రణ నాణ్యతను పెంచడంతో పాటు,కనీసం మూడో తరగతి నుంచి పాఠ్యంశాల వారిగా ఉపాధ్యాయులు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ తరగతి నుంచే టోఫెల్ శిక్షణ ఉంటుందని పునర్ఘాటించారు.సీబీఎస్ఈ అఫిలియేషన్‌పై ముఖ్యమంత్రి జగన్‌కు అధికారులు వివరించారు,ముందుగా 1000 స్కూల్స్‌ను అఫిలియేషన్ ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఐసీఎస్ ఈ అఫిలియేషన్ మీద కుడా దృష్టి పెట్టాలని అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి సూచించారు.ప్రభుత్వం పూర్వప్రాథమిక విద్య,ప్రాథమిక విద్యాస్థాయి నుంచే విద్యతో పాటు సామాజిక అవగాహన కలిగించే దిశలో పాఠ్యప్రణాళికను రూపొందించి విద్యను అందించేందుకు కార్యచరణను చేపట్టిందన్నారు.



ఎంపి రామ్ మోహన్‌నాయుడు నాయకత్వంలో ఎపి సర్పంచ్‌లు గురువారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలుసుకొన్న దృశ్యం

# ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదు

## ఎపి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**విజయవాడ,ఆగస్టు3,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్థిక పరిస్థితి ఎటువంటి సంక్షోభంలో లేదని రాష్ట్ర ఫైనాన్స్ శాఖామంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి స్పష్టం చేసారు.గత ప్రభుత్వం సంక్షేమం పేరిట హద్దులు మీరి అప్పులు చేసి,వ్యక్తిగత ప్రయోజనాలకు వాడుకున్నారన్నారు.తమ ప్రభుత్వం గత ప్రభుత్వంతో పోల్చుకుంటే చాలా తక్కువ అప్పులను చేసిందని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటు సాక్షిగా వెల్లడించారన్నారు. గురువారం సచివాలయంలో రాజేంద్రనాథ్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎపి అప్పుల గురించి అత్యున్నత చట్టసభలో గణాంకాలతో సహా ఆర్థిక మంత్రి వెల్లడించినా తెలుగుదేశంకు చెందిన కొంత మంది నాయకులు,మేధావులుగా తమను తాము ప్రకటించుకున్న వారు.ఆర్థిక నిపుణులు రాష్ట్ర ఎకానమీపై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. గతంలో ఎప్పుడు అప్పులపై రాష్ట్రానికి కేంద్రం సహకరించకూడదని వీళ్ళంతా అబద్దాలను ప్రచారంలోకి తీసుకుని రావడం ద్వారా పలు కుట్రలు చేసారన్నారు.కేంద్ర ఆర్థిక మంత్రి దేశాన్ని ఉద్దేశించి మాట్లాడితే దాన్ని నమ్మరన్నారు.కొత్తగా వచ్చిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురంద్రేశ్వరి మాట్లాడితే అవి అబద్దాలైన కొందరు పనిగట్టుకుని కొండంతలు చేసి ప్రచారం చేస్తున్నారన్నారు.కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాటలను జనంలోకి వెళ్ళనివ్వడం లేదన్నారు.ఆమె మాటలు అబద్దమన్నట్లు మాట్లాడుతున్నారన్నారు.ఆర్బీఐ చెప్పినా నమ్మం అంటారన్నారు.స్వయం ప్రకటిత మేధావులుచెబితే అదేకరెక్ట్ అంటాడన్నారు. దేశంలో నిబంధనలు ఉండవా ? మన రాష్ట్రానికి ప్రత్యేకంగా రూల్స్ ఉంటాయా? అని ఆయన ప్రశ్నించారు. 2019లో చంద్రబాబు అధికారం నుంచి దిగేనాటికి ఉన్న రాష్ట్ర అప్పు 2,64లక్షల కోట్లు అన్నారు. 2023లో అప్పు రూ.4.22లక్షల కోట్లు అన్నారు. అంటే తమ ప్రభుత్వం నాలుగేళ్ళలో చేసిన అప్పు 1.77లక్షల కోట్లు అన్నారు.సివిల్ సప్లయిస్ కార్పోరేషన్ ద్వారా గత ప్రభుత్వం రూ.20వేల కోట్లు గత ప్రభుత్వం చేసిందన్నారు.2019 ఏప్రిల్ నెలలో 5వేల కోట్లు అప్పు చేసి,పసుపు,కుంకుమ పేరిట వాడిన విషయం,దారిమళ్ళించిన విషయం వాస్తవమా? కాదా? అన్నారు.కార్పోరేషన్ ద్వారా తమ ప్రభుత్వం చేసిన అప్పు కేవలం రూ.10.200వేలకోట్లు అన్నారు. గత ప్రభుత్వ హయంలో రెవెన్యూలోటు 2.4శాతం, అప్పుడు జాతీయసగటు 2.5శాతం అన్నారు.మా ప్రభుత్వంలో రెవెన్యూ లోటు 2.7శాతమన్నారు.ఇప్పుడు జాతీయ సగటు 4.8శాతం రెవెన్యూలోటు ఉందన్నారు.జాతీయ సగటులో సగం మాత్రమే రాష్ట్రంలో రెవెన్యూలోటు ఉందన్నారు.

# ఇళ్ల నిర్మాణంపై స్టే

≫ జోన్‌లో ఇళ్ల నిర్మాణ ప్రక్రియను సవాల్ చేస్తూ రాజధాని ప్రాంత గ్రామాల రైతు సంక్షేమ సంఘాలు,రాయపూడి దళిత బహుజన సంక్షేమ ఐక్య కార్యచరణ సమితి ఎపి హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై ఇళ్ల నిర్మాణానికి శంకుస్థాపన జరపడానికి ముందు హైకోర్టు తీర్పును రిజర్వుచేసింది. ఆ సందర్భంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించి చేసే వ్యయం ఎవ్వరు భరిస్తారని ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో ఇళ్లనిర్మాణంపై హైకోర్టు స్టే విధించింది.హైకోర్టు తీర్పుపై ఎపి ప్రభుత్వ సుప్రీం కోర్టు ఆశ్రయించనున్నట్లు సమాచారం!

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:03/08/23

DAY - SINGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 314925
2nd Prize Rs.7000/- 06569
3rd Prize Rs.3500/-
19576 34527 39001 52701 61271
67480 76050 77346 78215 79198
4th Prize Rs.200/-
0564 1435 4234 4713 6089 7750 8017
8212 9350 9529
5th Prize Rs.100/-
0082 0141 1420 1820 2493 3507 3693
5839 7081 9555
6th Prize Rs.50/-
0031 1769 3059 4977 6256 7590 9219
0329 1903 3195 5141 6487 7744 9232
0699 1906 3197 5147 6629 7884 9294
0703 1974 3402 5199 6717 7980 9398
0831 2015 3671 5274 6731 8137 9503
0981 2028 3679 5289 6744 8435 9606
0999 2115 3850 5373 6830 8482 9629
1088 2137 4188 5496 6962 8493 9798
1092 2269 4300 5521 7092 8506 9976
1154 2416 4324 5588 7106 8812 9995
1181 2517 4350 5931 7252 8937
1195 2797 4402 6044 7301 8953
1301 2834 4694 6055 7478 9015
1577 2840 4935 6100 7486 9159
1593 2937 4952 6142 7575 9165

DAY - KUIL SERIES Dr No:198
1st Prize Rs.100000/- 771253
2nd Prize Rs.7000/- 06972
3rd Prize Rs.3500/-
07312 16196 34698 37532 44768
54921 72558 75668 82841 92407
4th Prize Rs.200/-
0570 1243 1642 2621 2655 4053 5827
9292 9774 9994
5th Prize Rs.100/-
0901 1408 1716 2266 2605 4153 4631
7355 7706 8232
6th Prize Rs.50/-
0154 0843 1998 3674 5512 7033 8943
0204 0862 2243 3713 5519 7158 9062
0299 0881 2353 3736 5575 7164 9302
0314 0905 2512 3793 6087 7225 9448
0363 1095 2555 4008 6309 7401 9510
0437 1107 2580 4088 6323 7732 9585
0451 1119 2694 4095 6377 7735 9727
0586 1161 2843 4115 6381 7876 9743
0623 1373 2894 4425 6387 7952 9770
0701 1388 2955 4567 6397 8163 9972
0708 1426 3098 4722 6413 8193
0757 1506 3338 4940 6416 8200
0805 1549 3429 5216 6429 8282
0827 1757 3489 5385 6457 8463
0832 1975 3627 5419 6900 8656

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:03/08/23

DAY - ROSA SERIES Dr No:198
1st Prize Rs.100000/- 676894
2nd Prize Rs.7000/- 33730
3rd Prize Rs.3500/-
04897 09707 24882 48592 50588
63595 64155 83787 89052 96213
4th Prize Rs.200/-
1803 3160 3634 3667 5620 5644 6305
6410 6652 7639
5th Prize Rs.100/-
2090 2183 3503 3878 5386 6019 6493
7632 8095 9427
6th Prize Rs.50/-
0150 2021 3695 5165 6277 8179 9512
0364 2055 3732 5281 6435 8246 9558
0477 2417 3979 5286 6770 8252 9596
0666 2473 4007 5300 6780 8339 9653
0930 2640 4091 5447 6808 8486 9722
1007 2678 4185 5591 6813 8554 9751
1079 2733 4231 5763 6885 8587 9785
1226 2929 4246 5766 6989 8793 9825
1285 3011 4498 5914 7107 8830 9847
1342 3079 4585 5918 7427 8839 9919
1498 3194 4658 5938 7672 8876
1660 3271 4734 6001 7746 8983
1851 3338 4737 6012 7756 9089
1960 3437 4780 6121 8007 9253
1964 3443 5091 6219 8009 9298

DAY - DEAR SERIES Dr No:198
1st Prize Rs.100000/- 937481
2nd Prize Rs.7000/- 97984
3rd Prize Rs.3500/-
06793 09873 25710 33075 62893
67159 67518 79663 95361 98441
4th Prize Rs.200/-
0384 1071 1116 1811 3251 4941 5537
8597 9261 9694
5th Prize Rs.100/-
0074 0340 0836 1162 2302 4859 6588
9071 9604 9693
6th Prize Rs.50/-
0234 2049 3134 4466 5843 6935 8517
0400 2072 3221 4500 6047 7030 8950
0797 2083 3360 4562 6048 7119 9038
0804 2195 3374 4797 6165 7384 9174
1056 2577 3498 4842 6179 7621 9267
1144 2600 3533 4884 6218 7776 9464
1191 2610 3565 4890 6329 7887 9634
1224 2633 3770 4910 6387 7923 9864
1369 2665 3821 4932 6688 7925 9943
1460 2668 3984 5081 6705 8038 9992
1466 2717 4213 5092 6726 8087
1672 2796 4230 5178 6728 8108
1675 2827 4248 5249 6732 8128
1805 2913 4445 5720 6827 8160
1955 3028 4457 5787 6891 8323

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - THANGAM SERIES Dr No:198
1st Prize Rs.100000/- 479139
2nd Prize Rs.7000/- 06220
3rd Prize Rs.3500/-
01831 18718 26111 33367 41229
42596 51868 65046 75777 77533
4th Prize Rs.200/-
1070 3030 3220 3612 3834 4925 5549
6112 6193 8383
5th Prize Rs.100/-
2268 2447 3908 4353 6882 7537 7558
8192 8671 9691
6th Prize Rs.50/-
0019 1817 3519 5399 6688 7613 9295
0507 2026 3886 5580 6756 7993 9338
0528 2212 3930 5667 6895 7996 9377
0569 2331 3992 5698 7019 8238 9451
0772 2381 3993 5780 7039 8318 9674
0917 2551 4024 5940 7080 8546 9752
0979 2649 4362 6125 7180 8572 9802
1228 2857 4399 6214 7199 8641 9934
1297 2936 4765 6267 7217 8655 9957
1667 3098 4817 6389 7220 8728 9974
1687 3116 4848 6470 7265 8813
1738 3228 4955 6575 7303 8898
1770 3252 5032 6603 7335 8941
1801 3283 5118 6619 7356 8982
1808 3407 5178 6671 7516 9260

DAY - VAIRAM SERIES Dr No:57
1st Prize Rs.50000/- 685328
2nd Prize Rs.7000/- 93308
3rd Prize Rs.3500/-
15027 15126 21376 28475 58725
71807 73878 83273 83930 91583
4th Prize Rs.200/-
0411 1247 1284 2432 2956 5925 7239
8233 9418 9633
5th Prize Rs.100/-
2038 2057 3037 4378 5258 6349 7494
8179 8278 9928
6th Prize Rs.50/-
0029 1885 3188 4297 5641 7178 9003
0078 1972 3291 4597 5700 7259 9008
0088 2022 3394 4611 5855 7286 9061
0097 2075 3571 4665 5857 7298 9297
0287 2299 3598 4793 6008 7377 9302
0378 2335 3599 4810 6035 7474 9448
0392 2408 3670 4879 6048 7514 9475
0461 2493 3790 5051 6209 7710 9656
0581 2673 3847 5136 6373 7744 9688
0603 2677 3931 5183 6620 7778 9693
0614 2751 3997 5204 6705 7999
0637 2871 4246 5229 6711 8374
0736 2879 4250 5305 6852 8511
1064 2925 4268 5374 6991 8694
1857 3083 4274 5408 7168 8996

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:03/08/23

DAY - NALLANERAM SERIES Dr No:198
1st Prize Rs.50000/- 327516
2nd Prize Rs.7000/- 46569
3rd Prize Rs.3500/-
04075 07840 19970 21158 42950
63250 76868 82589 91427 99968
4th Prize Rs.200/-
0395 1003 1338 1882 1915 3997 5539
7620 8014 8277
5th Prize Rs.100/-
1103 2215 2423 2636 3847 3859 4544
5884 6899 9186
6th Prize Rs.50/-
0186 1651 2695 3885 5151 6528 8399
0213 1714 2733 4265 5160 6583 9202
0299 1805 2791 4292 5208 6683 9393
0369 2056 2974 4420 5229 7010 9444
0394 2071 3011 4462 5376 7039 9506
0591 2190 3077 4512 5504 7102 9654
0683 2212 3179 4650 5530 7169 9671
0688 2235 3190 4694 5532 7246 9692
0740 2276 3334 4703 5671 7578 9794
0845 2365 3449 4798 5807 7740 9848
0985 2385 3566 4814 5838 7838
1231 2419 3607 4892 6067 8045
1284 2477 3694 4917 6363 8177
1430 2609 3762 4954 6404 8293
1592 2677 3769 5141 6417 8314

DAY - MANI SERIES Dr No:57
1st Prize Rs.50000/- 574637
2nd Prize Rs.7000/- 66823
3rd Prize Rs.3500/-
05570 38477 58943 61680 66645
76568 87472 88011 88965 92595
4th Prize Rs.200/-
0221 1822 2276 3684 4484 5122 6196
7283 8113 9705
5th Prize Rs.100/-
1104 5113 5128 5869 7401 7965 8084
9330 9449 9574
6th Prize Rs.50/-
0050 1467 3036 4395 6058 7779 9275
0162 1603 3139 4717 6240 7859 9283
0304 1844 3202 5233 6257 8013 9341
0322 1963 3275 5270 6275 8085 9373
0546 2211 3345 5320 6523 8361 9389
0578 2214 3361 5351 6663 8459 9484
0597 2292 3645 5433 6837 8681 9680
0626 2355 3695 5687 7061 8769 9789
0709 2446 3706 5712 7260 8792 9861
0763 2556 3776 5892 7286 8849 9960
0966 2727 3976 5926 7345 8922
1080 2767 4011 5958 7601 8967
1164 2828 4110 5968 7630 9009
1312 2957 4130 5998 7640 9107
1319 3004 4190 6053 7680 9171

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:03/08/23

DAY - KUMARAN SERIES Dr No:198
1st Prize Rs.50000/- 724774
2nd Prize Rs.7000/- 66198
3rd Prize Rs.3500/-
01061 30322 32009 44201 45733
64844 65334 79334 80741 83146
4th Prize Rs.200/-
0752 3279 4826 5163 5537 5792 6108
6951 9619 9706
5th Prize Rs.100/-
0329 1487 2021 2067 3757 4981 7583
8111 9806 9840
6th Prize Rs.50/-
0134 1368 2525 4080 5569 7189 8793
0169 1387 2592 4094 5703 7301 8929
0198 1398 2851 4097 5932 7403 8930
0201 1430 2857 4161 6349 7521 8955
0213 1441 2908 4235 6358 7543 9473
0359 1467 2928 4279 6437 7550 9501
0418 1661 3126 4525 6469 7754 9503
0484 1670 3199 4712 6602 7817 9522
0568 1700 3297 4765 6731 8076 9625
0623 1900 3316 4806 6739 8081 9726
0652 2129 3346 4906 6812 8474
0672 2175 3447 4952 6862 8566
0832 2406 3587 4968 6947 8665
0900 2408 3736 5376 7076 8695
1181 2455 3942 5496 7118 8778

DAY - VISHNU SERIES Dr No:198
1st Prize Rs.50000/- 982140
2nd Prize Rs.7000/- 54940
3rd Prize Rs.3500/-
00846 19145 24229 41075 42415
44045 71232 79371 82121 97220
4th Prize Rs.200/-
0799 0934 1365 2045 4063 6926 7383
9002 9317 9395
5th Prize Rs.100/-
1202 1385 1607 1847 1922 3692 4736
6580 8065 9908
6th Prize Rs.50/-
0343 1317 2792 4113 5859 7728 9210
0436 1356 2890 4124 5867 7851 9276
0472 1436 2917 4243 5902 7999 9378
0509 1448 2925 4401 6084 8106 9469
0579 1471 3081 4581 6185 8119 9739
0612 1482 3102 4726 6404 8482 9770
0709 1542 3206 4803 6744 8552 9833
0746 1797 3226 4904 6749 8664 9869
0824 2310 3317 5037 6871 8711 9876
0862 2424 3421 5187 7017 8716 9948
0911 2498 3694 5366 7087 8836
0918 2511 3732 5375 7146 8885
0947 2579 3742 5494 7318 8947
1189 2685 3769 5538 7468 9028
1311 2772 4006 5618 7721 9108

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:03/08/23

SWARNALAXMI SERIES Dr No:198
1st Prize Rs.50000/- 831933
2nd Prize Rs.7000/- 64213
3rd Prize Rs.3500/-
18832 29136 31316 42436 53461
64624 75243 86121 86870 97717
4th Prize Rs.200/-
2316 3149 4797 4876 5742 6063 6104
6943 7723 8781
5th Prize Rs.100/-
1073 1169 1897 2218 2864 5376 6812
8021 8530 9783
6th Prize Rs.50/-
0082 1100 2520 4024 5873 7437 9235
0188 1101 2761 4041 5963 7492 9267
0318 1141 2943 4074 6060 7513 9277
0374 1431 3070 4103 6264 7550 9430
0403 1554 3188 4154 6334 7593 9748
0531 1625 3370 4473 6521 7763 9845
0609 1746 3403 4701 6646 7941 9852
0611 1776 3413 4708 6677 7962 9857
0668 1781 3481 5085 6718 8177 9884
0672 1838 3598 5394 6997 8221 9957
0716 1867 3729 5412 7043 8317
0727 2140 3747 5575 7111 8635
0728 2298 3759 5612 7241 8663
0884 2496 3811 5642 7373 9108
1044 2511 3940 5662 7415 9172

DAY - LION SERIES Dr No:57
1st Prize Rs.50000/- 417912
2nd Prize Rs.7000/- 52964
3rd Prize Rs.3500/-
17431 28463 39765 41756 52637
62622 74543 85526 85673 96924
4th Prize Rs.200/-
0551 1417 1568 4634 4894 5640 5795
6735 8703 9425
5th Prize Rs.100/-
0478 1225 1248 2254 3281 3523 4379
7972 8934 9132
6th Prize Rs.50/-
0033 2332 3374 5842 6605 7587 8958
0150 2485 3437 5850 6607 7768 9207
0193 2752 3575 5931 6609 7821 9270
0674 2767 3687 5948 6754 7967 9301
0758 2768 3806 6142 6755 7994 9323
0762 2875 3972 6223 6765 8112 9489
0943 2932 4138 6237 6855 8350 9603
1013 3021 4871 6277 6991 8357 9648
1151 3033 4896 6297 7121 8632 9943
1459 3038 4960 6315 7126 8681 9955
1909 3216 5094 6324 7299 8725
2081 3260 5374 6349 7444 8795
2120 3309 5639 6439 7463 8841
2131 3341 5704 6445 7487 8865
2308 3365 5723 6464 7575 8872

# నియామకాలకు గ్రీన్‌సిగ్నల్

≫ వాటిని కుడా ఈ రి క్రూట్‌మెంట్‌లోనే భర్తీ చేయాలన్నారు.నిర్దేశించిన ప్రమాణాలతో అభ్యర్థులు కచ్చితంగా క్వాలిఫై కావాలన్నారు.నూటికి నూరు వాతం మెరిట్ ఉండాలన్నారు.అదే విధంగా ఇప్పటికే కాంట్రాక్ట్ విధానంలో పనిచేస్తున్న వారికి సంవత్సరానికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు వెయిటేజీ ఇవ్వాలని అధికారులు చేసిన ప్రతిపాదనను సిఎం జగన్ అంగీకరించారు.ఇంటర్వ్యూ(మౌఖిక పరీక్ష) సందర్భంలో ఈ వెయిటేజీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి జె.శ్యామలరావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చిరంజీవి చౌదరి,కళాశాల విద్యాశాఖా మ ంత్రి కమీషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ కె.హేమచంద్రారెడ్డి, ఎపీపీఎస్‌సీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# వారాహి యాత్ర 10 నుంచి

≫ మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలన్నారు. నాయకులు,వీర మహిళలు, జనసైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకు వెళ్లాని సూచించారు. యాత్రలో భాగంగా విశాఖలో జనవాణి కార్యక్రమం ఉంటుందన్నారు.విశాఖలో భూకబ్జాలు, పర్యావరణం ధ్వంసమైన ప్రాంతాలను క్షేత స్థాయి పరిశీలన ద్వారా వివిధ వర్గాల ప్రజలతో పవన్ కల్యాణ్ సమావేశమై సమస్యలను తెలుసుకుంటారని వివరించారు.ఈ నెల19వ వరకు వారాహి యాత్ర కొనసాగుతుందని నాదెండ్ల మనోహర్ తెలిపారు.

# ఇసుక తవ్వకాలు ఆపండి

≫ ధర్మాసనం చేపట్టింది.రాష్ట్రంలోని 110 ఇసుక రీచ్‌లలో వెంటనే తవ్వకాలు నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది.ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టు ఆదేశాలను తీర్పులో పేర్కొన్న ఎన్జీటీ. గత ఉత్తర్వులు అరణియాన్ నదిలోని 18 రీచ్‌లకే పరిమితం కాదని స్పష్టం చేసింది. తమ ఆదేశాలను ఏపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఎన్జీటీ వ్యాఖ్యా నించింది. ట్రైబునల్ తీర్పునకు ఏపీ ప్రభుత్వ వక్రభాష్యం చెప్పిందని మండిపడింది. రాష్ట్ర పర్యావరణం అంచనా (సీయా) ఆదేశాల తరువాత ఇసుక తవ్వకాలపై నివేదించాలని ఎపి ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇసుక తవ్వకాలపై జెపి వెంచర్స్ కుడా నివేదిక ఇవ్వాలని ఎన్జీటీ ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర పర్యావరణ అంచనా కమిటీ ఉత్తర్వులను ఎన్జీటీ అమలు చేయాలని ఆదేశించింది. పర్యావరణ అనుమతులు తీసుకునే వరకు తవ్వకాలు చేపట్టరాదని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేసింది.

# ఇవ్వడమే నా లక్ష్యం

≫ ఎవరికో పుట్టిన బిడ్డని కూడా తనకు పుట్టిన బిడ్డగా చెప్పుకున్నట్లు చెబుతుంటాడని ఆయన తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రానికి సిఎం జగన్ ఎంత విధ్వంసం చేస్తున్నాడు.. ఈ ప్రాంతానికి ఎవరుఎంత న్యాయం చేశారో తెలియజేయడం కోసం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చంద్రబాబు వెల్లడించారు. దేశంలోనే అనంతపురం పేద జిల్లా, తాము సాగు నీళ్లు ఇచ్చిన తర్వాత జిల్లా బాగుపడింది. అనంతపురంకు నీళ్లు పట్టిసీమ పుణ్యమే, వర్షాధార పంటలు బాగాదెబ్బతిన్నాయి అని ఆయన వెల్లడించారు. రాయలసీమకు గుండెకాయలాంటిది బెనకచెర్ల, గోదావరి నీరు కృష్ణా మీదుగా బనకచర్ల ద్వారా రాయలసీమకు నీరు అందించవచ్చు అన్నారు. గోదావరి నీళ్లు రాయలసీమకు ఇవ్వడం నా జీవిత ఆశయం. టిడిపి హయాంలో అనంతపురం జిల్లా రైతాంగానికి ఇన్సురెన్స్, ఇన్‌పుట్ సబ్సిడి ఇచ్చామని ఆయన వివరించారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎవరికో పెట్టిన బిడ్డను నా బిడ్డ అని చెప్పుకుంటాడు.. దానిపైనే ఆర్గుమెంట్ పెడతాడు అని చంద్రబాబు వివరించారు. కియా కార్ల పరిశ్రమ విషయంలో ఎంతో మంది పోటీపడి ఏ ఇబ్బంది రాదని హామీ ఇచ్చా.. ఆరు నెలల్లో గొల్లపల్లి పూర్తి చేసి కియా ప్రాజెక్టు తీసుకుని వచ్చాను అని ఆయన వివరించారు. ఈ సమావేశంలో మాజీ మంత్రులు దేవినేని ఉమా మహేశ్వరరావు, కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీత, పల్లె రఘునాథరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బికె.పార్థసారథి, వైకుంఠం ప్రభాకర్‌చౌదరి, జెసి ప్రభాకర్‌రెడ్డి, జితేంద్రగౌడ్, కందికుంట వెంకటప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, పెరుమాళ్ల జీవానందరెడ్డి, టిడిపి సమన్వయ కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, ముంటి మడుగు కేశవరెడ్డి, టిడిపి నాయకులు శ్రీధర్‌చౌదరి, కృష్ణకుమార్, మాజీ మేయర్ స్వరూప, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆదినారాయణ తదితరులుపాల్గొన్నారు. కాగా అనంతపురం జిల్లాలో ప్రాజెక్టుల సందర్శనలో భాగంగా గురువారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో పేరూరు రిజర్వాయర్ పనులను టిడిపి అధినేత చంద్రబాబునాయుడు పరిశీలించారు. అనంతరం ఆత్మకూరులో జరిగిన భారీ బహిరంగ సభలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. అలాగే పెనుకొండ ప్రాంతంలోని గొల్లపల్లి రిజర్వాయర్‌ను సందర్శించడంతోపాటు కియా కార్ల ఫ్యాక్టరీ వద్ద సెల్ఫీ తీసుకుని కియా కార్ల ఫ్యాక్టరీ అనంతపురం జిల్లాకు రావడానికి టిడిపి ప్రభుత్వం చేసిన కృషిని చంద్రబాబు వివరించారు.

## వారం - వర్జ్యం

4-8-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తి ఆశ్లేష
తదియ సా.05-12; శతభిషం ఉ.11-58
వర్జ్యం సా.05-56 ల 07-25
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విద్యార్థులకు విజయం. కుటుంబ గౌరవం పెరుగుతుంది.

**వృషభం:** ఖర్చులు అధికం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**మిథునం:** వృథా ఖర్చులుంటాయి. చెడు స్నేహం మంచిదికాదని తెలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**సింహం:** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగం లభిస్తుంది. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**తుల:** సమస్యలను అధిగమిస్తారు. దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి.

**వృశ్చికం:** రుణాలు లభిస్తాయి. సంతానాభివృద్ధి సంతోషం కలిగిస్తుంది.

**ధనుస్సు:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థికంగా బాగుంటుంది. కార్య సిద్ధి.

**మకరం:** ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**కుంభం:** అన్ని వ్యవహారాల్లో విజయం. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** నూతన వస్త్రాభరణాలు కొనుగోలు. సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

04-08Pg3exHMNWJQE:Layout 1 1/1/02 7:24 AM Page 1



# మన్యం బంద్ విజయవంతం




## మణిపూర్ ఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలి

## బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించి మరో మణిపూర్‌గా మార్చవద్దు

**పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త :** మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, మహిళలను నగ్న ప్రదర్శనకు నిరసనగా రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుంచి వర్షం పడుతున్నా బంద్ విజయవంతానికి నిర్వాహకులు వర్షంతోనే తడుస్తూ ర్యాలీగా తిరిగారు. పాడేరు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. పట్టణంలో హోటళ్లు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, వైన్ షాపులు ఇతరదుకాణాలు మూసివేసి బంద్‌కు వ్యాపారులు సహకరించారు. మన్యం బంద్‌లో భాగంగా పాతబస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధాకృష్ణ అధ్యక్షత వహించిన ర్యాలీ ముగింపులో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసి కార్పొరేట్ కోసమే మతోన్మాద శక్తులు మణిపూర్‌లో మారణహోమం సృష్టించారని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతోనే మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడులు జరిగాయని, అర్హత లేని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియకు కుక్కి నాగ తెగలు అడ్డుగా ఉన్నారని మైతిలను రెచ్చగొట్టే ఆదివాసీలపై దాడులు నిర్వహించారని ఆయన అన్నారు. భరత మాతను పూజించే మతోన్మాదులు భారత దేశ మహిళలకు కనీస విలువ ఇవ్వకుండా మణిపూర్ ఆదివాసీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడ్డారనీ, ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగిం పులకు గురిచేసి భారత దేశ పరువును ప్రపంచంలో మంటగలిపిన మోడీ ప్రభుత్వం పార్లమెంట్‌సాక్షిగా దేశానికి క్షమాపణ చెప్పాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్లో అవిశ్వాస తీర్మా నంకు మద్దతు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బిజెపి సపోర్ట్ చేయడం ఆదివాసి వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడమేనని అప్పలనర్స ఆరోపించారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని, 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, 10 వేల ఇళ్లు ధ్వంసం చేశారని 60వేల మంది ఆదివాసీలు పునరావాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, 1200 చర్చ్‌లు ఇళ్లను తగలబెట్టి వందల కోట్లు ఆస్తులు నష్టం కలగజేశారని అన్నారు. వారికి రక్షణ కల్పించాలని శాంతి భద్రత నెలకొల్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్‌చేశారు. ఆదివాసీ మహిళ రాష్ట్రపతి, గవ ర్నర్‌ను నియమించి దాడులు నిర్వహించే కుట్రను మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు.

ఆదివాసీలకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో సవరించి ఆమోదించిన అటవీ సవరణ చట్టం రద్దు చేయడానికి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్రరాష్ట్రాన్ని మరో మణిపూర్‌గా మార్చడానికి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి అర్హత లేని బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని అప్పల నర్స డిమాండ్ చేశారు.

గిరిజన జిల్లా ఏర్పాటు చేసి గిరిజన నేతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం హాస్యాస్పదం అన్నారు. జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా ఆదివాసీలకు మోసం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలతో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



తిరుపతిలోని బాలమందిర్‌లో అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం ప్రారంభించిన టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవి

## బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ మార్గనిర్దేశకులు కావాలి

**తిరుమల, ఆగస్టు 3 పభాతవార్త ప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు లేని, ఎలాంటి ఆదరణ లేకుండా ఉన్న పిల్లలను ప్రయోజకులు చేసేందుకు తిరుపతిలో నిర్వహిస్తున్న బాలమందిరం విద్యార్థులు భవిష్యత్ ప్రయోజకులు కావాలని టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సూచించారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ఇక్కడ చదువు కుంటున్న విద్యార్థులందరూ మంచి స్థాయికి చేరుకుని సమాజానికి ఉపయోగపడాలని పిలుపునిచ్చారు. వివిధ ప్రాంతాల నుండి ఇక్కడకు వచ్చి చదువుకున్న పిల్లలు నేడు మంచి స్థానాల్లో ఉన్నారని, 1వతరగతి నుండి డిగ్రీ వరకు 500మంది విద్యార్థులు బాలమందిరంలో వసతి పొందుతున్నారని చెప్పారు. వీరికి చదువుతోబాటు చక్కటి వసతి, భోజన సదుపాయాలు టిటిడి కల్పిస్తోందన్నారు. బాలమందిర్‌లో చదువుకుని పిజి, ఇంజనీరింగ్, ఎంబిఎ,ఎంసిఎ లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఫీజులు చెల్లించడం జరుగుతోందని ఛైర్మన్ వివరించారు. తిరుపతిలోని బాలమందిర్‌లో 10.75కోట్ల రూపాయలతో నిర్మించిన అదనపు హాస్టల్ భవనాన్ని గురువారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒ సదాభార్గవితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సూబ్బారెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని పిల్లలను చేరదీసి వారిని బాగా చదివించి ప్రయోజకులు చేయడానికి 1943లో ఎస్వీ అనాధ శరణాలయాన్ని టిటిడి ప్రారంభించిందన్నారు. 1961లో అప్పటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి ఎస్వీ అనాధ శరణాలయాన్ని సందర్శించి ఎస్వీ బాల మందిర్‌గా పేరు మార్చారని చెప్పారు. బాల మందిరం నిర్వహణకు టిటిడి ప్రత్యేకంగా ట్రస్ట్‌నుప్రారంభించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ సదాభార్గవి, సిఇ నాగేశ్వర రావు, ఎస్ఇ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్, విజిఒ మనోహర్, బాలమందిర్ ఎఇఒఅమ్ములు పాల్గొన్నారు.



## శ్రీమఠంలో ఘనంగా అధిక శ్రావణమాస ఉత్సవాలు

### ఆహ్వాన పత్రికను విడుదల చేసిన పీఠాధిపతి

**మంత్రాలయం, ఆగస్టు 3,ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో అధిక శ్రావణమాస ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి.శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ ఉత్స వాలు నిర్వహించారు.ఈ ఉత్సవాల సందర్భంగా పీఠాధిపతి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి విశేష పూజలు నిర్వహించారు. వేకువ జామునుండే సుప్రభాతసేవ,ని ర్మల విసర్జన సేవ,రాయ పాద పూజ,అష్టోదకం,కనాకాభిషేకం,పంచామృతాభిషేకం ,మంగళ హారతి తదితర పూజలు చేశారు. అనంతరం శ్రీమఠంలో వందలాది భక్తులమధ్య అష్టోత్తర పారాయణం చేశారు.శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనానికి మహా అభిషేకం చేశారు. వేలాదిమంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.అనంతరం పీఠాధిపతి ఈ నెల 29వ తారీఖు నుండి ప్రార ంభం కానున్న రాఘవేంద్రస్వామి 352వ ఆరాధ నోత్సవాల ఆహ్వాన పత్రికను విడుదల చేశారు. అనంతరం భక్తులకు అనుగ్రహ సందేశం

# గురుదక్షిణామూర్తికి విశేషపూజలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి అలంకారం

## ఆకట్టుకున్న అలంకరణ

## కిటకిట లాడిన ఆలయం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు.గురువుకు దండాలు పెడుతూ వరాలకై భక్తులు, విద్యార్థులు మొకరిల్లారు. చదువుల రేడు గురుదక్షిణామూర్తి అంటారు. అంతేకాక పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయంలో క్షేత్రపాలకుడుగా గురుదక్షిణామూర్తి వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. గురువారం ఆలయంలోని గురుదక్షిణామూర్తికి నిత్యపూజలు,అభిషేకాలకు అలరారుతున్నారు. గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పాఠశాలల పునఃప్రారంభం కారణంగా భక్తులసంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**ఆకట్టుకున్న అలంకారాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ అభిషేక గురుకుల్ నిరంజన్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది.

ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురు దక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి, కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్, ఎపిఆర్‌ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్, సూపరింటెండెంట్ నాగభూషణం యాదవ్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.



గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

## వయసు మీరడంతో మతి భ్రమించిన బాబు

### రాయలసీమ ప్రాజెక్టులన్నీ వైఎస్సార్ మానసపుత్రికలే: అవినాష్

**పులివెందుల, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనుభవం.. పెద్దరికం నేర్పుతుంది కానీ, చంద్రబాబుకు మతి భ్రమించేలా చేస్తోందని, ఏదైనా చేసిన పనులు సరిగా లేకపోతే విమర్శలుచేస్తే స్వాగతిస్తామని కానీ మాట్లాడిన ప్రతి మాట పచ్చి అబద్ధం మాట్లాడితే పులివెందుల ప్రజలు సహించరని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల సందర్శన కోసం వచ్చి పులివెందులలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన ప్రతి మాట పచ్చి అపద్ధం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులన్నీ తానేప్రారంభించినట్లు చెప్పుకోవడం దారుణం అన్నారు. తొమ్మిదేళ్లపాటు అధికారంలో ఉండి ఒక్క ప్రాజెక్టు కట్టలేదు అని, వ్యవసాయమే దండగ అని చెప్పిన మనిషి నేడు తాను చేసినట్లు చెప్పుకోవడం కుటిల నీతి తెలుస్తోందన్నారు. 11వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న పోతిరెడ్డిపాడును 44వేల క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచి తద్వారా రాయలసీమలో కలిపి ఆరు జిల్లాలకు సాగునీరు అందించిన ఘనత దివంగత నేత వైఎస్ఆర్‌దే అన్నారు.

2019కి ముందు గండికోటలో 3టీఎంసీలు నిల్వ చాలు అని అప్పుడు సీఎంగా ఉన్న చంద్రబాబు జీవో జారీచేశారని, 2019లో అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి గండికోట ప్రాజెక్టుకు సంబంధించి రూ.950కోట్లు భూ పరిహారాన్ని చెల్లించి 27టీఎంసీలు నీరు నిల్వ ఉండేలా చేశార న్నారు. కానీ నేడు తానే గండికోటకు నీళ్లు ఇచ్చాను అని చెప్పుకోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. చిత్రావతి రిజర్వాయరునందు చంద్ర బాబు 14ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 3టీఎంసీల నీరు కూడా నిల్వ చేయలేదన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సిఎం అయిన వెంటనే చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయరు సమీపంలో ఉన్న నాలుగు ముంపు గ్రామాలకు రూ.270కోట్లు పరిహారం చెల్లించి వారిని అక్కడ నుండి ఖాళీ చేయించి పది టీఎంసీలు నీరు నిల్వ చేశారన్నారు. అలాగే డ్రిప్ ఇరిగేషన్‌కు సంబంధించి మాట్లాడే ప్రతి మాట ఒక అబద్ధ బూటకమని, తాను ముఖ్యమంత్రిగా ఉన్నసమయంలో 2016నుండి 2019వరకు రెండున్నర సంవత్సరాలకు సంబంధించి రూ.1000 కోట్లు డ్రిప్ కంపెనీలకు నిధులు మంజూరు చేయకపోవడం వలన స్కీం నిర్వీర్యం అయిందన్నారు. పంటల బీమా విషయా నికి వస్తే చంద్రబాబు హయాంలో కంటే రెట్టింపు సొమ్మును ఈ నాలుగేళ్లలోనే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చెల్లించారని తెలిపారు. కడపఎయిర్‌పోర్టుకు సంబంధించి రూ.5కోట్లు ఖర్చుచేసి రన్‌వే నిర్మించి అలాగే డిల్లీలో ఫారెస్టు అధికారు లతో చర్చించి వారిని ఒప్పించి నైట్ ల్యాండింగ్ పనులను పూర్తి చేసి పెద్ద పెద్ద విమానాలు వచ్చేలా జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటే కానీ నేడు తన వల్లే విమానాలు కడప జిల్లాకు వచ్చాయని తెలపడం హాస్యాస్పదం అన్నారు. పులివెందులలో మెడికల్ కళాశాల, హార్టికల్చర్, అగ్రికల్చర్ కళాశాలలు ప్రారంభం కానున్నాయని, అందులో సిబ్బంది రావాలన్నా, కనీస మౌలిక వసతులు పట్టణంలో ఉంటే వస్తారని, అందుకే పులివెందులలో సుందరీకరణ పనులు చేస్తున్నట్లు వివరించారు.



చంద్రబాబుకు జ్ఞాపికను అందజేస్తున్న కాలవ కుటుంబ సభ్యులు

## కాలువ ఇంటికి చంద్రబాబు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో:** అనంతపురం నగరంలో గురువారం మధ్యాహ్నం మాజీ మంత్రి, టిడిపి అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు ఇంటిని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కొడుకు, కోడలిని, కూతురు, అల్లుడిని చంద్రబాబు నాయుడు ఆశీర్వదించారు. ఈ సంద ర్భంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దంపతులు శాలువాతో సత్కరించిచిరు జ్ఞాపికను అందజేశారు.

# అనుబంధ ఆలయాల నిర్వహణ కష్టం

### ఆస్తులను కాపాడుకోవాల్సిన సంయుక్త బాధ్యత ఇఒ, ధర్మకర్తల మండళ్లపై ఉంది

### ఉమ్మడి చిత్తూరు జిల్లా ధర్మకర్తల మండళ్లకు శిక్షణ: సితా డైరెక్టర్ డి.రామచంద్రరావు



సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రరావు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త:** ఆంధ్ర రాష్ట్రంలోని చిన్న దేవాలయాల నిర్వహణ రోజు రోజుకు కష్టంగా మారుతుందని రాష్ట్ర దేవాలయ పాలన సంస్థ డైరెక్టర్ డి.రామచంద్రరావు అభిప్రాయపడ్డారు.ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని దేవాలయాల ధర్మకర్తల మండళ్ల ఛైర్మెన్లు సభ్యులు ఒక్క రోజు సమావేశం గురువారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా శిక్షణ ఇవ్వటానికి వచ్చిన డి.రామచంద్రరావుతో ప్రభాతవార్త కలిసి నపుడు ఆయన శిక్షణ ఆవశ్యకతను, అవసరాన్ని వివరించారు.నేడు రాష్ట్రంలోని చిన్న ఆలయాల ఆదాయాల పరిస్థితి అందోళనకరంగా మారిందన్నారు. కోవిడ్ తరువాత ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా మారిందన్నారు. రాష్ట్రంలోని పది పెద్ద దేవాలయాల ఆదాయాలతో చిన్న ఆలయాలను కాపాడుకోవాల్సి వస్తుందన్నారు. చిన్న ఆలయాల నిర్వహణకు వస్తున్న ఆదాయాలకు పొంతన కుదరటం లేదన్నారు. దేవాలయాలను నిర్వహించుటకు ఆలయానికి సంబంధించిన భూములను కాపాడుకొని ఆలయ ఆదాయాలను పరిరక్షించుకొనుటకు ప్రభుత్వం ఒక్క రోజు శిక్షణను ఏర్పాటు చేసిందన్నారు. ఒక్క రాయలసీమలోని ఆలయాలకు సంబంధించి మినహా అన్ని జిల్లాలోని పాలకమండళ్ళకు శిక్షణ పూర్తి చేసామన్నారు.

**ఇఒలు పాలకమండళ్ళ మధ్య సమన్వయం ఎంతో అవసరం:**

రాష్ట్రంలోని చిన్న దేవాలయాల మనుగడకు అక్కడ పని చేసే ఇఒలు ధర్మకర్తల,పాలకమండళ్ల సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించిన ప్రభుత్వం ఆలయాల స్వయం ఆర్థిక ప్రతిపత్తి కోసం పాలక మండళ్ళకు శిక్షణ ఇచ్చి అధికారులతో సమన్వయంగా పనిచేయించేందుకు శిక్షణకు ఆదేశించిందని రామచంద్రారావు వివరించారు.అనుబంధ ఆలయాలకు ఆదాయాలు రావటం లేదని దాంతో అక్కడ పని చేసే సిబ్బందికి జీతాలు చెల్లించలేని స్థితి ఉందన్నారు. ఒకప్పుడు దేవాలయాల నిర్వహణకు కొందరు దాతలు తమ ఆస్తుల్ని ధారాదత్తం చేసారన్నారు. వాటిని కాపాడాల్సిన బాధ్యత సంబంధిత ఆలయాల ధర్మకర్తల మండళ్లపై ఉందని ధర్మకర్తల మండళ్ల ఆయా ప్రాంతాల్లోని ఇఒలు సమన్వయంతో పని చేయాల్సి ఉందన్నారు.ముఖ్యంగా దేవాలయ ఆస్తులు పరాధీనం కాకుండా కాపాడాలని దానిపై వచ్చే ఆదాయాలను అభివృద్ధి పరచాల్సి ఉందన్నారు.సమన్వయంతోపని చేయటానికి రాష్ట్ర దేవాదాయ పాలన సంస్థ తమ వంతు కృషి చేస్తుందన్నారు.



## పారాయణాలతో సనాతన ధార్మిక విలువలు పెంపు

### కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్రసరస్వతి

**తిరుమల, ఆగస్టు 3ప్రభాతవార్త ప్రతినిధి:** రామాయణం, మహాభారతం, భాగవతం వంటి ఇతిహాసాల పారాయణం వల్ల సమాజంలో ధార్మిక విలువలు పెంపొందుతాయని, ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు చేపడుతున్న టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డిలను అభినందిస్తున్నానని కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి మహాస్వామి తెలిపారు. టిటిడి హిందూ ధర్మప్రచార పరిషత్, ఎస్వీ ఉన్నత వేదాధ్యయన సంస్థ సంయుక్తఆధ్వర్యంలో జులై 28నుండి ఆగస్టు 3వతేదీ వరకు వారణాసిలో జరిగిన శ్రీనివాస చతుర్వేదహవనం గురువారం పూర్ణాహుతితో ముగిసింది. కంచికామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి ఆశీస్సులతో లోకకల్యాణం కోసం 8రోజులు ఈ చతుర్వేద హవనం నిర్వహించారు. ఉదయం 8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు వేదహవనం, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఎస్వీఉన్నత వేదాధ్యయనసంస్థ ప్రాజెక్టు అధికారి డాక్టర్ ఆకెళ్ళ విభీషణశర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ హవనంలో కేంద్రమంత్రులు, వారణాసి ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న సినీప్రముఖులు

**తిరుమల, ఆగస్టు 3 ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం సినీప్రముఖులు దర్శించుకున్నారు. సినీ సంగీత దర్శకుడు కోటి, దర్శకుడు బి.గోపాల్ ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

# పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు

### తనది కాని భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమిలో పాగా వేయాలని చూసిన మహిళ

**విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త :** అనకాపల్లి జిల్లా కె.కోటపాడు లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి అనే మహిళ భర్తతో కలిసి నివసిస్తూ భర్త లేడని తప్పుడు పత్రాలు సృష్టించి గత కొన్నేళ్లుగా ఒంటరి మహిళా పెన్షన్ అందుకుంటుంది. ఈ ఘటన కొద్ది నెలల ముందే వెలుగులోకి వచ్చింది. ఆమె అంగన్వాడి కేంద్రంలో తన కుమారుని పేరు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రస్తుత మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామంలో సమగ్ర విచారణ జరిపి ఆమె ఒంటరి మహిళ కాదని ధృవీకరిస్తూ రిపోర్టు ఇచ్చారు. అంతే కాకుండా తనది కాని పంట భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఫిర్యాదులు చేసి వాటిలో సాగుచేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్లకు పాల్పడుతోంది. ఈ రోజు అదే గ్రామానికి చెందిన విఆర్‌పి శ్రీను తన పంట భూమిలో వేసిన టేకు మొక్కలు అన్ని నరికి వారిపై తప్పుడు కేసులు వేయడం ప్రారంభించింది. ఇలా తనకు కావలసిన వాటి కోసం తమ్ముడి వరుస అయ్యే వారిపై రేప్ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. సదరు మహిళాపై ఈ అరాచకాలకు వ్యతిరేకంగా ఏ కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఫిర్యాదు చేసిన ఆమెపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆమెపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె వెనుక ఎవరు వున్నారు. అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దొరబాబు గ్రామంలో ప్రజలతో, బాధితులతో చర్చించి మన పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకొని వెళ్లారు. సదరు మహిళ తన స్వలాభం కోసం మన మినిస్టర్ పేరు కూడా వాడుకోవడం గమనార్హం. ఈ విషయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

వార్త


కాలాన్ని అందంగా వృథా చేసే పద్ధతినే లేఖలు రాయడం అంటారు.

-జాన్‌యార్లే

# 'దోమ'ను గెలవలేమా?


ఏవరిగోల వారి ఆనందం అంటారు. దేశంలో వివిధ వ్యాధులతో కోట్లాది మంది ప్రజలు విలవిల్లాడుతుంటే మరొక పక్క వ్యూహాలు, ప్రతివ్యూహాలు, విమర్శలు, ప్రతివిమర్శలతో రాజకీయ పార్టీలనేతలు మునిగి తేలుతున్నారు. దేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. డెంగ్యూ,చికెన్‌గున్యా, స్వైన్‌ఫ్లూ తదితర విషజ్వరాలతో పాటు మలేరియా, డయేరియా, ఒకటేమిటి అన్నిరకాల వ్యాధులు ప్రజారోగ్యంపై దాడిచేస్తున్నాయి. ఈ విషజ్వరాల బారినపడి ఎందరో అసువులు బాస్తుండగా లక్షలాది మందిఆస్పత్రుల పాలవుతున్నారు. దేశంలో ప్రజారోగ్యం పరిస్థితి ఇంత తీవ్రంగాఉంటే దేశ అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటులో దీని గూర్చి కనీసం ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరం. ప్రజల పరిస్థితిని పట్టించుకునేతీరిక, ఓపిక ఉన్నట్లు కన్పించడం లేదు. ఈ వ్యాధులే కాదు కేన్సర్, ఎయిడ్స్‌వంటి ప్రాణాంతక వ్యాధులు కూడాప్రబలిపోతున్నాయి. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాల్‌కు వారూవీరు అని లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తిముందు మానవుడుఎప్పుడూ తలవంచుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులుప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. సైన్స్ ఎంతో అభివృద్ధిచెందిందని, ఎన్నో కొత్తకొత్తమందులు కనుగొంటూ సరికొత్తచికిత్స విధానాన్ని చేపడుతున్నట్లు చెప్పుకుంటున్నా మానవుని మేధాశక్తిని సవాల్ చేసి ఎప్పటికప్పుడు కొత్త జబ్బులు వస్తూనే ఉన్నాయి. ఈ యేడాది ప్రకృతి పగబట్టినట్టు వ్యవహరిస్తున్నది. అయితేఅతివృష్టి లేకుంటే అనావృష్టిగా ఉంది. ఇటీవల తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలు కుంభవృష్టి కారణంగా వరదలతో అతలాకుతలం అయ్యాయి. గోదావరి తెలుగురాష్ట్రాల్లో సృష్టించిన బీభత్సం అంతాఇంతాకాదు. ఇంకా ఆయాగ్రామాల ప్రజలు వరద ముంపు నుంచి బయటపడలేకపోతున్నారు. ఇప్పుడు వరదలు తగ్గుముఖం పట్టినా విజృంభిస్తున్న దోమలు, వాటివల్ల ప్రబలే రోగాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారంలో ఉన్న నేతలు ఎంతగా చెప్తున్నా క్షేత్రస్థాయిలో పట్టించుకునేవారే లేరు. ఈ వ్యాధులు సోకిన లక్ష్మీప్రసన్నుల సంగతిఅలావుంచినా మధ్యతరగతి, ముఖ్యంగా రెక్కాడితేకానీ డొక్కాడని రోజువారీ కూలీలు, చిన్నచితక వ్యాపారంపై ఆధారపడి జీవనం సాగించేవారి పరిస్థితి దారుణంగా ఉంది. కొత్త కొత్త వ్యాధులు వారిని గడగడలాడిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభానికి తెలంగాణ రాష్ట్రంలో కలుషితనీరు, దోమల వ్యాప్తి కారణంగా ఇప్పటివరకు దాదాపు లక్ష మందికిపైగా వాంతులు, విరోచనాలతో (గ్యాస్ట్రోఎంటర్‌ట్రైటెస్ట్) ఆస్పత్రుల పాలైనట్లు ప్రభుత్వ రికార్డులే వెల్లడిస్తున్నాయి. మరోవైపు చాపకింద నీరులా టైఫాయిడ్ విస్తరిస్తున్నది. ఇక డెంగ్యూ కేసులు గతంలో కంటే రెట్టింపుగా నమోదు అవుతున్నాయి. కొత్త నీరు వచ్చి పాతనీరు వెళ్లే క్రమంలో జలాలు కలుషితం కావడం దీనికితోడు వరదకారణంగా తాగునీటిపైప్‌లైన్‌లో లీకేజీలు ఏర్పడి కాలుష్యానికి అవకాశాలు పెరుగుతున్నాయి.నీటి అపరిశుభ్రతకూడా తోడవుతున్నది. ఇక్కడే కాదు దేశవ్యాప్తంగా కూడా వ్యాధులు పెరిగిపోతున్నాయి. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా కొన్నివ్యాధుల పరంపర కొనసాగుతూనేఉంది.పొరుగునున్న బంగ్లాదేశ్,నేపాల్, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్ తదితర దేశాల్లో డెంగ్యూ కేసులు కలవరపెడుతున్నాయి. ప్రపంచదేశాల మధ్య తగ్గిన ప్రయాణ సమయం పెరిగిన వాణిజ్యసంబంధాలతోపాటు వ్యాధులను వ్యాప్తి చేసే వైరస్‌లు అత్యంత వేగంగా దేశ సరిహద్దులు దాటుతున్నాయి.అందులోభాగంగానేడెంగ్యూ, చికెన్ గున్యా, ఎల్లోఫీవర్ వంటి వాహకజనిత వ్యాధులు ప్రపంచ దేశాలను పట్టిపీడిస్తున్నాయి. 1970కి ముందు కేవలం తొమ్మిది దేశాలకే పరిమి తమైన డెంగ్యూ చివరకు వందదేశాలకుపైగా విస్తరించింది. ఆసియా,ఆఫ్రికా, లాటిన్ అమెరికా తదితర దేశాల్లో దీని ప్రభావం మరీ ఎక్కువగా ఉంది. భారత్‌కు సంబంధించి 1960కి ముందు డెంగ్యూ బయటపడినా గత రెండు దశాబ్దాలుగా విజృంభించిపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా సంక్రమిస్తున్న వ్యాధుల్లో డెంగ్యూ ఒకటిగా చెప్పొచ్చు.అంతేకాదు ప్రపంచాన్ని వణికిస్తున్న మొదటి పది వ్యాధుల్లో డెంగ్యూ కూడా చేరిపోయిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలోనే హెచ్చరించింది.అత్యంత వేగంగా వ్యాప్తిచెందే ఇన్‌ఫ్లుయంజా, ఎబోలా, జికా,సార్స్‌లను నియంత్రించడం అత్యంత కష్టమైనపని. మహ మ్మారిగా వ్యవహరించే స్పానిష్‌ఫ్లూ 1918లో ప్రపంచవ్యాప్తంగా ఐదుకోట్ల మందిని పొట్టన పెట్టుకున్నది. మొన్న కరోనా కూడా ఎంతటి బీభత్సాన్ని సృష్టించిందో అందరికి తెలిసిందే. డెంగ్యూజ్వరాలకు ఇప్పటికీ ఖచ్చితమైన చికిత్సలేకపోవడం ఒక సమస్యగా చెప్పొచ్చు. అయితే డెంగ్యూ విస్తరణను కొంతవరకు శ్రీలంక అడ్డుకోగలిగింది.పోలియో,మశూచి వంటి మహమ్మారులను తరిమికొట్టగల మనదేశంలో డెంగ్యూను నిలువరించడం అసాధ్యమేమీకాకపోవచ్చు.పాలకపెద్దల్లో చిత్తశుద్ధి, ప్రజాచైతన్యం,అవగాహన, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యంతో వీటిని నిరోధించవచ్చనేది నిపుణులఅభిప్రాయం. ఈవ్యాధికి ప్రధాన కారణాలు. పారిశుధ్యం నిర్వహణ, దోమల ఉత్పత్తి స్థావరాలను గుర్తించి నిర్మూలించడం ద్వారా దీనిని విస్తరణకు అడ్డుకట్టవేయవచ్చు.అంతేకాదు ఈ దోమలపైయుద్ధం ప్రకటించి జాతీయస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టిప్రజల్లో విస్తృతంగాతీసుకువెళ్లాలి.మంచి నీరు కలుషితంకాకుండా పంచాయతీరాజ్, పురపాలకసంస్థలు పటిష్టమైన చర్యలుచేపట్టాలి.ప్రజారోగ్యసంరక్షణబాధ్యత ప్రభుత్వంపై మాత్రమే వదలకుండా ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈయజ్ఞంలో పాలుపంచుకోవాలి.

యజమాని కావడం కోసం సేవకుడిగా నటిస్తాడు రాజకీయ నాయకుడు.



డిగాల్

గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.



సిసిరో

## ప్రజావాక్కు

### తస్మాత్‌జాగ్రత్త

రాజకీయ ప్రవేశానికి వయోపరిమితి, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేకపోవడంతో ఎవరుపడితే వారు, రాజకీయ ఓనామాలు తెలియని వారు పార్టీలు పెంటుకుంటూ ప్రజాసేవ చేస్తామంటూ బయలుదేరుతున్నారు. ప్రస్తుత పాలకులు ఏమి చేయడం లేదని, మేము అధికారంలోకి వస్తే ప్రజల కోసం కష్టపడతామని పనులను చకచకా చేసి పడేస్తామని అరచేతిలో వైకుంఠం చూపిస్తామని ఒక్క అవకాశం ఇచ్చి చూడమని అడుగుతున్నారు. అధికారంకోసం అర్రులు చాస్తున్నారు. జట్టు కడుతున్నారు, పొత్తులుపెట్టుకుంటున్నారు.పాలకులను అధికారంలో నుంచి దింపేయాలనే కక్షతప్ప మరో లక్ష్యం లేని ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

-రాశి, హైదరాబాద్

### అశ్లీలతను అరికట్టాలి

ప్రస్తుతం ఒటిటిలహవా కొనసాగుతోంది. ఒటిటిలు వచ్చాక ప్రజలు సినిమాలని సినిమా థియేటర్‌కి వెళ్లి చూడడం తగ్గించి వేసి కుటుంబ సమేతంగా ఇంట్లోనే చూడడం ప్రారంభించారు. ఒటిటిలకి సెన్సార్ కట్‌లు లేకపోవడం వల్ల తమ వ్యూవర్‌షిప్ కోసం సినిమాలని, వెబ్‌సిరీస్‌లను అశ్లీలతతో కూడిన అలాగే అసాంఘిక కార్యకలాపాలతో కూడిన కంటెంట్‌తో డైరెక్ట్‌గా రిలీజ్ చేస్తున్నారు.ఇలాంటి వాటిని కుటుంబ సమేతంగా చూసేటప్పుడు చాలా ఇబ్బందిగా ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ వచ్చాక ప్రపంచం మొత్తం అరచేతిలోకి వచ్చేసింది. ఇప్పుడు పిల్లలు, పెద్దలు అని తేడాలేకుండా ప్రతి ఒక్కరి చేతిలోకి స్మార్ట్‌ఫోన్ వచ్చేసింది. కాబట్టి ఒటిటిలని సెన్సార్ షిప్ పరిధిలోకి తెచ్చి అశ్లీలతను అరికట్టే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-బోయ వీరస్వామి, సోగనూర్, కర్నూలు

### బోగీల సంఖ్య పెంచాలి

రైళ్లు భారత ప్రజల జీవనాడులుగా పేరు గావించినవి. మొన్నటి కరోనా లాక్‌డౌన్ ఎత్తివేసిన తరువాత క్రమక్రమంగా అన్ని రైళ్లను పునరుద్ధరించారు. కానీ ఉన్నత తర గతి ప్రజలు ప్రయాణించే ప్రీమియం రైళ్లుఎక్కువగా అన్ని మార్గాల్లో ప్రవేశపెడుతున్నారు.సాధారణ మెయిల్, ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లనుపూర్తిస్థాయిలో నడుపుటలేదు. ప్యాసింజర్ రైళ్లను రద్దు చేసి అవే రైళ్లను ఎక్స్‌ప్రెస్ రైళ్లుగామార్చి సాధారణ బోగీలను తగ్గించడంతో పేదలురైళ్లలో ప్రయాణించడం కష్టదాయకంగా ఉంది.

-ఎ. వేణుమాధవ్, హైదరాబాద్

### ఫేక్‌న్యూస్‌పై చర్యలు చేపట్టాలి

దేశవ్యాప్తంగా ఈఫేక్‌న్యూస్‌లతో అనేక ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి. మణిపూర్‌లో మొదలైన సంఘటనతో ఒక మతం మీద మరొక మతంవారు వారి ఇష్టంవచ్చినట్లు గూగుల్ నుండి ఫొటోస్ తీసుకొని పిచ్చి పిచ్చి రాతలు రాస్తూ దేశవ్యాప్తంగా మతకల్లోలాలు రేపేదిశగా ప్రయత్నాలుచేస్తున్నారు.ఇది దేశాన్ని పెద్దఎత్తున నష్టానికి గురి చేస్తుంది. ఈ ఫేక్‌న్యూస్ చేసేవారిపై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవడం ఎంతైనా అవసరం. అలాగే అది నిజమో అబద్ధమో తెలియకుండానే దేశవ్యాప్తంగా దాన్ని షేర్ చేయడం వల్ల వివిధ మతాలు ఘర్షణలకు సిద్ధమవుతున్నాయి. జ్ఞానవంతులు తమకు షేర్ చేయబడిన విషయాన్ని పూర్తిస్థాయిలో వాస్తవాలు తెలుసుకొని ఇతరులకు పంపించడం మంచిది. లౌకిక దేశాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరులమీద ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేటజిల్లా

### భూ వివాదాలు అరికట్టాలి

రాష్ట్రప్రభుత్వం ఆధ్వర్యంలో పేదలకు పంచిన ఇండ్ల స్థలాల వివరాలు స్థానిక తహసీల్దార్ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచాలి. ఇండ్ల స్థలాల విషయంలో కాలనీలలో భూమి కబ్జాలు జరుగుతున్నాయి. పోలీసు స్టేషన్‌వరకు సమస్యలు వెళ్తున్నాయి. కనుక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇండ్ల స్థలాల పట్టా వివరాలు విస్తీర్ణం కొనుగోలు అమ్మకం దారుల వివరాలు సరి చేయాలి. భూమి వివాదాలు చాలా పెద్దఎత్తున జరుగుతున్నాయి. కనుక ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి.

-రాపాక రవీందర్, జనగాం

### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు వచ్చే వందలాది మంది రోగులకు సరైనవైద్యం అందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షమెప్పుడు?

**మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడంవల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు.**

**ఎస్. రామ కిష్టయ్య**

భారీ వరద నీరు తట్టుకునేలా, వరద తాకిడి నుండి కడెం ప్రాజెక్టును కాపాడుకునేలా శాశ్వత పరిష్కారం కోసం చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితం అయ్యాయి. ఇటీవల ఇంజినీర్ ఇన్‌చీఫ్ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్, స్టేట్ డ్యాంసేఫ్టీ ఆఫీసర్లు ప్రాజెక్టును సందర్శించి ఆధునీకరణకు సంబంధించి చేసిన సూచనలు ఆచరణకు దూరంగా ఉన్నాయి. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ. 225 కోట్లతో చేసిన 36 ప్రతిపాదనలకు ఆమోదం లభించి, నిధులు మంజూరై కార్యాచరణ ప్రణాళిక అమలైతే, కడెం ప్రాజెక్టు ఆధునీకరణకు మోక్షం లభించనుంది. ఆదిలాబాద్ జిల్లాలోని 25వేల హెక్టార్ల వ్యవసాయ భూమికి నీరందించే లక్ష్యంతో అవిభక్త ఆదిలాబాద్ జిల్లా, ప్రస్తుత విభక్త నిర్మల్ జిల్లాలో గోదావరి నది ఉపనది అయిన కడెం, గోదావరి నదిలో కలిసే ప్రదేశంలో నిర్మల్ పట్టణం నుండి 40 కి.మీ దూరంలో పెద్దూరు గ్రామం వద్ద కడెం ప్రాజెక్టు నిర్మించారు. 1944లో నిజాం ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు తయారు చేయగా 1949 నుంచి 1952 మధ్యకాలంలో ప్రాజెక్టు నిర్మితమైంది. ఆ ప్రాంత నాయకుడు కడెం నారాయణ రెడ్డి జ్ఞాపకార్థం కడెం నారాయణరెడ్డి ప్రాజెక్టుగా అధికారికంగా నామాంకితమయింది. ఆదిలాబాద్ జిల్లా బోర్డు సమీపంలోని పొచ్చెర, ఇచ్చోడ వద్ద ఉన్న కుంటాల జలపాతం వరద నీరు ప్రాజెక్టులోకి చేరడంతోనే మొదలవుతోంది. కడెం ప్రాజెక్టు మొదట 5.5 టిఎంసిల సామర్థ్యంతో కొన్ని గేట్లు 2.50 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జి కెపాసిటీతో నిర్మించారు. ఇది ఎడమ, కుడి కాలువల ద్వారా అనేక మండలాలకు నీరును అందిస్తుంది. ఎడమ కాలువ ద్వారా పెద్ద బెల్లాల్, చిన్న బెల్లాల్, చిట్యాల్, కొండుకూర్, కన్నాపూర్, మోరిగూడెం, పాత కొండుకూర్, ఉప్పరగూడెం, చిన్నాశిబిరం, పెర్కపల్లి, కడెం మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. కుడికాలువ ద్వారా జన్నారం, దండేపల్లి, తాళ్లపల్లి, మ్యాదార్‌పేట్, లక్సెట్టిపేట మండలాలకు చెందిన గ్రామాలకు నీరు ప్రవహిస్తుంది. 1984లో శ్రీరాంసాగర్ నార్తు కెనల్ సరస్వతీ కాలువ నుండి కడెం ప్రాజెక్టుకు లింకు చేశారు. దీంతో మొత్తం 68వేల ఎకరాల ఆయకట్టుకు కడెం ప్రాజెక్టు నుండి నీరు అందుతుంది. కడెం ప్రాజెక్టు దిగువన ఐదారు కిలోమీటర్ల దూరంలో కడెం నది గోదావరిలో కలుస్తుంది. అలా ప్రస్తుతం ఈ డ్యామ్ 68వేల హెక్టార్ల వ్యవసాయానికి సాగునీటి అవసరాలను తీరుస్తుంది.1958 ఆగస్టు 30, 31న వచ్చిన వరదకు ప్రాజెక్టు కొట్టుకుపోయింది. 5.19 లక్షల క్యూసెక్కుల వరద వచ్చి ఉంటుందని అప్పటి అధికారులు అంచనా వేశారు. తర్వాత ప్రాజెక్టు ఎత్తును 1.20 మీటర్ల



పాతవి, కొత్తవి కలిపి 18 గేట్లు 3.28 లక్షల క్యూసెక్కుల డిశ్చార్జ్ కెపాసిటీతో ప్రాజెక్టును 1959 నాటికి పునర్నిర్మాణం చేశారు.మళ్లీ 1995లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల వరద తాకిడికి కడెం ప్రాజెక్టు రెండు గేట్లు కొట్టుకుపోయాయి. పొచ్చెర,కుంటాల, బజార్ హత్నూర్ ప్రాంతాల్లో గుట్టలపై నుండి వచ్చే వరద నీరు చేరుతుండటం, ఇసుక మేటలు వేస్తున్న కారణంగా యేటా మామూలు రుతుపవన వర్షాలకే ప్రాజెక్టు నిండుకుండగా మారుతున్నది. ప్రస్తుతం కడెం ప్రాజెక్టు గరిష్ట ఎత్తు700 అడుగులు కాగా, గతంలో గరిష్టంగా 2.90 లక్షల క్యూసెక్కుల వరద రాగా, గత యేడు కురిసిన భారీ వర్షాలకు ఒకేసారి ఐదు లక్షల క్యూసెక్కుల పైన వచ్చిన కారణంగా అధికమైన నీరు గేట్ల పైనుండి పడిన నేపథ్యంలో అధికారులు చేతులెత్తక తప్పని పరిస్థితి ఏర్పడింది. ప్రాజెక్టు ఎడమ కాలువకు గండిపడటంతో భారీగా వరద నీరుబయటకు వెళ్లిపోయి ఊపిరి పీల్చుకునేలా చేసింది. మొత్తం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 7.6 టిఎంసిలు కాగా, మొత్తం గేట్లు కిందికి దిగని కారణంగా 40 టిఎంసిలకుపైగా వరద నీరు గోదావరి పాలైంది. ప్రాజెక్టు రెండో గేటు, మూడో గేటుకు సంబంధించి కౌంటర్వేటర్లు వరద ఉధృతికి పూర్తిగా దెబ్బతిన్నాయి. వరదనీటిలో మునిగి తొమ్మిది జర్మనీ గేట్లకు నష్టం కలిగింది. ఏడు స్వదేశీ గేట్లు చెడిపోయాయి. దాదాపు రూ.ఏడు కోట్ల మేరకు నష్టం వాటిల్లింది. ఇక ఈ యేడు కూడా అదే పరిస్థితి పునరావృతమై, 2,3,6,8 మొత్తం నాలుగు గేట్లు తెరుచుకోక, 14గేట్ల ద్వారా కాకుండా మిగిలిన వరద నీరు ఓవర్‌ఫ్లో అయింది. ఇన్‌ఫ్లో తగ్గి ప్రమాదం నుండి గట్టెక్కడం జరిగింది. స్వప్న ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో గేట్ల ఎత్తివేత, ఆపరేషన్ పనులు చేపట్టారు. క్రేన్‌ఫుల్ లిఫ్ట్, మాన్యువల్ లేబర్ సాయంతో యుద్ధప్రాతిపదికన మరమ్మత్తులు చేపట్టారు. అయితే జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రాజెక్టు గేట్ల పరిస్థితిని ప్రత్యేక నిపుణుల బృందం పరిశీలించింది. డ్యాంసేఫ్టీ రివ్యూ ప్యానెల్, స్టేట్ డ్యాం సేఫ్టీ ఆర్గనైజేషన్ సంబంధిత 24 మంది నిపుణులు కడెం ప్రాజెక్టు సందర్శన గావించి పరిస్థితిని పరిశీలించారు. రెండు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. మళ్లీ వరదలొస్తే ప్రమాదం వాటిల్లకుండా తీసుకోవాల్సిన చర్యలపై సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ నిపుణులు గత సంవత్సరమే పలు ప్రతిపాదనలు చేశారు. కడెం ప్రాజెక్టును సపోర్టు ఫర్ ఇరిగేషన్ మాడ్రనైజేషన్ ప్రోగ్రామ్ (సింప్) పరిధిలోకి చేర్చి రూ.225కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఈ స్కీముకు ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆర్థిక సహకారం లభించింది. ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే రూ.225 కోట్లు మంజూరవుతాయి. ప్రధాన కాలువ పూర్తిస్థాయిలో మరమ్మతు చేయడం వల్ల వరద నీరు వేగంగా కిందికి వెళ్తుంది. దీంతోపాటు డిస్ట్రిబ్యూటరీలు, కాలువల లైనింగ్ పనులు కూడా చేపట్టనున్నారు. సదరు ప్రతిపాదనలకు పరిపాలనా మంజూరు లభించినా, టెక్నికల్ సాంక్షన్ రావాల్సి ఉంది. అది మంజూరైతే తప్ప మరో మార్గం లేదు. ●

# ఈ సమావేశాల్లోనైనా బిసిలకు న్యాయం జరిగేనా?

**నేదునూరి కనకయ్య**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలైనప్పటికీ జనాభాలో 50శాతం ఉన్న బిసిలకు రాజ్యాధికారంలో వాటా ఇవ్వకపోవడం వల్ల బిసిలకు సామాజిక ఆర్థిక రాజకీయ పంపిణీ న్యాయం అందని ద్రాక్షే అయింది. ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంలో ప్రభుత్వాలు పాలకులు బిసిలకు స్వల్పకాలిక పథకాలు ప్రకటించి ఆశించిన మేరకు నిధులు కేటాయించక ఆశల పల్లకిలోకి తోసి అయోమయ విషవలయంలోకి నెట్టివేసే సంస్కృతి రాజ్యమేలుతుంది. సంతుష్టీకరణ జమిక్కులని ప్రదర్శించి మభ్యపెట్టే వాగ్దానాలతో ఓటు బ్యాంకుగా వాడుకునే సంస్కృతి నెలకొన్నది. రాజకీయపార్టీలు ఎన్నికలప్పుడే బిసి జపం చేస్తూ సార్వత్రిక ఎన్నికల్లో చట్టసభల్లో పోటీ చేయడానికి టిక్కెట్లు కేటాయింపులో బిసిలపట్ల వివక్ష పాటించడంవల్ల ఎంబిసిలు కులవృత్తిదారులు చట్టసభల్లో ప్రవేశించలేదు. ఎన్నికల సమయంలో పాలక పార్టీలు ప్రతిపక్ష పార్టీలు బిసి సాధికారితపై ఇచ్చిన మాటలు నీటి మూటలైనాయి. సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభఅసెంబ్లీ అభ్యర్థులుగా బిసిలకు టికెట్లు నిరాకరించడంపాలక పార్టీ ప్రతిపక్ష పార్టీల రాజకీయ విధానమైంది. గెలుపు గుర్రాల పేరున జాతీయ, ప్రాంతీయ,ఉపప్రాంతీయ పార్టీలు ధనస్వాములకు, స్కాం వీరులకు, మాఫియా డాన్‌లకు, రియల్ వ్యాపారులకు, పెట్టుబడిదారులకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, కార్పొరేట్ వేత్తలకు, నేరచరితులకు టికెట్ల కేటాయింపులలో పోటీ పడడంవల్ల రాజకీయ రంగం అవినీతిమయమైంది. రాజకీయాల్లో బిసిలు అంటరాని వారుగా పరిగణించే ధోరణులు ప్రబలడం పట్ల సామాజిక ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఎన్నికల్లో విజయం సాధించడానికి ధనప్రభావం అగ్రవర్ణకుల ప్రభావం గీటు రాయికావడం గమనార్హం. దేశ జనాభాలో 10 శాతానికి కంటే తక్కువ ఉన్న అగ్రకులాలవారు చట్టసభల్లో ప్రవేశించి రాజ్యాధికారం చెలాయిస్తున్నారు.జనాభాలో దాదాపు 56 శాతం ఉన్న బిసిలు రాజ్యాధికారానికి దూరంగా ఉన్నారు. కనీస వసతులు లేక దారిద్ర్యరేఖ కింద జీవిస్తున్నారు. విద్య, వైద్యసౌకర్యాలు అవస్థాపన సౌకర్యాలు అందుబాటులోలేక పేదరికం, నిరుద్యోగం నిరక్షరాస్యత అల్పపౌష్టికాహారం, అనారోగ్య సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రజాస్వామ్యదేశంలో అన్ని కులాల వారికి వారి జనాభా నిష్పత్తి ప్రకారం ప్రజాస్వామిక ప్రాతినిధ్య వాటా కల్పించాలి. దేశంలో స్వేచ్ఛా సమానత్వం సౌభ్రాతృత్వం సమాన అవకాశాలు అందరికీ కలిపించినప్పుడే సామాజిక న్యాయం సామాజిక సమానత్వం, సమైక్యత సమగ్రత ఆర్థిక సమానత్వం, సౌభ్రాతృత్వం శాంతి నెలకొంటుంది. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు, బిసిల ప్రాతినిధ్యం, దేశంలో బిసిలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు, రాజకీయ హక్కుల భద్రత కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల సేకరించిన గణాంకాల ప్రకారం 75 ఏళ్ల స్వాతంత్ర్య భారత్‌లో రాజకీయ రంగంలో బిసిల ప్రాతినిధ్యం 14 శాతం దాటలేదని వెల్లడించింది. కేంద్ర మంత్రివర్గంలో, రాష్ట్ర మంత్రివర్గంలో, లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌లో బిసిల ప్రాతినిధ్యంపై జరిగిన సర్వేలో ఆసక్తికరమైన అంశాలు వెలువడ్డాయి.దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు రాజకీయ రంగంలో ప్రాతినిధ్యం 14 శాతం మించకపోవడంవల్ల బిసిల సంక్షేమం అభివృద్ధి ఆశించిన మేరకు జరగలేదు. 75యేళ్ల ప్రజాస్వామ్య గణతంత్ర భారత్‌లో రాజ్యాంగ లక్ష్యాలైన సామాజిక, ఆర్థిక, రాజకీయ పంపిణీ న్యాయం, బిసిలకు జరగలేదు. ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్స్ ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో బిసిలకు అన్యాయం జరగడం శోచనీయం. బిసిలు అన్నిరంగాల్లో నిర్లక్ష్యం రాజ్యాంగంలో చట్టసభలకు ఎస్సీ, ఎస్టీలకు సీట్ల రిజర్వేషన్స్ ప్రవేశపెట్టి దేశ జనాభాలో 56శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో సీట్లు రిజర్వేషన్స్ ప్రవేశపెట్టక అణచివేశారు.దేశంలో ఉద్యోగ రంగంలో బిసిల వాటా తొమ్మిది శాతం. పారిశ్రామిక రంగంలో బిసిల వాటా ఒక శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల్లో బిసిల వాటా ఐదు శాతం దాటలేదు. ప్రపంచంలో అనేక దేశాల ప్రభుత్వాలు పీడిత తాడిత దళిత ఉపేక్షిత వర్గాలను సామాజిక ఆర్థిక రాజకీయ వైద్యవిద్య రంగాల్లో సమగ్రవికాసం కోసం కృషిచేస్తూ ఉంటే మనదేశంలో పీడిత కులాలను అణచివేయాలని చూడడం రాజ్యాధికారానికి దూరంగా ఉండడం వల్ల రాజ్యాంగ లక్ష్యాలైన అందరికీ విద్య అందరికీ వైద్యం, అందరికీ ఉపాధి అనేది అందని ద్రాక్షగా మారింది. బిసి సాధికారిత అధ్యయన కమిటీ కేంద్ర ప్రభుత్వం 75 ఏళ్లస్వాతంత్ర కాలంలో దేశ జనాభాలో 56 శాతం ఉన్న బిసిల సామాజిక ఆర్థిక, రాజకీయ, విద్యవైద్య రంగాలలో శాస్త్రసాంకేతిక వ్యాపార వాణిజ్య ఉద్యోగ రంగాల్లో సాధించిన ప్రగతి పురోగతి మీద అన్నిరంగాల్లో బిసిలు ఎదుర్కొంటున్న సమస్యల మీద, బిసిల అభివృద్ధి సంక్షేమం కొరకు అమలైన చట్టాల ఫలితాల పట్ల సామాజిక వేత్తలు, ఆర్థికవేత్తలు పాలనావేత్తలు న్యాయనిపుణులతో అధ్యయన కమిటీ వేసి బిసిల సాధికారిత పట్ల సమగ్ర అధ్యయనం చేయాలి. బిసిల జనాభా గణన కులాలవారీగా జనాభా గణనచేసే కులాల వారిగా పథకాలు రూపొందించాలి. బిసిలకు సబ్‌ప్లాన్ అమలు చేయాలి. బిసిల జనాభా నిష్పత్తి ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. లోక్‌సభ రాజ్యసభ, రాష్ట్ర అసెంబ్లీ కౌన్సెలింగ్‌ల్లో బిసిలకు సీట్లు రిజర్వు చేస్తూ పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలి. 75 ఏళ్లలో చట్టసభల్లోకి ప్రవేశించని కులాలకు రాజకీయ ప్రాతినిధ్యం కలిపించాలి. జనాభాలో బిసిల వాటా ఎంతో రాజ్యాధికారంలో అంతే వాటా ఇవ్వాలి. బిసిలకు రాజ్యాంగం ప్రాథమిక హక్కులు రాజకీయ హక్కులు ఎన్నిక విధానం, రిజర్వేషన్స్ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల ఏర్పాటు, కేంద్ర రాష్ట్ర ఉమ్మడి జాబితాస్థానిక సంస్థల పరిపాలన విధానాల మీద నిపుణుల చేత శిక్షణా తరగతులు నిర్వహించి రాజ్యాంగంపట్ల అవగాహన చైతన్యం కలిగించాలి. కేంద్రప్రభుత్వం జనాభాలో 56 శాతం ఉన్న బిసిలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలి. 56 శాతం జనాభా ఉన్న బిసిలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కలిపించడానికి రాజ్యాంగాన్ని సవరించాలి. పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి బిసిల రాజ్యాధికార సాధనకు ఉపక్రమించాలి. బిసిల అభివృద్ధే దేశాభివృద్ధి దిశగా ప్రభుత్వం కార్యాచరణతో సంక్షేమ భారత్ నిర్మాణానికి సమాయత్తం కావాలని ఆశిద్దాం. ●

# అంతర్జాతీయ శాంతి కోసం పాటుపడాలి!

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా గతంలో ఇది రష్యా ప్రాపకంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9, కమ్యూనిస్టు దేశంగా మారింది. రాజధాని ప్యాంగాంగ్. భాష కొరియా, ఖనిజాలు, లోహ ఉత్పత్తులు ప్రధాన ఎగుమతులు. దక్షిణ కొరియా ఆగస్టు 15న గణతంత్ర రాజ్యం అయింది. రాజధాని సియోల్. వ్యవసాయం ప్రధాన వృత్తి. వరి వారి ముఖ్యపంట. ఈ రెండు దేశాలు ఆసియా ఖండంలోనివే. తూర్పు ఆసియాలో రెండు దేశాలు ఉన్నా ఇప్పటికీ వైరుధ్యాలు ఉన్నాయి. ఒక దేశం అంటే మరో దేశానికి పడదు. దక్షిణ కొరియా కంటే ఉత్తర కొరియా బలమైనది. అందు నిమిత్తమే దక్షిణ కొరియాను బెదిరిస్తూ ఉంటుంది. దక్షిణ కొరియాకు అగ్రరాజ్యం ఊతం. ఉత్తర కొరియాకు చైనా సహాయం. ఇప్పుడిప్పుడే చైనా మూలంగా రష్యా కూడా సహకారం అందిస్తోంది. 1950-1953 మధ్యకాలంలో రెండు దేశాల మధ్య యుద్ధం జరిగింది. ఇటీవల చైనా ప్రతినిధుల బృందం ఉత్తరకొరియాలో జరిగిన కొరియా యుద్ధం ముగింపు ఉత్సవాలలో పాల్గొంది. ఆ యుద్ధంలో విజయం ఉత్తర కొరియాను వరించింది. అది చూసుకుని ఉత్తర కొరియా మురిసిపోతోంది. తమదే బలమైన దేశమని దాని ఉద్దేశం. చైనాతో సహకారాన్ని కోరుకుంటున్నట్లు చైనా, ఉత్తర కొరియా వినూత్నమైన ఒరవడికి శ్రీకారం చుట్టాయని ఉత్తర కొరియా పేర్కొంది. ఉత్తర కొరియాకు విచ్చేసిన చైనా ప్రతినిధులకు కిమ్‌జాంగ్ ఉన్ ఘనమైన స్వాగతం పలికారు. ప్రతి ఒక్కరితో ఆత్మీయంగా మసలుకొని, రెండు దేశాలు దగ్గర కావడాన్ని మరింత మిత్రత్వంతో ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా చైనా, కొరియా ప్రతినిధులు నిర్ణయించారు. మంచి సయోధ్య ఇరువురం పంచుకుందామని, అంతర్జాతీయంగా ఉన్న క్లిష్ట పరిస్థితులు (రష్యా, ఉక్రెయిన్ యుద్ధం) కలిసి ఎదుర్కోవాలని ప్రతినబూనాయి. ఇదంతా బాగానే ఉంది. కానీ రెండు దేశాలు ఎందులోనూ తగ్గవు. సహకారం మామూలే. అయితే విశ్వంలో సూపర్ పవర్‌గా ఉండాలని రెండు దేశాలు తలపోస్తున్నాయి. ప్రస్తుత పరిస్థితులలో ఉత్తరకొరియా, దక్షిణ కొరియాను భయభ్రాంతులకు గురి చేస్తూ క్షిపణుల ప్రయోగం, బాంబులతో ప్రయోగం చేస్తూ ఆందోళన సృష్టిస్తోంది. అయినా దక్షిణ కొరియా వెరవలేదు. అగ్రదేశం దక్షిణ కొరియాకు ప్రధాన అండ. అందు నిమిత్తమే ఉత్తర కొరియా ఏమి పాలుపోక చైనా పంచన చేరి మా మధ్యసహకారం ఒక కొత్త శిఖరాలకు చేరుతుందని ప్రకటించింది. ఉత్తర కొరియా ఎన్ని కుతంత్రాలు పన్నినా దక్షిణ కొరియాను ఏమి చేయలేదు. ఆ దేశంపై బాంబులు ప్రయోగించడం, గగన తలంపై విహరించడం, ఆ దేశానికి ఒకింత భయాన్ని సృష్టించగలదు. అంతకు మించి ఏమి చేయలేదు. అమెరికా అండ ఉన్నంతవరకు ఉత్తర కొరియా, దక్షిణ కొరియాను



నిలువరించలేదు. ఆసియాలోనే ఈ రెండు దేశాలు ఉన్నా దక్షిణ కొరియా పట్ల, ఉత్తర కొరియా సయోధ్య చూపించాల్సిందిపోయి యుద్ధ వాతావరణాన్ని సృష్టించింది. దక్షిణ కొరియా సహజంగా సౌమ్య దేశం. ఎటువంటి అపకారం ఆ దేశం నుంచి రాదు. పౌరులు కూడా భక్తిభావంతో ఉంటారు. అదే ఆ దేశానికి శ్రీరామ రక్షగా నిలుస్తోంది. ప్రజల వృత్తి ప్రధానంగా వ్యవసాయం. వరి బాగా పండుతుంది. వరి ద్వారా గణనీయ అభివృద్ధి దక్షిణ కొరియా సాధించింది. అదే ఉత్తరకొరియాకు మంట. అందుకనే దక్షిణ కొరియాతో ఎప్పుడూ యుద్ధ వాతావరణం సృష్టిస్తూ ఉంటుంది. చైనా, ఉత్తర కొరియా స్నేహం ఎప్పుడు ఊడుతుందో చెప్పలేం. రెండు దేశాలు కలవడం వెనుక అగ్రరాజ్యాన్ని నిలువరించాలనే. అందునిమిత్తమే చైనా, రష్యాతో కూడా సయోధ్య నెరపింది. ఉత్తర కొరియా కూడా చైనా, రష్యా స్నేహాన్ని స్వాగతించింది. ఈ మూడు దేశాలు కూడబలుకున్న అమెరికాను నిలువరించలేవు. అమెరికా బలం సాటిలేనిది. ఇప్పటికీ యుద్ధంలో ఉక్రెయిన్, రష్యాతో పోరాడుతూ ఉందంటే అది అగ్రరాజ్య సహాయమే. ఈ విషయం అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. ఇక్కడ ఉత్తరకొరియా, ఒక్కటే తెలుసుకోవాలి. సమయానుకూలంగా వచ్చే స్నేహాలు ఎంతోకాలం నిలబడవు. అమెరికాతో దౌత్యం వహించి రష్యా, ఉక్రెయిన్ యుద్ధం నిలుపుదల చేయాలి. రష్యా కూడా పెద్ద మనసు చేసుకుని అమెరికాలో పర్యటించి, యుద్ధం ముగియాలని, శాంతి వీచికలు పూయించడానికి మేము సిద్ధం అని చెప్పాలి. కాని రష్యా ఆ పని చేయదు. రష్యా అడిగితే అమెరికా యుద్ధం ఆపాలనే యోచనలో ఉంది. అమెరికాతో ఎలాగు పొసగదు. కాబట్టి రష్యా, చైనాతో సంబంధాలు నెరపుతోంది. చైనా ఒక్క రష్యాతోనే కాకుండా ఉత్తర కొరియాతో కూడా స్నేహబంధం పటిష్టం చేసుకుంటోంది. ఉత్తర కొరియా ఎన్ని క్షిపణులు, బాంబులు దక్షిణ కొరియాపై ప్రయోగించినా అవి అన్నీ నిరూపయోగమే. ఇప్పుడు విశ్వంలో ఉద్రిక్తతలు కాదు, శాంతి కావాలి. రష్యా, ఉక్రెయిన్ యుద్ధం ఎవరైతే నిలుపుదల చేస్తారో వారే విశ్వంలో హీరోలు. భారత్ ఎప్పుడూ శాంతిపక్షమే. ప్రస్తుతం చైనా, ఉత్తర కొరియా, భారత్, అమెరికా దేశాలే యుద్ధాన్ని ఆపగలవు. చైనా, ఉత్తర కొరియాల కుటిల నీతులు భారత్‌కు బాగా తెలుసు. అందుకనే ఈ దేశాల మధ్య ఉండాలంటే అమెరికానే ఉండాల్సిందే. మరి ఉత్తర కొరియా, చైనాల స్నేహం ఎంతకాలం నిలుస్తుందో చెప్పలేం. చైనా తమ పబ్బం గడుపుకోవడానికి ఉత్తర కొరియాను మంచి చేసుకుందామనేది నగ్నసత్యం. ఏదిఏమైనా మారుతున్న అంతర్జాతీయ పరిణామాలు దేశాల మధ్య సఖ్యత చూపాలి. దేశాల మధ్య చిత్తశుద్ధి ఉండాలి. నాయకులు ప్రజా సంక్షేమము పాటించాలి. పౌరులు బాగుంటే దేశాలు బాగుంటాయి. దేశాలు పోరాటాలు చేస్తే పౌరులు విసిగించుకుంటారు. ఆయా దేశాలపట్ల గౌరవం పోతుంది. కనుక దేశాలు శాంతిబాట పట్టాలి. శాంతినే కోరుకోవాలి. యుద్ధాన్ని కాదు. కవ్వింపు చర్యలు విడనాడాలి. ఒక దేశాన్ని అణగద్రొక్కాలనే ప్రయత్నం చేయరాదు. ఇది విశ్వంలోని అన్ని దేశాలు గ్రహించాలి. అంతర్జాతీయ శాంతి పెంపొందించుకోవాలి. దాని కొరకు పాటుపడాలి. విశ్వం శాంతిగా ఉంటే ప్రజలు సుఖంగా ఉంటారు. ●

04-08Pg5:Layout 1 1/1/02 7:25 AM Page 1



# పట్నాయక్‌కు మోడీఫోన్

## అవిశ్వాసం, ఢిల్లీ ఆర్డినెన్స్‌లపై బిజెపికి బిజెడి మద్దతు

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** పార్లమెంటు వర్షాకాల సమావేశాల్లోనెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు అధికారపక్షం నడుంబిగించింది. ఇప్పటివరకూ సభలో స్పష్టమైన ప్రకటన చేయాలని, సమగ్రచర్చకు పట్టుబట్టిన ప్రతిపక్షం ఏ రూల్ కింద అయినా చర్చకు సిద్ధమేనని ప్రకటించడం కొంత ఊరటనిచ్చింది. అయితే మణిపూర్‌సమస్యపై నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు ప్రధానిమోడీ స్వయంగా రంగంలోకి దిగారు. ఇందులోభాగంగానే తన మిత్రపక్షంగా భావిస్తున్న బిజుజనతాదళ్ అధ్యక్షుడు ఒడిశా సీఎం నవీన్‌పట్నాయక్‌తో సంభాషించారు. అంతేకాకుండా విపక్షాలు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై అధికారపక్షానికి మద్దతివ్వాల్సిందిగా కూడా కోరారని సమాచారం. బిజెపి ఆధ్వర్యంలోని ఎన్డీయే ప్రభుత్వానికి అవిశ్వాస తీర్మానంపరంగా సంపూర్ణ మద్దతు ఇస్తామని బిజెడి అంగీకరించింది. మోడీతో నవీన్ ఫోన్ సంభాషణలతో మొత్తం సీన్ మారిపోయిందని పరిశీలకులు పేర్కొంటున్నారు.

పట్నాయక్ తన పార్టీ సహచరులతో మాట్లాడి మూడు పంక్తులతో కూడిన విప్‌ను జారీచేయాలని ఆదేశించినట్లు సమాచారం. అవిశ్వాసానికి వ్యతిరేకంగా ప్రభుత్వానికి మద్దతుపలకాలని



పట్నాయక్ సూచించారు. అంతేకాకుండా ఢిల్లీ ఆర్డినెన్స్‌కు సైతం ఎన్డీయేకే మద్దతివ్వాలని నిర్ణయించారు. వాస్తవానికి మోడీకి, బిజెడి అధినేతకు మంచి మైత్రీబంధం ఉంది. పార్టీ రాజకీయాలకు అతీతమైన స్నేహం వారిద్దరిమధ్య ఉంది. ఇద్దరూ కూడా అభివృద్ధి కాంక్షించే రాజకీయవేత్తలు కావడం కీలకం. బిజెడి ఇపుడు అవిశ్వాసానికి వ్యతిరేకంగా ఉంది. ఢిల్లీ ఆర్డినెన్స్‌లో ప్రభుత్వానికి మద్దతుగా నిలిచింది. రాష్ట్రంలో ఈరెండుపార్టీలు కీలక అంశాల్లో భిన్నధృవాలుగా ఉన్నప్పటికీ దేశ రాజకీయాల్లో మాత్రం స్నేహబంధం కొనసాగిస్తున్నాయి. మరోపక్క మణిపూర్ హింసపై చర్చకు పట్టుబడుతుండటంతో అసహనం వ్యక్తంచేసిన స్పీకర్ ఓం బిర్లా సద్దుమణిగేంతవరకూ సభకు రానేరానని తెగేసి చెప్పడంతో వైఎస్‌ఆర్‌సి ఎంపి మిధున్‌రెడ్డి, బిజెపి ఎంపి కిరీట్‌సోలంకిలు చైర్‌పర్సన్‌లుగా వ్యవహరించారు. ప్రధానమంత్రినుంచి ప్రకటనరావాల్సిందేనని పట్టుబట్టారు. హోంమంత్రి అమిత్‌షా మణిపూర్‌సమస్యపై ప్రకటనకు సిద్ధం కాగాప్రధాని మాత్రమే ప్రకటన చేయాలని వారుపట్టుబట్టారు. మధ్యాహ్నం వరకూ మిథున్‌రెడ్డి స్పీకర్‌గా వ్యవహరించగా భోజనవిరామం తర్వాత సోలంకి సభను కొనసాగించారు. రెండుసార్లు కూడా అటు బిజెపి, ఇటు ఇండియా కూటమి సభ్యులుపరస్పర నినాదాలతో సభలు హోరెత్తిపోయాయి.



# ఎన్సీపి చీలికతో కాంగ్రెస్‌కే రానున్న ప్రతిపక్షనేత పదవి!

**ముంబయి, ఆగస్టు 3:** మహారాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత హోదాను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వేచిచూసే ధోరణిలో ఉంది. అసెంబ్లీలో 45 మంది ఎమ్మెల్యేలతో ఏకైక అతిపెద్ద పార్టీగా ఉన్నప్పటికీ ప్రధాన ప్రతిపక్ష హోదాకోసం పార్టీ వేచిచూడాల్సివస్తోంది. అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ కాంగ్రెస్ ప్రతినిధి బృందానికి అధికారికంగానే ఈ సమాచారం అందించారు. ఎన్సీపీలో చీలిక ఉన్నట్లుతనకేమి అధికారిక సమాచారం లేదని, రికార్డుకూడా రాలేదని తనవద్ద ఉన్న రికార్డులప్రకారం ఎన్సీపీ అతిపెద్ద ప్రతిపక్షంగా నిలుస్తోందని చెప్పారు. మొత్తం 288 మంది సభ్యులున్న అసెంబ్లీలో 54 మంది ఎమ్మెల్యేలు ఎన్సీపీకి ఉన్నారు. ఈకారణంగా ఎన్సీపీకి ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే న్యాయపరమైన సలహాలు పొందుతున్నారు. అంతకుముందురోజు కాంగ్రెస్ రాష్ట్ర బృందం పార్టీ శాసనసభా పక్షనేత బాలాసాహెబ్ తోరట్; మాజీ సీఎం అశోక్‌చవాన్, ముంబయి కాంగ్రెస్ చీఫ్ వర్షా గైక్వాడ్‌లు స్పీకర్‌ను కలిసి పార్టీ ఎమ్మెల్యే విజయ్ వాడెట్టివార్‌ను ప్రతిపక్ష నేతగా నియమించాలని కోరారు. ప్రస్తుతం అసెంబ్లీలో కాంగ్రెస్ పార్టీ 45 మంది ఎమ్మెల్యేలతో అతిపెద్ద ప్రతిపక్షంగా ఉందని, అజిత్‌పవార్ ప్రభుత్వంలో చేరిన తర్వాత ఆపదవి అప్పటినుంచి ఖాళీగానే ఉందని ప్రస్తావించారు. అయితే ఇదే విషయమై స్పీకర్ నర్వేకర్ అడ్వకేట్‌జనరల్‌ను సంప్రదించాలని, అలాగే తమ పార్టీ సీనియర్లతోకూడా చర్చించి న్యాయపరంగా సలహా తీసుకున్నతర్వాత ప్రతిపక్ష నేత నియామకలేఖను అందించాలని నిర్ణయించినట్లు తేలింది. బిజెపి ఏదీ కూడా అంత సులువుగా తమకు ఇవ్వదని మాకు తెలుసని, అంతకు ముందు ప్రతిపక్షనేత పేరు ఇవ్వడంలో కాంగ్రెస్ పార్టీ జాప్యంచేస్తోందని అన్నారని, ఇపుడు మేం పేరును కూడా ఇచ్చామని, స్పీకర్ తమకు ఇచ్చే లేఖపైనే కసరత్తులుచేస్తున్నారని, మాకు న్యాయ పరంగాను, చట్టపరంగాను ప్రతిపక్షనేతహోదా పొందే అవకాశం ఉందని పార్టీ నేతలు చెపుతున్నారు. స్పీకర్ సత్వ ర నిర్ణయం ప్రకటించకపోతే తాము న్యాయం కోసం కోర్టులను ఆశ్రయించక తప్పదని అన్నారు. ఒకే పార్టీ అటు ప్రతిపక్షంలోను, ప్రభు త్వం లోనూ ఎలా కొనసాగుతుందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నించారు. తమకు ఎన్సీపీనుంచి ఇప్పటికే ఇమెయిల్ అందిందని, కాంగ్రెస్‌కు ప్రతిపక్ష నేత పదవి ఇచ్చేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపిందని పిసిసి చీఫ్ తోరట్ చెప్పారు. అజిత్‌పవార్ నేతృత్వంలోని ఎన్సీపి ప్రభుత్వంలో ఉందని, మరో వర్గం ఎన్సీపీ శరద్‌పవార్ వర్గం తమకు లేఖ ఇచ్చిందని అన్నారు. స్పీకర్‌కు ఇపుడున్న అభ్యంతరాలేమిటని ఆయన ప్రశ్నించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా స్పీకర్ వ్యవహరిస్తారనే నమ్మకంతోఉన్నట్లు తోరట్ చెప్పారు. మహారాష్ట్ర రాజకీయ చరిత్రలో మొదటిసారి స్పీకర్‌కు చిక్కుసమస్య ఎదురయింది. ఒకే పార్టీ అధికారం, ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రతిపక్షనేత హోదాకు నాయకులను నియమించడం తలకుమించిన భారంగానే పరిణమిస్తోంది.

# హర్యానాలో ఘర్షణలు

## తృటిలో తప్పించుకున్న జడ్జి, మూడేళ్ల కుమార్తె

**గురుగావ్, ఆగస్టు 3:** రెండు వర్గాల మధ్య హింస చెలరేగడంతో హర్యానాలో నూహ్ జిల్లాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ ఘర్షణల్లో హర్యానాకు చెందిన ఓ జడ్జి, ఆమె మూడేళ్ల కుమార్తె త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. దీనికి సంబంధించి దాఖలైన ఎఫ్ఐఆర్‌లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. సోమవారం ఘర్షణలు చోటు చేసుకున్న సమయంలో అడిషనల్ చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ జస్టిస్ అంజలి జైన్, ఆమె మూడేళ్ల కుమార్తె ప్రయాణిస్తున్న కారుపై అల్లరిమూక దాడి చేసింది. తొలుత రాళ్లతో దాడి చేసి తర్వాత కారుకు నిప్పంటించారు. అప్పుడు కారులో జడ్జితో పాటు కొందరు సిబ్బంది కూడా ఉన్నారు. వారంతా కారు దిగి నూహ్‌లోని పాత బస్టాండ్‌కు వెళ్లి ప్రాణాలు దక్కించుకున్నారు. తర్వాత వారిని కొందరు న్యాయవాదులు వచ్చి రక్షించారు. తెల్లారి వెళ్లి కారును చూడగా అది పూర్తిగా దహనమై కనిపించింది. ఈ ఘటనపై కోర్టు సిబ్బంది గుర్తుతెలియని దుండగులపై కేసు పెట్టారు. ప్రస్తుతం నూహ్‌లో కర్ఫ్యూ అమల్లో ఉంది. ఇంటర్నెట్‌పై ఆంక్షలు కొనసాగుతున్నాయి. అయినప్పటికీ పరిస్థితులు పూర్తిస్థాయిలో అదుపులోకి రాలేదు. బుధవారం రాత్రి కొందరు దుండగులు రెండు ప్రార్థనా మందిరాలపై బాంబులు విసిరారు.

దాంతో ఆ మందిరాలు స్వల్పంగా దెబ్బతిన్నాయని గురువారం పోలీసులు తెలిపారు. అలాగే కొన్ని చోట్ల గోదాములు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. నూహ్‌లో వరుసగా నాలుగో రోజు కర్ఫ్యూ అమల్లో ఉండడంతో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఆంక్షలను సడలించారు. నూహ్ జిల్లాలో మొదలైన ఘర్షణలు గురుగావ్ సహా చుట్టుపక్కల ప్రాంతాలపై ప్రభావం చూపడంతో ఢిల్లీలో భద్రతను పెంచారు. ఈ పరిస్థితులపై అమెరికా స్పందించింది. శాంతికి పిలుపునిచ్చింది. దీనివల్ల తమ దేశ పౌరులపై ప్రభావం పడిందా అనే దానిపై ఎలాంటి సమాచారం లేదని అమెరికా ప్రతినిధి మాథ్యూ మిల్లర్ తెలిపారు.



# స్పీకరే ఈ సభకు సంరక్షకుడు ఆయన్ను రమ్మనండి!

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఈ వర్షాకాల సమావేశాల్లో పార్లమెంట్ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉభయ సభలను మణిపుర్ అంశం కుదిపేస్తోంది. ఆ రాష్ట్రంలో ఘర్షణలపై గురువారం కూడా విపక్ష సభ్యులు నిరసనలు కొనసాగించడంతో లోక్‌సభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ప్రస్తుతం రాజ్యసభ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. మణిపుర్ అంశంపై చర్చను ముందుకు తీసుకెళ్లేందుకు అనుసరించాల్సిన మార్గాలపై మాట్లాడేందుకు మధ్యాహ్నం ఒంటిగంటకు సమావేశం అవుదామని రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సభ్యులను కోరారు. దానిపై సభ విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే స్పందించారు. అప్పటి వరకు సభను వాయిదా వేయాలని కోరారు. అలాగే మణిపురపై చర్చ విషయంలో చైర్మన్ ఎందుకు ప్రధానిని కాపాడుతున్నారని ఖర్గే ప్రశ్నించారు. నేను ఎవరిని రక్షించాల్సిన అవసరం లేదు. రాజ్యాంగాన్ని సభ్యుల హక్కులను కాపాడటమే నా విధి. మీ నుంచి ఇలాంటి వ్యాఖ్యలు సరికాదు అని చైర్మన్ ఘాటుగా బదులిచ్చారు. లోక్‌సభ సమావేశాల్లో అధికార, ప్రతిపక్ష ఎంపిల తీరుపై అసంతృప్తితో ఉన్న స్పీకర్ ఓం బిర్లా సభకు హాజరుకావడం లేదు. ఆయన రాకపోవడంతో నిన్న, నేడు ఆ బాధ్యతలను ఇతర సీనియర్ ఎంపిలు నిర్వర్తిస్తున్నారు. తాజాగా రాజేంద్ర అగర్వాల్ దిగువ సభను నిర్వహించారు. ఈ క్రమంలో ఆయనకు కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి ఓ అభ్యర్థన చేశారు. ఓం బిర్లా సభకు వచ్చేలా చూడాలని రాజేంద్ర అగర్వాల్‌ను కోరారు. ఆయనే ఈ సభకు సంరక్షకుడని అన్నారు. దీనిపై అగర్వాల్ స్పందించారు. మీ అభ్యర్థనను ఆయనకు వెల్లడిస్తాను అని చెప్పారు.

# అయోధ్య మందిర ప్రారంభోత్సవానికి ఐదులక్షలమంది భక్తులు

## పదివేలమందికి ఆహ్వానాలు, ఐదువేలమంది సాధువులు, మఠాధిపతుల రాక

**అయోధ్య, ఆగస్టు 3:** ఉత్తరప్రదేశ్‌ప్రభుత్వం, బిజెపి ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అయోధ్య రామమందిరంలో రామ్‌లల్లా విగ్రహాలనుప్రతిష్ఠించే కార్యక్రమాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు మందిరట్రస్టు ఏర్పాట్లు చేస్తోంది. సుమారు ఐదు లక్షలమంది భక్తులు హాజరయ్యేందుకు వీలుగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే పదివేలమందికి ఆహ్వానాలు పంపించారు. ప్రధానిమోడీ చేతులమీదుగా రామ్‌లల్లా విగ్రహ సంప్రోక్షణ ఈ పవిత్ర మందిరంలో జరుగుతుంది. వచ్చే ఏడాది జనవరి 15, 24 తేదీల్లో ఈ కార్యక్రమాలు భారీ ఎత్తున ట్రస్టు నిర్వహించనున్నది. దేశవ్యాప్తంగా ఐదువేలమంది సాధువులు, మఠాధిపతులను కూడా ఆహ్వానించింది. ఆహారం, మంచినీరు, వైద్యసేవలు, మరుగుదొడ్లు వంటి వాటిని కూడా నిరిక్మస్తోంది. ప్రధాన మందిరానికి రెండు కిలోమీటర్లపరిధిలో వీటన్నింటినీ ఏర్పాటుచేస్తోంది. దీనివల్ల భక్తులు ఎక్కువదూరం నడిచివెళ్లే భారం ఉండదు. అయోధ్య మందిరం ఓపక్క భారీ ఎత్తున ప్రారంభోత్సవానికి వస్తుంటే బదౌన్ పార్లమెంటరీ నియోజకవర్గం ఎంపిగా ఉన్న సంఘమిత్ర మౌర్య తన తండ్రినుంచే చిక్కులు ఎదుర్కొంటున్నారు. ఆమె తండ్రి స్వామిప్రసాద్‌మౌర్య పార్టీ మారి ఎస్పీలో చేరారు. అంతేకాకుండా మతపరమైన వివాదాస్పద వ్యాఖ్యలతో ఇపుడు కుమార్తెను ఇరుకున పెడుతున్నారు. ఇందుకోసం ఇపుడు తన తండ్రిని తిరిగి పార్టీలోకి తీసుకువచ్చేందుకు యోచిస్తోంది. ఇందుకోసం పార్టీ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వగానే స్వామిప్రసాద్‌మౌర్యను పార్టీలోకి తెచ్చేందుకు ఆమె సిద్ధంగా ఉంది.



జ్ఞానవాపి కోర్టు వివాదం, హర్యానా మతపరమైన హింసాకాండలనేపథ్యంలో ఇపుడు పరిస్థితులు మతపరంగా ఉద్రిక్తతలతో నిండి ఉన్నాయి. ఇదే సమయంలో సమాజ్‌వాదిపార్టీ అధ్యక్షుడు అఃలేష్‌యాదవ్ తన పార్టీ అధికార ప్రతినిధులను టివిచర్చల్లో ఎవరు రెచ్చగొట్టినా రెచ్చిపోవద్దని సంయమనం పాటించాలని సూచించారు. ఇప్పటికే స్వామిప్రసాద్‌మౌర్య బదరినాద్ మందిరాన్ని అప్పటికే అక్కడ ఉన్న బౌద్ధమందిరాన్ని కూల్చివేసి నిర్మించారని వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. అయితే ఈ వ్యాఖ్యలతో పార్టీకి సంబంధం లేదని సమాజ్‌వాది స్పష్టంచేయడంతో కొంతమేర ఉద్రిక్తతలు వివాదాలు తగ్గాయి. ఇపుడు అయోధ్యపరంగా కూడా సంయమనం పాటించడమే మంచిదని అఃలేష్ తన పార్టీ నేతలకు సైతం సూచిస్తున్నట్లు సమాచారం.



# నవరత్నాల సరసన 14వ రత్నంగా ఓన్‌జీసీ విదేశ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ సంస్థను కేటగిరి 1 మినీరత్న నుంచి నవరత్న హోదా కల్పించేందుకు కేంద్ర ఆర్థికశాఖ ఆమోదం తెలిపింది. దీంతో దేశంలో మొత్తం నవరత్న సంస్థల సంఖ్య 14కి చేరింది. ఓఎన్‌జీసీ విదేశ్ కేంద్ర పెట్రోలియం, సహజవాయుశాఖ, అధీనంలో పనిచేస్తోంది. తాజాగా నవరత్న హోదా పొందడంతో సంస్థలో పెట్టుబడి, జాయింట్ వెంచర్ల ఏర్పాటు, ఇతర ఆర్థిక నిర్ణయాల విషయంలో సంస్థకు మరింత స్వయంప్రతిపత్తి ఉంటుంది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ఓఎన్‌జీసి విదేశ్ లిమిటెడ్ సంస్థను నవరత్న సెంట్రల్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్‌ప్రైజ్‌గా గుర్తించేందుకు ఆమోదం తెలిపారు అని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ ట్విటర్‌లో పేర్కొంది. ఓఎన్‌జీసీ విదేశ్ లిమిటెడ్ వార్షిక టర్నోవర్ రూ.11,676 కోట్లు కాగా 2022,23 ఆర్థిక సంవత్సరంలో రూ.1700 కోట్లు లాభాలు గడించింది. ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థకు నవరత్న హోదా దక్కాలంటే మినీరత్న హోదా కలిగి ఉండి కనీసం నలుగురు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు ఉండాలి. అంతేకాకుండా సంస్థ నికర విలువ, లాభాలు, ఉత్పత్తి విలువ, సేవల విలువ, మూలధన ఉపాధి, తరుగుదల, వడ్డీ, పన్నులు చెల్లించక ముందు లాభమెంత? తదితర అంశాలపై 60 శాతంపైగా స్కోరు సాధించాల్సి ఉంటుంది. ప్రస్తుతం కంటైనర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ ఇంజినీర్స్ ఇండియా లిమిటెడ్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్, ఆయిల్ ఇండియా లిమిటెడ్ తదితర 13 నవరత్న సంస్థలు ఉన్నాయి. తాజాగా ఓఎన్‌జీసీ విదేశ్‌కు 14 సంస్థగా నవరత్నలో చోటు దక్కింది.

# ఉల్లిగడ్డల వాసనతో వెనక్కి వచ్చిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్!

**కోచి, ఆగస్టు 3:** ఎయిర్‌ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో ఉల్లిగడ్డల కంపు దట్టించి కొట్టడంతో ప్రయాణీకులు అసహనం ప్రకటించారు. దీనితో షార్జాకు వెళ్లే ఎయిరిండియా విమానం కోచిలో ల్యాండింగ్ కావాల్సి వచ్చింది. షార్జాకు వెళ్లే విమానంలో మొత్తం 175 మందిప్రయాణీకులున్నారు. కార్గో ప్రాంతంలో ఒక బాక్సులో ఘాటైన ఉల్లి గడ్డలను ఉంచినట్లు తేలింది. ముందురోజరాత్రి కోచినుంచి షార్జాకు విమానం టేకాఫ్ అయింది. అయితేప్రయాణీకులు ఒకవిధమైన పొగవాసన, ఉల్లిగడ్డల వాసన వస్తోందని ఫిర్యాదులుచేసారు. ఆ తర్వాత మరికొందరు ప్రయాణీకులు ఇదే విధంగా ఫిర్యాదులుచేసారు. దీనితో కొచ్చిన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విధిలేక దింపాల్సి వచ్చింది. ఇంజనీరింగ్ బృందం మొత్తం విమానాన్ని తనిఖీచేసారు. ప్రాథమికంగా ఎలాంటి పొగవస్తున్న సందర్భాలు లేవని సాంకేతిక లోపాలు లేవని గుర్తించారు. విమానంలో ఉల్లిగడ్డలు లేదా ఇతర కూరగాయాల ఉత్పత్తులను రవాణాచేస్తున్నారని, బహుశా వీటినుంచే ఆ దుర్వాసన వచ్చి ఉంటుందని నిర్ధారించారు. విమానం నుంచి దుర్గంధం వస్తోందన్న ఫిర్యాదురావడంతో ముందస్తు భద్రతకోసం విమానాన్ని వెనక్కి తీసుకురావాలిస వచ్చిందని అధికారులు తెలిపారు. విమానంలోనే ఉన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుర్ఖుల్నదాన్ మాట్లాడుతూ ప్రయాణీకుల్లోనే కొంత సందిగ్ధత నెలకొన్నదని అయితే విమానం మాత్రం సురక్షితంగా ల్యాండ్ అయిందన్నారు. ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని చెప్పిన ఎయిర్ ఇండియా మరొక విమానంలోప్రయాణీకులందరినీ షార్జాకు తీసుకువెళ్లింది. ఉదయం 5.14 గంటలకు ఈ విమానం బయలుదేరింది.

మధ్యప్రాచ్యప్రాంతాలకు వెళుతూ ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం కూరగాయాలు,పండ్లు, పువ్వులు భారీ ఎత్తున కార్గో ప్రాంతంనుంచి రవాణాచేస్తుంది. ఈ ఉత్పత్తుల రవాణవల్ల కూడా సంస్థకు రాబడులుంటాయి. కేవలం ప్రయాణీకులనే కాకుండా రైతులనుంచి వచ్చే ఉత్పత్తులను గల్ఫ్‌దేశాలకు తీసుకువెళతామని ఎయిరిండియా ప్రకటించింది.

# జ్ఞానవాపి మసీదులో సర్వే కొనసాగించండి: హైకోర్టు



**అలహాబాద్, ఆగస్టు 3:** కాశీ విశ్వనాథ ఆలయ సమీపంలోని జ్ఞానవాపి మసీదులో శాస్త్రీయ సర్వే వ్యవహారంపై అలహాబాద్ హైకోర్టు కీలక ఉత్తర్వులు వెలువరించింది. మసీదు ఆవరణలో సర్వే కొనసాగించేందుకు భారత పురావస్తు శాఖకు అనుమతినిచ్చింది. ఈ మేరకు వారణాసి కోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టేసింది. న్యాయ ప్రయోజనాల కోసం శాస్త్రీయ సర్వే చేపట్టడం అవసరమని తీర్పు వెలువరిస్తూ కోర్టు వ్యాఖ్యానించింది. జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని వారణాసి జిల్లా కోర్టు జులై 21న తీర్పు వెలువరించింది. కోర్టు ఆదేశాల మేరకు భారత పురావస్తు విభాగ అధికారుల బృందం జులై 24న సర్వే ప్రారంభించింది. దీన్ని వ్యతిరేకిస్తూ మసీదు కమిటీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం సర్వేపై రెండు రోజుల పాటు స్టే విధించింది. వారణాసి కోర్టు తీర్పుపై మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లొచ్చని సూచించింది. ఈ నేపథ్యంలో వారణాసి కోర్టు తీర్పును సవాల్ చేస్తూ మసీదు కమిటీ అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, ఎఎస్ఐ సర్వేపై స్టే విధించి తీర్పును రిజర్వ్‌లో పెట్టింది. తాజాగా మసీదు కమిటీ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. తక్షణమే సర్వే ప్రారంభించేందుకు ఎఎస్ఐకి అనుమతినిచ్చింది. హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో గురువారం నుంచి మళ్లీ మసీదు ప్రాంగణంలో ఎఎస్ఐ బృందం సర్వేను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మొగల్ కాలంలో హిందూ ఆలయ స్థానంలో ఈ మసీదు నిర్మించారని, ఈ విషయాన్ని సర్వే నిర్వహించ తేల్చాలని కోరుతూ నలుగురు హిందూ మహిళలు పిటిషన్ వేశారు.

దీనిపై విచారణ జరిపిన వారణాసి కోర్టు మసీదు ప్రాంగణంలో శాస్త్రీయ సర్వే చేపట్టాలని ఉత్తర్వులిచ్చింది. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సీల్ చేసిన వాజూఖానా ప్రాంతాన్ని మినహాయించి మసీదు ప్రాంగణమంతా కార్బన్ డైటింగ్, ఇతర పద్ధతుల ద్వారా శాస్త్రీయ సర్వే నిర్వహించాలని భారత పురావస్తు విభాగాన్ని ఆదేశించింది. ఇప్పుడు ఈ ఉత్తర్వులను హైకోర్టు కూడా సమర్థించింది.



# 78 యేళ్ల వయసులో స్కూల్‌కు, యూనిఫాంతో 3 కి.మీ. నడుచుకుంటూ..

**ఐజ్వాల్, ఆగస్టు 3:** వయసు అయిపోయింది. హాయిగా విశ్రాంతి తీసుకోవచ్చు. కుటుంబ పరిస్థితులను బట్టి ఏమైనా పని చేసుకోవచ్చు. కానీ మిజోరంకి చెందిన 78 ఏళ్ల వృద్ధుడి జీవన యానం అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది. మిజో రంలోని చంపై జిల్లా హ్రుయికాన్ గ్రామానికి చెందిన లాల్రింగ్‌తర 1945లో జన్మించాడు. చిన్నతనంలో తండ్రి చనిపో వడంతో కుటుంబభారమంతా తల్లి మీదే పడింది. ఒక్కడే సంతానం కావడంతో ఇంట్లో కష్టాలు చూడలేక తన తల్లికి చేదోడువాదోడుగా ఉండేవాడు. దాంతో అతని చదువు మధ్యలోనే ఆగిపోయింది. మాతృభాషలో చదవడం, రాయడం రావడంతో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇంగ్లీషు నేర్చుకోవాలనే ఆసక్తితో పాఠశాలకు వెళ్లాలని నిర్ణయించు కున్నాడు. అందరి పిల్లలతో పాటు యూని ఫాంతో బ్యాగ్ వేసుకుని ప్రతిరోజు 3 కిలో మీటర్లు నడిచి బడికి వెళుతున్నాడు. ప్రస్తుతం ఓ ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్నాడు. లాల్రింగ్ ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఇంగ్లీషు అప్లికేషన్లు రాయ డం, టీవీలో ఆంగ్ల వార్తలను అర్థం చేసుకోవడమే ప్రధాన లక్ష్యమని తెలిపాడు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ లాల్రింగ్ ఇతర విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ప్రతి ఒక్కరికి ఎంతో స్ఫూర్తిగా నిలిచాడు. ఈ వయ సులో కూడా నేర్చుకోవాలనే ఆసక్తి కలిగిన ఆయన నిజంగా అందరికీ ఆదర్శం అని పేర్కొన్నారు.

# డేటా దుర్వినియోగానికి పాల్పడితే రూ.250 కోట్ల జరిమానా!



**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** దేశ పౌరుల డిజిటల్ హక్కులను బలోపేతం చేయడంతో పాటు వ్యక్తిగత సమాచార దుర్వినియోగానికి పాల్పడే కంపెనీలపై కొరడా ఝుళిపించేందుకు వీలుగా తీసుకొచ్చిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు 2023 ఎట్టకేలకు లోక్‌సభ ముందుకొచ్చింది. విపక్షాల ఆందోళనల నడుమే కేంద్ర ఐటి శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ దీన్ని దిగువ సభలో ప్రవేశపెట్టారు. దీన్ని ద్రవ్య బిల్లుగా తీసుకొచ్చారన్న విపక్షాల ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. సాధారణ బిల్లుగా ప్రవేశపెట్టినట్లు తెలిపారు. కాగా ఈ డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లులో ముసాయిదా బిల్లుతో పోలిస్తే చాలా మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ముసాయిదా బిల్లులో ప్రతిపాదించిన అనేక నిబంధనలు సడలించారు. తాజాగా ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం ఏదైనా కంపెనీ సమాచార దుర్వినియోగానికి పాల్పడితే గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. డిజిటల్ యూజర్ల డేటా గోప్యతను కాపాడలేకపోయినా సమాచార దుర్వినియోగానికి పాల్పడినా సదరు కంపెనీలపై కనిష్టంగా రూ.50 కోట్ల నుంచి గరిష్టంగా రూ.250 కోట్ల వరకు జరినిమా విధించనున్నట్లు బిల్లులో పేర్కొన్నారు. ఈ చట్టం అమలు కోసం డేటా ప్రొటెక్షన్ బోర్డ్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర ప్రభుత్వంతో పాటు ఈ బోర్డు, దాని సభ్యులు, ఉద్యోగులు, అధికారులపై ఎలాంటి న్యాయపరమైన చర్యలు ఉండవని బిల్లులో తెలిపారు. ఈ బిల్లులోని నిబంధన ప్రకారం ప్రజా ప్రయోజనాల దృష్ట్యా బోర్డు రిఫరెన్స్‌తో కేంద్రం ఏదైనా సమాచారాన్ని బ్లాక్ చేసేందుకు అనుమతి ఉంటుంది. దీనిపై కేంద్ర ఐటిశాఖ సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆన్‌లైన్ వేదికల్లో వ్యక్తుల సమాచార దుర్వినియోగం విపరీతంగా జరుగుతోంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదం పొందితే ప్రతి పౌరుడి డిజిటల్ హక్కులకు రక్షణ లభిస్తుంది అని అన్నారు.

# మణిపూర్‌లో సామూహిక ఖననంపై హైకోర్టు స్టే - కర్ఫ్యూ పొడిగింపు

**ఇంఫాల్, ఆగస్టు3:** మణిపూర్‌లో గత మూడు నెలలుగా జరుగుతున్న ఆందోళనల్లో మృతి చెందిన 35 మంది మృతదేహాలను ఖననం చేసేందుకు గురువారం కుకీ, జోమి వర్గానికి చెందిన గిరిజన నాయకుల ఫోరం సిద్ధమైంది. అయితే దీనిపై మణిపూర్ హైకోర్టు స్టే విధించింది. సామూహిక ఖననానికి నిర్దేశించిన ప్రాంతంలో యథాస్థితిని కొనసాగించాలని హైకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి జస్టిస్ మురళీధరన్ ఉత్తర్వులు జారీ చేశారు. అనంతరం కేంద్ర హోం మంత్రి అమిత్ షా అభ్యర్థన మేరకు అయిదు రోజులపాటు మృతదేహాల ఖననం ప్రక్రియను వాయిదా వేస్తున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. తాజా పరిస్థితులపై మా వర్గం వారితో చర్చించాం. కేంద్ర హోం శాఖ అభ్యర్థన మేరకు మృతదేహాల ఖననాన్ని అయిదు రోజుల వాయిదా వేయాలని నిర్ణయించాం. మృతదేహాలను ఖననం చేసేందుకు మేం ఎంచుకున్న స్థలాన్ని ప్రభుత్వం అధికారికంగా గుర్తించి అనుమతులు జారీ చేస్తామని హామీ ఇచ్చింది. మిజోరం సిఎం సైతం ఇదే విషయంపై మమ్మల్ని అభ్యర్థించారు. ఈ విషయమై అయిదు డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచాం అని ఐటిఎల్ఎఫ్ తెలిపింది. అంతకుముందు చురాచంద్‌పుర్ జిల్లా హావోలై ఖోపి ప్రాంతంలో గత మూడు నెలలుగా రాష్ట్రంలో జరుగుతున్న అల్లర్లలో మరణించిన కుకీ, జోమి వర్గానికి చెందిన 35 మందిని సామూహిక ఖననం చేయనున్నట్లు ఐటిఎల్ఎఫ్ ప్రకటించింది. దీంతో ఆ వర్గానికి చెందిన ప్రజలు హావోలై ఖోపికి చేరుకున్నారు. ముందు జాగ్రత్త చర్యగా ప్రభుత్వం చురాచంద్‌పుర్, బిష్ణుపుర్ జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించింది. బిష్ణుపుర్ జిల్లాలో భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్లను తొలగించి సామూహిక ఖననం చేసే ప్రాంతానికి చేరుకునేందుకు స్థానికులు ప్రయత్నించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో వారిని చెదరగొట్టేందుకు భద్రతా బలగాలు టియర్ గ్యాస్ ప్రయోగించాయి. ఈ ఘటనలో 17 మంది గాయపడినట్లు అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో తూర్పు, పశ్చిమ ఇంఫాల్ ప్రాంతంలో కర్ఫ్యూను తిరిగి అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు.



# కోయంబత్తూరు, కరూర్‌లలో ఇడి సోదాలు

**కోయంబత్తూరు, ఆగస్టు 3:** తమిళనాడులో ఇడి అధికారులు అరెస్టుచేసిన డిఎంకె మంత్రి సెంథిల్ బాలాజీ నివాసాలు ఇతరప్రాంతాల్లో దాడులునిర్వహించారు. కోయంబత్తూరు, కరూర్‌ప్రాంతాల్లో ఏకకాలంలో ఈ తనిఖీలునిర్వహించారు. కోయంబత్తూరులో మూడు చోట్ల దాడులు జరిగాయి. టాస్‌మాక్ సూపర్‌వైజర్ ముతుబాలన్ ఇంటిపైద ఆడులుజరిగాయి. అలాగే రామనాథపురం ఆఫీస్, ఇంటి ఆవరణల్లో కూడా జరిగాయి. ఇక్కడ ఒక ప్రైవేటు నిర్మాణ సంస్థ ఉంది. అరుణ్ అసోసియేట్స్ పేరిట నాడార్ వీధిలో ట్రిచిరోడ్‌లో పనిచేస్తోంది. ఇడి అధికారులు వీటిపైనా దాడులుచేసి సమగ్ర తనిఖీలునిర్వహించారు. సిఆర్‌ఫిఎఫ్ సిబ్బందిని వెంటబెట్టుకుని ఉదయంనుంచి ఈ సోదాలు, దాడులు ప్రారంభించారు. కేరళ రిజిస్ట్రేషన్ ఉన్న వాహనాల్లో వచ్చిన ఇడి అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నట్లు తేలింది.అదేవిధంగా కరూర్‌లోకూడా ఈతనిఖీలు గురువారం నిర్వహించారు. సెంగుంతపురం, అంబల్‌నగర్‌లలో సెంథిల్ బాలాజీ వ్యక్తిగత సహాయకుడు శంకర్ నివాసాలపైనా దాడులుజరిగాయి.

04-08Pg6exHMNWJQE:Layout 1 1/1/02 7:26 AM Page 1



# అభివృద్ధి చేతకాని సిఎం జగన్

## కియాతో యువతకు ఉపాధి అవకాశాలు

### టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు



కియా వద్ద సెల్ఫీ తీసుకుంటున్న చంద్రబాబు

**పెనుకొండ, ఆగస్టు 03 ప్రభాతవార్త** :అభివృద్ధి చేయని వేస్టు సీయం జగన్ అని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అన్నారు. సాగునీటి ప్రాజెక్టులపై విధ్వంసం యుద్ధభేరి కార్యక్రమంలో భాగంగా గురువారం చంద్రబాబు నాయుడు పెనుకొండ నియోజకవర్గం పర్యటించారు. యర్రమంచి వద్ద ఉన్న కియా పరిశ్రమ వద్ద ఆయన సెల్ఫీ తీసుకుని చాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ...' వైసీపీ ప్రభుత్వం ఉమ్మడి అనంతపురం జిల్లాకు తెచ్చిన పరిశ్రమలెన్నో? పూర్తి చేసిన సాగునీటి ప్రాజెక్టులెన్నో చెప్పాంటూ? జగన్‌ను ప్రశ్నించారు. హంద్రీనీవా తీసుకువచ్చిన ఘనత ఎన్టీఆర్ చలువే, కృష్ణా జలాలను రాయలసీమకు ఇచ్చన ఏకైక పార్టీ తెలుగుదేశంపార్టీనే. ఆనాడు కియాను అనంతపురం జిల్లాకు తెచ్చా, ఒకప్పుడు హైదరాబాద్ అంటే చార్మినార్ చూపేవారు, నేడు హైటెక్ సిటీ చూపిస్తున్నారు. ఆనాడు అనంతపురం అంటే టవర్ క్లాక్ చూపేవారు, ఇప్పుడు కియా చూపిస్తున్నార్లు అని చంద్రబాబు అన్నారు.' కియాను తెచ్చింది నేనే, భూమిపూజ చేసింది నేనే, మొదటి కారును విడుదల చేసింది నేనే. మొన్న లక్షకార్ల ఉత్పత్తి జరిగి కియా సిబ్బంది ఆనందంతో బాలయ్య సాంగ్ తో చిందులు వేసి ఆనందం పంచుకున్నారు. యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేసి గొల్లపల్లి ప్రాజెక్టు నుంచి కియా కార్ల పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేశాం. రికార్డు సమయంలో రూ.13వేల కోట్లు పెట్టుబడులతో పరిశ్రమ ఏర్పాటైంది. కియా కార్ల అమ్మకాలు ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు వివిధ పన్నుల రూపంలో రూ.56వేల కోట్లు ఆదాయం వచ్చింది. ఇది తెలుగుదేశం పార్టీకి ఉన్న విజన్ అని ఆయన వివరించారు.' ఇక్కట చాలా గ్రేట్ ఎంపీ ఉన్నాడు, అతడిని చూస్తే నాకు భయమేస్తుంది. ఎందుకంటే ఎప్పుడు బట్టలు విప్పి బయటకు వస్తాడో అని, ఇలాంటి ఉన్మాదులున్న పార్టీ వైకాపా. పనికి మాలిన సైకో జగన్‌కు ప్రజలు చమరగీతం పాడే రోజు దగ్గరలో ఉంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే రాయలసీమకు మరిన్ని పరిశ్రమలు తెస్తా, ప్రతి ఒక్క యువతకు ఉద్యోగం ఇస్తా అని చంద్రబాబు అన్నారు.' మాటతప్పను మడమ తిప్పను అని యూటర్న్ తీసుకుని అన్ని మరచిపోయిన పిచ్చి తుగ్లక్ ఈ జగన్.ఈ రోజు ఒకవైపు కియా, మరో వైపు మిమ్మల్ని చూస్తేంటే ఆనందంగా ఉంది.

# తక్కువ సమయంలో సురక్షిత ప్రయాణానికి వందే భారత్



## సామర్లకోట జంక్షన్‌లో రైలుకు ఎంపి వంగా గీత ఘన స్వాగతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో సామర్లకోట ,ఆగష్టు 3, (ప్రభాతవార్త):** తక్కువ సమయంలో సుదీర్ఘ దూరం సురక్షితంగా ప్రయాణించే విధంగా వందే భారత్ రైలును ఏర్పాటు చేయడం జరిగిందని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత పేర్కొన్నారు. వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు సామర్లకోటలో హాల్ట్ ఇచ్చిన నేపథ్యంలో గురువారం ఉదయం సామర్లకోటలో కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన రాజప్ప, ఇతర ప్రజా ప్రతినిధులు, రైల్వే అధికారులతో కలిసి వందే భారత్ రైలుకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వందే భారత్ రైలు సామర్లకోట స్టేషన్‌కి చేరుకోగానే ఎంపి వంగా గీత ఇతర ప్రజా ప్రతినిధులు కొబ్బరికాయ కొట్టి, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి వంగా గీత మాట్లాడారు. వందే భారత్ రైలుకు సామర్లకోట జంక్షన్‌లో స్టాఫ్ ఇవ్వడం చాలా సంతోషమన్నారు. రైలు గురించి ఇతర దేశాల్లో చాలా ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటారన్నారు. విజయవాడలో కూడా మెట్రో ట్రైన్ ఏర్పాటుకు కృషి చేయడం జరుగుతుందని ఎంపి వంగా గీత తెలిపారు. ఈ సంవత్సరం జనవరి 15న విశాఖపట్నం, సికింద్రాబాద్ మధ్య వందే భారత్ రైలు ప్రారంభమైందన్నారు. ఈ రైలుకు మన రాష్ట్రంలో సామర్లకోట, రాజమహేంద్రవరం, తెలంగాణాలో ఖమ్మం, వరంగల్ ప్రాంతాల్లో నాలుగు చోట్ల మాత్రమే స్టాఫ్ ఇవ్వడం జరిగిందన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మార్గదర్శకత్వంలో స్థానిక ప్రజా ప్రతినిధులు ఇతర సభ్యుల అభ్యర్థనను కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకు వెళ్లి చర్చించగా వెంటనే స్పందించి రైల్వే అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. కాకినాడ జిల్లాలో రైలు ప్రయాణం చేసే ప్రజలకు వందే భారత్ రైలు చాలా సౌకర్యంగా ఉంటుందని, ఈ సదావకాశాన్ని కాకినాడ జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపి తెలిపారు. ఈ కార్యక్రమంలో సామర్లకోట పురపాలక సంఘ చైర్మన్ గంగిరెడ్డి అరుణ, జెడ్.ఆర్.యు.సి.సి మెంబర్ రావుల మాధవరావు, డి.ఆర్.యుసి.సి మెంబర్ మద్దాల శ్రీను, సామర్లకోట రైల్వేస్టేషన్ మేనేజర్ ఎం.రమేష్, రెడ్‌క్రాస్ చైర్మన్ వైడీ రామారావు, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## చంద్రబాబు పర్యటనలో గందరగోళం

### - టిడిపి నేతలతో గొడవకి దిగిన కార్యకర్తలు

**అనంతపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త బ్యూరో** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు పర్యటనలో గందరగోళం చోటు చేసుకుంది. టీడీపీ నేతలు పైనే కార్యకర్తలు గొడవకు దిగడం చర్చనీయాంశం అయింది. గురువారం ఉదయం అనంతపురం శివారులోని బళ్లారి రోడ్‌లోగల వైవిఆర్ కళ్యాణ మండపంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. కొందరు టిడిపి నాయకులు ముఖ్యంగా న్యాయవాదులు మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులుతో ఘర్షణకు దిగారు. ప్రాజెక్టుల పరిశీలన కోసం చంద్రబాబునాయుడు జిల్లాకు వచ్చారు. ఎంవైఆర్ ఫంక్షన్ హాల్‌లో మేధావులు, మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. అయితే కార్యకర్తలు, నాయకులు ఈ సమావేశానికి గుంపులుగా గుంపులుగా రావడంతో గందరగోళం నెలకొంది. టీడీపీ అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు లీగల్ సెల్ నాయకునితో దురుసుగా వ్యవహరించడంతో వివాదం చెలరేగింది. కొందరు టీడీపీ కార్యకర్తలు చెప్పుకొచ్చారు. నన్ని చావనీలే అంటున్నారంటూ సదరు వ్యక్తి గొడవకు దిగినట్లు తెలియవచ్చింది. అందులో కొందరు న్యాయ వాదులు కూడా ఉన్నారు. దీంతో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి వారిని శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అవతలి వర్గం వారు కూడా దూసుకుని రావడంతో గొడవ పెద్దదైంది. పార్టీలో మీరు ఒక్కరే ఉన్నారా.. మేము లేమా అంటూ నేతల్ని నిలదీశారు. సుమారు అరగంటపాటు ఈ గొడవ సాగింది. అయితే సమావేశం సజావుగా జరగ కుండా కొందరు టీడీపీ కార్యకర్తలు అనవసరంగా రభస చేశారని, పనికట్టుకుని గొడవ చేశారని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తన సన్నిహితుల వద్ద అభిప్రాయ పడినట్లు తెలియవచ్చింది. క్రమశిక్షణ గల పార్టీలో ఇలాంటి గొడవలేమిటని కాలువ హెచ్చరించినట్లు సమాచారం.



## 80 కిలోల గంజాయి స్వాధీనం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో ,ఆగష్టు 3, (ప్రభాతవార్త):** ఏజన్సీ ప్రాంతం నుంచి వస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఫారెస్ట్ అధికారులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.. ఎం.భువనేశ్వరి దేవి భర్త రాజేష్ రంపచోడవరం మండలం పోక్స్‌పేట చెక్‌పోస్ట్ అధికారిగా, వారితో పాటు ముగ్గురు సిబ్బంది గురువారం డ్యూటీలో ఉన్నారు. అయితే ఉదయం 9గంటల సమయంలో ఒక ఆటో అతివేగంతో వచ్చింది. దీనిని గమనించిన అధికారులు ఆటో ఆపడానికి ప్రయత్నించారు. డ్రైవర్ ఆపకుండా వెళ్లిపోయాడు. దీంతో ఆటోను ఫారెస్ట్ సిబ్బంది గుర్తించారు. రామన్నపాలెం వద్దకు వచ్చే సరికి ఆటో నడుపుతున్న వ్యక్తి ఆటోను ఆపి అతడికి సహాయంగా ఆటో వెనుకనే వచ్చిన బైక్ వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడు. ఇంతలో అక్కడకు చేరుకున్న అటవీశాఖ సిబ్బంది ఆటో వెనుక ఉన్న నాలుగు మూటలను గుర్తించారు. అందులో ఒక మూట విప్పి చూడగా అందులో ప్యాకింగ్ చేసిన గంజాయి బయటపడింది.

వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఆటోతో పాటు గంజాయిని పోలీసులకు అప్పగించారు. ఈ గంజాయి విలువ సుమారు 80కిలోలు ఉన్నట్లు తెలిపారు. సదరు ఫిర్యాదుపై గోకవరం ఎస్సై శివ నాగబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# గాంధీజీ, అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా జగనన్న పాలన

## జగనన్న సురక్ష విజయవంతం సంబరాల్లో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఆగస్టు 3 ప్రభాతవార్త** నాడు స్వాతంత్ర సమరయోధులు పూజ్య మహాత్మాగాంధీజీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలు గన్న గ్రామస్వరాజ్యం,పాలనకు నేడు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని స్వర్గం నుంచి వారు ఆశీర్వదిస్తున్నారని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.గురువారం వైకాపా కార్యాలయంలో ' జగనన్న సురక్ష' విజయోత్సవ సంబరాలను శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ' గ్రామ స్వరాజ్యం నక్షత్రంగా' జగనన్న వెలిసాడన్నారు.దేశంలో ఎన్నో ప్రభుత్వాలున్నాయి. కానీ ఏ నాయకుడూ ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా ప్రజల వద్దకు వారు కోరుకునే పత్రాలు, సమస్యలు పరిష్కరించబడ్డాయన్నారు. శ్రీకాళహస్తిలో86,228 ఇళ్ళను సర్వే చేసిన ఘనత అధికారులు వాలంటీర్లుకు దక్కిందన్నారు.71494 మంది దరఖాస్తు చేసుకోగా 68,663 పత్రాలు అందించి 96 శాతం సత్ఫలితాలు సాధించి జగనన్న ద్వారా అభినందన అందుకున్నారని ఎంఎల్ఏ బియ్యపు మధుసూదనరెడ్డి వివరించగా పార్టీ నాయకులు,కార్యకర్తలు హర్షధ్వానాలు చేసారు. ఆంధ్రరాష్ట్రంలో నిరుపేదలకు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు.దేవాలయంలో వెలసిన దేవుని కొబ్బరి కాయ కొట్టి వరం కోరితే కొన్ని మాత్రం ప్రసాదిస్తాడు.కానీ జగనన్న నిరుపేదలు కోరకనే వరాలిచ్చే దేవుడు జగనన్న అని వివరించారు.నేడు రాష్ట్రంలో అధికారం కోసం తండ్రి కొడుకులు పరుగులు తీస్తూ ఊరూరా తిరుగుతున్నారని తమకు అధికారం ఇస్తే అది చేస్తాం, ఇది చేస్తా మంటున్నారు. 14 సంవత్సరాలు ముఖ్య మంత్రిగా అవకాశం కల్పించారు ప్రజలు. మరి ఏం చేసారని మధు సూధనరెడ్డి ప్రశ్నించారు. నేడు జగనన్న కుటుంబంలో తాను ఒక సభ్యుడుగా శ్రీకాళహస్తి నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు న్నానని వివరించారు.దేశంలో ఏ నాయకుడు ఆచరిం చని రీతిలో తాను ముస్లింలకు మేనమామ సాంగ్యంగా మంచం బీరువా ఇంటి వస్తు వులను అందిస్తున్నా మన్నారు. అలాగే నిరుపేదలు చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకొనుటకు రూ. 10వేలు ఆర్థిక సహాయం చేస్తున్నాను.ఇది చరిత్ర అంటే అని మధుసూధనరెడ్డి వివరించారు.కరోనా కాలంలో జనాలకు దూరంగా కాలం గడిపిన నాయకులు నేడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నేడు అధికారం కోసం ఆర్రులు సాచుతూ ఊరూరా తిరుగుతున్న చంద్రబాబునాయుడు శ్రీకాళహస్తికి వస్తునాడట.ఆయనకు తెలుసు శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అంటే ఏమిటో? అని కార్యకర్తలకు వివరించారు.శ్రీకాళహస్తి అభివృద్ధి గురించి నాలుగేళ్ళుగా ఏం చేసానో ప్రజలకు తెలుసు అన్నారు. అలాగే ఎవర్ని గెలిపించాలో తెలిసిన చైతన్యవంతులని మధుసూధనరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలు జయగోపాల్, తొట్టంబేడు మండల సీనియర్ నాయకులు ఉన్నం వాసుదేవనాయుడు, రేణిగుంట ఎంపిపి హరిప్రసాద్‌రెడ్డి, మాజీ వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న ఎమ్మెల్యే



## పులివెందులలో పనులు జరిగాయి కుప్పంలో ప్రచారం జరిగింది

### - రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

**కుప్పం, ఆగస్టు 3 ప్రభాతవార్త** సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో పనులు జరిగితే ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు నియోజకవర్గంలో ప్రచారాలు మాత్రమే గతంలో జరిగాయని రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యానించారు. గురువారం కుప్పం ఆర్అండ్‌బి అతిథిగృహంలో ఆయన పాత్రికేయుల సమావేశంలో ప్రసంగించారు. రాష్ట్రంలో ఓ వర్గం మీడియా కావాలనే సిఎం జగన్‌పై బురదచల్లుతోందని వ్యాఖ్యానించారు.తెలంగాణా రాష్ట్రంలో వరదలు వచ్చి నలభైమంది చనిపోతే చిన్నగా చూపుతారని అదే ఎపిలో ముంపు గ్రామాల్లో నీరు వస్తే మొత్తం మునిగిపోయినట్లు చూపుతారని విమర్శలు చేశారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పేదల పాలిటి పెన్నిధి సిఎం జగన్ అన్నారు. చంద్రబాబు హయాంలో పాలన జరగలేదని వ్యాఖ్యలు చేశారు. పులివెందుల నియోజకవర్గంలో దివంగత వైఎస్ఆర్, సిఎం జగన్‌లు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. రింగ్ రోడ్లు, బిర్లా సంస్థలు, ప్రభుత్వ కళాశాలలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్. జెఎన్‌టియు ఇలా పులివెందుల హైదరాబాద్‌తో పోటీ పడుతోందన్నారు. పులివెందులతో పోల్చితే కుప్పంలో అభివృద్ధి తక్కువేనని పేర్కొన్నారు. ఇక్కడ రోడ్లు మామూలుగా ఉన్నాయని పరిశ్రమలు తక్కువ ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడు పులివెందులకు చేసింది ఏమీ లేదన్నారు. కుప్పంలో హంద్రీ-నీవా పనులు పూర్తి చేయలేదన్నారు. కుప్పంలో జగనన్న కాలనీల్లో ప్రజలు తమకు ప్రస్తుతం ఇళ్లు రావడం పట్ల సంతోషంగా ఉన్నారన్నారు. కుప్పంలో వందకోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కుప్పంను రెవెన్యూ డివిజన్, మున్సిపాలిటీ చేసిన ఘనత సిఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. అంతకుముందు మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్‌తో కలసి కుప్పం బాలుర హైస్కూల్, పరమసముద్రం వద్ద హంద్రీ-నీవా కాలువ పనులు, జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలను ఆయన పరిశీలించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, సలహాదారు ఆర్. శ్రీనివాసులు, ఓఎస్‌డి శ్రీనివాస్ జీవన్ పాల్గొన్నారు. అంతకుముందు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేనిని ఎమ్మెల్సీ భరత్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎంపిపి అశ్విని, డిపిఆర్‌ఓ పద్మజ, ఎపిఒ రమణ స్వాగతం పలికారు.

## బియ్యం ఎగుమతుల నిషేధాన్ని పునఃపరిశీలించాలి

### రైస్ ఎక్స్‌పోర్టర్ల అసోసియేషన్

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త:** సన్నబియ్యం ఎగుమతులపై విధించిన నిషేధాన్ని పున:పరిశీలించాలని భారతీయ బాస్మతీయేతర బియ్యం ఎగుమతిదారుల సంస్థ రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ కేంద్రాన్ని కోరింది. ఈ మేరకు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌ను అసోసియేషన్ ప్రతినిధి బృందం కలిసి ఒక వినతిపత్రం సమర్పించింది. ఎగుమతి దారులలో చాలా మంది కొనుగోలుదారుల నుండి లెటర్ ఆఫ్ క్రెడిట్ కలిగి ఉన్నారని తెలిపారు. అంతేకాకుండా ఒప్పంద బాధ్యతలను గౌరవించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. బియ్యం ఎగుమతులపై నిషేధం సోనా మసూరి రవాణాను పెద్ద ఎత్తున ప్రభావితం చేసిందని తెలిపింది. బియ్యం ఎగుమతి పరిమానాన్ని సంవత్సరానికి ఒక మిలియన్ టన్నులకు పరిమితం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

## ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, ఆగష్టు 3, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అమలుచేస్తున్న పథకాలలో స్త్రీ-శిశు సంక్షేమ పథకం ద్వారా అందిస్తున్న వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని బ్రాహ్మణబజార్‌లోగల అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం గర్భిణీలు, బాలింతలకు వైఎస్ఆర్ సంపూర్ణ పౌష్టికాహారం కిట్స్‌ను ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్ పంపిణీచేశారు. ఈసందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఈకిట్స్‌ను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ చిల్లకల్లు ప్రాజెక్టు అధికారులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు. కాగా ఉదయభాను జన్మదినం పురస్కరించుకుని సామినేని విమలాభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో 500ల మంది పేద విద్యార్థులకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి, విప్ ఉదయభాను, ఆయన సతీమణి విమలాభాను, నియోజకవర్గ యువనేత సామినేని వెంకటకృష్ణప్రసాద్, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తాతినేని పద్మావతి పంపిణీచేశారు. పట్టణంలోని 30వ వార్డులో ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమంలో రెండోరోజైన గురువారం విప్ ఉదయభాను సతీమణి విమలాభాను ప్రారంభించి స్వయంగా వడ్డించారు. అనాథలు, నిరుపేదలు, పట్టణానికి పలు పనులపై వచ్చే వారి ఆకలి తీర్చుతున్నట్లు విమలాభాను తెలిపారు. కాగా ఈకార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్‌సిపి నాయకులు కూడా పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీచేస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను

# ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళికతో నిండిన నీటి వనరులు :ఎమ్మెల్సీ కవిత

**హైదరాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి ముందస్తు ప్రణాళిక కారణంగా రిజర్వాయర్లలోని నీటిని క్రమపద్ధతిలో చెరువులకు పంప్ చేయబడినాయని ఎమ్మెల్సీ కవిత శాసనమండలిలో అన్నారు. దీని మూలంగా 23,328 చెరువులను 42 రిజర్వాయర్లను నింపడానికి వీలు కలిపించబడిందని ఆమెచెప్పారు.

మిషన్ కాకతీయ కారణంగా చెరువు కట్టలు బలంగా వుండటంతో ఎంత వరదనైనా తట్టుకొని నిలబడ్డాయని కవిత వరదపై సాగిన స్వల్పకాల చర్చలో పాల్గొని అన్నారు. శాసనమండలి వైస్‌చైర్మన్ బండ ప్రకాశ్ మాట్లాడుతూ కుంభవృష్ఠితో మెరుపువేగంగా తలెత్తిన వరదల భారీ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయ కత్వంలో ప్రజాప్రతినిధులు అధికారగణం క్షేత్ర స్థాయిలో పకడ్బందిగా పనిచేసిందని చెప్పారు. తక్కళ్ళపల్లి రవీందర్‌రావు మాట్లాడుతూ వాగులు ఉప నదులపై చెక్ డ్యాంలు కట్టడంతో నీటిప్రవాహ వేగం తగ్గి వరద నష్టాలు పెద్దమొత్తంలో జరుగలేదని ఆయన అన్నారు. మజ్లీస్ ఎమ్మెల్సీ బేగ్ మాట్లాడుతూ మీరాలా ఆలం చెరువు ఔట్‌లెట్ పెద్దగచేయాలని ఎస్ఎన్‌డిపి పనులు బహద్దూర్‌పురా, రహమత్‌నగర్ కిసాన్‌బాగ్ నుంచి మూసిలోకి తీసుకొని పోవాలని కోరారు. తాత మధు మాట్లాడుతూ కెసిఆర్ సూచనలతో పనిచేయడం వల్ల మెరుపు వరదల్లో కూడా నష్టం తక్కువగా జరిగిందని చెప్పారు. పల్లరాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ గత రబీ సీజన్‌లో సంభవించిన అకాల వర్షం పంటనష్ట పరిహారం జాప్యం జరగడానికి కారణం కౌలురైతుల ఎన్యుమరేషన్ చేయడం జరుగుతుందని అది తేలితే కౌలు రైతుకు కూడా లాభం జరుగుతుందని జీవన్ రెడ్డికి కౌంటర్ ఇచ్చారు.

# 'ఇంకేం కోపం! 45 యేళ్ల క్రితమే పెళ్లయిన వాడిని'

**న్యూఢిల్లీ, ఆగస్టు 3:** ఆందోళన నడుమ కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో గురువారం సరదా సన్నివేశం చోటు చేసుకుంది. రాజ్యసభలో ప్రతిపక్షనేత మల్లిఖార్జున ఖర్గే, ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మధ్య సంవాదం నవ్వులు పూయించింది. మణిపూర్ అంశంపై రూల్ 267కింద చర్చచేపట్టాలని మల్లిఖార్జునఖర్గే ఛైర్మన్‌ను మరోసారి డిమాండ్ చేశారు. ఈ రూల్ కింద చర్చ చేపడితే సంబంధిత అంశంపై చర్చించేందుకు ఎక్కువ సమయం ఉంటుందని ఆయన అన్నారు. దీనిపై స్పందించిన ఛైర్మన్ రూల్ 176 ప్రకారం స్వల్ప కాలిక చర్చ చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదే కారణంతో గత కొన్ని రోజులుగా ఎగువ సభలో కార్యకలాపాలు నిలిచిపోతున్నాయని ధన్‌ఖడ్ గుర్తు చేశారు. ఛైర్మన్ సమాధానంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఖర్గే ప్రతిరోజు ఇదే మాట చెబుతున్నారని, నిన్న కూడా అభ్యర్థిస్తే కోపగించుకున్నారని అన్నారు. దీంతో సభ్యులు నవ్వు అందుకున్నారు. ఛైర్మన్ చిరునవ్వు నవ్వుతూ నాకు 45 ఏళ్ల క్రితమే పెళ్లయింది. కోపం నాకెందుకొస్తుంది అని బదులిచ్చారు. దీంతో సభలో మరోసారి నవ్వులుపూశాయి. ఆఆ తర్వాత ధన్‌ఖడ్ కాంగ్రెస్ సీనియర్ నేత పి.చిదంబరాన్ని ఉద్దేశిస్తూ చిదంబరం ఓ విశిష్టమైన న్యాయవాది. సీనియర్ అడ్వకేట్ ఎలాం ఉండాలో ఆయనకు బాగా తెలుసు. వాళ్లు అధిష్టానంపై ఆగ్రహం వ్యక్తం చేయలేరు. మీరు మా అధిష్టానం సార్ అంటూ సరదాగా సమాధినమిచ్చారు. దీంతో అధికార విపక్ష సభ్యులంతా మరోసారి ఫక్కున నవ్వారు. తన వ్యాఖ్యల్లో ఏమైనా అభ్యంతరం ఉందా? అని ఖర్గేను ప్రశ్నించగా మీరు కోపాన్ని ప్రదర్శించరు. కానీ లోలోపల దాచుకుంటారు అని ఖర్గే అన్నారు.

దీంతో ఛైర్మన్‌తో సహా అందరు సరదాగా నవ్వుకున్నారు. ఈ సరదా సన్నివేశం తరువాత కూడా ఖర్గే తన వాదనను కొనసాగించారు. రూల్ 267 కింద రాజ్యసభ సభ్యులు ఎవరైనా ఆ రోజు సభలో చర్చించాల్సిన అంశాలకు సంబంధించి ఇతర సభ్యులు ఇచ్చిన నోటీసులు తాత్కాలికంగా రద్దు చేయాలని కోరుతూ దేశం ఎదుర్కొంటున్న సమస్య గురించి చర్చకు డిమాండ్ చేయొచ్చు.

ఇందుకోసం రాతపూర్వకంగా సదరు సభ్యుడు నోటీసు ఇస్తే దాన్ని రాజ్యసభ ఛైర్మన్ అనుమతిస్తారు. దీనిపై చర్చించే సమయంలో సభ్యులు ప్రభుత్వాన్ని ఏ అంశం గురించైనా ప్రశ్నలు అడగవచ్చు. మణిపూర్ అంశంపై ఈ రూల్ కింద చర్చకు ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

# విశాఖలో క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభానికి సిద్ధం



## రాజ్యసభలో విజయసాయిరెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

విశాఖపట్నం ఔటర్ హార్బర్లో క్రూయిజ్ కమ్ కార్గో టెర్మినల్ నిర్మాణం పూర్తి చేసుకుని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నట్టు పర్యాటక శాఖ సహాయ మంత్రి ఆజయ్ భట్ ప్రకటించారు. అలాగే విశాఖలో పర్యాటకులు సౌకర్యార్థం సీ ప్లేన్ సర్వీసులను ప్రారంభిచేందుకు సర్వే నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు. రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో వైఎస్సార్సీపీ సభ్యులు విజయసాయిరెడ్డి ఈ అంశంపై అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి మౌఖికంగా జవాబులు ఇచ్చారు. అయిదేళ్ళ క్రితం విశాఖపట్నం ఔటర్ హార్బర్లో క్రూయిజ్ బెర్త్ నిర్మాణానికి అనుమతులు జారీ అయినప్పటికీ ఇప్పటికీ పనులు పూర్తికాని విషయం వాస్తవమేనా అన్న ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ విశాఖ పోర్టులోని ఔటర్ హార్బర్లో క్రూయిజ్ కమ్ కార్గో బెర్త్ నిర్మాణానికి అయ్యే వ్యయంలో కొంతమేర నిధులు సమకూర్చవలసిందిగా పోర్టులు షిప్పింగ్ మంత్రిత్వ శాఖ చేసిన విజ్ఞప్తికి 2018-19లో పర్యటక మంత్రిత్వ శాఖ చేసిన విజ్ఞప్తికి 2018-19లో పర్యాటక మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపిందని మంత్రి వెల్లడించారు. క్రూయిజ్ కమ్ కార్గో బెర్త్ నిర్మాణానికి 77 కోట్ల మిగతా 11లో

# జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి


9లో

# 30 ఏళ్ల హౌస్ కమిటీ సమస్య తీరిన వేళ...

## - ఆనందోత్సవాల్లో గాజువాక ప్రజలు - వైఎస్ జగన్ చొరవ.. - ఎమ్మెల్యే నాగిరెడ్డి, దేవన్‌రెడ్డి కృషి





11లో

# వాలంటీర్లతో వైసీపీ ప్రభుత్వం ఓట్లు తొలగిస్తుంది

## రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు




విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

వాలంటీర్లతో వైసీపీ ప్రభుత్వం ఓట్లు తొలగిస్తుంది అని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కింజరపు అచ్చెంనాయుడు కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. గురువారం బీచ్ రోడ్డులో ఒక ప్రముఖ హోటల్ నందు కేంద్ర ఎన్నికల సంఘం వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం అయిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెం నాయుడు పీఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్ రాష్ట్రంలోని పరిస్థితులు వివరించారు. ఈ సందర్భంగా అచ్చెంనాయుడు అక్కడికి వచ్చిన విలేకరులతో మిగతా 11లో

# పేదల కళ్ళల్లో ఆనందమే చూడాలన్నదే జగనన్న పాలన లక్ష్యం అంటున్న అవంతి


11లో

# ఖిలాడీ లేడీ...పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు సృష్టించిన వైనం

## -తనది కాని భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఆ భూమిలో పాగా వేయాలని చూసిన మహిళా దాష్టీకం - అడ్డోచ్చిన వారిపై తప్పుడు కేసులు వేసే దుస్సాహసం

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా కె.కోటపాడు లంకవానిపాలెం గ్రామంలో మహిళ అరాచకాలు లంకవానిపాలెం గ్రామానికి చెందిన పెనగంటి కనకమహాలక్ష్మి అనే మహిళ భర్తతో కలిసి నివసిస్తూ భర్త లేడని తప్పుడు పత్రాలు సృష్టించి గత కొన్ని ఏళ్ళగా ఒంటరి మహిళా పెన్షన్ అందుకుంటుంది. ఈ ఘటన కొద్ది నెలల ముందే వెలుగులోకి వచ్చింది. ఆమె అంగన్వాడి కేంద్రంలో తన కుమారుని పేరు నమోదు చేయడం జరిగింది. ఈ విషయమై ప్రస్తుత మండల రెవెన్యూ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి గ్రామంలో సమగ్ర విచారణ జరిపి ఆమె ఒంటరి మహిళ కాదని ధృవీకరిస్తూ రిపోర్టు ఇచ్చి వున్నారు. అంతేకాకుండా తనది కాని పంట భూమిపై నకిలీ పత్రాలు సృష్టించి ఫిర్యాదులు చేసి వాటిలో సాగుచేస్తున్న వారి దగ్గర నుంచి డబ్బులు వసూళ్ళకు పాల్పడుతోంది. ఈ రోజు అదే గ్రామానికి చెందిన విఆర్‌పి శ్రీను తన పంట భూమిలో వేసిన టేకు మొక్కలు అన్ని నరికి వారిపై తప్పుడు కేసులు వేయడం ప్రారంభించింది. ఇలా తనకు కావలసిన వాటి కోసం తమ్ముడి వరుస అయ్యే వారిపై రేప్ కేసులు బనాయించి వారిని బెదిరింపులకు గురిచేస్తుంది. సదరు మహిళపై ఈ అరాచకాలకు మిగతా 11లో

# విశాఖలో రౌడీషీటర్ మృతి



## - లాడ్జిలో స్నేహితుని పుట్టినరోజు వేడుకలకు హాజరు - మద్యం మత్తులో రగడ - లాడ్జి సిబ్బందితో గొడవ - కేసు అవుతుందనే భయంతో మేడపై నుంచి దూకిన వైనం..! - మృతునిపై పెందుర్తి పీఎస్‌లో రౌడీషీట్ - పోలీసుల వేధింపులే కారణమంటూ బంధువుల ఆరోపణ - దర్యాప్తు చేస్తున్న గోపాలపట్నం పోలీసులు


11లో

# విశాఖపట్నంలో వారాహి విజయ యాత్ర

## యాత్ర విజయవంతంపై విశాఖ నాయకులతో సన్నాహక సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ వారాహి విజయ యాత్ర తదుపరి విడత విశాఖ నగరం నుంచి మొదలవుతుంది ఈ యాత్ర విజయవంతం చేయడానికి ఉమ్మడి విశాఖపట్నం, జిల్లా నాయకులతో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల్లో రెండు విడతల్లో నిర్వహించిన వారాహి విజయయాత్ర విజయవంతంగా సాగింది. అంతకు మించిన స్థాయిలో విశాఖ నగరంలో చేసే యాత్ర ఉండాలి నాయకులు వీర మహిళలు జన సైనికులు అంతా సమిష్టిగా పనిచేసి వారాహి యాత్ర ఉద్దేశాన్ని ప్రజల ముందుకు తీసుకువెళ్లాలి యాత్రలో భాగంగా జనవాణి కార్యక్రమంల విశాఖలో ఉంటుంది. అదేవిధంగా క్షేత్రస్థాయి పరిశీలనలు చేపట్టి సంబంధిత ప్రజలతో పవన్‌కళ్యాణ్ సమావేశమై మిగతా 11లో

# కానిస్టేబుల్ రమేష్ దారుణ హత్య...!

## - వివాహేతర సంబంధమే కారణం..! - పథకం ప్రకారం ప్రియుడితో కలిసి భర్తను హతమార్చిన భార్య..? - తెలివిగా గుండెనొప్పిగా చిత్రీకరించిన వైనం - గుట్టుచప్పుడుగా అంత్యక్రియలకు ఉపక్రమించడంతో బలపడిన అనుమానాలు - ఎంవీపీ పోలీసుల దర్యాప్తు


11లో

# వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేసిన జెడ్పీటీసీ అనురాధ

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



కె.కోటపాడు మండలంలోని కోటపాడులో గల రామాలయం వద్ద ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ టెక్ హోమ్ రేషన్ పంపిణీ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు నిర్వహించిన అనంతరం గర్భవతులు, బాలింతలు సౌకర్యార్థం ఇంటికే పోషకాహార కిట్‌లను పలువురికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం

## మణిపూర్ ఘటనపై మోడీ క్షమాపణ చెప్పాలి - మణిపూర్ మారణహోమం ఆపండి బోయవాల్మీకిలను ఎస్టీ జాబితాలో చేర్పించి మరో మణిపూర్‌గా మార్చవద్దు




9లో

# అన్నా క్యాంటీన్‌ను ప్రారంభించిన శ్రీభరత్





విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

అన్నా క్యాంటిన్ను పేదలకు శ్రామికులకు పట్టేడు ఆన్నం అందించే దిశగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం నుంచి బాబు అన్న క్యాంటీన్లే నిదర్శనం అని అన్నా క్యాంటిన్ను గీతం విశ్వవిద్యాలయం అధినేత శ్రీభరత్ ప్రారంభించారు. గురువారం శృంగవరపుకోట నియోజకవర్గం ఎస్.కోట సెంటర్లో కార్మికులకు పేదవారికి అందుబాటులో ఉండే విధంగా రోజుకు సుమారు 300 మంది వరకు ఉచిత భోజనం సదుపాయం కల్పించే దిశగా కోళ్ల లలిత ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ని ప్రారంభించడం జరిగింది.




కంచరపాలెం రైతు బజార్ వద్ద ప్రభుత్వ సబ్సిడీ టమాటాల కోసం బారులు తీరిన ప్రజలు
(ప్రభాతవార్త, విశాఖపట్నం)

# శాంతి భద్రతలు క్షీణించాయి

## దేశవ్యాప్తంగా దళితజాతులు క్రిస్టియన్‌లపై దాడులు

## బాధ్యులపై చర్యలు తీసుకోవాలి డిబిపి జాతీయవ్యవస్థాపకఅధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్

పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త



మణిపూర్‌లో క్రిస్టియన్ సమాజంపైన దేశవ్యాప్తంగా దళితజాతులపైన దాడులు జరుగుతున్నాయని ఈ హత్యాచారాలకు నిరసనగా ఆగష్టు 15వ తేదీన జరిగే స్వాతంత్రదినోత్సవ కార్యక్రమాలకుదూరంగా ఉన్నామని దళితబహుజనపార్టీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ తెలియచేసారు. గురువారం పాయకరావుపేటలోగల అంభేథ్కర్‌నగర్‌లో గల పరివర్తన కార్యాలయంలో ఈ సంధర్భంగా జరిగిన కార్యక్రమంలో వడ్లమూరి పాల్గొని మాట్లాడారు. దళితక్రిస్టియన్ జాతులకు ఈ దేశంలో స్వేచ్ఛస్వాతంత్రాలు లేవని నేటికీ బానిసలుగా అగ్రకుల ఆధిపత్యసమాజం చూస్తున్నారని అన్నారు. రాజ్యాంగం కల్పించిన మానవహక్కులను అమలుపరచడం లేదన్నారు. మణిపూర్‌లో ఆదివాసీ క్రిస్టియన్ మహిళలపై విచక్షణారహితంగా దాడులు అగాయిత్యాలు చేయడంవెనుక కేంద్రప్రభుత్వం, ఆర్‌ఎస్‌ఎస్ ఆదేశాలు ఉన్నాయని వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. అనేక క్రిస్టియన్ గ్రామాలపై దాడిచేసి అనేకమందిని ఆదివాసీజాతులనుక్రిస్టియన్ జాతులను హతమార్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించడానికిప్రభుత్వాలు భాద్యత వహించాలన్నారు. భాద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఆఫ్ఇండియా చొరవచూపి జీవించే మానవహక్కులను కాపాడాలని ఈసంధర్భంగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిపి అనకాపల్లిజిల్లాశాఖ అధ్యక్షులుదువ్వాడదావీదు, మాలమహానాడు జిల్లాశాఖ అధ్యక్షులు గారావిజయబాబు, నాయకులుజెక్కలసూరిబాబు, చిరుకూరిఅర్జునరావు, మూర్తిసింహాచలం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల తస్మాత్ జాగ్రత్త

## అవగాహనా కార్యక్రమంలో సిఐ అప్పలరాజు

పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త



సైబర్ నేరాలపట్ల విద్యార్థులకు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ అప్పలరాజు అవగాహన కలుగచేసారు. గురువారం పాయకరావుపేట ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులతో ఈసంధర్భంగా జరిగిన సైబర్‌నేరాలపై జరిగిన అవగాహనా కార్యక్రమంలో సిఐ అప్పలరాజు విద్యార్థులకు వివరించారు.సైబర్ మోసగాళ్ళు ముఖ్యంగా యువకులను టార్గెట్ చేస్తున్నట్లు చెప్పారు.వివిధరకాల యాప్‌లతో మోసగించే ప్రయత్నాలు చేస్తుంటారని అన్నారు.ఫోన్‌ల ద్వారా అలాగే మెసేజ్‌లతో మీకు లాటరీ తగిలిందని అలాగే గిఫ్ట్ వచ్చిందని ఇందుకు ముందుగా కొంతసొమ్ము చెల్లించాలని మభ్యపెట్టే ప్రయత్నాలు చేయడంలో సైబర్ నేరస్థులు సిద్ధహస్తులను అటువంటివారి ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈతరహాలో మాట్లాడేవారి మాటల్లో పడితే వారు మరింతగా మిమ్మల్ని మాటలద్వారా లోబరుచుకునిసొమ్ములు దోచేసే ప్రయత్నాలు చేస్తుంటారన్నారు. సైబర్ నేరగాళ్ళ మాటలగారడీలో ఎక్కువగా అత్యాసాపరులే మోసపోతుంటారని ఊరకనే ఏదీరాదన్న సంగతి ముఖ్యంగా అంతా గ్రహించగలగాలన్నారు. చెడువ్యవసనాలకు దూరంగా ఉండాలని విద్యతో విద్యార్థులు విద్యావంతులుగా ఎదగాలని జీవితంలో ఎదగాలంటే విద్య ఎంతో కీలకమనిసిఐ అప్పలరాజు ఈసంధర్భంగా తెలియచేసారు.

# సముద్ర వేటలో అత్యధికంగా జెల్లచేపలు

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 3 ప్రభాతవార్త



పాయకరావుపేట మండలం సముద్రతీర ప్రాంతాలలో వేటకు వెళ్ళే మత్సకారుల వలలో అత్యధికంగా జెల్లచేపలు లభ్యమవుతున్నాయి. జెల్లచేపలు మినహా మిగతా చేపలు దొరకకపోవడంతో మత్సకారులు రెయ్యల వలలకు వెళుతున్నారు. జెల్లచేపలతో పాటుగా గొరసచేపలు కూడావలలో చిక్కుతున్నట్లు చెపుతున్నారు. చెడువ్యర్థాలకు జెల్లచేపలు ఎక్కువగా పుడతాయని అంటున్నారు. కానాగడత చేపలు కూడా తక్కువగా వలలో పడుతున్నట్లు చెపుతున్నారు.దీంతో అధికశాతంమంది చెరువులలో సాగుచేసే బొచ్చుచేపల కొనుగోలు పట్ల ఆసక్తి చూపిస్తున్నారు.

# మాజీ ఎంఎల్ఏ సున్నం రాజయ్య సేవలు మరువ లేనివి

## రాజయ్యకు ఘన నివాళి

చింతూరు ఆగష్టు 3 ప్రభాతవార్త



మాజీ యంయల్ఎ సున్నం రాజయ్య సేవలు మరువలేనివని సిపిఎం జిల్లా నాయకులు ఎర్రంశెట్టి శ్రీనివాస్ అన్నారు.గురువారం చింతూరులో సున్నం రాజయ్య మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా జరిన కార్యక్రమములో నాయకులు మాట్లాడుతూ గిరిజన హక్కులకై పోరాడిన ఎకైక వ్యక్తి సున్నం రాజయ్య అని ,వరదలు సంభవిస్తె ప్రతి గ్రామానికి వెళ్ళి వరద భాధితులకు అండగా నిలబడ్డ వ్యక్తి రాజయ్య అని ఆయన మన మధ్య లేకపోయినా ఆయన సేవలు,ఆయన ఆశయాల సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా కమిటి సభ్యులు కుంజా సీతారామయ్య,మండల కార్యదర్శి సీసం సురేష్,పల్లపు వెంకట్,ముర్రం రంగమ్మ,సుబ్బమ్మ తదితరులు పాల్గోన్నారు.

# వరద ముంపు గ్రామాలన్నింటి పోలవరం ముంపు గ్రామాల జాబితాలో చేర్చాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి డిమాండ్

చింతూరు ఆగష్టు 3 ప్రభాతవార్త




పోలవరం బ్యాక్ వాటర్‌తో వరద ముంపుకు గురవుతున్న గ్రామాలన్నింటిని పోలవరం ముంపుగ్రామాల జాబితాలో చేర్చాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం చింతూరు సిపిఎం కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల వల్ల ముంపునకు గురయ్యే గ్రామాల కంటె పోలవరం బ్యాక్ వాటర్‌తోనే ఎక్కువ గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని,ముంపు గ్రామాలన్నింటిని పోలవరం ముంపు జాబితాలో చేర్చి ఆర్ అండ్ ఆర్ ఇచ్చి పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.వరదల వల్ల ముంపునకు గురైన గ్రామాల్లో పూర్తి స్థాయిలో ప్రభుత్వం ఆదుకోవటంలో విఫలం అయ్యిందని,కొన్ని చోట్ల మాత్రమే ఆదుకున్నారని, మారుమూల గ్రామాల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందని ఆయన అన్నారు.వరద ముంపు సహాయక చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని,వరద ముంపునకు గురైన ప్రజలు తమకు తాముగా తిరిగివెళ్ళారు తప్ప ప్రభుత్వం ఆదుకోలేదని,ప్రజలను వెళ్ళగొట్టె ప్రయత్నం తప్ప ప్రజలను నిండుగా ఆదుకోవాలని లేదని ఆయన విమర్శించారు.ఆయన వెంట ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారామ్,జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్,మర్లపాటి నాగేశ్వరరావు,ఎర్రంశెట్టి శ్రీనివాస్,మండల కార్యదర్శి సీసం సురేష్,వెంకట్,సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మణిపూర్ ఘటనపై ఐద్వా ఆధ్వర్యంలో నిరసన

చింతూరు ఆగష్టు 3 ప్రభాతవార్త

మణిపూర్ ఘటనపై ఐద్వా,గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు.దేశంలో బిజెపి ప్రభుత్వ ఆగడాలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని,ఆదివాసి మహిళపై అత్యాచారం,నగ్నంగా ఊరేగించడం దుర్మార్గమైన చర్య అని ఆ ప్రాంత ముఖ్యమంత్రి వెంటనే రాజీనామా చేయాలని,ఇంతటి దారుణానికి ఒడిగట్టిన వారిని ఉరితీయాలని నాయకులు సురేష్,రంగమ్మ,సుబ్బమ్మ తదితరులు డిమాండ్ చేశారు.

# పేట పట్టణ పలుప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త

4వతేదీ శుక్రవారం పాయకరావుపేట పట్టణంలో పలుప్రాంతాలలో విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆశాఖ అనకాపల్లి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ గురువారంతెలియచేసారు. ఉదయం 8గంటలనుండి మధ్యాహ్నం 2గంటలవరకూ ఇందిరాకాలనీ,లింగాలకాలనీ, దుర్గాకాలనీ, అంబేద్కర్‌నగర్, రాజీవ్‌నగర్, నర్సీపట్నంరోడ్డు తదితరపరిసరప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. 33-11 కెవి విద్యుత్ ఉపకేంద్రం నందు 11కెవి తాండవమగర్‌ఫ్యాక్టరీ ఫీడర్‌నందు విద్యుత్‌లైను మరమ్మత్తుల వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునందున విద్యుత్ వినియోగదారులు సహకరించాల్సిందిగా కోరారు.

# ఘనంగా ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు

నక్కపల్లి, ఆగష్టు 3 ప్రభాతవార్త



నక్కపల్లి ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభమైన జాతీయతల్లిపాల వారోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా నక్కపల్లి డిగ్రీకళాశాలనుంచి సిడిపిఒ ఎం విద్య ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీను నిర్వహించారు. ఈకార్యక్రమంలో సూపర్‌వైజర్లు కెలిత, తులసి, హైమావతి, దుర్గ, నిషా, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 4న పేట మండల సర్వసభ్య సమావేశం

పాయకరావుపేట రూరల్, ఆగష్టు 3 ప్రభాతవార్త

ఈనెల 4వతేదీన పాయకరావుపేట మండలపరిషత్సర్వసభ్యసమావేశం జరగనున్నట్లు ఎంపిడిఓసాంబశివరావు గురువారం తెలియచేసారు. మండలకార్యాలయం ఆవరణలో ఉన్న శ్రీకళ్యాణం వద్ద ఉదయం 10గంటలకు ఈకార్యక్రమం జరగనున్నట్లు తెలియచేసారు.

# సింగిల్ రోడ్డు వద్దు.. డబల్ రోడ్డు ముద్దు

## పాయకరావుపేట మెయిన్‌రోడ్‌పై జనాగ్రహం, డబల్‌రోడ్డు పక్కనపెట్టి సింగిల్‌రోడ్ వేస్తారా

## ఇప్పటికే ట్రాఫిక్‌తో ఇబ్బందిపడుతున్న ప్రయాణికులు

## ఇంకెన్నాళ్ళు ట్రాఫిక్‌లో ఇరుక్కుని బతకాలి : దోనేషన్లు ఇస్తాం డబల్‌రోడ్ వేయండి

## సోషల్‌మీడియాలో ప్రముఖుల దగ్గరనుంచి సామార్యుల వరకూ డబల్‌రోడ్డుపై పోస్టింగ్‌లు హాల్‌చల్

పాయకరావుపేట, ఆగష్టు 3 ప్రభాతవార్త



పాయకరావుపేట మెయిన్‌రోడ్డు డబల్‌రోడ్డుగా విస్తరించే ప్రక్రియ ఆగిపోవడంతోప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. డబల్‌రోడ్డు వేయాలంటే కోర్టు ఇచ్చిన తీర్పు అమలుచేయాలి. ఆతీర్పు అమలుచేసే విషయంలో ఇటు అధికారులుఅటు ప్రజా ప్రతినిదులు విఫలం అయ్యారు. రోడ్డువిస్తరణ ఆలస్యం కావడంతో ఈడబల్‌రోడ్డుకు మంజూరైన 6కోట్లరుపాయలు నిదులు వెనక్కి వెళ్ళిపోయాయి. దీంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ అధికారపక్షంపై మెయిన్‌రోడ్డు విస్తరణ విషయంలో దుమ్మెత్తిపోసింది. మీకు చేతకాకపోతే మెయిన్‌రోడ్డు గోతులు మేం పూడుస్థామని చాలెంజ్ విసిరింది. ఈనేఫద్యంలో అధికారపార్టీ కనీసం ఉన్న పాతరోడ్డు అయినావేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేయాలని భావించింది. ఇందులో భాగంగా రూకోటి95లక్షలు మంజూరు చేసింది. ఆగష్టు15వతేదీ తర్వాత రోడ్డుపనులుప్రారంభించేందుకు ఏర్పాటుచేస్తున్నారు. ఈనేఫద్యంలో ఈమెయిన్‌రోడ్డుపైకొన్నివర్గాలు నుండి తిరుగుబాటు ప్రారంభమైంది. మెయిన్‌రోడ్డు విస్తరణ లేకుండా పాతరోడ్డు వేస్తారా అలా వేయడానికి వీలులేదంటూ డబల్ రోడ్డు వేయాల్సిందేనంటూ సోషల్‌మీడియాలో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తూ పోస్టులు పెట్టడం ప్రారంభించారు. డబల్‌రోడ్డు వేయకుండా ప్రభుత్వం సింగిల్‌రోడ్‌వేసిప్రజలకు గాజులు తొడుగుతుందంటూ ఆగ్రహం వ్యక్తంచేసారు. మీకు మెయిన్‌రోడ్‌వేయడం చేతకాకపోతే ప్రజలనుంచి డొనేషన్ వసూలుచేసి మెయిన్‌రోడ్డు విస్తరణకు ఎంతడబ్బు అవుతుందో అదిఇస్థామని సోషల్‌మీడియాలో పోస్టింగ్‌లుపెట్టారు. వికాస్‌తరంగిణి సభ్యుడు చిక్కాలశ్రీనివాస్ తనబందువులు కలిపి మెయిన్‌రోడ్ విస్తరణకు రూ10లక్షలు ఇచ్చే ఉద్దేశ్యం ఉన్నట్లు సోషల్‌మీడియాలో ప్రకటించారు.ఆదేవిధంగా 10కోట్లరుపాయలు వరకూ డొనేషన్ల రూపంలో మాత్రం ఉద్దేశ్యం ఉన్నట్లు మెయిన్‌రోడ్ విస్తరణ చేయాలంటూ గూటూరు అజయ్ అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు. ఇలా పాయకరావుపేటనుంచి పలువురు ప్రముఖులు సామాన్యులు మెయిన్‌రోడ్ విస్తరణలోతమకు తోచినంతగా సహాయం చేస్తామని ప్రకటిస్తూ సోషల్‌మీడియాలో ప్రజాప్రతినిదుల కళ్ళుతెరచే కార్యక్రమానికి శ్రీకారం చుడుతున్నారు. ఇప్పటికే పాయకరావుపేటలో హెట్రోడ్రగ్స్, ధక్కన్‌కెమికల్సు ఉద్యోగులతో రోడ్లు రద్దీగామారాయి. ప్రయాణికులు ట్రాఫిక్ సమస్య ఎదుర్కొంటున్నారు. మరికొద్ది రోజుల్లో తునిపరిసరప్రాంతాల్లో అరిబిందో దివిస్ లాంటి కంపెనీలు రానున్నాయి.ఈరెండు కంపెనీలు వస్తే మరింతమంది ఉద్యోగులు పాయకరావుపేట పరిసరప్రాంతాల్లో నివశించే అవకాశాలు ఉన్నాయి. అప్పుడు పాయకరావుపేటలో మరింత రద్దీపెరిగి ఒక్కోసారి ప్రమాదాలు సైతం గురయ్యే అవకాశాలు ఉన్నాయి.వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ప్రజాప్రతినిదులు అధికారులు ప్రస్తుతంఉన్న రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి మెయిన్‌రోడ్ విస్తరణ కార్యక్రమంపై అడుగులు వేయాలని కోరుతున్నారు. పాతరోడ్డు యధావిదిగా వేసి డబల్‌రోడ్డుకు స్వస్థిపలికే కార్యక్రమానికి శ్రీకారం చుడితే ఊరుకునే ప్రసక్తే లేదని పలువురుహెచ్చరిస్తున్నారు. సోషల్‌మీడియా వేదికగా పాయకరావుపేట డబల్‌రోడ్డు అనే వాట్సప్ గ్రూపులో ఈపోస్టింగులు హాల్‌చల్ చేస్తున్నాయి.

# అన్నవరంలో ధర్మప్రచార మహోత్సవాలు

## ఈనెల 6వ తేదీన వైభవంగా ప్రారంభించేందుకు ఏర్పాట్లు

అన్నవరం, ఆగష్టు 3 ప్రభాతవార్త



ఏపిరాష్ట్రప్రభుత్వం దేవాదాయధర్మాదాయశాఖచే అన్నవరం శ్రీవీరవెంకటసత్యనారాయణస్వామివారి దేవస్థానంలో ధర్మప్రచార మహోత్సవాలు ఈనెల 6వతేదీన రాష్ట్రవ్యాప్తంగాప్రారంభించేందుకు భారీ ఏర్పాట్లు ఆశాఖ ఉపముఖ్యమంత్రి కొట్టుసత్యనారాయణ వారిచే కొండపై సుమారు 500మంది కళాకారులతో వివిధ సంస్కృతిక కార్యక్రమాలతోఅత్యంత వైభవంగా ప్రారంభించనున్నారు. ఇందుకు సంభందించిన కార్యక్రమంవివరాలు ఇలా ఉన్నాయి. ఏపిరాష్ట్రప్రజల శాంతిసౌభాగ్యాలకోసం ఉదయం 5గంటలనుండి7గంటలవరకూ శ్రీసత్యనారాయణస్వామివారి వ్రతం, ఉదయం 9గంటలకు శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రముల సమర్పణ, ఉదయం 9గంటల30నిమిషాలకు ధర్మప్రచారంకొరకు సత్యదేవుని ప్రచారరథం ప్రారంభించడం జరగనుందన్నారు. తదుపరి అద్దతీగలగ్రామంనందు సామూహిక వ్రతములు నిర్వహించడం ఉంటుందన్నారు. ఉదయం 10గంటలకుధర్మప్రచారసభ నిర్వహణ ఉంటుందని అందువల్ల రాష్ట్రవ్యాప్తంగా వివిధప్రాంతాల నుండి భక్తులు భారీగా హాజరుకావాలని దేవస్థానం పిఆర్వోకార్యాలయం ఒక ప్రకటనద్వారా తెలియచేసారు.

# పాఠశాలలో మధ్యాహ్న భోజన ఆకస్మిక తనిఖీ

చోడవరం, ఆగష్టు 3, ప్రభాతవార్త



రాష్ట్ర ఆహార కమిటీ సభ్యులు కాంతారావు చోడవరం బాలికోన్నత పాఠశాల, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలలో అమలు జరుగుతున్న జగనన్న గోరుముద్దలో భాగంగా అమలు జరుగుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని విద్యార్థినులతో కలిసి కింద కూర్చొని రుచి చూసి మెనూ గురించి విద్యార్థులతో చర్చించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. రికార్డుల పరంగా వున్న స్టాక్ గొడౌన్‌లో వున్న స్టాక్ సమానంగా వున్నాయి. లేదో అని పరిశీలించారు. కోడిగుడ్లు మరియు చిక్కిల నాణ్యతను మరియు బరువును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం నుంచి ప్రతినిదులుగా కోఆర్డినేటర్లు అచ్చుతరావు, శ్రీనివాసరావు మరియు చోడవరం మండల విద్యాశాఖాధికారి జయలక్ష్మి, సీఆర్‌పీ కేవీఎంనాయుడు, రవి శంకర్‌లు మరియు రెవెన్యూ అధికారులు, ఐసీడీఎస్ అధికారులు పాల్గొన్నారు.

# తాగునీటి బోరును తొలగించడం తగదు

చోడవరం, ఆగష్టు 3, ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్ తమ స్వార్థ ప్రయోజనాల కోసం తాగునీటి చేతిబోరును తొలగించడం ఎంతవరకు సమంజమని జనసేన నాయకులు ప్రశ్నిస్తున్నారు. చోడవరం పట్టణంలో సాయిసిరి థియేటర్ పూర్తిగా తొలగించి ఆ సైట్‌లో లేఔట్ వేశారు. ఆ లేఔట్‌కు ఎదురుగా రోడ్డు రావడంతో పంచాయతీ ఆధీనంలో వున్న తాగునీటి చేతిబోరు కొందరు స్వలాభం కోసం తొలగించారు. దీనిపై పంచాయతీ ఈవో సత్యనారాయణను వివరణ కోరగా పంచాయతీ బోరు తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గునూరు ములినాయుడు, టౌన్ అధ్యక్షుడు కర్రి రమేష్, జనసేన వీర మహిళ అధ్యక్షరాలు నందవరపు రమాదేవి, పుట్టుక రామకృష్ణ, చెల్లి అమ్మ, భువనగిరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్లు పంపిణీ


కశింకోట జూలై 3, ప్రభాతవార్త



గురువారం కశింకోట మండల పరిషత్ కార్యలయంలో గౌరవ ఎం.పీ.పీ కలగ లక్ష్మి గున్నయ్య నాయుడు చేతుల మీదుగా డ్వాక్ర మహిళలకు పెరటి కోళ్లు 50 యూనిట్లు పంపిణీ చేయ్యటం జరిగింది. ఒకొక్క యూనిట్‌లో 11 కోళ్లు ఉంటాయి 4 వేలకి ఇవ్వటం జరుగుతుంది ఎం.పీ.పీ మాట్లాడుతూ ప్రతీ డ్వాక్ర మహిళా ఆరోగ్యంగా ఉండాలని ప్రతీ ఒక్కరూ రోజుకి ఒక గుడ్డు తినాలి తన కుటుంబ సభ్యులు అందరినీ రక్త హీనత బారి నుండి కాపాడుకోవాలని అందరకి పోషకాహారం అందుబాటులోకి తీసుకురావడం కోరారు పెరటి కొళ్లు పంపిణీ చేసి నీడ పట్టునే ఉండి ఆదాయాల సంపాదించుకోవచ్చు అని తెలియజేసారు. ఆసక్తి ఉన్న ప్రతీ ఒక్కరు గ్రామాలలో ఉన్న వెలుగు వి.ఓ.ఏ లు ని సీసీలు ని సంప్రదించి ఇండెంట్ ఇవ్వ వచ్చు అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎం.పీ.పీ శ్రీమతి పెంటకోట జ్యోతి, ఎం.పీ.డీ.ఓ రవికుమార్ ఉగ్గినపాలెం సర్పంచ్ కలగా లక్ష్మి గున్నయ్య నాయుడు గ్రామ పెద్దలు పెంటకోట శ్రీనివాసరావు మహిళ సమాఖ్య ఆధ్యక్షులు కే.అరుణ,ఏ.పి.ఎం.ఎస్ శ్రీనివాసరావు సీసీలు వి.ఓ.ఏ.లు డ్వాక్ర మహిళలు పాల్గొన్నారు.

# కింగ్ కోబ్రా మృతి : పోస్ట్‌మార్టమ్ అనంతరం దహనం

రాజవొమ్మంగి, ఆగష్టు 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం.. జెడ్డంగి గ్రామాల మధ్య జాతీయ రహదారి ప్రక్కనే కింగ్ కోబ్రా చనిపోయి ఉండటం స్థానికులు అటవీశాఖ అధికారులకు సమాచారాన్ని ఇచ్చారు. గురువారం ఉదయం రాజవొమ్మంగి రేంజర్ మడకం అబ్బాయిదొర ఆద్వర్యంలో రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.చెరుకూరి తరుణ్‌కుమార్ చనిపోయిన కింగ్‌కోబ్రా మృతదేహాన్ని పరిశీలించి పోస్ట్‌మార్టమ్‌ను నిర్వహించారు, కింగ్ కోబ్రాను వాహనం తొక్కడం వలనే చనిపోయిందని డా.తరుణ్‌కుమార్ నిర్ధారించారు. చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు సమక్షంలో పంచనామా నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా రేంజర్ అబ్బాయిదొర మాట్లాడుతూ మరణించిన కింగ్ కోబ్రా పొడవు 3.15 మీటర్లు, బరువు 4.200 కిలోలు అని, 5సం. వయస్సుగల ఆడజాతి పాముగా వెల్లడించారు. అరుదైన పాము జాతి అని అన్నారు. అనంతరం అక్కడే కోబ్రాకు దహన సంస్కారాలను అటవీసిబ్బంది నిర్వహించారు. ఈకార్యక్రమంలో రేంజర్ అబ్బాయిదొర, డా. చెరుకూరి తరుణ్‌కుమార్, వెటర్నరీ లైవ్‌స్టాక్ అసిస్టెంట్ అనుసూరి లక్ష్మణరావు, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్లు యం.సుబ్బయ్యమ్మ, అర్జునుడు, బీట్ ఆఫీసర్లు యం.బాపిరాజుదొర, లక్ష్మి, బేస్ క్యాంపు సిబ్బంది భూలోకం, కాశీ, శ్రీను పాల్గొన్నారు.

# పాడేరు, అరకు, రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు నియామకం

## పాడేరు అసెంబ్లీకి జెసి శివశ్రీనువాసు

## అరకు అసెంబ్లీకి ప్రాజెక్టు అధికారి అభిషేక్

## రంపచోడవరం అసెంబ్లీకి సబ్‌కలెక్టర్ శుభంబన్సాల్

పాడేరు,ఆగష్టు 3,ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వాహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ సన్నాహాలు ప్రారంభించింది.ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈవిఎంలు ఎన్నికల కమీషన్ తరలించడం వాటిని ఆయా జిల్లా కేంద్రాల్లో భద్రపరచడం కూడా జరిగిపోయాయి.ఇప్పుడు తాజా సెంట్రల్ ఎలక్షన్ కమీషన్ ప్రిన్స్‌పల్ సెక్రటరీ అవినాష్‌కుమార్ ఆదేశాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ కమీషన్ చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ ముకేష్‌కుమార్ మీనా బుధవారం రాష్ట్రంలో ఉన్న 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ చేసారు.ఎన్నికలకు మొదటి అంకంగా రాజకీయ విశ్లేషకులు పరిగణిస్తున్నారు.అల్లూరిసీతారామరాజు జిల్లా పరిధిలో ఉన్న పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిగా అల్లూరిసీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్



జె.శివశ్రీనువాసును,అరకు అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారిగా పాడేరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్‌ను రంపచోడవరం అసెంబ్లీ నియోజక వర్గం రిటర్నింగ్ అధికారిగా రంపచోడవరం సబ్‌కలెక్టర్ శుభంభన్సాల్‌లను రాష్ట్ర ఎన్నికల కమీషన్ ముకేష్‌కుమార్ మీనా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే నిర్వహించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది.రాష్ట్రంలో ఓటర్ల జాబితాను అసెంబ్లీ వారిగా కొత్తఓటర్ల జాబితాతో అలాగే మండలాల వారిగా తయారు చేస్తున్నట్టు తెలుస్తోంది.సార్వత్రిక ఎన్నికలకు ఓటర్ల జాబితా,పోలింగ్ బూతులు ఏర్పాటు,ఈవిఎంలు సిద్ధం చేస్తున్న వాటిని పరిశీలిస్తే ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకుంటుంది.అంతేకాకుండా



ఎన్నికల్లో పోలింగ్ బూతులు ఏర్పాటు మార్పులు చేర్పులపై కూడా వివిద రాజకీయ పార్టీలతో సంబందిత అధికారులు సమావేశాలు కూడా ఏర్పాటు చేసారు.ఎన్నికల కమీషన్ అసెంబ్లీ రిటర్నింగ్ అధికారులను నియమించడంతో ఎన్నికలు అనుకున్న సమయంలోనే షెడ్యూల్ విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్టు స్పష్టం అవుతుంది.ఎన్నికల కమీషన్ అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అదికారులను నియమిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఉత్తర్వులు విడుదల చేయడంతో అన్ని రాజకీయ పార్టీల్లో షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలు నిర్వహించడానికి కమీషన్ చర్యలు తీసుకోవడంపై అన్ని పార్టీల్లో రాజకీయవేడి రాజుకుందనే చెప్పాలి.2024 మే నెల నాటికి కొత్త ప్రభుత్వం రావాల్సిఉంది.ఆదిశగా ఎన్నికల కమీషన్ రాష్ట్రంలో ఎన్నికల నిర్వాహణకు సన్నాహాలు ప్రారంహించిందనే చెప్పాలి.వైసిపి ప్రభుత్వానికి తొమ్మిది నెలలు కాలపరిమితి ఉండటంతో ఎన్నిలకు సంబందించిన నోటిఫికేషన్ పిబ్రవరి నెలలో ఇచ్చే అవకాశాలు ఉండటంతో అధికార వైసిపితో పాటు తెలుగుదేశం,జనసేన,బిజెపి,వామపక్ష పార్టీలు ఎన్నికలకు సన్నధం అవుతున్నాయి.అధికార వైసిపి పార్టీ ఎమ్మెల్యేలు గడపగడపకు మన ప్రభుత్వంలో గ్రామాల్లో పర్యటనలు చేస్తుండగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బహిరంగ సభలు నిర్వహిస్తూ ప్రచారంలో చేస్తుండగా,టిడిపి యువనేత నారాలోకేష్ యువగళ పసేరుతో పాదయాత్ర చేస్తూ బహిరంగ సభలో నిర్వహిస్తూ ప్రజలమధ్య ఉంటుండగా జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వారాహి యాత్రలు చేస్తూ ప్రజావాణి పేరుతో రాష్ట్రంలో పర్యటిస్తూ ఉన్నారు.ఇక బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన కేంద్ర మాజీ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్రంలో సభలు,సమావేశాలు ఏర్పాటు చేస్తూ బిజెపి శ్రేణులను ఎన్నికలకు సిద్ధం చేస్తూ ఉన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికలు మరో ఆరు నెలల్లో రానున్నాయి.ఈ ఎన్నికలు వైసిపి,టిడిపి,జనసేన,బిజెపిలకు ప్రతిష్టాత్మకంగానే ఉండనున్నాయి.వైసిపి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావాలని ఆదిశగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుండగా ఈ ఎన్నికల్లో ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని టిడిపి,జనసేన,బిజెపి పార్టీలు పట్టుదలతో ఉన్నాయి.మరి రాష్ట్రంలో ఎన్నికలు వస్తే ఏ పార్టీకి ప్రజలు అధికారం కట్టబెడతారో వేచిచూడాల్సిందే.

# మన్యం బంద్ ప్రశాంతం.. విజయవంతం

## స్తంభించిన రాకపోకలు, స్వచ్చందంగా వ్యాపారుల మద్దతు

రాజవొమ్మంగి, ఆగష్టు 3, ప్రభాతవార్త



మణిపూర్‌లో హింస, గిరిజన హక్కులను పరిరక్షించాలంటూ గురువారం ఆదివాసీ సంఘాలు తలపెట్టిన మన్యంబంద్ విజయవంతం అయ్యింది. ప్రజాప్రతినిధులు, అన్ని రాజకీయ పార్టీల నేతలు, వివిధ సంఘాలు సభ్యులుబంద్‌లో పాల్గొని గిరిజన హక్కులు కాపాడాలంటూ నినాదాలు చేసారు. బంద్ వర్తక, వ్యాపారులు మద్దత్తు తెలిపారు. బారీ ర్యాలీని నిర్వహించారు. రాకపోకలు స్థంబించాయి. ఏలేశ్వరం, నర్సీపట్నం డిపోల బస్ సర్వీసులను నిలుపుదల చేసారు. అల్లూరి జంక్షన్ వద్ద రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘ నాయకులు కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ మణిపూర్‌లో హింసను ఆపాలని, బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. వంతు బాలకృష్ణ మాట్లాడుతూ అటవీహక్కుల చట్టాన్ని యదావిధిగా అమలు చేయాలని, హక్కుపత్రాలను ఇవ్వాలన్నారు. ఈకా శ్రీనివాస్ మాట్లాడుతూ డా.బి.ఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగంలో గిరిజన హక్కులు ఒకొక్కటిగా తొలగిస్తున్నారని ఆరోపించారు. ఆదివాసీ దినోత్సవం నాటికి గిరిజన హక్కులపై స్పష్టమైన వైఖరి తెలుపాలన్నారు. జీవో నెంబరు.3ని అమలు చేయాలని, జీవోనెంబరు 52ని తక్షణం ఉపసంహరించుకోవాలని కుంజం జగన్నాధం అన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు వంతు బాలకృష్ణ, కోండ్ల సూరిబాబు, తెడ్ల అబ్బాయి, వజ్రపు అప్పారావు, గంపా నాగరాజు, కుంజం జగన్నాధం, ఈకా శ్రీనివాస్, ఈకా ఆదినారాయణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, సర్పంచులు మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, ఆగూరి సుబ్బలక్ష్మి, సవిరాల చంద్రుడు, లబ్బర్తి యంపిటిసి, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, సిఐటియు నాయకులు పుట్టా రామరాజు, డివైఎఫ్ఐ నాయకులు తాటితూరి శ్రీనివాస్, వివిధ సంఘాల నాయకులు రామకృష్ణ, ఎస్.వీరబాబు,కె.రాంబాబు, జిలాని,రాజు, అప్పారావు, పాస్టర్ల సంఘ గౌరవ అధ్యక్షులు డి.డి.యస్.మనోహర్‌రాజు, గిరిజన సంఘ సభ్యులు జర్తా రాజు,పాండవుల సత్యనారాయణ, కోసూరి అప్పలరాజు, పాండవుల సత్యనారాయణ, సిఐటియు, డివైఎఫ్ఐ, చేతివృత్తులు, తాపీమేస్రీలు, ఆటో యూనియన్, వర్తక వ్యాపారులు పాల్గొన్నారు. రాజవొమ్మంగి అడిషినల్ ఎస్ఐ జాన్‌కుమార్ ఆద్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు జరిగింది.

# కామ్రేడ్ సున్నం రాజయ్యకు ఘన నివాళులు : భారీ ర్యాలీ


రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త



అగష్టు మూడో తేదీ మాజీఎమ్మెల్యే స్వర్గీయ కామ్రేడ్ సున్నం రాజయ్య మూడో వర్ధంతి సందర్భంగా గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల కేంద్రంలో ఆదివాసీ నాయకులు కోండ్ల సూరిబాబు, వంతు బాలకృష్ణ ఆద్వర్యంలో వర్ధంతిసభ ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ ఆవరణలో జరిగింది. రాజయ్య చిత్రపటానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఈసందర్భంగా ఆదివాసీ నాయకులు కోండ్ల సూరిబాబు మాట్లాడుతూ మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన రాజయ్య ప్రజల మనిషి అని అన్నారు. జీవో నెంబరు.3, 1/70 చట్టం అమలుకి పోరాడిన రాజయ్యని గిరిజనులు మర్చిపోలేని మహానాయకుడు అని తెలిపారు. ఆదివాసీ నాయకులు వంతు బాలకృష్ణ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడిన రాజయ్య ఆశయసాధనకు గిరిజనులు ఐక్యంగా పనిచేయాలని కోరారు. ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్ నుండి ప్రజానాట్యమండలి సభ్యులు, గిరిజన సంఘాల నేతలు ఆద్వర్యంలో అల్లూరి జంక్షన్ భారీ ర్యాలీగా చేరుకుని అక్కడ మానవహారాన్ని నిర్వహించారు. ప్రజానాట్యమండలి దప్పులు, నృత్యగానాలతో రాజయ్యకు ఘన నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో కోండ్ల సూరిబాబు, వంతు బాలకృష్ణ, ఈకా శ్రీనివాస్, కుంజం జగన్నాధం, పుట్టా రామరాజు, తెడ్ల అబ్బాయి, గంపా నాగరాజు, తాటితూరి శ్రీనివాస్, మేలిన రమేష్, పాండవుల సత్యనారాయణ, కోసూరి అప్పలరాజు, జర్తా రాజు, ఈకా ఆదినారాయణ పాల్గొన్నారు.

# మహిళా సంఘాలు రుణాలను చెల్లించి తిరిగి పొందండి : ఏపిఎం ఆదినారాయణ


రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త



మహిళాసంఘ సభ్యులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి కొత్తరుణాలను పొందాలని రాజవొమ్మంగి మండల వెలుగు ఏపియం ఆదినారాయణ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామ రామాలయంలో విఓ లీడరు పప్పుల పైడమ్మ ఆద్వర్యంలో మహిళా సంఘాల సమావేశం జరిగింది. ఈసందర్భంగా పైడమ్మ మాట్లాడుతూ సిఐఎఫ్ రూ.1లక్ష రుణం పూర్తిగా చెల్లించడం జరుగుతుందన్నారు. కొత్తగా రూ.5లక్షలు రుణాన్ని ఇవ్వడానికి ప్రతిపాదనలను సిద్ధంనచేయాలని సిసి పూర్ణిమకు ఏపియం సూచించారు. టియస్.పి., స్త్రీనిధి రుణాలు ఇచ్చేందుకు కొత్తగా లబ్ధిదారులను గుర్తించాలని ఏపియం అన్నారు. ఈకార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, సిసి పూర్ణిమ, హెచ్‌డి సిసి నిర్మల, విఓ లీడరు పప్పుల పైడమ్మ, 13 సంఘాలకు చెందిన 60 మంది మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# కిండంగి గ్రామాన్ని జిసిసి మేనేజర్ పరిశీలన

రాజవొమ్మంగి, అగష్టు 3, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం లోదొడ్డి పంచాయతీ నాగులకొండ పర్వత ప్రాంతంలో ఉన్న కిండంగి గ్రామాన్ని సర్పంచ్ లోతా రామారావు, జిసిసి మేనేజర్ విజయలక్ష్మి 4తేదీన పరిశీలించారు. కిండంగి గ్రామంలో 20 గిరిజన కుటుంబాలకు రహదారి సౌకర్యం లేక మొబైల్ వాహనం అక్కడ వెళ్ళలేని పరిస్థితిలో లోదొడ్డి గ్రామానికి వచ్చి జిసిసి డిపో నుండి నిత్యావసర వస్తువులను తీసుకుని వెళ్ళడం జరుగుతుందని సర్పంచ్ రామారావు అన్నారు. రహదారి, విద్యుత్, ఇతర సమస్యలపై ఇప్పటికే జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్ట అధికారులకు అర్జీలను ఇవ్వడంతో కొన్ని శాఖల అధికారులు కిండంగి గ్రామాన్ని చూసి నివేదికలను ఉన్నతస్థాయి అధికారులకు ఇచ్చారని రామారావు జిసిసి మేనేజర్‌కు వివరించారు. గిరిజనులు జీవన పరిస్థితులను మేనేజర్ అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లోతా రామారావు, మేనేజర్ విజయలక్ష్మి, అక్కౌండెంట్ గైరమ్మ, లోదొడ్డి డీలరు గోము గంగ పాల్గొన్నారు..

# మొదటి నుంచి మేము చెబుతున్నా మూర్ఖత్వంగా కళ్ళు నెత్తికెక్కాయి

## ముందుకెళితే ఇలాంటి ఎదురు దెబ్బలే తగులుతాయి సారూ...

## ట్విట్టర్ వేదికగా గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

మీ స్వార్ధపూరిత రాజకీయ కక్షల తో రాజధాని నిర్మాణాన్ని సర్వనాశనం చేశారు. అమాయకమైన రైతుల జీవితాలతో ఆడుకోవాలని చూశారు. అమరావతి మాస్టర ప్లాన్ లో ఎలక్ట్రానిక్ సిటీగా పేర్కొన్నా ప్రాంతంలో ఒక ముఖ్యమంత్రిగా ఉండి కనీస పరిజ్ఞానం లేకుండా ఆర్ 5 జోన్‌లో ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టాలన్నా మీ మూర్ఖత్వ ప్రయత్నానున ఈ రోజు హైకోర్టు తప్పు పట్టి స్టే విధించి అమరావతిలో ఇళ్ళ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసి చెంప చెళ్లుమనింపించింది. మీకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే మీరు పేదల పక్షాన నిలిచి పట్టాలు ఇవ్వదల్చుకుంటే ఆర్ 5 జోన్ పరిధిలో లేని వాటిని ఇచ్చి మీ విశ్వసనీయత చాటుకొండ, అంతేకానీపేదల సంక్షేమం ముసుగులో అమరావతి మాస్టర్ ప్లాన్ ను ధ్వంసం చెయ్యకండి...చట్టాలు మీకు చుట్టాలు కావనే సత్యాన్ని గ్రహించి ఇప్పటికైనా నెత్తికెక్కిన మీ కళ్ళను కిందకు దించండి అని ఎద్దేవా చేశారు.

# జిల్లాకో జ్యోతిబాపూలె విగ్రహం పెడతాం



## ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పోతల ప్రసాద్

విశాఖపట న్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో భేటీయిన జ్యోతిరావుపూలే ఓబీసీ జాతీయ అధ్యక్షుడు పోత ప్రసాద్ తన సంఘం ఆధ్వర్యంలో జిల్లాకో జ్యోతిరావుపూలే విగ్రహం పెడతామని స్థలం కేటాయించాలని కోరారు. జిల్లా కేంద్రాల్లో స్థలం కేటాయిస్తే విగ్రహాల ఖర్చు తామే భరిస్తామని పోతల ప్రసాద్ తెలిపారు. 26 జిల్లాలోనూ తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కు చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోనూ ఇలాంటి ప్రయత్నాలే చేస్తున్నామని...ఆయా రాష్ట్రల సీఎంలతో సమావేశమౌతామని వెల్లడించారు పోతల ప్రసాద్ ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించిన సీఎం తనతో క్యాంపు ఆఫీస్ లో భేటీకావాలనిసూచించారు. బీసీలకుక వైస్సార్సీపీ అండగా వుంటుందన్నారు. విశాఖ ఎయిర్పోర్ట్ లో సీఎం కు ఆహ్వానం పలికిన ప్రసాద్ అనంతరం నగర పర్యటన మొత్తం ఆయనతోనే గడిపారు. ఇనార్బిట్ మాల్ భూమిపులలోనూ పాల్గొన్నారు. పార్లమెంట్ లో బీసీబిల్ పెట్టాలని ప్రతిపాదించినందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నర్సీపట్నం మునిసిపాలిటీకి ఎక్కువ నిధులు కేటాయించాలని విజాప్తి చేశారు. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు రోడ్ వెడెల్పు కార్యక్రమంలో వ్యాపార సంస్థలు పేదల ఇల్లు దెబ్బతినకుండా చూడాలని నర్సీపట్నం రింగ్ రోడ్ అభివృద్ధి చేయాలన్నారు.

# పార్టీ విజయం కోసం శ్రమిస్తాను

## వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో విశాఖలోని అన్ని నియోజకవర్గాల్లో వైయస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థులను ఎంపీని గెలిపించేందుకు పూర్తి కృషి చేస్తానని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు చెప్పారు మద్దిలపాలెం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తనకప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ అభ్యున్నతికి పాటు పడతానన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్ళీ జగన్మోహన్‌రెడ్డి ని ముఖ్యమంత్రి చేసేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని వైసీపీ విజయం సాధించేందుకు సన్నద్ధమవుతామని చెప్పారు సీతంరాజు సుధాకర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పాలన సాగిస్తున్నారు అని అన్నారు. వైసీపీ కి ప్రజలు బ్రమ్మరథం పడుతున్నారని వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఈసమావేశంలో కార్పొరేటర్‌లు చెన్న జానికరామ్, ఉరికూటి నారాయణ, కృపా జ్యోతి, బొండా ఉమామహేశ్ కలదిండి బాధిరినాథ్, అల్లంపల్లి రాజబాబు, కృష్ణంరాజు, చొక్కర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన పాలన అందించడమే లక్ష్యం

## 54వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కెకె రాజు



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 54వ వార్డు మహారాణి పేట వీధి జ్యోతినగర్, మహారాణి వీధి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 54వ వార్డు కార్పొరేటర్ స్టాండింగ్ కమిటీ మెంబర్ చల్లా రజిని ఈశ్వరరావు తో కలసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ మేలు జరిగే విధంగా వివిధ సంక్షేమ ఫలాలు నిజాయితీతగా నిష్పక్షపాతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించడమే కాకుండా మౌలిక వసతులు అభివృద్ధి చేసి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ డైరెక్టర్లు కాయిత వెంకటలక్ష్మి రత్నాకర్ రాయుడు శ్రీను, 54వ వార్డు నాయకులు చిరంజీవి అమృతరావు వెంకటేష్, గౌరి ప్రసాద్ రమణమ్మ, ప్రకాషరావు శంకర్, శివప్రసాద్, రాధాకృష్ణ పైడి రాజు, హరినాథ్, శ్రీను, పైడి రాజు, ప్రకాష్, ప్రసాద్ చెంగల శ్రీను, అప్పారావు, ఈశ్వరరావు, బోగవల్లి గోవింద్ షేక్ బాబ్జీ, హరిపట్నాయక్ అశోక్, జీవీఎంసీ అధికారులు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మలేషియా వర్సిటీ బృందం గీతం సందర్శన



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

మలేషియాలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో ఒకటైన మోనాష్ విశ్వవిద్యాలయం ప్రతినిధి బృందం బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. మోనాష్ విశ్వవిద్యాలయం సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ మాధ్యూ నికోల్సన్ ఇంపాక్ట్ స్కూల్ అధిపతి డా. వి వి మోహన్‌లతో కూడి బృందం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డవలప్‌మెంట్ సెంటర్ మూర్తి రేసర్చి ల్యాబ్ తదితర విభాగాలను సందర్శించింది. అనంతరం గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ వైస్ ఛాన్స్‌లర్ ప్రొ. దయానంద సిద్దవట్టం ప్రొవైస్ ఛాన్స్‌లర్ లు ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు డా. బి గీతాంజలి, రిజిస్ట్రార్ డి గుణశేఖరన్ , వివిధ విభాగాల డీన్‌లతో సమావేశం అయింది. గీతం విశ్వవిద్యాలయంతో బోధన , పరిశోధనలో భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకునేందుకు తాము ఆసక్తితో ఉన్నామని మోనాష్ విశ్వవిద్యాలయం సీనియర్ ఉపాధ్యక్షుడు ప్రొ. మాధ్యూ నికోల్సన్ తెలిపారు ఈసందర్భంగా గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ మాట్లాడుతూ ప్రపంచ శ్రేణి విశ్వవిద్యాలయాలతో కలిసి మానవాళికి ప్రయోజనకరమైన పరిశోధనలకు కృషి చేస్తున్నామని ప్రముఖ విశ్వవిద్యాలయాలతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల విభాగం డైరెక్టర్ కె వి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాటరింగ్ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఇండస్ట్రీగా గుర్తించి ఆదుకోవాలి

## ప్రభుత్వ పరంగా రాయితీలు సబ్సిడీలు అందివ్వాలి

## క్యాటరర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు వరదరాజు వెల్లడి



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

వేలాది మందికి ప్రత్యక్షంగాపరోక్షంగా ఉపాధి ఉద్యోగాలు అందిస్తున్న క్యాటరింగ్ రంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక పరిశ్రమగా గుర్తించి ఆదుకోవాలని ప్రభుత్వ పరంగా రాయితీలు సబ్సిడీలు అందివ్వాలని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా క్యాటరర్స్ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఏపీ అధ్యక్షులు వరదరాజు తెలియజేశారు. గురువారం ఉదయం మద్దిలపాలెం కళింగ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరగకముందు తమ అసోసియేషన్ హైదరాబాదులో ఉండేదని రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో ప్రత్యేకంగా రాష్ట్రానికి సంబంధించి అసోసియేషన్ ఏర్పాటు అయిందని ఈ నేపథ్యంలో 2016లో ఏపీ రాష్ట్రంలో విజయవాడ వేదికగా క్యాటరర్స్ అసోసియేషన్ ఏర్పాటు అయిందని ఈనేపథ్యంలో ఏపీలో ఉన్న 13జిల్లాలను మూడు జోన్స్‌గా విభజించి ప్రతి జోన్ పరంగా మూడు అసోసియేషన్లను ఏర్పాటు చేయడం జరిగింది. విశాఖ, శ్రీకాకుళం, విజయనగరం, నార్త్ జోన్ గా ఒక అసోసియేషన్ ప్రారంభించామన్నారు తెలిపారు. ప్రస్తుత ఏపీ రాష్ట్రం 13జిల్లాల్లో ఈ రంగంలో 15వందల మంది పైగా క్యాటరర్స్ ఉన్నారని, వీరందరిని ఒక తాటిపై తీసుకొచ్చి బలోపేతం చేస్తున్నామని తెలిపారు. జోనల్ వ్యాప్తంగా నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. క్యాటరర్స్ కు ఏమైనా సమస్యలు వస్తే ప్రభుత్వ పరంగా చెప్పడానికి సమస్యలను పరిష్కరించడానికి అసోసియేషన్ జోనల్ కార్యవర్గం పనిచేస్తున్నారు. క్యాటరింగ్ రంగాన్ని ప్రభుత్వం ఇండస్ట్రీగా గుర్తించి చిన్న తరహా పరిశ్రమలకు ఇచ్చే రాయితీలు వివిధ సబ్సిడీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు క్యాటరింగ్ రంగానికి అవసరమైన వంటగ్యాస్ విద్యుత్ పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువులపై సబ్సిడీ రాయితీలు బ్యాంకు రుణాలు రుణభత్యం కల్పించాలని కోరారు. ఇందుకు సంబంధించి అసోసియేషన్ పరంగా సర్వత్రం ఉనన సభ్యుల కుటుంబాలకోసం పిల్లలకు విద్య సంక్షేమ కార్యక్రమాల కింద 10లక్షల రూపాయలు మెరిట్ స్కాలర్ షిప్‌లను ఈఏడాది నుంచి ఇవ్వనున్నామని తెలిపారు. గ్రూప్ ఇన్సూరెన్స్ మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్యాటరింగ్ రంగంలో వడ్డనలు చేసే క్యాటరింగ్ వారు అతి తక్కువ మంది ఉండడం ఆర్థికంగా వెనుకబడిన చిన్న క్యాటరింగ్ నిర్వాహకులకు అసోసియేషన్ ద్వారా చేయూత అందిస్తున్నారు. ఈసమావేశంలో క్యాటరర్స్ అసోసియేషన్ కోశాధికారి బోగంపల్లి రమేష్, కృష్ణా జిల్లా అధ్యక్షులు కిరాణ్ శివాజీ, నార్త్ జోన్ అధ్యక్షులు వైస్ ప్రెసిడెంట్ సాయి మణికంఠమూర్తి కార్యవర్గ సభ్యులు జాస్తి ఉమామహేశ్వరరావు, నాని, గుప్తా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మీడియా కోఆర్డినేటర్ ఎం వి రాజశేఖర్ వ్యవహరించారు.

# గీతం లా స్కూల్ విద్యార్థులకు బ్రిడ్జి కోర్సు

## నిపుణుల ఆధ్వర్యంలో దిశానిర్దేశం



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ద్వారా 2023-24 విద్యాసంవత్సరంలో న్యాయ విద్యను అభ్యసించడానికి ప్రవేశాలు పొందిన నూతన విద్యార్థులకు బ్రిడ్జి కోర్సును బుధవారం న్యాయ నిపుణుల సమక్షంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ప్రముఖ న్యాయ నిపుణుడు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్స్‌లర్ దామోదరం సంజీవయ్య న్యాయ విశ్వవిద్యాలయం విశిష్ట ప్రొఫెసర్ ఎ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ న్యాయ విద్యను అభ్యసించిన ప్రతి ఒక్కరు వృత్తి నైపుణ్యాలను పెంచుకోవడానికి అధ్యాపకులతో ముఖాముఖి చర్చిలతో పాటు వివిధ జర్నల్స్‌ను పరిశీలించడం స్వయంగా నోట్స్ తయారు చేసుకోవడం అవసరమన్నారు. న్యాయ అంశాలను లోతుగా పరిశీలించి విశ్లేషణాత్మక దృష్టిలో అవగాహన చేసుకోవాలన్నారు. అంకిత భావం ,న్యాయ పరమైన అంశాలను అన్ని కోణాల నుంచి పరిశీలించే సమర్ధత విద్యార్థులకు అవసరం అన్నారు. విశాఖపట్నం, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సీనియర్ న్యాయవాధి వి రవీంద్రప్రసాద్ మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న చట్టాలపై వివిధ కోర్టులు ఇచ్చే తీర్పులపై అవగాహన పెంచుకోవాలన్నారు. న్యాయవాద వృత్తిలో గతంలో కంటే ప్రస్తుతం అవకాశాలు పెరుగాయని బ్యాంకింగ్ ఐపిఆర్ ఏవియేషన్ ఐటి చట్టాల వంటివి వృత్తి పరిధిని విస్తృతం చేసాయన్నారు. న్యాయ విద్యను అభ్యసించే వారు కోర్టు హాలులో సీనియర్ న్యాయవాదుల పర్యవేక్షణలో వృత్తి నైపుణ్యాలను పెంచుకోవలని సూచించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొ.దయానంద సిద్దవట్టం మాట్లాడుతూ న్యాయ విద్యను అభ్యసించే వారు ఇతర రంగాల పైన అవగాహన కలిగి ఉండాలని పేర్కొంటూ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ మేధోహక్కుల చట్టాలు ఐటి రంగ సంబంధిత చట్టాలు వివిధ కేసులలో న్యాయ నిపుణులకు ఏ విధంగా ఉపయోగపడింది వెల్లడించారు గీతం ప్రోవైస్ ఛాన్స్‌లర్ ప్రొ. వై. గౌతమ్‌రావు మాట్లాడుతూ నూతన విద్యావిధానం లో వచ్చిన మార్పులకు అనుగుణంగా గీతంలో న్యాయ విద్యను అభ్యసించే విద్యార్థులకు సైన్స్ మేనేజ్‌మెంట్ సామాజిక శాస్త్రాలలో నచ్చిన సబ్జెక్టును మైనర్ ఎంచుకునే వీలు కల్పిస్తున్నాయన్నారు గీతం స్కూల్ ఆఫ్ లా డైరెక్టర్ ప్రొ అనితారావు న్యాయ విద్యలో ఉన్నత ప్రమాణాలను సాధించే విధంగా విద్యార్థులకు అత్యుత్తమ బోధన పద్దతులను అమలు చేస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులు తరగతి గది విజ్ఞానంతో పాటు కాలానుగుణంగా వస్తున్న మార్పులనున అవగాహన చేసుకునేలా మూట్ కోర్టు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఆంగ్ల భాషా బోధన బలవంతంగా రుద్దకూడదు



## భాషా సదస్సులో గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

భాష అనేది బలమైన ఆయుధం వంటిదని అందులోను ప్రపంచ భాషగా పేరొందిన ఆంగ్ల భాషలో ప్రావీణ్యం అవసరమని అయితే ఆంగ్ల భాష బోధనను సరైన పద్దతిలో బోధించకుండా బలవంతంగా రుద్దాలని చూడటం వల్ల మిస్‌ఫైర్ లా మారుతుందని గీతం అధ్యక్షుడు ఎమ్ శ్రీభరత్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ సోషల్ సైన్సెస్ ఆంగ్ల భాషా విభాగం ఆధ్వర్యంలో జరుగుతున్న అమెరికన్ లిటరేచర్ అండ్ పాపులర్ కల్చర్ అంతర్జాతీయ సదస్సు ను గురువారం ఆయన ప్రారంభించారు. భాషను లోతుగా అర్ధంచేసుకోవాలంటే సంస్కృతి పై అవగాహన అవసరం అన్నారు. భాషలో సృజనాత్మకత నూతన భావ వ్యక్తీకరణ కాలానుగుణంగా అభివృద్ధి చెందాలన్నారు కృత్రిమ మేధ ఛాట్ జీపిటి వంటివి భాషా నిపుణులకు సవాలు విసురుతున్నాయని ఆయన పేర్కొన్నారు ప్రపంచంలోని అగ్ర రాజ్యాలలో భారతీయులు ఉన్నత స్థానంలో నిలవడానికి ఆంగ్ల భాషపై గల పట్టు ఒక కారణం అని తెలిపారు. ఆంగ్ల భాష సాహిత్యాలపై భారతీయులు అమెరికన్‌లు భాషా నిపుణులు సంయుక్త ఆధ్యయనాలు జరపాలని సూచించారు. ఆది కవి నన్నయ్య విశ్వవిద్యాలయం ఆంగ్ల భాషా విభాగం అధిపతి ప్రొ. కె రమేష్ మాట్లాడుతూ భాషతో ముడి పడిన సంస్కృతిని అర్ధం చేసుకోకుండా భావవ్యక్తీకరణ చేయడం సాధ్యపడదన్నారు. ఆంగ్ల భాష బోధనకు ఈ రెండు అవసరమి తెలిపారు. పాపులర్ కల్చర్ అనేది సామాన్యుడి గుండె చప్పుడు అని పేర్కొన్నారు. అమెరికాకు చెందిన బౌలింగ్ గ్రీన్ స్టేట్ యూనివర్సిటీ పాపులర్ కల్చర్ విభాగం ప్రొఫెసర్ క్రిస్టెన్ రుడిసెల్ ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల భాషా విభాగం విశ్రాంత ప్రొ. ఎ కరుణాకర్, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డైరెక్టర్ డా. బి నళిని డా. పద్మజ, డా.సుష్మారాజ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# వెంకటేశ్వర వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు గీతం సందర్శన

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



గరివిడిలోని శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయం వెటర్నరీ సైన్స్ కళాకాల విద్యార్థులు గురువారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లోని ఔషధ ప్రయోగశాలలను ఫార్మసీ విభాగాన్ని సందర్శించారు. ఔషధాల తయారీ సమయంలో పరిశోధకులు జంతువులపై చేసే ప్రయోగాలు వాటికి సంబంధించిన చట్టాలు, వెటర్నరీ నిపుణుల పాత్ర వంటివి అడిగి తెలుసుకున్నారు. ఫార్మశీ విభాగం పరిశోధకులు డా. ఎన్ హరిశంకర్, డా.జి సుహాసిని ప్రొఫెసర్ సుబ్రత్‌కుమార్ బట్టమిశ్రా హాజరై వెటర్నరీ విద్యార్థులకు గీతంలోని ఔషధ ప్రయోగాలను యానిమల్ హౌస్ ప్రాధాన్యత ప్రయోగ సమయంలో చిన్న జంతువుల పట్ల తీసుకునే జాగ్రత్తలు వివరించారు.

# రాష్ట్ర మన్యం బంద్ విజయవంతం

పాడేరు, ఆగస్టు 3, ప్రభాతవార్త

మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, మహిళలను నగ్న ప్రదర్శనకు నిరసనగా రాష్ట్ర మన్యం బంద్‌కు ఆదివాసీ గిరిజన ప్రజా సంఘాలు బంద్‌కు పిలుపు నివ్వడంతో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో రాష్ట్ర బంద్ విజయవంతం అయ్యింది. ఉదయం నుంచి వర్షం పడుతున్నా బంద్ విజయవంతానికి నిర్వాహకులు వర్షంతోనే తడుస్తూ ర్యాలీగా తిరిగారు. పాడేరు ఆర్టీసీ బస్సులు డిపోకే పరిమితం అయ్యాయి. పట్టణంలో హోటళ్లు, కిరాణా షాపులు, పెట్రోల్ బంకులు, బట్టల షాపులు, వైన్ షాపులు ఇతర దుకాణాలు మూసి వేసి బంద్‌కు వ్యాపారులు సహకరించారు. రాష్ట్ర మన్యం బంద్ లో భాగంగా పాత బస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడా రాధకృష్ణ అధ్యక్షత వహించిన ర్యాలీ ముగింపులో ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పలనర్స మాట్లాడుతూ అటవీ సంపదను దోచుకోవడానికి అడ్డుగా ఉన్న ఆదివాసీలను అడవుల నుంచి గెంటి వేసి కార్పొరేట్ కోసమే మతోన్మాద శక్తులు మణిపూర్‌లో మారణహోమం సృష్టించారని ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు పి.అప్పల నర్స ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రోత్సహంతోనే మణిపూర్ ఆదివాసీలపై పైశాచిక దాడులు జరిగాయని, అర్హత లేని ఎస్టీ జాబితాలో చేర్పించే ప్రక్రియకు కుక్కి నాగ తెగలు అడ్డుగా ఉన్నారని మైతిలను రెచ్చగొట్టే ఆదివాసీలపై దాడులు నిర్వహించారని ఆయన అన్నారు. భరత మాతను పూజించే మతోన్మాదులు భారత దేశ మహిళలకు కనీసం విలువ ఇవ్వకుండా మణిపూర్ ఆదివాసీలపై అఘాయిత్యాలు, అత్యాచారాలకు పాల్పడ్డారనీ, ఆదివాసీ మహిళలను నగ్నంగా రోడ్డుపై ఊరేగింపులకు గురిచేసి భారత దేశ పరువును ప్రపంచంలో మంటగలిపిన మోడీ ప్రభుత్వం పార్లమెంట్ సాక్షిగా దేశానికి క్షమాపణ చెప్పాలని అప్పలనర్స డిమాండ్ చేశారు. మణిపూర్ ఘటనపై ప్రతి పక్ష పార్టీలు పార్లమెంట్లో అవిశ్వాస తీర్మానంకు మద్దతు ఇవ్వకుండా ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న అధికార ప్రతిపక్ష పార్టీలు బీజేపీ సపోర్ట్ చేయడం ఆదివాసి వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడమేనని అప్పలనర్స ఆరోపించారు. మణిపూర్ ఆదివాసులపై జరుగుతున్న హింసలో 160 మంది ఆదివాసులు మరణించారని, 500 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, 10 వేల ఇళ్లు ధ్వంసం చేశారని 60వేల మంది ఆదివాసీలు పునరావాస కేంద్రాల్లో ప్రాణాలు అరచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కు మంటూ గడుపుతున్నారని, 1200 చర్చ్‌లు ఇళ్లను తగలబెట్టి వందల కోట్లు ఆస్తులు నష్టం కలగజేశారని అన్నారు. వారికి రక్షణ కల్పించాలని శాంతి భద్రత నెలకొల్పాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు డిమాండ్ చేశారు. ఆదివాసీ మహిళ రాష్ట్ర పతి, గవర్నర్‌ను నియమించి దాడులు నిర్వహించే కుట్రను మోడీ ప్రభుత్వం చేసిందని ఆయన విమర్శించారు. ఆదివాసీలకు రక్షణగా ఉన్న అటవీ సంరక్షణ చట్టాన్ని పార్లమెంట్‌లో సవరించి ఆమోదించిన అటవీ సవరణ చట్టం రద్దు చేయడానికి పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆంధ్ర రాష్ట్రాన్ని మరో మణిపూర్‌గా మార్చడానికి అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీ పడి అర్హత లేని బోయ వాల్మీకీలను ఎస్టీ జాబితాలో చేర్పించడానికి అసెంబ్లీ చేసిన తీర్మానం రద్దు చేయాలని అప్పల నర్స డిమాండ్ చేశారు. గిరిజన జిల్లా ఏర్పాటు చేసి గిరిజన నేతలకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేస్తున్నట్లు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రకటించడం హాస్యస్పదం అన్నారు. జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకుండా ఆదివాసీలకు మోసం చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో స్థానిక ఆదివాసీలతో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# జగనన్న చెప్పాడంటే చేస్తాడంతే అంటున్న మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆనందపురం మండలం పరిషత్ కార్యాలయంలో మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్సీపీ సంపూర్ణ పోషణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాలు మహిళలను కేవలం ఇంటికి పరిమితం చేసి ఓటు బ్యాంకుగానే చూస్తే పాదయాత్రలో వారి సాదక బాదలు తెలుసుకుని నేను విన్నాను మీకు ఉన్నాను అని ఇచ్చిన మాట ప్రకారం రాజ్యాంగంలో అంబేద్కర్ పొందు పరిచిన మహిళా రిజర్వేషన్ ప్రకారం చట్ట సభల్లో అయితే నేమి గ్రామీణ మున్సిపల్ ప్రాంతాల్లో పదవుల్లో మహిళలను పెద్దపీట వేయడంతో పాటు జగనన్న చేయుత జగనన్న ఆసరా, మహిళలు రక్షణ కై దిశ ఇలా ఎన్నో సంస్కరణలు చేసి మహిళలు సమాజికంగా ఆర్థికంగా అభివృద్ధిలో ఎదిగేలా చేసి మహిళలే మహారాణులు అనేలా చెప్పుకునేలా వారికి తగిన గుర్తింపు తీసుకువచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని, అంతేకాక గర్భిణీ లు కు బాలింతలకు ఇచ్చే వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్టులను గతంలో అంగన్వాడీ కేంద్రాలలో పంపిణీ చేస్తే గర్భిణీ బాలింతల పరిస్థితిని అర్ధం చేసుకుని ఇప్పుడు అంగన్వాడీ టీచర్లు ద్వారా నేరుగా గర్భిణీల ఇంటికి వెళ్ళి అందించేలా టేక్ హోం రేషన్ కార్యక్రమం చేపట్టడం చాలా హర్షాంచదగ్గ విషయం అని జగనన్నకు ఓట్లు రాజకీయం చేతకాదు ప్రజలకు సేవలు అందించడం తెలుసు అనే దానికి అమ్మఒడితో పాటు ఇది ఒక ఉదాహరణగా పరిగణించవచ్చు అని అంగన్వాడీ టీచర్లు ప్రతీ గర్భిణీలు ఇంటికి వెళ్ళి రేషన్ అందించడం తో పాటు వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవాలని ఆదేశిస్తూ మాట్లాడారు. అనంతరం భీమిలి నియోజకవర్గం పరిధిలో గల ఆనందపురం మండలంలోగల గర్భిణీలకు బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ కిట్‌లను అవంతి చేతుల మీదుగా అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మండలం వైసీపీ శ్రేణులు సచివాలయం కన్వీనర్లు గృహ సారధులు, బాలింతలు పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సెంటర్‌ను ప్రారంభించిన కెకె రాజు



విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

జీవీఎంసీ జోన్ 5 పరిధిలో గల 54వ వార్డు జ్యోతి నగర్ లో ఆర్ ఆర్ ఆర్ సెంటర్ (రెడ్యూస్ రియూస్ రీసైక్లింగ్ ) జోన్ 5 ఆఫీసును విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు 54వ వార్డు కార్పొరేటర్ చల్లా రజిని ఈశ్వరరావుతో కలిసి గురువారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ జోనల్ కమిషనర్ ఆర్ జి వి క్రిష్ణ ఏఎంవోహెచ్‌ఓ సునీల్ 54వ వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష విజయవంతం

## 96శాతం సమస్యల పరిష్కారం

## రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి




అనకాపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాష్ట్ర వా య్పతంగా జూలై 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. గురువారం అనకాపల్లి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 15,004 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఆయా క్లస్టర్ల పరిధిలో ఉన్న సచివాలయం సిబ్బందివాలంటీరు కోటి 46లక్షల కుటుంబాలని సర్వే చేసి93.57 లక్షల విజ్ఞప్తులను సేకరించారుని తెలియజేశారు. ఒక్క జూలై 18వ తేదీనే సుమారు ఏడున్నర లక్షల అభ్యర్ధనలను పరిష్కరించారని ఇది ఒక రికార్డు అని అమర్నాథ్ చెప్పారు. ఇదిలా ఉండగా అనకాపల్లి నియోజకవర్గంలో 73 సచివాలయాల పరిధిలో 72,317కుటుంబాలను సర్వే చేసి 47వేల అబ్యర్థనలను స్వీకరించి 45,700 పరిష్కరించామని అంటే దాదాపు 96శాతం మందికి వారు కోరుకున్న ధ్రువపత్రాలు అందజేశామని మంత్రి వెల్లడించారు. మరికొంతమంది అభ్యర్ధనలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లామని వాటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అమర్నాథ్ వెల్లడించారు. 522 జగనన్న సురక్ష కా ్యంపులు నిర్వహించామని 5,28,000 గృహాలకు వెళ్లి సచివాలయం సిబ్బంది వారికి అవసరమైన ధ్రువపత్రాలవివరాలను తెలుసుకుని మూడు లక్షల 50వేల సమస్యలను పరిష్కరించారని మంత్రి తెలియజేశారు. దేశ చరిత్రలోనే ఇటువంటి కార్యక్రమం ఎక్కడ జరగలేదని ముఖ్యమంత్రి వచ్చిన ఆలోచనతో చాలా వరకు సమస్యలు పరిష్కారం అయ్యాయని ఆయన తెలియజేశారు. గతంలో సర్టిఫికేట్లు కోసం రోజు తరబడి వేచి చూడాల్సి వచ్చేదని అలాగే సర్టిఫికేట్లకు ఎంతో కొంత మెత్తం చెల్లించాల్సి వచ్చేదని ఇప్పుడు ఆ పరిస్థితి లేకుండా సురక్ష క్యాంపులలో కేవలం ఒక్క రోజులోనే సర్టిఫికేట్లు ను ఉచితంగా అందజేస్తున్నామని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు.

### అనకాపల్లి రోడ్లుకు మహర్దశ:

అనకాపల్లి నియోజకవర్గంలో ప్రధాన రహదారులకు మహర్దశ పట్టనుంది జిల్లా కేంద్రమైన అనకాపల్లి ముఖద్వారం సుంకరమెట్ట నుంచి పట్టణంలోకి వచ్చే రహదారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దనున్నామని చెప్పారు. అచ్చుతాపురం రోడ్డును 400కోట్ల రూపాయలతో విస్తరించనున్నామని మంత్రి తెలియజేశారు. ఇందులో 151కోట్ల రూపాయలను నిర్వాసితులకు పరిహారం అందజేయనున్నామని 245కోట్ల రూపాయల ఏపీఐఐసీ నిధులతో వంద అడుగుల రోడ్డును నిరి ్మంచనున్నామని ఆయన చెప్పారు. అదేవిధంగా కసింకోట బంగారం మెట్ట రోడ్డను 32కోట్లతో నిర్మించనున్నామని ఆయనచెప్పారు. అలాగే బుచ్చయ్యపేట నర్సీపట్నం రోడ్డును 110కోట్ల రూపాయలతో పూర్తి స్థాయిలో అభివృద్ధి చేచనున్నామని మంత్రి తెలియజేశారు. ఈరోడ్ల విస్తరణ పూర్తి అయితే పారిశ్రామికవాడలకు రవాణా సౌకర్యం సలభతరం అవుతుందని తద్వారా మరింత మందికి ఉద్యోగ అవకాశాలు లభించునున్నాయని మంత్రి చెప్పారు. కాగా కోడూరు ఇండస్ట్రీయల్ పార్క్ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని అమర్నాథ్ చెప్పారు. పత్రికా సమావేశంలో ఎంపీపీ గొర్లె సూరిబాబు, మల్లి బాబు, పలక రవి, కసింకోట ఎంపీపీ కలగగున్ననాయుడు మలసాల కిషోర్ జాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.


**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION VISAKHAPATNAM**
**PUBLIC NOTICE**
**E-File No.350181, Dt. 03-08-2023**

The Commissioner, Greater Visakhapatnam Municipal Corporation, Visakhapatnam has approved Road development plan showing the proposed 60' - 0" & 80' - 0" MP Road wide connecting from NH-16 Road Hanumathavaka Jn to Jodugullapalem Jn in ward-9 Chinnagadili village in Sy.No.133/P, 134/P, 135P, 139P, 141P, 142P, 150P, 151P, 162P of Chinnagadili Village as per G.O. Ms.No.180 MA & UD. Dt.01.10.2020.

Hence, the general public are here by informed to submit their objections/ suggestions if any, in this regard within 15 days from the date of publication of this notification to Zonal Office, Zone-II, Madhurawada, GVMC pertaining to the above approval of 60' - 0" & 80' - 0" MP Road wide connecting from NH-16 Road Hanumathavaka jn to Jodugullapalem Jn in ward-9 Chinnagadili Village failing which it will be considered that there are no objections/ suggestions etc., and the above approval of Road Development paln (RDP) will be processed as per rules.

S/d- Commissioner,
GVMC, Visakhapatnam.



**CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ **I SAIRA BHANU** W/o Md Abdullah Shareef R/o of 8-92/10 F402 Golden Residency PM Palem Visakhapatnam shall henceforth be known as **SAIRA BANU** vide affidavit no S 1236 sworn before Regd notary No 1202/2011 dated 1/8/2023 for all purposes.
**(Ro.No. 19831)**

★ **I, MOHAMMAD SHAMSHAD ALAM** S/o Shaik Abdul Hameed R/o 38-31-151, Green Gardens, Marri palem, Vizag Changing my Name from Mohammad Shamshad Alam to Shaik Mohammad Shamshadalam S/o Shaik Abdul Hameed henceforth being called as **SHAIK MOHAMMAD SHAMSHADALAM** for all purposes.
**(Ro.No. 19859)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**రిపోర్టర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

— 35 ఏళ్ళ లోపు వయస్సు
— స్థానికంగా నివాసం
— ఇంటర్ లేదా డిగ్రీ
— ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు**

చోడవరం ఆర్‌సి ఇన్‌చార్జి, బుచ్చియ్యపేట, రాంబిల్లి, దేవరాపల్లి, రావికమతం, చీడికాడ, కోటపాడు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 07-08-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**
ఎన్ఆర్ఐ వెనుక, సీతమ్మధార, విశాఖపట్నం
ఫోన్ : 8500297996

## ప్రజా సేవకుడు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణతో వర్తక, వ్యాపారులు ఆత్మీయ సమ్మేళనం



అరకులోయ, ఆగస్టు 3, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ నియోజకవర్గంలో విస్తృత సేవా కార్యక్రమాలు చేపడుతున్న ప్రజా సేవకుడు స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణతో బుధవారం రాత్రి అరకులోయ చెందిన వర్తక వ్యాపార సంఘాల ప్రతినిధులు ఘనంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సేవా దృక్పథంతో అరకు నియోజకవర్గ పరిధిలో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతూ తోడ్పాటు అందిస్తూ బృహత్తర గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 200 రోజులు పూర్తి చేసుకుని దిగ్విజయంగా ముందడుగులు వేస్తున్న అరకు నియోజకవర్గం ఎమ్మెల్యేతో స్థానిక వర్తక, వ్యాపార సంఘ నాయకులు తదితరులు అరకు శాసనసభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్తక సంఘం నాయకులు కాపుగంటి కృష్ణారావు, చందుపాడి, కాపుగంటి హరిబాబు, అల్లూరి సీతారామరాజు జిల్లా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గెద్దం నరసింగరావు, కొల్లా ప్రసాద్, అరకు ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఎల్‌బి వెంకటేశ్వరావు తదితరులు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యేతో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రజా సంక్షేమం కోరుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారన్నారు. సమస్యలపై ఎమ్మెల్యే ప్రత్యేకంగా చొరచూపి స్పందించి తక్షణమే చర్యలు చేపట్టి పరిష్కరించడం గొప్ప విషయం అన్నారు. అరకులోయలో హిందూ స్మశాన వాటిక రక్షణ కలగా మిగిలిందని, అయితే ఆ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగానే పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి నిధులను మంజూరు చేయడం మరువలేని విషయమని, ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని వారు కొనియాడారు. మంచి మంచి కార్యక్రమాలు చేపడుతున్న ఎమ్మెల్యేకు తామంతా రుణపడి ఉంటామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే సౌభాగ్యం కలిగినందుకు అదృష్టంగా భావించుకుంటున్నానని చెప్పారు. నా విద్యాభ్యాసం అరకులోయలోనే జరగడం, ఉద్యోగ రీత్యా గత 18సం.గా అరుకు ప్రాంతంలోనే ప్రజలకు సేవ చేయడం, అనంతరం శాసనసభ్యునిగా అందరి కృషితో నేడు నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. మన ప్రాంతంలో అందరం ఒక కుటుంబ సభ్యులమని, భేదాభిప్రాయాలు ఎవరికి ఉండకూడదని మీ ప్రతి అవసరాలలో ఎల్లప్పుడూ తనను నేరుగా సంప్రదించవచ్చునని ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ అన్నారు. కాగా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా అరకు ఎమ్మెల్యేను, ప్రజా ప్రతినిధులను, మీడియా పెద్దలను, వర్తక వ్యాపార సంఘ కుటుంబ పెద్దల వ్యాపార సంఘ నాయకులు, ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఈ సమ్మేళనం కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, వైసిపి పార్టీ శ్రేణులు, వర్తక, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మన్యం బంద్ జయప్రదం

రంపచోడవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త



రంపచోడవరం ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో రంపచోడవరంలో మన్యం బంద్ విజయవంతం అయ్యింది. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార షాపులు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. స్థానిక అంబేద్కర్ సెంటర్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కార్మికుల పెద్దసంఖ్యలో పాల్గొని మానవహారంగా ఏర్పడి గిరిజన హక్కులు, చట్టాలు రక్షించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రభుత్వ అధికారులు ముందుగానే స్పందించి బందుకు అధికారులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోత, రామారావు మాట్లాడుతూ మణిపూర్‌లో మారణ హోమం వెంటనే ఆపాలని, జీవో నెం.3 చట్ట బద్దత చెయ్యాలని, బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చరాదని,కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన అటవీ సంరక్షణ చట్టం వెంటనే రద్దు చేయాలని ఈ మన్యం బంద్ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పాలన చాలా దుర్మార్గంగా సాగుతుందని ఆంధ్ర రాష్ట్రాన్ని మరో మాణిపూర్ చేయొద్దని విలువైన అటవీ సంపద మైనింగ్ కార్పోరేట్లకు అప్ప చెప్పరాదని, నూతన అటవీ సంరక్షణ చట్టం తీసుకువచ్చి, ఆదివాసీ సభకున్న సర్వ అధికారాలను రద్దు చేశారని, గిరిజనులు అందరూ ఐక్యంగా పోరాడి తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మట్ల, వాణిశ్రీ మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ పాలనలో మహిళలకు ఎన్ని చట్టాలు ఉన్న రక్షణ కరువైందని మణిపూర్‌లో నగ్నంగా ఊరేగించి సామూహిక హత్యాచారం చేసిన సంఘటనే ఉదాహరణనే అన్నారు. చుక్క, సంతోష్ కుమార్ అడ్వకేట్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో అమాయక గిరిజన మహిళలపై సామూహిక అత్యాచారం, హత్య చేసి చంపిన దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ల పెలోషిప్ జిల్లా సెక్రటరీ చంద్రపాల్, సీఐటీయూ నాయకులు కె.శాంతిరాజు, కొమరం, చెల్లాయమ్మ, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, గిరిజనులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 4న కరకవానిపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, ఆగస్టు 3, ప్రభాతవార్త

4న శుక్రవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు, 11కెవి గోరపల్లి ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని కావున కరకవానిపాలెం, గంగాం పేట, గోరపల్లి, గొల్లలపాలెం, గవరపాలెం, సంతపాలెం, కోట్నివాణిపాలెం (కాలనీ), వెల్సర్ కాలేజీ, హరవర్దన్ నగర్, సాధుమట్టమ్, ఏకలవ్య కాలనీ, బాపూజీ నగర్, సాయిరాం లే అవుట్ ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

**రాజయ్యపేట గ్రామంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం...**

5,6,7,8,9 వరకు రాజయ్యపేట గ్రామం దగ్గరలో వున్న ఎన్‌హెచ్ -16 (ఓల్డ్ ఎన్‌హెచ్-5) పైన వున్న 220కెవి ట్రాన్స్‌మిషన్ లైన్ షిఫ్టింగ్ వర్క్ కారణంగా ఉదయం 6గం.ల నుండి సాయంత్రం 6గం.ల వరకు పైన తెలిపిన తేదీలలో ఐదు రోజులు రాజయ్యపేట గ్రామానికి విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులకు మేలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 3, ప్రభాతవార్త



ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్సార్ సంపూర్ణ పోషణ ద్వారా గర్భిణులకు, బాలింతలకు ఎంతో మేలు కలుగుతుందని ఎంపీపి అరిసెల సీతమ్మ అన్నారు. మండల కేంద్రంలో స్థానిక ఎంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ టెక్ హెూం రేషన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ సీతమ్మ ఘనంగా ప్రారంభించారు. గర్భిణుల కు, బాలింతలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సీతమ్మ మాట్లాడుతూ పోషక ఆహారం లోపంతో గర్భిణులు, బాలింతలు ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఎంతో పోషక విలువలు ఉన్న ఆహారం ప్రభుత్వం అందిస్తుందని, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడకుండా ఉండాలని ఇంటికే అంగన్వాడీ కేంద్రాల ద్వారా సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్, సిడిపివో వరహాలమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్‌లు రమేష్, త్రినాథ్, వైసీపీ మండల నేతలు కొండలరావు, తిరుపతి, దాసు, రాజారావు, సూపర్‌వైజర్లు, అంగన్వాడీలు పాల్గొన్నారు.



## తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

ముంచంగిపుట్టు, ఆగస్టు 3, ప్రభాతవార్త

తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఐసిడిఎస్ సిడిపివో వరహాలమ్మ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీను నిర్వహించారు. పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలే పట్టాలని, డబ్బాపాలు పసిపిల్లలకు మంచిదికాదని, తల్లిపాలలో ఎబిసిడిఇ తదితర విటమిన్లతో పాటు జింక్, కాల్షియం వంటివి పుష్కలంగా లభిస్తాయని ద్వారా పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించడం, క్యాన్సర్ వంటి ప్రమాదకర జబ్బులు రాకుండా ఉంటాయని ఎంపీపీ సీతమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్, సిడిపివో వరహాలమ్మ, వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్, సర్పంచ్ రమేష్, వైసీపీ మండల నేతలు కొండలరావు, తిరుపతి, దాసు, రాజారావు, అంగన్వాడీ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ ముఖ్యమంత్రి పర్యటన

### నిరాశ పడ్డ వరద బాధితులైన పోలవరం నిర్వాసితులు

### -7,8 తేదీల్లో ముఖ్యమంత్రి పర్యటన ఉండే సూచనలు

కూనవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త



కూనవరంలో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన వాయిదా పడింది. ఇందుకు సంబంధించి ఏర్పాటు గురువారం కూనవరంలో కొనసాగించడం జరిగింది. మండలంలోని కోతుల గుట్ట వద్ద హెలిప్యాడ్ ఏర్పాటు, పారిశుద్ధ్యం, రోడ్ల మరమ్మతులు లాంటి పనులు కొనసాగించడం కూడా జరిగింది. ఎమ్మెల్సీ అనంతబాబు, ఎమ్మెల్యే ధనలక్ష్మి, జిల్లా కలె క్టర్ సుమిత్ కుమార్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానేరో, రంపచోడవరం సబ్ కలెక్టర్ సుబిలా బన్సాల్ ముఖ్యమంత్రి ఏర్పాట్లకు సంబంధించి పనులను పర్యవేక్షించడం జరిగింది. ఊహించని రీతిలో ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడుతున్నట్లు అధికారులకు అందడం జరిగింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడిన సమాచారంతో వరద బాధితులైన పోల వరం నిర్వాసితులు నిరాశ చెందారు. తాము ఎంతగానో ఎదురుచూస్తున్న ముఖ్యమంత్రి పర్యటన వాయి దా పడటంతో నిరాశకు లోనయ్యారు. పోలవరం నిర్వాసితులమైన తమకు ఆర్అర్ ప్యాకేజ్, పున రావా సం కల్పించాలని, గతంలో నిర్వాసితులకు ఇచ్చిన హామీలను త్వరగా అమలు చేయాలని, కోరను న్నారు. అయితే వాయిదా పడటంతో నిరాశకు గురయ్యారు. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి పర్యటన వాయిదా మాత్రమే పడిందని, త్వరలో 7,8 తేదీల్లో ఏదో ఒక రోజు పర్యటించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.



## నా భూమి - నా దేశంపై రేపు సమావేశం

### కోటవురట్ల ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు

కోటవురట్ల, ఆగస్టు 3, ప్రభాతవార్త

కోటవురట్ల మండలంలో నాలుగవ తేదీ ఉదయం 10:30గం.కు మండల పరిషత్ సమావేశ మందిరంలో నా భూమి – నా దేశం కార్యక్రమంపై మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కాశీ విశ్వనాథ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9 నుంచి గ్రామస్థాయిలో నా భూమి – నా దేశం, నేల తల్లికి నమస్కారం, వీరులకు వందనం తదితరు కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభు త్వం ఆదేశించినట్లు తెలిపారు. గురువారం ఈ కార్యక్రమాలపై మండలానికి సంబంధించిన సర్పంచులు, ఎంపీటీసీలతో చర్చించనున్నట్లు తెలియజేశారు.

### మణిపూర్ ఘటనకు నిరసనగా ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో

## ముంచంగిపుట్టులో జరిగిన బంద్ విజయవంతం

**నిలిచిపోయిన రవాణా వ్యవస్థ, మూతబడ్డ దుకాణాలు**

ముంచంగిపుట్టు, ఆగస్టు 3, ప్రభాతవార్త



మణిపూర్‌లో ఆదివాసీ మహిళలపై అక్కడున్న ఆదివాసి గిరిజనులపైన జరుగుతున్న దాడులపై నిరసిస్తూ ముంచంగిపుట్టు మండల కేంద్రంలో ఆదివాసీ గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, ఆదివాసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో గురువారం జరిగిన బంద్ విజయవంతం అయింది. ఉదయం నాలుగు గంటల నుండి రవాణా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది. దీంతోపాటు మండల కేంద్రంలో అన్ని వ్యాపార సముదాయాలు మూతపడ్డాయి. కీర్తన సంఘంతో పాటు వివిధ సంఘాల నాయకులు గడిచిన రెండు రోజుల నుండి ప్రచారం చేస్తుండడంతో వ్యాపారస్తులు తమ దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేసి బందుకు మద్దతు పలికారు. ఉదయం నాలుగు గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు ఎటువంటి వాహనాలు కనీసం ద్విచక్ర వాహనాలు సైతం రోడ్లపై తిరగలేదు. ఉదయం నాలుగు గంటల నుండి పార్టీలు సంఘాలకు అతీతంగా అన్ని పార్టీల రాజకీయ నాయకులు వివిధ సంఘాలు నాయకులు ప్రజా ప్రతినిధులు మన్యం బందుకు మద్దతు పలికాయి. తెల్లవారుజాము నుండి ప్రారంభమైన బంద్ గెస్ట్ హౌస్ నుండి పోలీస్ స్టేషన్ బస్ స్టాప్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లిఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షులు ఎంఎం శ్రీను అధ్యక్షతన మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం మండల కార్యదర్శి కే.నరసయ్య లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్, వాయిస్ ఎంపిపి సత్యనారాయణ గసిరం మాట్లాడుతూ మణిపూర్ ఆదివాసీ మహిళలపైన అత్యాచారంకి పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని మణిపూర్ రాష్ట్ర జనాభా 32 లక్షలు. వారిలో 53% ఓబిసికి చెందిన మెయితీలు వీరు మెజారిటీ హిందువులు, పురోహితులు కూడా ఉన్నారు. 40% నాగా, కుకి తెగలకు చెందిన ఆదివాసులు, ఆదివాసుల్లో మెజారిటీ క్రైస్తవులు, అత్యల్పంగా హిందువులు కూడా ఉన్నారన్నారు. మిగిలిన 10% ప్రజలు ముస్లింలు, ఇతర తెగల వాళ్ళు. 80 శాతం భూమి అడవులు, నీటి కొలనులతో ఉంటుంది. అక్కడ ఆదివాసీలు నివసిస్తున్నారని, మతం పేరుతో మారణ హోమం నాగా, కుకీల ఇళ్లమీద చర్చిల మీద దాడులు చేశారన్నారు. 125 చర్చిలను తగలబెట్టారని 2,500 ఇళ్లు ధ్వంసం చేశారని, అనేకమంది నాగా, కుకి ఆదివాసి మహిళలను సామూహిక అత్యాచారం, హత్యలు చేశారన్నారు. నగ్నంగా రోడ్ల వెంట పరిగెత్తిస్తూ కొట్టడం దారుణమైన చర్య అన్నారు. పోలీస్ స్టేషన్ మీద దాడులు చేసి 3500 తుపాకులు, ఐదు లక్షల తూటలు ఎత్తుకెళ్లారని డీజీపీ కార్యాలయం ప్రకటించిందని వారు తెలిపారు. 50,000 మందికి పైగా ఆదివాసీలు నిరాశ్రయులయ్యారన్నారు. అంతకు రెట్టింపు ఇతర ప్రాంతాలకు పారిపోయారని అనివార్య పరిస్థితుల్లో ఆదివాసులు ప్రతిఘటన దాడులకు పూనుకున్నారని మే 28న మణిపూర్ ముఖ్యమంత్రి బిరెన్ సింగ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి కుకి మిలిటెంట్లు ఉగ్రవాదులని ప్రకటించారని అదే రోజు భద్రత దళాలు 40 మంది ఆదివాసుల్ని కాల్చి చంపాయి వారి ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే దాడులను ఆపాలని గిరిజన ప్రాంతంలో ఉన్న గుండెకాయలాంటి జీవో నెం.3 చట్టబద్ధత చేయాలని నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వైసీపీ టీడీపీ కాంగ్రెస్ పాస్టర్ల సంఘం బంద్‌కి మద్దతు ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జున్ కన్వీనర్ కొండలరావు, జగబంద్, టీడీపీ నాయకులు శాస్త్రీబాబు పాస్టర్ల సంఘం అధ్యక్షుడు మోహన్ మాట్లాడుతూ వైద్యం అందక ఆందోళనకారుల దాడుల్లో, భద్రతా దళాల కాల్పుల్లో గాయపడిన వారు, పిల్లలు, వృద్ధులు, గర్భిణులు వందల సంఖ్యలో మరణిస్తున్నా రన్నారు. ఇవన్నీ వివిధ ప్రసార సాధనాలలో సోషల్ మీడియాలో వచ్చిన వార్తా కథనాలు మణిపూర్ ఇప్పుడు ఒక నిషిద్ధ ప్రాంతం. ఆదివాసులపై అత్యాచార హత్యలు జరుగుతుంటే ఆదివాసీ మహిళా రాష్ట్రపతి కనీసం స్పందించ లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి మహిళను రాష్ట్రపతిని చేశానని జబ్బలు చరుసుకుంటున్న 56 అంగుళాల ఛాతి ఇంతవరకు పెదవి విప్పలేదు. నేషనల్ ఎస్టీ కమిషన్, మానవ హక్కుల కమిషన్ ఏ ఒక్కటి కూడా మణిపూర్లో ఆదివాసులపై జరుగుతున్న మారణ హోమాన్ని ఖండించలేదు. దేశం మౌనంగా చోద్యం చూస్తుందన్నారు. మణిపూర్‌లో జరుగుతుంది హిందువులకు, క్రైస్తవులకు మధ్యఘర్షణలనుకుంటున్నారా! ఆదివాసీలు, ఆదివాసే తరుల రిజర్వేషన్ల గొడవనుకుంటున్నారా? లేదా ఎక్కడో సరిహద్దులో ఉన్న మణిపూర్ అల్లర్ల గురించి మనకెందుకులే అనుకుంటున్నారో తెలియ దన్నారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా కీర్తించబడుతున్న మన దేశంలో ఆదివాసి హననం జరుగుతుందని అందుకే మనం మౌనం వీడుదామని దేశాన్ని మణిపూర్ కాకుండా కాపాడుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి.భీమరాజు, మహిళ సంఘం మండల అధ్యక్షులు కార్యదర్శి ఈశ్వరి, విజయ, గిరిజన సంఘం నాయకులు శ్రీను ఎస్ఎఫ్ఐ భాషావాలంటీర్స్ సంఘం నాయకులు నాయకులు కె.కొండయ్యా, గణేష్ గసిరం, రాందాస్, గణపతి సిద్ధు, ధర్మ, బలన్న, గణేష్ గసన్న సీఐటీయూ మండల కార్యదర్శి కె.శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి పిల్లలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణి



కోటవురట్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త

కోటవురట్ల మండలం కే.వెంకటపురం గ్రామంలో స్థానిక గ్రామ సర్పంచ్ పైలా శ్రీదేవి మంగా ఇంద్ర భవాని ఆధ్వర్యంలో వైఎస్ ఆర్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకంతో గర్భిణులు, బాలింతలకు మంచి పోషకాహారం అంది సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ ఇందిరా భవాని అన్నారు. గురువారం స్థానిక నాలుగు అంగన్వాడీ కేంద్రాల్లో టేక్ హెూమ్ రేషన్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లలో పోషక విలువలతో కూడిన ఆహారం ఉంటుందని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## తెలుగుదేశం అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు

### పోలిట్ బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత

ఎస్.రాయవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతాయని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. గురువారం మధ్యాహ్నం తీరప్రాంత గ్రామాలైన రేవుపోలవరం కొత్తరేవుపోలవరం గ్రామాలలో మహాశక్తి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు గ్రామాలలో పాదయాత్ర చేసి తెదేపా మానిపెస్టో కరపత్రాలను ప్రజలకు అందచేశారు. అనంతరం మహిళలతో మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెన్షన్లు మూడువేలు చేస్తానని చెప్పి ఇప్పటికీ చేయలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే కుటుంబంలో ఎంతమంది చదువుకుంటే అంతమందికి అమ్మఒడితో పాటు పద్దెనిమిది నుండి యాభైతొమ్మిది సంవత్సరాలు కలిగిన ప్రతి ఒక్కఆడబిడ్డకు పదిహేను వందల రూపాయలు ప్రతినెలా అకౌంట్లలో జమ చేస్తారన్నారు. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. అభివృద్ధి చేయాలంటే చంద్రన్నతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో చంద్రన్నను ముఖ్యమంత్రి చేద్దామని పిలుపునిచ్చారు. గ్రామ నాయకులు కోడలోవరాజు, మండలశాఖ అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కోన అప్పలరాజు, ఎన్.వెంకటరాజు, రమణికుమారి, ఆకేటిశాంతి, కోడ లోవరాజు, గంపల అప్పన్న, ఎరిపల్లి రమనబాబు, కొవిరి బంగారి, రుద్రయ్య, జగ్గారావు, గోవిందు, రాము పాల్గొన్నారు.

## ఎం.కోడూరులో 104 సేవలు

మాడుగుల, ఆగస్టు 3, ప్రభాతవార్త



మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో తేజపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో గురువారం 104 సేవలు నిర్వహించారు పి.హెచ్.సి వైద్యాధికారి డా.ప్రసాద్ ఆధ్వర్యంలో సుమారు 70 మంది రోగులకు వివిధ రకాల సేవలు అందించి ఉచితంగా మందులు అందజేశారు. అవసరమైన వారికి బీపీ షుగర్ పరీక్షలు నిర్వహించారు.

## నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలి




మాడుగుల, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాష్ట్ర వ్యాప్త మన్యం బంద్‌కు మద్దతుగా మాడు గుల మండలం ఎం.గదబూరులో గిరిజన సంఘం ఆధ్వర్యంలో నిరసనలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.నరసింహమూర్తి మాట్లాడుతూ మణిపూర్ ఆది వాసులపై కార్పొరేట్ మతోన్మాద శక్తులు పైశాచిక మరణ హోమాన్ని ఆపాలని మోడీ ప్రభుత్వం తెచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని నాన్ షెడ్యూల్ గిరిజన గ్రామాలను ఐదోవ షెడ్యూల్లో ఏరియాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఇటీవలే పార్ల మెంటు సమావేశంలో ఆదివాసి హక్కులకు ద్రోహం చేస్తూ పార్లమెంటు ఆదివాసీలను ద్రోహం పరాకాష్ట, తీవ్రంగా ఖండిచాలన్నారు. అడవి సంరక్షణ చట్టాన్ని సవరణ వలన రాజ్యాంగం కల్పించిన ఆదివాసీలకు హక్కులు నష్టం కలుగుతుంది భారతదేశం లోని గిరిజనులకు రక్షణగా ఉన్న 1980 అటవీ సంరక్షణ చట్టాన్ని సవరణలు చేసి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం కోసం ప్రయత్నం చేస్తున్నదన్నారు. తుమ్మ దేవుళ్ళ బలిరెడ్డి నాగరాజు చిరాగం జోగారావు ఎంగిలి భూలోకమ్మ గోంద్రు గడ్డమ్మ గిరిజనులు పాల్గొన్నారు.

## పొలంబడి ద్వారా తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి



మాడుగుల, ఆగస్టు 3, ప్రభాతవార్త

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పొలంబడి కార్యక్రమాల ద్వారా తక్కువ పెట్టుబడితో నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు సూచించారు. గురువారం మాడుగుల మండలం జేడీపేట కింతల వల్లపురం గ్రామాలలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమాల్లో ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ముఖ్యంగా వరి పంట గురించి వివరిస్తూ ఈ పంట సాగులో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేందుకు అనుసరించాల్సిన విధి విధానాలను జాగ్రత్తలను వివరించారు. అయితే భూసార పరీక్ష అనంతరం వచ్చిన నివేదిక ఆధారంగా ఎరువులు వినియోగించాలన్నారు. ముఖ్యంగా రసాయనిక పురుగు మందులు వాడకాన్ని తగ్గించడం ద్వారా ఖర్చు తగ్గడంతో పాటు నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడంతోపాటు పర్యావరణ పరిరక్షణకు కృషి చేసిన వారు తెలిపారు. రైతులందరూ సూచనలు తప్పక పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది వై.కళ్యాణి ఎం.సతీష్ పాల్గొన్నారు.

## మాడుగులలో చురుగ్గా అభివృద్ధి పనులు

మాడుగుల, ఆగస్టు 3, ప్రభాతవార్త



మాడుగుల గ్రామంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు చురుకుగా సాగుతున్నాయి. ముఖ్యంగా మాడుగుల మోదమాంబ కాలనీలో ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు బి.వి.సత్యవతి సహకారంతో రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపం నిర్మాణ పనులు తృప్తిగా సాగుతున్నాయి. గురువారం అధికారులు ఈ భవనం స్లాబ్ నిర్మాణ పనులను అధికారులు పరిశీలించారు. స్థానిక వార్డు సభ్యుడు జే.వరహాలు పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ కాలనీ మీదుగా సాగరం వెళ్లేందుకు రూ.84 లక్షలతో రోడ్డు నిర్మించగా, రూ.84 లక్షలతో కాలువ నిర్మాణం, 22 లక్షలతో వైఎస్ఆర్ క్లినిక్ నిర్మాణం, మరో నాలుగు లక్షలతో సిమెంట్ రోడ్లు నిర్మించారు. అలాగే కోటి రూపాయలతో రోడ్లు భవనాలు శాఖ అతిథి గృహ ప్రాంగణంలో పిఆర్ గెస్ట్ హౌస్ నిర్మాణం చురుకుగా సాగుతున్నాయి. ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు కృషి మూలంగా ఈ కార్యక్రమాలు చురుకుగా సాగుతున్నాయి.

## అధిక ఆదాయాన్నిచ్చే ఆయిల్ పామ్‌పై దృష్టి సారించండి



మాడుగుల, ఆగస్టు 3, ప్రభాతవార్త

రైతులకు సుదీర్ఘ కాలం పాటు అధిక ఆదాయాన్ని ఇచ్చే ఆయిల్ ఫామ్ పంటపై రైతులందరూ దృష్టి సారించారని మాడుగుల సర్పంచ్ ఎడ్ల కళావతి ఉపసర్పంచ్ శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. గురువారం మాడుగుల మండలంలో మెగా ప్లాంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. మాడుగుల ఉద్యానవన శాఖ అధికారిణి వాక భాను పుష్ప లీలావతి ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వారు మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు పంటలకు పెట్టుబడి పెట్టినప్పటికీ ఆదాయం రావడంలేదని బాధపడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఆయిల్ పాము పంటను ప్రోత్సస్తుందని తగిన సబ్సిడీ అందిస్తుందని 30 ఏళ్ల పాటు సుదీర్ఘంగా ఆదాయం అందిస్తుందని కాబట్టి ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ భాను మాట్లాడుతూ వచ్చే ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో ఆయిల్ పాము పంటను ఉధృతంగా చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో గత నెల 23 నుంచి మెగా ప్లాంటేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ప్రతి ఒక్కరూ ఈ పంటను వేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆయిల్ పాము పంట గురించి వివరిస్తూ ఈ పంటకు ఎకరాకు 50 మొక్కలు వేయవచ్చని ఒక మొక్క రూ.133 ఖరీదు ఉంటాదని అయితే తొలుత కావలసిన మొక్కలను రైతు కొనుగోలు చేసుకుంటే తదుపరి ప్రభుత్వం సబ్సిడీ జమ చేస్తారని చెప్పారు. ప్రతి హెక్టార్కు ఈ ఏడాదికి రూ.11 వేల చొప్పున నిర్వహణకు అందించడం జరుగుతుందని ఈ విధంగా నాలుగేళ్ల పాటు 44000 అందిస్తుందని చెప్పారు. అయితే అవసరమైన వారు రైతు భరోసా కేంద్రాల్లో తమ పేర్లను వి,ఏఏ, హెచ్ఏల వద్ద నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే ఈ ఏడాది నమోదు చేసుకున్న వారికి వచ్చే ఏడాది మొక్కలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. ఏడాది పాటు మొక్కలు ప్లాంటేషన్ లో పెరిగిన తర్వాత రైతులకు అందజేస్తామన్నారు. గత ఏడాది నమోదు చేసుకుని రైతులకు ఈ ఏడాది మొక్కలు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు. సందర్భంగా గ్రామంలో ప్లాంటేషన్ డే పురస్కరించుకొని సర్పంచ్ ఉప సర్పంచ్ అధికారులు మొక్కలు నాటారు. బంగారు మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ప్రతినిధి, ప్లాంట్ సూపర్వైజర్ శ్రీనివాసు, కే.మోదకొండ, మండల వ్యవసాయ శాఖ సహాయకులు ఉద్యానవన శాఖ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చోడవరం మండలంలో ఆహార కమిషన్ విస్తృత తనిఖీలు

చోడవరం, ఆగస్టు 3, ప్రభాతవార్త



రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యులు బి.కాంతారావు అనకాపల్లి జిల్లాలో పర్యటిస్తూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పెల్లిరోజు మాడుగుల మండలంలో తనిఖీలు నిర్వహించిన ఆయన రెండవ రోజు చోడవరం నియోజకవర్గంలో పర్యవేక్షించడం జరిగింది. ముందుగా 0321026 రేషన్ దుకాణాన్ని సందర్శించారు. లక్ష్మీపురం అంగన్వాడీ కేంద్రంలో గుడ్లు పరిశీలనలో 657కి 686 ఉన్నట్లు గుర్తించారు. దీంతో హాజరు పట్టి, స్టాక్ రిజిస్టర్ రికార్డు మైంటైన్ చేయట్లేదనీ మండిపడుతూ మెమో జారీకి ఆదేశించడం జరిగింది. అలాగే 0321053 నెంబరు రేషన్ డిపోని సందర్శించారు. ద్వారకా నగర్ అంగన్వాడికి మెమో జారీ చేయడం జరిగింది. తదుపరి చోడవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో జగనన్న గోరుముద్ద ఆహార నాణ్యత పరిశీలించి విద్యార్థులకు వారి భవిష్యత్తుకు సంబంధించి పలు సూచనలు చేయడం జరిగింది. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా ఎమ్మెల్యే కూడా సందర్శించి అక్కడ నిలవలను పరిశీలించారు. అంబేద్కర్ కాలనీ 18 నంబరు వాహనానికికి మెమో జారీకి ఆదేశించడం జరిగింది. ఎండియు వాహనం 09 పరిశీలించారు. వెంకన్నపాలెం వద్ద 0321009, 0321006 రేషన్ డిపోలను సందర్శించడం జరిగింది. అలాగే 0321001 నెంబరు ఎండియు వాహనాన్ని తనిఖీ చేశారు. మొత్తం అయితే అనకాపల్లి జిల్లాలో ఆహార కమిషన్ సభ్యులు తనిఖీలు విస్తృతంగా నిర్వహిస్తున్నారు.

## 90 అడుగులకు రోడ్డు విస్తరణ అంగీకారం తెలుపుతూ నిరభ్యంతర పత్రాలు అందజేత



నర్సీపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీ మెయిన్ రోడ్డు విస్తరణను 90 అడుగులకు అంగీకరిస్తూ. గురువారం భవన యాజమానులు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు నిరభ్యంతర పత్రాలు అందజేశారు. గురువారం ఎమ్మెల్యే నర్సీపట్నం మెయిన్ రోడ్లో పర్యటించి భవన యాజమానులను కలిసి రోడ్డు విస్తరణకు సహకరించాలని కోరారు. రోడ్డు విస్తరణ జరిగితే మీ ఆస్తి విలువ కూడా పెరుగుతుందని చెప్పారు. మెయిన్ రోడ్డులో నిత్యం రద్దీగా ఉంటుందని ట్రాఫిక్ జామ్లతో ప్రజలు అవస్థలు పడుతున్నారని చెప్పారను. గత పాలకులు 120 అడుగుల రోడ్డు విస్తరణకు మార్కింగ్ ఇస్తే ప్రజలు, భవన యాజమానులు కోరిక మేరకు 30 అడుగులు తగ్గించి 90 అడుగులకు రోడ్డు విస్తరణ ప్రక్రియ చేపట్టాలని ముందుకు వెళుతున్నానని చెప్పారు. భవన యాజమానులు సహకరించి రోడ్డు విస్తరణలో తనకు అండగా నిలవాలని స్వయంగా కోరారు. ఈ సందర్భంగా చాలా మంది భవన యాజమానులు స్వయంగా ఎమ్మెల్యేకు అంగీకార పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కనకారావు, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీను, నర్సీపట్నం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏకా శివ, మామిడి శ్రీను, లగుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలు నచ్చే పార్టీలో భారీగా చేరికలు

### జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ సూర్యచంద్ర

నర్సీపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

బిసి సామాజిక వర్గానికి చెందిన 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరికలు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చే పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజా వీరసూర్యచంద్ర అన్నారు. గురువారం నాతవరం మండలం ఎ.శరభవరం గ్రామానికి చెందిన కర్రి రాజు ఆధ్వర్యంలో వైసిపికి చెందిన బిసి సామాజిక వర్గానికి సంబంధించి 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా సూర్యచంద్ర వారికి జనసేన పార్టీ కండువాలు వేసి సాధనంగా ఆహ్వానించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో మార్పు మొదలైందన్నారు. జిరో పాలిటిక్స్ చేస్తున్న జనసేన పార్టీకి రోజురోజుకు మద్దతు పెరుగుతుందన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు మొదలయ్యాయన్నారు. పార్టీలో చేరిన వారు పవన కళ్యాణ్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందని, దీనికి తగ్గట్టుగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, జన సైనికులు శ్రమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నర్సీపట్నం టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాతవరం మండల నాయకులు వేగిశెట్టి శ్రీనివాస్, పోలుపర్తి సూరిబాబు, నాతవరం యూత్ అధ్యక్షులు బైన మురళీ, మాకిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం నాయకులు మారిశెట్టి రాజా, మాకవరపాలెం నాయకులు నమ్మి రమణరాజు, బల్లా అశోక్తో పాటు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాకవరపాలెం మండలం పైడిపాల సమీపంలో రోడ్డు ప్రమాదం

మాకవరపాలెం, ఆగస్టు 3, ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం పైడిపాల సమీప బూరుగుపాలెం రోడ్‌లో జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఎవరో గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టి వెళ్లిపోవడంతో ఈ సంఘటన జరిగింది కాగా లచ్చున్నపాలెం చెందిన ధనిమిరెడ్డి దేవుడు 60 సంవత్సరాలుగా గుర్తించారు. మృతుడు పైడిపాల నుంచి తన సొంత పాకల వద్దకు సైకిల్‌పై వెళుతుండగా ఈ సంఘటన జరిగిందని స్థానికులు వ్యక్తం చేశారు. సంఘటనా స్థలానికి పి.రామకృష్ణారావు చేరుకొని జరిగిన సంఘటనను పరిశీలిస్తున్నారు. ప్రమాదానికి కారణం పెద్ద వాహనమే ఢీ కొట్టి ఉండవచ్చునని స్థానికులకు అభిప్రాయపడుతున్నారు.

# విశాఖలో క్రూయిజ్ టెర్మినల్ ప్రారంభానికి సిద్ధం

7వ పేజీ తరువాయి

రూపాయల వ్యయం అవుతుందని విశాఖ పోర్టు ట్రస్ట్ (విసిటి) ప్రతిపాదించింది. ఇందులో సగం మొత్తం అంటే 38.50 కోట్ల రూపాయలు పర్యాటక మంత్రిత్వ శాఖ భరించడానికి సిద్ధమైంది. మిగిలిన మొత్తం విసిటి తన సొంత నిధుల నుంచి ఖర్చు చేయనున్నట్టు తెలిపింది. పర్యాటక మంత్రి శాఖకు సంబంధించిన వాటా మొత్తం 38.50 కోట్ల రూపాయల నిధులను విపిటికి విడుదల చేసినట్టు మంత్రి తెలిపారు. విపిటి అభ్యర్ధన మేరకు 2019లో ఈ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు ఆథారిటి ముందుగా నౌకాదళం నుంచి నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసి) తీసుకోవాలని సూచించింది. నౌకా దళం ఈ ప్రాజెక్టుకు 2021 జూలైలో ఆమోదం తెలుపుతూ ఎన్‌వోసి జారీ చేసిన అనంతరం అదే ఏడాది అక్టోబర్‌లో రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు ఆథారిటీ కూడా పర్యావరణ అనుమతులు మంజూరు చేసిందని మంత్రి వివరించారు. ఈ క్రూయిజ్ టెర్మినల్ 2023 ఏప్రిల్ నాటికి పూర్తి చేయనున్నట్టు అప్పటి విపిటి చైర్మన్ ప్రకటించినప్పటికీ పనులు పూర్తికాక ఇంకా ప్రారంభానికి ఎందుకు సిద్ధం కాలేదని విజయసాయిరెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ 2020-21లో రెండు దశలుగా విచ్చన కోవిడ్ మహమ్మారి కారణంగా పనులు స్తంభించిపోయినందునే నిర్మాణంలో జాప్యం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం 2500 మంది ప్రయాణీకులు క్రూయిజ్ నౌకలో ప్రయాణించడడానికి వీలుగా నిర్మిస్తున్న క్రూయిజ్ బెర్త్‌ను భవిష్యత్తులో 5వేల మంది ప్రయాణీకుల సామర్థ్యానికి విస్తరించే ఆలోచన ఉందా అన్న ప్రశ్నకకు మంత్రి జవాబు ఇవ్వలేదు. పర్యాటకులు కోసం విశాఖలో సీ ప్లేన్ సర్వీసులను ప్రారంభించే ప్రతిపాదనకు సంబంధించి ప్రస్తుతం సర్వే నిర్వహిస్తున్నట్టు మంత్రి తెలిపారు.

# ఖిలాడీ లేడీ...పెన్షన్ కోసం భర్త లేడని నకిలీ పత్రాలు సృష్టించిన వైనం

7వ పేజీ తరువాయి

వ్యతిరేకంగా ఏ కోడూరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం, జిల్లా కలెక్టర్ ఆఫీసులో స్పందన ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. కానీ ఎంత చేయడం ఫిర్యాదు చేసిన ఆమెపై చర్యలు తీసుకోకపోవడం వల్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు ఆమెపై చర్యలు తీసుకోకపోవడంపై ఆమె వెనుక ఎవరు వున్నారు. అనే విషయంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయమై గ్రామ సర్పంచ్ దొరబాబు గ్రామంలో ప్రజలతో, బాధితులతో చర్చించి మన పంచాయితీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు దృష్టికి తీసుకొని వెళ్ళారు. సదరు మహిళ తన స్వలాభం కోసం మన మినిస్టర్ పేరు కూడా వాడుకోవడం గమనార్హం. ఈ విషయంలో ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

# వాలంటీర్లతో వైసీపీ ప్రభుత్వం ఓట్లు తొలగిస్తుంది

7వ పేజీ తరువాయి

మాట్లాడుతూ ప్రతిపక్షాల సానుభూతిపరుల ఓట్లను జగన్‌రెడ్డి ప్రభుత్వం వాలంటీర్ల ద్వారా తొలగిస్తుందని ఆరోపించారు. ఏపీలో వైసీపీ ప్రభుత్వ వలన ఎదురయ్యే పరిస్థితుల దృష్ట్యా కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. 34 ఓట్లకు ఒకే తండ్రి పేరు ఉందని నియోజకవర్గాల వారిగా జరుగుతున్న వదంతాలను కూడా ఎన్నికల సంఘానికి వివరించామని చెప్పారు. తాత్కాలిక మైగ్రేషన్ హోటల్‌ను కూడా తొలగించడం దారుణమని దుయ్యపట్టారు. టిడిపి పిఎసి చైర్మన్ పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా 9 నెలల ముందే ఎన్నికల ప్రక్రియ మొదలుపెట్టారంటే రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో కేంద్ర ఎన్నికల సంఘం అర్థం చేస్తుందని అన్నారు. ఎన్నికలకు సంబంధించి ఎవరైనా తప్పు చేస్తే శిక్ష తప్పనిసరిగా పడుతుందని ఎన్నికల సంఘం హెచ్చరించిందని చెప్పారు. రూల్ ఆఫ్ లా లేకుండా ఎన్నికల సంఘానికి స్వతంత్రానికి విఘాతం ఏపీ ప్రభుత్వం కలిగించిందని ఆరోపించారు. అనుభవం లేని సచివాలయం సిబ్బందిని ఎన్నికలకు ఉపయోగించవద్దని సూచించినట్టు తెలిపారు. మేము సూచించిన అభ్యర్ధనలకు కేంద్ర ఎన్నికల సంఘం సానుకూలంగా స్పందించిందని చెప్పారు. కే ంద్ర ఎన్నికల సంఘంను కలిసిన వారిలో తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు శాసన సభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గండి బాబ్జీ ఉన్నారు.

# విశాఖపట్నంలో వారాహి విజయ యాత్ర

7వ పేజీ తరువాయి

సమస్యలను తెలుసుకుంటారు అన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి పవన్‌కళ్యాణ్ వారాహి విజయయాత్ర మూడో విడత ప్రారంభం, విశాఖ నగరంలో ఈ యాత్ర మొదలవుతుంది. అదేరోజు విశాఖలో వారాహి వాహనం నుంచి సభ నిర్వహిస్తారు. 19వ తేదీ వరకూ ఈ యాత్ర ఉంటుంది. ఈ యాత్రలో భాగంగా క్షేత్రస్థాయి పరిశీలనలు విశాఖలో చోటు చేసుకొంటున్నా భూకబ్జాలకు సంబంధించిన పరిశీలనలు ఉంటాయి. పర్యావరణాన్ని ధ్వంసం చేసిన ప్రాంతాలను పవన్‌కళ్యాణ్ సందర్శిస్తారు. విశాఖలో జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## 4 నుంచి 8 వరకు గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ ప్రకటించిన అమెజాన్.ఇన్

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్ ప్రతి ఒక్కరికి గొప్ప ఆదాలను నిర్ధారిస్తుంది. స్మార్ట్‌ఫోన్‌లు ఎలక్ట్రానిక్స్ ఫ్యాషన్ బ్యూటీ ఎసెన్షియల్స్ కిరాణా, హోమ్ కిచెన్ పెద్ద ఉపకరణాలు, టీవీలు నిత్యావసరాలు ఇంకా ఎన్నో వాటితో సహా శ్రేణిలో గొప్ప ఆఫర్లు డీల్స్‌తో ఉన్నత స్థానంలో ఉంది. ప్రైమ్ సభ్యులు ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 12గంటల నుంచి ప్రారంభమైంది. ఉపకరణాలపై 60శాతం వరకు అమెజాన్ ఫ్యాషన్ బ్యూటీ ఎసెన్షియల్ పై 50-80శాతం వరకు తగ్గింపు కిరాణా నిత్యావసరాలపై 50శాతం వరకు తగ్గింపు హోమ్ కిచెన్, అవుట్‌డోర్‌పై 70శాతం వరకు తగ్గింపు ఇంకా ఎన్నో పది శాతం తక్షణ తగ్గింపును పొందడం కార్డులపై. మరింత ఆదాచేసుకోవచ్చు అమెజాన్ కూపన్‌లతో 30శాతం వరకు అదనంగా ఆదా చేసుకోవచ్చు ఎక్కువ ప్రయాణం చేయండి ఎక్కువ ఆదా చేయండి అమేజాన్ పే కస్టమర్లు విమాన టిక్కెట్లపై 17శాతం వరకు అన్ని రైలు టిక్కెట్లపై జీరో అదనపు ఫీజు, హోటల్ బుక్కింగ్స్ పై 43శాతం వరకు ఆదా చేయవచ్చు. అమెజాన్ వ్యాపార కస్టమర్లు కూడా ఈ షాపింగ్ సీజన్‌లో ప్రత్యేకమైనవి పొందవచ్చు ఎక్కువ విలువ గల ఆర్డర్ పై 2వేల రూపాయలు క్యాష్‌బ్యాక్ పెద్ద మొత్తంలో ఆర్డర్‌పై 5 శాతం వరకు తగ్గింపు పొందుతారు.కొత్త స్మార్ట్ స్పీకర్లు స్మార్ట్ డిస్ప్లేలు ఫైర్ టీవీ ఉత్పత్తులపై గరిష్టంగా 55శాతం తగ్గింపుతో మీ స్మార్ట్ హోమ్ ప్రయాణాన్ని ప్రారంభించండి.

## ది ఓజీ సింపుల్ సొల్యూషన్ క్యాంపెయిన్ ప్రారంభించిన హిమాలయ

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

తల్లుల యొక్క వయసులోని వారి కుమార్తెల మధ్య దృఢమైన అనుబంధాన్ని ప్రదర్శించే ది ఓజీ సింపుల్ సొల్యూషన్ అనే తాజా క్యాంపెయిన్‌ను ప్రారంభిస్తున్నట్లు [illegible] ప్రముఖ వెల్‌నెస్ కంపెనీ హిమాలయ ప్రకటించింది. [illegible] హిమాలయ ప్యూరిఫైయింగ్ నీమ్ ఫేస్ వాష్ [illegible] ఈ క్యాంపెయిన్ లో హైలెట్ చేస్తుంది. మేనేజర్ గాయత్రి [illegible] మాట్లాడుతూ హిమాలయ ప్యూరిఫైయింగ్ నీమ్ ఫేస్ వాష్ గొప్ప వారసత్వం బ్రాండ్ [illegible] మాకు ప్రేరణ లభించింది. ఉత్పత్తి సామర్థ్యాన్ని హైలెట్ చేయడం కాకుండా [illegible] గౌరవించే క్యాంపెయిన్ రూపొందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. నవీన్ రామన్ 82.5 కమ్యూనికేషన్స్ సౌత్ బ్రాంచ్ హెడ్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా అభివృద్ధి చెందడం [illegible] తల్లులు కుమార్తెల మధ్య బలమైన సంబంధాన్ని సృష్టిస్తుంది [illegible] తల్లులు వారి ఓజీ సలహాలను [illegible] హిమాలయ ప్యూరిఫైయింగ్ నీమ్ ఫేస్‌వాష్ వారి చర్మ సంరక్షణ మార్గాలకు కాకుండా భూగోళం పట్ల వారి సంరక్షణను కూడా స్వీకరించేలా తదుపరి తరం యువతులను ప్రోత్సహించాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. అని వివరించారు. [illegible] భూమికి అనుకూలమైన [illegible] సరితూగుతుంది అని పేర్కొన్నారు.

## కొత్త ఒప్పో ఏ 78, ఉత్తమశ్రేణి బ్యాటరీతో పూర్తి వినోదభరిత స్మార్ట్ ఫోన్

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

ఒప్పో ప్రపంచవ్యాప్తంగా అగ్రగామిగా ఉన్న స్మార్ట్ పరికరాల బ్రాండ్ భారతదేశంలో ఒప్పో ఏ 78 విడుదలను ప్రకటించింది. ఈ హ్యాండ్‌సెట్ రెండు రంగుల ఫినిష్‌తో [illegible] డైమండ్ మ్యాట్రిక్ డిజైన్‌తో సూపర్ ఇంపాక్ట్ డబుల్ లేయర్ ప్రక్రియను ఉపయోగిస్తుంది. [illegible] ఈ ఫోన్ ఆగస్టు 1నుంచి 17,499 ధరకు మెయిన్‌లైన్ రిటైల్ ఔట్‌లెట్లు ఒప్పో ఈ స్టోర్ మరియు ఫ్లిప్‌కార్టు ద్వారా లభ్యంకానుంది. గొప్ప కాంట్రాస్ట్, ట్రూ టు లైఫ్ రంగులను కలిగి ఉంటుంది. క్రిస్పీగా ఉండే 6.4 అంగుళాల ఎఫ్‌హెచ్‌డి ప్లస్ [illegible] హై-ఎండ్ హ్యాండ్ సెట్‌లలో సమానమైన లక్షణాలను కలిగి ఉంది. త్వరిత టచ్ ప్రతిస్పందన కోసం 180 హెచ్‌జెడ్ టచ్ శాంప్లింగ్ రేటు విభిన్న కాంతి వాతావరణాలకు తెలివిగా సర్దుబాటు చేసే స్మార్ట్ అడాప్టివ్ బ్యాక్లైటింగ్ కూడా ఉన్నాయి. [illegible]

## భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారు మారుతి సుజుకి

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కారు మారుతి సుజుకి ఆల్టో 45లక్షల మంది వినియోగదారులను సంపాదన చేస్తుంది. నమ్మకానికి చిహ్నంగా నిలిచిన గర్వపు భావనను ప్రేరేపించే [illegible] ఆల్టో [illegible] మరొక చారిత్రక మైలురాయిని సంబరం చేస్తోంది. [illegible] పవర్ స్టీరింగ్, ఫ్రంట్ పవర్ విండోస్, ఆటో గేర్ షిఫ్ట్ ఆప్షన్, డ్యూయల్ ఎయిర్ బ్యాగ్స్ [illegible] సీనియర్ ఎగ్జిక్యూటివ్ అధికారి మార్కెటింగ్ సేల్స్ శశాంక్ శ్రీవాస్తవ ఇలా అన్నారు. [illegible] కస్టమర్లు ఉంచిన నమ్మకానికి సాక్ష్యంగా ఇది నిలిచిందన్నారు. సరికొత్త ఆల్టో కె 10 ఆల్టో వారసత్వంతో [illegible] రూపొందింది. [illegible] స్టైలింగ్, [illegible] ఆల్టో నేమ్ ప్లేట్ మొదటిసారి కారు కొనే వారికి [illegible] 4.5మీటర్ల [illegible] కస్టమర్లను ఆకర్షించటంలో నిర్ధారిస్తాయి.

# 30 ఏళ్ల హౌస్ కమిటీ సమస్య తీరిన వేళ

### ఆనందోత్సవాల్లో గాజువాక ప్రజలు -వైఎస్ జగన్ చొరవ : ఎమ్మెల్యే నాగిరెడ్డి, దేవన్ రెడ్డి కృషి

విశాఖపట్నం, ఆగస్టు 3,ప్రభాతవార్త

గాజువాక నియోజవర్గంలో ప్రధాన సమస్య అయినా గాజువాక హౌస్ సైట్ సమస్య ఎటకేలకు తీరింది. పాదయాత్రలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీని నేడు ఆయన తీర్చారు. ఎమ్మెల్యే నాగిరెడ్డి, గాజువాక ఇన్‌చార్జ్ దేవన్ రెడ్డి చొరవతో హౌస్ కమిటీ సమస్య తీరింది, ఎన్నో ఏళ్లబెట్టి, ఇల్లు నిర్మించుకుందామన్న, పిల్లల పెళ్లిళ్లు చేసుకుందాం ఇల్లు అమ్మ లేని పరిస్థితుల్లో అప్పులు తెచ్చుకుని పెళ్లి చేసుకున్న సందర్భాలు ఉన్నాయి. కొంతమంది బహుళ అంతస్తులు నిర్మించుకుందామంటే టౌన్ ప్లానింగ్ వాళ్ళు ప్లాన్ ఇచ్చేవారు కాదు. దీంతో వేలాదిమంది గత 30 ఏళ్లుగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. వైఎస్సార్ ప్రభుత్వం వస్తే సమస్య తీరుస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని మర్చిపోకుండా, నిరంతరం, సమస్యపై సీఎం పేసిలో చర్చించి జగన్మోహన్ రెడ్డి దృష్టిలో పడే విధంగా చేసి ఎట్టకేలకు ప్రజల సమస్యలకు అనుగుణంగా జీవన్ తెచ్చి నేడు లబ్ధిదారులు రిజిస్ట్రేషన్ చేస్తున్న ఘనత ఎమ్మెల్యే దేవనదని చెప్పుకోదగ్గ విషయం, ప్రజలకు ఇచ్చిన హామీని జగన్మోహన్ రెడ్డి నెరవేర్చని పట్ల గాజువాక ప్రజలు రుణం తీర్చుకోలేని సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు, 30 ఏళ్ల కలగా ఉండిపోతుందని ప్రజలు ఆవేదనలో ఉండిపోయారు. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పేదవాడు కష్టాన్ని, నా పాదయాత్రలో చూశానని పదేపదే చెప్తుంటారు. దానికి తగ్గట్టుగానే, గాజువాక హౌస్ కమిటీ సమస్యని, తీర్చారు. దీంతో ఎన్నో ఏళ్ల గాజువాక ప్రజలు సమస్య తీరినట్లు అయింది.

### ఒక్కసారిగా భూమి విలువ పెరిగింది........

హౌస్ కమిటీ సమస్య తీరడంతో భూమి విలువ పెరిగింది. నిన్నటి మొన్నటి వరకు మధ్యవర్తులు ఎంత అడిగితే అంత ఇచ్చుకునే స్థాయి నుండి నేడు లక్షలకు అమ్ముకున్న స్థాయికి భూమి పెరిగింది. రిజిస్ట్రేషన్ చేయడం వల్ల భూమి, విలువ ఒక్కసారిగా పెరిగింది. నేడు పిల్లలకు పెళ్లి చేసుకోవాలన్నా, ఉన్నత చదువులకు తాకట్టు పెట్టుకోవాలని ఈ రిజిస్ట్రేషన్ పత్రం చెల్లుతుంది. గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, ఇన్‌చార్జ్ దేవన్ రెడ్డి రుణం తీర్చుకోలేమని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

### రిజిస్ట్రేషన్ పత్రాలు వైఎస్ జగన్ చేతుల మీదుగా పంపిణీ...

హౌస్ కమిటీ రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్ధిదారులకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదగా పంపిణీ చేసే విధంగా కృషి చేస్తున్నట్లు సమాచారం. గత నాలుగేళ్లు నుండి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గాజువాకలో ఎటువంటి కార్యక్రమాలు చెయ్యలేదు. గాజువాక ప్రధాన సమస్య అయినా హౌస్ కమిటీని పరిష్కరించిన జగన్మోహన్ రెడ్డి రుణం తీర్చుకునే విధంగా గాజువాకలో భారీ బహిరంగ సభ పెట్టి పత్రాలు ఇస్తే బాగుంటుందని నాగిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. నాగిరెడ్డి దేవన్ రెడ్డిని ముఖ్యమంత్రిని ఘనంగా సన్మానించేందుకు ఆ వార్డులో ఉన్న కార్పొరేటర్లు ఎమ్మెల్యేపై ఒత్తిడి తెచ్చి గాజువాకలో సభ నిర్వహించేందుకు సహకరించాలని వారు కోరుతున్నారు.

# విశాఖలో రౌడీషీటర్ మృతి

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో మరో ఘటన జరిగింది. మేడపై నుండి పడడంతో ఓ రౌడీ షీటర్ మృతి చెందాడు. స్నేహితుని పుట్టిన రోజు వేడుకల్లో మద్యం మత్తులో జరిగిన రచ్చ కాస్తా గొడవకు దారి తీసి ఆపై రౌడీ షీటర్ మృతికి దారితీసింది. విశాఖలో మరో రౌడీ షీటర్ మృతి చెందడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే సుజాత నగర్‌కు చెందిన జంపంగి షణ్ముఖ (30)పై పెందుర్తి పీఎస్‌లో రౌడీషీట్ ఉంది. ఈ క్రమంలో గత కొన్నాళ్లుగా అల్లూరి జిల్లా హుకుంపేటలో ఉంటున్న తన సోదరుడి వద్ద ఉంటున్నాడు. హైదరాబాద్లో ఉంటున్న స్నేహితుల వద్దకు వెళ్లి ఈ మధ్యనే తిరిగొచ్చాడు. ఈ నేపథ్యంలో ఓ స్నేహితుడి పుట్టిన రోజు కావడంతో బుధవారం గోపాలపట్నం సమీప కుమారి కల్యాణ మండలో గది అద్దెకు తీసుకుని వేడుకలు నిర్వహించుకున్నారు. పుట్టినరోజు వేడుకల్లో అందరూ పూటుగా మద్యం సేవించారు. మద్యం మత్తులో ఒకరిపై ఒకరు కేకలు వేసుకోవడంతో రచ్చ మొదలైంది. దీంతో లాడ్జ్ సిబ్బంది వారిని వారించారు. దీంతో ఇరు వర్గాలకు గొడవ జరగడంతో షణ్ముఖ బృందం లాడ్జ్ సిబ్బందిని కొట్టారు. షణ్ముఖ బృందం ఎంతకీ వినకవడంతో వారున్న గదికి లాడ్జ్ సిబ్బంది బయటి నుంచి తాళం వేసేశారు. అది గమనించిన షణ్ముఖ తనపై అప్పటికే రౌడీషీట్ ఉండడంతో పోలీస్ కేసు అవుతుందని భయపడి కిటికీ ద్వారా బెడ్ షీట్ సాయంతో లాడ్జీ బయటకు వెళ్లిపోదామని అనుకొన్నాడు. ఈ క్రమంలో బాల్కనీలో నుంచి బయటకు గెంతేసే క్రమంలో కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటన బుధవారం అర్ధరాత్రి 2గం.ల సమయంలో జరిగింది. షణ్ముఖ బృందం అతిగా మద్యం సేవించి గొడవకు దిగిన నేపథ్యంలో మద్యం మత్తులో అలా కిందకు దూకేసి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. షణ్ముఖ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. గోపాల పట్నం సీఐ ఈ.నర్సింహరావు నేతృత్వంలోని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే షణ్ముఖ ఓ ఉద్యోగం కోసం హైదరాబాద్లో దరఖాస్తు చేసుకోగా ఈ నెల 16న ఇంటర్వ్యూ కూడా ఉన్నట్టు తెలిసింది.

### పోలీసుల వేధింపులే కారణం.. మృతుని కుటుంబ సభ్యుల ఆవేదన

పోలీసుల వేధింపుల వలెనే జంపంగి షణ్ముఖ మృతి చెందాడని అతని కుటుంబ సభ్యులు కేజీహెచ్ మార్చురీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తమ కొడుకును గత కొంత కాలంగా పోలీసులు గంజాయి కేసుల్లో ఇరికించడంతో పాటుగా ఇంటి వద్ద ఉండవద్దని బెదిరించినట్టు ఆరోపించారు. పోలీసుల ఒత్తిడి వలన ఏడాదిగా బయట ఉన్నాడని తెలిపారు. అయినా పోలీసుల ఒత్తిడి తగ్గక పోవడంతో మానసికంగా క్రుంగిపోతూ వచ్చాడన్నారు. ఈ మధ్యనే విశాఖ వచ్చాడని, మళ్ళీ పోలీసులు కేసు పెడతారనే భయంతోనే తమ కొడుకు రెండవ అంతస్తు నుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడనీ ఆరోపించారు. తమ కొడుకు మరణానికి పోలీసులే కారణమని మృతిని తల్లి ఆరోపించారు.

# కానిస్టేబుల్ రమేష్ దారుణ హత్య..!

(విశాఖ క్రైమ్-ప్రభాతవార్త)

విశాఖలో ఓ కానిస్టేబుల్ అనుమానాస్పదంగా మృతి చెందాడు. అయితే కానిస్టేబుల్ మరణంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వివాహేతర సంబంధ కారణంగా కానిస్టేబుల్ హత్య గావింపబడినట్టు తెలుస్తుంది. ప్రియుడుతో కలిసి కానిస్టేబుల్ భార్యే అతనిని హత్య చేయించినట్టు పోలీసుల విచారణలో బయటపడినట్టు తెలుస్తుంది. ఈ ఘటన ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం జరగగా కానిస్టేబుల్ హత్యకు గురైనట్టు గురువారం ప్రచారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రమేష్ కుటుంబంతో శివాజీపాలెంలో నివాసం ఉంటున్నాడు. వన్ టౌన్ పీఎస్‌లో ఆయన కంప్యూటర్ విభాగంలో రైటర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. యధావిధిగా మంగళవారం కానిస్టేబుల్ రమేష్ విధులకు హాజరయ్యారు. విధులు ముగించుకొని రాత్రికి ఇంటికి చేరుకొని నిద్రించగా బుధవారం తెల్లవారుజామున విగతజీవిగా కనిపించారు. తన భర్త అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించినట్టు భార్య పోలీసులకు తెలియజేసింది. సమాచారం, అందుకొన్న ఎంవిపి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని రమేష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడు రమేష్ 2009లో కానిస్టేబుల్‌గా విధుల్లో చేరారు. గతంలో భీమిలి శాంతిభద్రతల పోలీస్ స్టేషన్‌లో పని చేసి మూడేళ్ల క్రితం వన్‌టౌన్‌కు వచ్చారు.

### అక్రమ సంబంధమే కారణమా..?

వన్ టౌన్ పీఎస్ కానిస్టేబుల్ రమేష్ మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఈ నేపథ్యంలో పోలీసులు పలు కోణాల్లో దర్యాప్తు గావించారు. అయితే కానిస్టేబుల్ రమేష్ మరణం సాధారణంగా జరగలేదని దీని వెనుక హత్య కోణం దాగి ఉన్నట్టు పోలీసులు దర్యాప్తులో గుర్తించినట్టు తెలుస్తోంది. వివాహేతర సంబంధం నేపథ్యంలో భర్తను భార్య శివ జ్యోతి అలియాస్ శివాని పక్కా స్కెచ్‌తో హతమార్చినట్టు దర్యాప్తులో బయటపడినట్టు సమాచారం. తలగడా దిండుతో హత్య చేసి తెలివిగా గుండెనొప్పిగా చిత్రీకరించినట్టు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తునట్టు తెలుస్తుంది.. ట్యాక్సీ డ్రైవర్‌తో వివాహేతర సంబంధమే హత్యకు కారణంగా బలమైన అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గుట్టుచప్పుడుగా అంత్రక్రియలు చేసేందుకు ఏర్పాట్లు చేయడంతోనే అనుమానాలు బలపడ్డాయి. దీంతో ఎంవీపీ పోలీసులు భార్య శివ జ్యోతితో పాటుగా ఆమె ప్రియున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

### పేదల కళ్ళల్లో ఆనందమే చూడాలన్నదే

# జగనన్న పాలన లక్ష్యం అంటున్న అవంతి

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం - ఎన్‌జిఓ లే అవుట్ 2 (రాజీవ్ గృహ కల్ప మారికవలస) సచివాలయం (కోడ్ 1086078) రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో చిల్లపేటలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పర్యటనకు వెళ్ళిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి గడప గడపలో అడగడుగునా నీరాజనాలు స్థానికులు పలికారు. రాజీవ్ గృహ కల్ప కోలనీ బ్లాక్‌లలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పర్యటనకు విచ్చేసిన అవంతికి స్థానికులు సాదర స్వాగతం పలుకుతూ సంతోషంతో జై జగన్ జై అవంతి అంటూ నినాదాలతో హోరెత్తించడం జరిగింది. అవంతి రాకతో జన సంద్రంగా మారిన నాయక కార్యకర్త ప్రజా అభిమాన సమాహం పర్యటనలో భాగంగా అవంతి మారికవలస రాజీవ్ గృహ కల్ప (ఎన్జీవో లే అవుట్ 02 సచివాలయం) పరిధిలో మొదటిరోజు (9 క్లస్టర్) 697 ఇళ్ళు గడప గడపకు వెళ్ళి ప్రజలకు ఈ నాలుగు ఏళ్ళలో వైసిపి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలనపై ప్రజలకు వివరించి ప్రచారం చేయడం జరిగింది. జగన్ మోహన్ రెడ్డి పరిపాలనపై అవంతి ప్రజలు అభిప్రాయం అడగగా వాలంటీర్లు సచివాలయం సిబ్బంది ద్వారా లంచం లేకుండా నేరుగా పథకాలు అందించడం ప్రభుత్వ అధికారులు మా వద్దకే రావడం చాలా బాగుందని మరల ముఖ్యమంత్రిగా జగన్ నియోజకవర్గంలో యంయల్‌ఏగా మీరే రావాలని సంతోషంతో వారి అభిప్రాయం చెప్పడం జరిగింది. లబ్ధిదారులు - ప్రజలతో అవంతి మాట్లాడుతూ గత నాలుగేళ్లుగా వివక్ష చూపకుండా వాలంటీర్లు ద్వారా నేరుగా మీలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు అమలు చేసినా సంతృప్తి చెందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందలేదేమో అనుకుని గడప గడపకు వెళ్ళి ప్రజలు సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని మమ్మళ్ళి మీ వద్దకు పంపారని ప్రజలను కన్నబిడ్డల్లా చూసుకునే గొప్ప మనసున్న నాయకుడు జగనన్న అని ప్రజలకు సేవలు అందించడానికి తండ్రి ఒక అడుగు వేస్తే జగనన్న పది అడుగులు వేసి సుభిక్షమైన పాలన అందిస్తున్నారని ఆయన ప్రజల పక్షపాతి అయిన పాలనకు నిదర్శనం గడప గడపకు వెళుతున్నప్పుడు ప్రజలు మాకు బ్రహ్మరథం పడుతున్న విదానమే ఓ నిదర్సనం మళ్ళీ జగన్ ముఖ్యమంత్రిగా వస్తేనే మరింత సంక్షేమ పథకాలు అమలు పాలన అందించడం జరుగుతుంది. కనుక రాబోయే ఎన్నికల్లో మీరు వైసిపి పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. మారికవలస (రాజీవ్ గృహ కల్ప) 27 బ్లాక్‌లలో అవంతి దృష్టిలో అంగన్వాడీ భవనం నిర్మాణం చేపట్టాలని, త్రాగునీటి సౌకర్యార్థం ఇచ్చే సమయం కాస్త పెంచాలని, సామాజిక భవనం నిర్మాణం చేపట్టాలని, పార్కులో వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని, పార్కులో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, పలు కారణాలు చేత సంక్షేమ పథకాలు అమలు కాలేదు వాటిని మరల పునర్వపరిశీలన చేసి అందేలా చేయాలని, సమస్యలు విన్న త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు అవంతి ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ అధికారులు జీవిఎంసి వైసిపి శ్రేణులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

# ప్రకృతి అందాలకు సిరి..... విశాఖ కైలాస గిరి

విశాఖపట్నం, ప్రభాతవార్త

మీరు ప్రకృతి ప్రేమికులైతే కైలాసగిరి మీకు మరచిపోలేని అనుభవాలను పంచుతుంది. విశాఖపట్టణానికి పర్యాటక మణిహారంగా భాసిల్లుతున్న కైలాస గిరికి మరో పేరుకూడా ఉంది. ఇది చాలా మందికి తెలియని ఓ నిజం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ప్రధాన పర్యాటక ఆకర్షణ కలిగిన నగరంగా విశాఖపట్నంకు ప్రత్యేక గుర్తింపు ఉంది.దీనికి కారణం ఇక్కడ ఉరే పర్యాటక ప్రదేశాలే అని చెప్పడంలో ఎంత మాత్రం సందేహం లేదు. నగరంలో అడుగు పెట్టింది మొదలు తిరుగు ప్రయాణం అయ్యే వంకూ ఇక్కడ సందర్శించే అనేక ప్రదేశాలు టూరిస్టులకు ఎన్నో మరపురాని జ్ఞాపకాలను అందిస్తాయి. వీటిలో ప్రముఖంగా చెప్పుకోదగ్గ ప్రదేశాల్లో కైలాసగిరి ఒకటే. పేరుకు తగినట్టే భువిపై ఉన్న కైలాసంలా ఈ ప్రాంతం అనిపిస్తుంది. విశాఖ నగరానికి ప్రధాన ఆకర్షణగా, ఏ మూల నుంచి చూసినా కనిపించే విధంగా ఈ పర్వత ప్రాంతం ఉంటుంది.

### కైలాస గిరికి మరో పేరు ఉందని తెలుసా?

విశాఖ కైలాసరికి దేశ, విదేశీ పర్యాటకుల తాకిడి ఎప్పుడూ అధికంగా ఉంటుంది. అంతగా దేశ వ్యాప్తంగా ఈ ప్రాంతం పేరుగాంచింది. అయితే కైలాసగిరికి మరో పేరుకూడా ఉంది. అదే థామస్ ఫొల్లీ. ఇది చాలా మందికి తెలియని విషయం. విశాఖపట న్నం జిల్లాలో స్కాటిష్ జడ్జి అయిన జాన్ రెయిడ్ థామస్ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు మీద ఈ ప్రాంతానికి ఆ పేరు వచ్చింది. 1830 కాలంలో ఆయన ఇక్కడ బంగ్లాను నిర్మించి నివాసం ఏర్పరుచుకున్నట్లు విశాఖపట్నం జిల్లా గెజిటీర్ ద్వారా తెలుస్తుంది. ఆయన తరువాత అనేక మంది బ్రిటిష్ అధికారులు ఈ ఆశ్రయాన్ని వినియోగించుకున్నారు. దీంతో ఈ ప్రాంతం థామస్ ఫొల్లీగా అప్పట్లో ప్రసిద్ధి చెందింది. కైలాసగిరి ప్రకృతి అందాలు ఎంతటి ఎరినైనా ముగ్ధులను చేస్తాయనడానికి ఇది ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

### కోర్కెలు తీర్చే కైలాస నాధుడు

కైలాస నాధుడి ఆలయం వలన ఈ ప్రాంతానికి కైలాసగిరిగా పేరు వచ్చిందని చెబుతారు. ఓంకార స్వామీజీ అనే వ్యక్తి తన తపో శక్తిని ధారపోసి 1951 జనవరి 21న కైలాస నాధుని శివలింగాన్ని ప్రతిష్ట చేశారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం దినదిన ప్రవర్ధమానంగా అభివృద్ధి చెందుతూ వస్తుంది. ఇక్కడ పరమశివుణ్ణి మనసారా ఏదైనా కోరుకుంటే అది ఖచ్చితంగా నెరవేరుతుందనే నమ్మకం ఉంది. ఈ ఆలయం చుట్టూ 11 ప్రదక్షిణలు చేసి కోరిక కోరుకోవాలి. ఆ కోరిక నెరవేరిన తరువాత మళ్లీ 108 ప్రదక్షిణలు చేయాలని ఆలయం వద్ద భక్తులకు సూచిస్తారు.

### అయిదేళ్ళలో పోలార్ రీసెర్చి నౌక సిద్ధం............

### రాజ్యసభలో విజయసాయి రెడ్డి ప్రశ్నకు మంత్రి జవాబు

వచ్చే అయిదేళ్ళలో భారత్‌లో పోలార్ రీసెర్చి నౌకను సిద్ధం చేస్తామని భూవిజ్ఞాన శాస్త్ర శాఖ మంత్రి కిరణ్ రిజుజు ప్రకటించారు. ఆర్కిటిక్, అంటార్కిటిక్ ప్రాంతంలో భారత్ మూడు శాస్త్ర పరిశోధన కేంద్రాలను నెలకొల్పినప్పటికీ పదేళ్ళుగా పోలార్ రీసెర్చి నౌక (ఐస్ బ్రేకర్ నౌక) నిర్మాణంలో ఎందుకు విఫలమయ్యామని వైఎస్సార్సీపీ సభ్యులు వి.విజయసాయి రెడ్డి గురువారం రాజ్యసభ ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో అడిగిన ప్రశ్నకు మంత్రి జవాబిస్తూ ఐస్ బ్రేకర్ నౌక నిర్మాణంలో ఎదురైన ఆటంకాలు, అవాంతరాలను సుదీర్ఘంగా వివరించారు. భారతి, మైత్రి, హిమాద్రి పేరిట ఉత్తర, దక్షిణ ధృవాలలో భారత్ మూడు శాస్త్ర పరిశోధ కేంద్రాలను నెలకొల్పింది. ఈ కేంద్రాలకు నిరంతర రాకపోకలు సాగించడానికి ఐస్ బ్రేకర్ నౌక చాలా అవసరం. ఉత్తర, దక్షిణ ధృవాలలో నెలకొల్పిన ఈ రీసెర్చి స్టేషన్లు వాతావరణ మార్పులపై విస్తృత శాస్త్ర పరిశోధనలు జరుపుతున్న నేపథ్యంలో పలు కారణాలరీత్యా ఐస్ బ్రేకర్ నౌకను సమకూర్చుకోవడం కీలకంగా మారిందని మంత్రి చెప్పారు. ఈ నౌకను సకాలంలో సమకూర్చుకోలేకపోవడం తనకూ బాధాకరంగా ఉందని అన్నారు. రూ.1051 కోట్ల వ్యయంతో పోలార్ రీసెర్చి నౌక (ఐస్ బ్రేకర్ నౌక)ను సమకూర్చుకోవడానికి 2014లో కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు మంత్రి చెప్పారు. ఐస్ బ్రేకర్ నౌక నిర్మాణం కోసం టెండర్ పిలిచి ఒక కంపెనీకి పని అప్పగించడం జరిగింది. అయితే టెండర్‌లో పేర్కొన్న కొన్ని నిబంధనలపై ఆ కంపెనీ అభ్యంతరాలు లేవనెత్తడంతో నౌక నిర్మాణం నిలిచిపోయిందని మంత్రి వివరించారు. 2600 కోట్లతో ఐస్ బ్రేకర్ షిప్‌ను నిర్మించడానికి తాజాగా ఈఎఫ్‌సీ ప్రతిపాదనలు ఇచ్చింది. నౌక నిర్మాణ వ్యయం అమాంతంగా రెండు రెట్లు పెరిగినందున ఈ ప్రతిపాదనను చాలా నిశితంగా పరిశీలించడం జరుగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే దీనిపై తుది అంచనా వ్యయాన్ని రూపొందించి మంత్రివర్గం ఆమోదం పొందే ప్రయత్నం చేస్తున్నాం. మరో అయిదేళ్ళలో పోలార్ రీసెర్చి నౌక సిద్ధం అవుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ తరహా నౌకల తయారీలో అపార నైపుణ్యం కలిగిన రష్యా వంటి దేశాలతో షిప్పింగ్ మంత్రిత్వ శాఖ సంప్రదింపులు జరుపుతోందని ఆయన తెలిపారు.


### ఆఫ్‌షోర్ మైనింగ్‌తో జీవనాధారానికి చేటు తేవద్దు...........

### ఆఫ్‌షోర్ ఖనిజాల బిల్లుపై రాజ్యసభలో విజయసాయి రెడ్డి

సాగరగర్భం నుంచి ఖనిజాల వెలికితీత కోసం నిర్వహించే ఆఫ్‌షోర్ మైనింగ్ కార్యకలాపాల ద్వారా సముద్రంపై ఆధారపడి జీవించే కోస్తా ప్రాంత ప్రజల జీవనాధారానికి చేటు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైఎస్సార్సిపి సభ్యులు వి.విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఆఫ్‌షోర్ ఏరియాల్లో ఖనిజాల బిల్లుపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ సముద్రగర్భంలో ఖనిజాల అన్వేషణ, మైనింగ్‌కు వీలు కల్పించే ఈ బిల్లు దేశ ఆర్థిక పురోగతి, ప్రగతికి మంచిదే. దీనిని స్వాగతించాల్సిందే. అదే సమయంలో తీరప్రాంతంలో నివసించే మత్స్యకారులతో సహా లక్షలాది కుటుంబాల సామాజిక, ఆర్థిక సంక్షేమాన్ని పరిరక్షించే అంశాన్ని ప్రభుత్వం ఎట్టి పరిస్థితులలోను విస్మరించకూడదని అన్నారు. అలాగే సముద్రగర్భంలో జరిగే మైనింగ్ కార్యకలాపాల కారణంగా సాగరంలోని జీవవైవిధ్యానికి ముప్పు కలుగుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. దేశంలో తీరప్రాంత రాష్ట్రాలు 9 ఉన్నాయి. అందులో ఆంధ్రప్రదేశ్ కూడా ఒకటని సాగర జీవవైవిధ్యం పదిలంగా ఉండాలని మేం గట్టిగా కోరుకుంటామని అలాగే సముద్రంపై ఆధారపడి జీవించే వారి జీవనోపాధికి ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాల్సిన బాధ్యత మాపై ఉంది. కాబట్టి కోస్తాతీర రాష్ట్రాలు, అక్కడి ప్రజలు, సముద్రంలోని జీవవైవిధ్యం పరిరక్షణ కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించాలని విజయసాయి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 297 ప్రకారం భారత సముద్ర జలాల్లో దాగివున్న ఖనిజ నిక్షేపాలపై సర్వహక్కులు కేంద్ర ప్రభుత్వానికే ఉన్నాయి. అయితే సముద్రగర్భంలో మైనింగ్ వలన తీవ్ర ప్రభావానికి గురయ్యేది కోస్తా రాష్ట్రాలే కాబట్టి ఈ వ్యవహారంలో కోస్తా రాష్ట్రాల సలహా, సూచనలను పరిగణలోకి తీసుకునేలా ఒక యంత్రాంగాన్ని రూపొందించాలని ఆయన కోరారు. ఆఫ్‌షోర్ మైనింగ్ కార్యకలాపాల కోసం జరిపే చర్చలు, సంప్రదింపుల్లో కోస్తా రాష్ట్రాలను అంతర్భాగం చేయాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం డీప్ ఓషన్ మిషన్‌ను ప్రారంభించి 2021 నుంచి 2026 వరకు అయిదేళ్ళపాటు కార్యకలాపాల నిర్వహణ కోసం 4077 కోట్లు కేటాయించడం అభినందనీయం. అయితే ఆఫ్‌షోర్ మైనింగ్ భారీ పెట్టుబడులు అవసరమైన రంగం అని అన్నారు. విజయసాయి రెడ్డి. ఆఫ్‌షోర్ మినరల్ మైనింగ్ చేపట్టాలన్న ప్రభుత్వ నిర్ణయం సాహసంతో కూడుకున్నది. ఇది అంతగా అన్వే షించని రంగం. అందువలన చాలా రిస్కులతో కుడుకున్నది. ఇది అంతగా లాభసాటి కాని రంగం అని ప్రపంచవ్యాప్తంగా అనేక మంది నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 3.3 ట్రిలియన్ యూరోల ఆస్తులను నిర్వహిస్తున్న 36 ఆర్థిక సంస్థలు ఇటీవల ఒక సంయుక్త ప్రకటన విడుదల చేస్తూ ఆఫ్‌షోర్ మినరల్ మైనింగ్‌లో వాణిజ్యపరమైన రిస్కులను పరిగణలోకి తీసుకోకుండా ముందుకు పోవద్దంటూ హెచ్చరించిందని విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. ఆర్థికంగా గిట్టుబాటు కానందునే ప్రైవేట్ సంస్థలు ఆఫ్‌షోర్ మినరల్ మైనింగ్ రంగంలోకి అడుగుపెట్టడం లేదని ఆయన తెలిపారు.

## మృతి చెందిన మహిళా పోలీస్ కుటుంబానికి ఆడారి ఆనంద్ కుమార్ పరామర్శ

విశాఖపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త



శ్రీహరిపురంలోని రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇందిరా దేవి (26) ఆత్మహత్యకు పాల్పడింది. ఇందిరా నగర్-2 సచివాల యంలోని మహిళ పోలీస్‌గా విధులు నిర్వహించిన ఇందిరాదేవి (26) ఇటీవల కాలంలో బ్యాంకులో ఉద్యోగం వచ్చింది కొన్ని కారణాలవల్ల మృతి చెందడం జరిగింది. ఈ మేరకు వైఎస్ ఆర్సిపి పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆమె అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆ కుటుంబానికి మనోధైర్యం చెప్పి దహన సంస్కారాలు గాను రూ.10వేలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ఈ కార్యక్రమంలో 60 వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విశాఖ సెంట్రల్ జైల్లోకి డ్రగ్స్

### ఖైదీలకు అందుతున్న గంజాయి, మత్తు మాత్రలు -శిక్ష అనుభవించి విడుదలైన నేరస్తులే డ్రగ్ పెడ్లర్స్ -జైల్లోకి గంజాయి, నైట్రోజన్ మాత్రలతో ఇద్దరు -ఒకరు అరెస్ట్.. మరొకారు పరారీ -జైల్ సిబ్బంది అండదండలతోనే లోపలికి డ్రగ్స్ ..?

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కేంద్ర కారాగారంలో ఉన్న ఖైదీలకు గంజాయి, మత్తు మాత్రలు అందుతున్నాయి. శిక్ష అనుభవించి విడుదలైన నేరస్తులే డ్రాగ్ పెడ్లర్స్‌గా మారుతున్నారు. ఖైదీల బంధువులుగా నటిస్తూ ఇంటర్వ్యూ పేరిట సెంట్రల్ జైల్లోకి ప్రవేసించి ఖైదీలకు డ్రగ్స్‌ను అందిస్తున్నారు. సెంట్రల్ జైలు సిబ్బంది అండదంగాలతోనే లోపలి డ్రగ్స్ ప్రవేశిస్తున్నట్టు ఆరోపణలు లేకపోలేదు. దీంతో సెంట్రల్ జైల్ ఉన్నతాధికారులు దృష్టి సారించారు. తాజాగా లోపలి గంజాయి, మత్తు మాత్రలను తీసుకొచ్చిన వారిని గుర్తించారు. వీరిలో ఒకరిని పోలీసులు అరెస్ట్ చేయగా మరొకరు పరారయ్యారు. పోలీసుల సమాచారం మేరకు దేశిరాజు దినేష్ అనే ఖైదీని చూడడానికి ఇంటర్వ్యూ పేరిట బుధవారం మధ్యాహ్నం 1.45నిమిషాలకు మైలపల్లి యెల్లాజీ, వాసుపల్లి యెల్లాజీతో కలిసి సెంట్రల్ జైలుకు వచ్చారు. మైలపల్లి ఎల్లాజీ జైలు గోడ దగ్గర నిలబడి వాహన పార్కింగ్ స్టాండ్ వద్దకు వెళ్లి ఒక ప్యాకట్‌ను విసిరాడు. దీనిని గమనించిన జైల్ సిబ్బంది అతనిని ప్రశించగా దేశిరాజు దినేష్ కోసం వచ్చినట్టు వెల్లడించాడు. తర్వాత జైల్ లోపల తనిఖీ చేయగా ఒక ప్యాకెట్‌లో బీడీలు, ఖైనీ, 100 గ్రాముల గంజాయి, 10 నైట్రోజన్ మాత్రలను గుర్థించారు. దీంతో అతనిని జైలర్ వద్ద హాజరుపరచగా తాను వాసుపల్లి ఎల్లాజీతో కలిసి వచ్చినట్టు ఖైదీ దేశిరాజు దినేష్‌కు డ్రగ్స్ కలిగిన ప్యాకెట్‌ను అందజేయడానికి వచ్చినట్టు పేర్కొన్నారు. దీంతో అతనిని అదుపులోకి తీసుకొని ఆరిలోవ పోలీసులకు అప్పగించారు. ఈ నేపథ్యంలో సెంట్రల్ జైలు డిప్యూటీ జైలర్ రంబా మహేష్ ఫిర్యాదు మేరకు ఆరిలోవ సిఐ కేసు నమోదు చేసి నిందితుడు మైలపల్లి ఎల్లాజీని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో మరో నిందితుడు వాసుపల్లి ఎల్లాజీ పరారవ్వడంతో అతని కోసం గాలిస్తున్నారు. ఇదిలా ఉండగా దర్జాగా సెంట్రల్ జైల్లోకి మత్తు పదార్థాలు ప్రవేశించడం వెనుక జైలు సిబ్బంది అండదండలు పుష్కలంగా ఉన్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంటర్వ్యూకు వచ్చే వారిని తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి వదిలేయడంతోనే లోపలి మత్తుపదార్థాలు వెళ్తున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. జైలు నుండి విడుదలైన వాళ్ళే డ్రగ్ పెడ్లర్స్‌గా మారి జైలు సిబ్బంది అండదండలతో దర్జాగా జైల్ లోపలి మత్తు పదార్థాలు తీసుకెళ్లి ఖైదీలకు అందజేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనిపై జైలు ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైన ఉంది.

## హుకుంపేటలో మన్యంబంద్ విజయవంతం



హుకుంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

మణిపూర్‌లో ఆదివాసీలపై జరుగుతున్న అరాచకాలకు నిరసనగా గురువారం తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ హుకుంపేటలో విజయవంతమైంది. ఉదయం నుండి గ్రామంలో దుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి బందుకు వ్యాపారస్తులు సహకరించారు. వాహనాలు తిరగక ప్రజలు ఏ గ్రామాల ప్రజలు ఆయా గ్రామాలకే పరిమితమయ్యారు. గిరిజన సంఘం నాయకులు రోడ్డుపైకి పలు నినాదాలు చేస్తూ బందును విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా గిరిజన సంఘం నాయకులు కాడ్రు కృష్ణారావు, సూడుపల్లి కొండలరావు మాట్లాడుతూ మణిపూర్‌లో జాతి విద్వేషాలు జరగడానికి బిజెపి ప్రభుత్వం ప్రధాన కారణం అని అక్కడ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగిస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకుండంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. శాంతిభద్రతలను నెలకొల్పడంలో అలాగే మహిళలపై జరుగుతున్న అరాచకాలను అరికట్టడంలో విఫలమైన బిజెపి మోదీ ప్రభుత్వం వెంటనే గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు స్వార్థపూరితంగా మీ వ్యవహరించడంతో ఇటువంటి జాతి విద్వేషాలు జరుగుతుందని ఒక్క మణిపూర్‌లోనే కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో కూడా అటువంటి గొడవలు జరిగే ప్రమాదం ఉందని ఎందుకంటే బీసీలుగా ఉన్న బోయవాల్మీకులను వైసిపి ప్రభుత్వం ఎస్టీలుగా తీర్మానం చేసి పంపించడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఎటువంటి ఆలోచన చేయకుండా తమ లబ్ధి కోసం గిరిజనులగొంతు కోయడం ఎంతవరకు సమంజసమని ఆవేదన వ్యక్తం చేశారు. మణిపూర్‌లో తక్షణ చర్యలు చేపట్టి జాతి ద్వేషాలను అరికట్టకపోతే మరింత ప్రమాదాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిఎఫ్ నాయకులు రంజిత్ కుమార్, గిరిజన సంఘం నాయకులు హైమావతి, లక్ష్మణరావు, ఆదివాసి అఖిలపక్ష నాయకులు రేగం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో జ్వరంతో శిశువు మృతి



హుకుంపేట, ఆగస్టు 3, ప్రభాతవార్త

మండల కేంద్రమైన హుకుంపేటలో మూడు నెలల శిశువు మృత్యువాత పడ్డాడు. నతక నాగబాబు కుమార్తెకు గత మూడు నెలల కిందట బాబు జన్మించాడు. మూడు రోజుల నుండి బాబుకు జలుబు జ్వరం రావడంతో గురువారం ఉదయం మృతి చెందాడు. ఆసుపత్రికి అనుకుని ఉన్న ఇంటిలో శిశువు మరణించడం కుటుంబ సభ్యుల ఎంత అలసత్వం వహించారో తెలుస్తుంది. ప్రభుత్వాలు శిశు మరణాలు కట్టడంలో ఎన్నో చట్టాలు చేసిన మరణాలు పెరుగుతుండే తప్ప తగ్గటం లేదు. అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ మండల కేంద్రంలోని ఇటువంటి శిశు మరణాలు జరిగడంపై అధికారులు ఎంత అప్రమత్తంగా ఉన్నారో తెలుస్తుంది. మారుమూల గ్రామాలలో ఎటువంటి సౌకర్యాలు లేని ప్రాంతాలలో ముందుగా మేలుకొని మెరుగైన వైద్య సేవలు కోసం మంచి ఆసుపత్రులకు పిల్లలను తీసుకెళ్లి వైద్యం చేయిస్తున్నారు. శిశు మరణాలపై కుటుంబ సభ్యులకు అవగాహన లోపమా లేక వారి శాపమా అర్ధం కావడం లేదు. ఇప్పటికైనా శిశు మరణాలు అరికట్టడంలో అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## ప్లాస్టిక్ నిర్మూలనకు కృషి చేయాలని పిలుపు ఇచ్చిన అవంతి



భీమునిపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

తగరపువలస 1వ వార్డు పరిధిలో గల గ్రంథాలయం ఏరియాలో ఏర్పాటు చేసిన రెడ్యూస్ రియూజ్ రీ సైకిల్ (ఆర్.ఆర్.ఆర్.) సెంటర్‌ను మాజీ మంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయడం జరిగింది. మన నేల, మన పరిశుభ్రత, మన ఆరోగ్యం అంటూ అవంతి పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ మానవాళి మనుగడ కోసం పలు కారణాలు చేత చెట్ల నరకడం ప్రకృతి విపత్తు వలన చెట్లు పెకిలింపబడటం, అంతేకాక అధిక వాహన వినియోగాలు వలన పొగ కాలుష్యం ఏర్పడటం, రసాయన ఎరువులతో పంటలు పండించడం వలన, ఇలా ఎన్నో విషయాలు వలన సమాజంలో మనిషి ఆరోగ్య సమస్యల్ని ఎదుర్కొంటూ ఆయుష్కాలం తగ్గించుకోవడం జరుగుతుంది, అన్నింటి కంటే అతి ప్రమాదభరితమైన విషయం మన చుట్టూ ఉండే పరిసరాల పరిశుభ్రత లేకుండా చెత్త చెదారంతో పాటుగా వాడిన ప్లాస్టిక్ సీసాలు, గాజు గ్లాసులు, పనికిరాని వస్త్రాలు, పింగాణీ పాత్రలు ఇలా పలు రకాలైన వ్యర్థ పదార్థాలు ఎక్కడబడితే అక్కడ పడేయడం వలన మానవాళికే మాత్రమే కాకుండా జంతువులకు పక్షులకు కూడా ముప్పు వాటిల్లడం జరుగుతుండటం మనం ఎప్పటికప్పుడు చూస్తున్నాం వీటి వలన కలిగే అనర్థాలు మనకు తెలుసు వీటి వలన మనకు మనమే అనారోగ్యాలు కొని తెచ్చుకునే పరిస్థితి నెలకొంటుంది. అలాంటి ప్లాస్టిక్, గాజు, పింగాణి, పాత పోయిన వస్త్రాలను ఎక్కడి బడితే అక్కడ పడేయకుండా ఈ రెడ్యూస్ రియూజ్ రీ సైకిల్ సెంటర్‌కి అందించినట్లు అయితే వాటిని మరల రీసైక్లింగ్ చేయబడి పర్యావరణకి ముప్పు వాటిల్లకుండా చేసిన వారవుతారని దీని విషయమై ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ నిర్మూలనకు తమ వంతుగా కృషి చేయాలని పిలుపు ఇస్తూ స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, జీవీఎంసి వార్డుల వైసిపి శ్రేణులు అక్కరమాని రామునాయుడు, శిల్లా సరళ రాణి, కరుణాకర్ రెడ్డి, కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, జగ్గుపల్లి ప్రసాద్, శిల్లా వంశీ, చిప్పాడ వెంకటేష్, అక్కరమాని చిన్న బాబు, కంటుబోయిన వెంకట రావు, తెడ్డు అప్పలరాజు, ప్రమీల, సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జీర్ సుజాత భర్తకు ముత్తంశెట్టి పరామర్శ



భీమునిపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ-1 వార్డు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జీర్ సుజాత భర్త శ్రీను అస్వస్థత కారణంగా ఆయన స్వగృహంలో మాజీమంత్రి, భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా అవంతి శ్రీనివాస్‌తో పాటు అక్కరమాని రామునాయుడు, శిల్లా కరుణాకర్ రెడ్డి, కొప్పుల రమేష్, జగ్గుపల్లి ప్రసాద్, చినబాబు, పందిరి విజయ్ ఉన్నారు.


## నూతన కమిటీ 2003-25 అధ్యక్ష కార్యదర్శులుగా ఎర్రి నాయుడు, నర్సింగరావు



భీమునిపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

శ్రీ భీమిలి వీరాంజనేయ అయ్యప్ప సేవా సంఘం సర్వ సభ్య సమావేశం గురువారం నిర్వహించారు. నూతన కమిటీ 2023-25 వరకు ఎన్నికోవడం జరిగినది అధ్యక్షులుగా కొమ్మిరెడ్డి ఎర్ని నాయుడు, ప్రధాన కార్యదర్శిగా ముకర నర్సింగరావు, కోశాధికారిగా పిల్లి శ్రీను, ఆర్గనైజింగ్ సెక్రటరీగా దూడి మహేష్, ఉపాధ్యక్షులు కదిరి జగన్నాధం, సహాయ కార్యదర్శిగా కోండ్రు గోవింద రాజు ఏకగ్రీవంగా ఎన్నికోవడం జరిగింది. ఎన్నికైన నూతన కమిటి వారికి బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. సదరు కమిటీ వారు తమ కమిటీని ఎన్నుకున్న సంఘ సభ్యులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గుగ్గిళ్ళ సాయిగారు, మధు పంతులుగా, వేణుగురుస్వామి, నల్లి నర్సింగరావు, చలుమూరి శ్రీమవాసరాజ్, సాంబరెడ్డి, కోండ్రు సూరప్పడు, కనకల సన్నిబాబు మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా తల్లిపాలు వారోత్సవాలు



యలమంచిలి, ఆగస్టు 3, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గర్భవతులు బాలింతలకు తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా టిహెచ్ఆర్ కార్యక్రమంలో భాగంగా గురువారం వైఎస్సార్ పోషణ కిడ్స్ చైర్‌పర్సన్ రమాకుమారి అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి పౌష్టికాహారం తల్లిపాలు ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు, కె.ఇంద్రాదేవి సిడిపిఓ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ బీబీ, మల్ల కొండబాబు కౌన్సిలర్లు, మున్సిపాలిటీలో ఉన్న అంగన్వాడీ కార్యకర్తలు ఏఎన్ఎం పాల్గొన్నారు.

## సీలేరు రెండవ రోజు కొనసాగిన ఏపీ జెన్‌కో ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలు

### తమ న్యాయపరమైన కోరికలను తీర్చడంలో యాజమాన్య మొండి వైఖరిపై ఆవేదన



గూడెంకొత్తవీధి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలంలో సీలేరులో ఏపీ జెన్‌కో ఐకాస ఆధ్వర్యంలో యాజమాన్యం తమ న్యాయపర మైన కోర్కెలను తీర్చాలంటూ గురువారం రెండువ రోజు రిలే నిరాహార దీక్షలను కొన సాగించారు. ఈ సందర్భంగా ఐకాస కన్వీనర్ పైడాగ్రాజు మాట్లాడుతూ యాజమాన్యం చర్చిల పేరిట కాలయాపన చేస్తూ వస్తోందని, ఇప్పటికీ రెండు దఫాలుగా చర్యలకు ఆహ్వానించి యాజమాన్యం తమ న్యాయపరమైన కోర్కెలను తీర్చడంతో మొండి వైఖరినే ప్రదర్శిస్తుందన్నారు. ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా రేపటి నుంచి ఈ నెల 7 వరకు నిబంధనల మేరకు పనిగంటలు, పని దినాలులో మాత్రమే పని చేస్తామని నిరసన తెలియజేయడం జరుగుతుందన్నారు. అప్పటికీ యాజమాన్యం స్పందించకపోతే తమ విద్యుత్ ఉద్యోగులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు విజయవాడలోని విద్యుత్ సౌదా వద్ద నిర్వహించు మహాధర్నాలో పిలుపు మేరకు విజయవాడలోని విద్యుత్ సౌదా వద్ద నిర్వహించిన మహాధర్నాలో పాల్గొని తమ నిరసనలు తెలుపుతామన్నారు. రెండువ రోజు నిర్వహించిన రిలే నిరాహార దీక్షల్లో పాల్గొన్న మహిళా కార్మికుల్లో 1104 యూనియన్ నుంచి ఏ.శ్రీదేవి, జే.నాగజ్యోతి, 327 కార్మిక యూనియన్ నుంచి బీ.శ్రీదేవి, బి.శశిరేఖ, డిప్లమా ఇంజనీరింగ్ అసోసియేషన్ నుంచి జీ.శిరోమణి (ఏఈ), 1535 యూనియన్ నుంచి వి.విజయ, కాంట్రాక్టు కార్మిల తరుపున యూ.లక్ష్మీ, ఎస్.దేవిలు పాల్గొన్నారు. రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్న ఏపీ జెన్ కో కార్మికులకు కాంగ్రెస్ డీసీసీ కార్యదర్శి కారే శ్రీనివాస్ తమ సంఘీభావం తెలిపారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగం : ఎమ్మెల్యే



యలమంచిలి, ఆగస్టు 3, ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు మాట్లాడుతూ జగ నన్న సురక్ష కార్యక్రమం దేశంలో మరే ముఖ్యమంత్రికి రాని ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రావడం ఆ కార్యక్రమాన్ని ఆచరణలో పెట్టడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాలు వారు కార్యాలయాలు చుట్టూ తిరిగే పని లేకుండా వాలంటీర్ వ్యవస్థ ద్వారా తక్షణం ధృవపత్రాలను తీసుకునే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమం ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంత కష్టపడి పని చేశారో వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా రెవెన్యూ కార్యాలయం నుండి ఎమ్మార్వో డిటి ఎండిఓ మీరందరూ సమిష్టి కృషితో యలమంచిలి నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైందని అన్నారు. ప్రధానంగా ఈ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి మూలకారుకులైన వాలంటీర్లు అందరికీ ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు అభినందించారు. వాలంటీర్లు అందరూ వాళ్ళ వాళ్ళ పరిధిలో ప్రతి ఇంటికి వెళ్లి అవసరమైన వారందరికీ ధృవపత్రాలను మంజూరు చేయడంలో చాలా కష్టపడ్డారని వాళ్లందర్నీ అభినందిస్తున్నానని అన్నారు. జగనన్న సురక్ష ద్వారా జనన మరణ ధృవపత్రాలు ఫ్యామిలీ సర్టిఫికెట్లు మంజూరు చేస్తున్నారని తెలియజేశారు. గతంలో ఏదైనా ధ్రువపత్రం కావలిస్తే కార్యాలయాలు చుట్టూ తిరిగే వారిని వారికి ఆ పనులు పూర్తయ్యవి కావని బోల్డంత డబ్బులు ఖర్చు పెట్టుకునే వారని, ఇప్పుడు జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ఒక్క పైసా ఖర్చు లేకుండా ధృవపత్రాలన్నీ పొందేందుకు మంచి అవకాశం అని సుమారు 74 వేల ధృవపత్రాలను నియోజకవర్గంలో జగనన్న సురక్ష ద్వారా ప్రజలు తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామకుమారి ఎంపీపీ బోదుపు గోవింద్, మున్సిపల్ వైస్ చైర్మన్ గుప్తా జడ్పిటిసి సేనాపతి సంధ్యారాము వైఎస్ఆర్సీపీ పట్టణ అధ్యక్షుడు దొర మండల అధ్యక్షుడు త్రినాథ్, మల్ల కొండబాబు దాసరి కుమార్, రమణ, వైసిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పోషణ కిట్స్ పంపిణీ



యలమంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త

యలమంచిలి మండలం ఏటికొప్పాక మేజర్ పంచాయితీ సచివాలయంలో గురువారం వైఎస్సార్ పోషణ కిట్స్ యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి యలమంచిలి జడ్పిటిసి సేనాపతి సంధ్యారాణి రాము మాట్లాడుతూ తల్లి పాల గురించి తెలియజేశారు. గతం కంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వచ్చిన తర్వాత 11 రకాలైన పౌష్టిక ఆహారాలను పేద గర్భిణులకు బాలింతలకు తల్లులకు అందజేయడం జరుగుతుందని అన్నారు. గతంలో నాలుగైదు పదార్థాలు ఇవ్వడం జరిగిందని జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తల్లి బిడ్డ క్షేమంగా ఉండాలని 11 రకాల పౌష్టికాహారాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కూడా ప్రభుత్వం ఇచ్చిన బలమైన ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏటికొప్పాక సర్పంచ్ బజంత్రీలు లక్ష్మీ సిడిపి ఇంద్రాణి సచివాలయం కన్వీనర్ గొంతు మూర్తి నాగబాబు పెదపూడి కుమారి అంగన్వాడి సూపర్‌వైజర్ డాక్టర్స్ టీచర్లు అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర స్థాయి పరిశీలకుల సమావేశంలో వీసం



నక్కపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాష్ట్ర స్థాయిలో వైసీపీ నియోజకవర్గాల పరిశీలకులతో పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణ రెడ్డి గురువారం సమావేశం అయ్యారు. నియోజకవర్గాల్లో నెలకొన్న తాజా పరిస్థితులు దొంగఓట్లు తొలగింపు సంక్షేమ పథకాలు అమలు సహా ఇతర అంశాలపై చర్చించారు. ఆ ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ప్రభుత్వ శాఖ డైరెక్టర్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్, విశాఖలోని దక్షిణ నియోజకవర్గపు ఎన్నికల పరిశీలకులు వీసం రామకృష్ణ హాజరయ్యారు. ఆ నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలు సమావేశంలో చర్చించారు.

## రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయుడు మృతి... స్నేహితురాలికి తీవ్ర గాయాలు



నక్కపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

విశాఖలో జరిగే డిపార్ట్‌మెంట్ పరీక్షలకు హాజరయ్యేందుకు వెళ్తున్న ఉపాధ్యాయులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన. తనతో బండి మీద ప్రయాణిస్తున్న స్నేహితురాలు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట జాతీయ రహదారిపై గురువారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం చెరువుపాలెం గ్రామానికి చెందిన బోడి శ్రీనివాసరెడ్డి (28) అదే మండలం బుజ్జిమామిడివలసలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. గురువారం విశాఖపట్నంలో డిపార్ట్‌మెంట్ పరీక్ష ఉందని ఆ పరీక్షకు బైక్ పైన బయలుదేరాడు. తనతో మారేడుమిల్లి మండలం కుట్రవాడకు చెందిన పార్ల లలిత అనే స్నేహితులను తీసుకొని బయలుదేరాడు. అదే రహదారిలో వెనుక నుంచి నక్కపల్లి వైపు వస్తున్న ఐసర్ వ్యాను అదుపుతప్పి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో బోడి శ్రీనివాస్ రెడ్డి అక్కడక్కడ మృతి చెందగా లలిత తీవ్రంగా గాయపడింది. విషయం తెలిసిన వెంటనే పాయకరావుపేట 108 సిబ్బంది శ్రీనివాస్, రాములు కలిసి చేరుకొని రక్షించే ప్రయత్నంలో నక్కపల్లి ఆసుపత్రికి తరలించారు. లలిత చేయి విరిగిపోవడంతో కాకినాడ ఆసుపత్రికి తరలించారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

**పోలీసులు పట్టుకున్న వ్యాన్.....**

ఉపాధ్యాయులు మృతికి కారణమైన ఐసర్ వ్యాను తప్పించుకున్న ప్రయత్నం చేయగా ఎస్సై శిరీష తన సిబ్బందితో కలిసి టోల్ ప్లాజా కెమెరాల ఆధారంగా గురువారం మధ్యాహ్నంకి పట్టుకున్నారు. డ్రైవర్ని అదుపులోకి తీసుకొని హెచ్సీ వెంకట్రావు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించండి: ఎండిఓ శ్రీనివాసరావు



నక్కపల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

ప్రతి కార్యదర్శి సచివాలయ సిబ్బంది భాగస్వామ్యంతో గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎండిఓ శ్రీనివాస రావు సూచించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఈవోపీఆర్డి వెంకట్ నారాయణ అధ్యక్షతన గ్రామాలపైన కార్యదర్శులు ప్రభుత్వ కార్యకర్తలపై ఏ విధంగా పనిచేయాలనే విషయం పైన సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా సీజనల్ వ్యాధుల పట్ల దృష్టి పెట్టాలని వార్డు వాలంటీర్లు సచివాలయం వాలంటీర్లుతో నిత్యం ప్రజలకు సచివాలయ సేవలు ఎంత వరకు అందుతున్నాయి. అనే విషయంపైన పరిశీలించాలని సూచించారు. కార్యదర్శులు మజ్జి శ్రీనివాసరావు, నర్సింగరావు, పివిపి రాజశేఖర్, అప్పలరాజు, బాబురావు, నరసింహారాజు ఉన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



చింతపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

జూలై 28 నుంచి ఆగస్టు 3వ తేదీ వరకు సిపిఐ మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు ప్రశాంతంగా ముగిసాయి. అల్లూరి ఏజెన్సీ చింతపల్లి గూడెం కొత్త వీధి, మండలాల్లో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసు బలగాలు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పట్టాయి. ముఖ్య కూడలిలలో ముమ్మర గస్తి నిర్వహించి వాహనాలను నిరంతరం తనిఖీలు చేశారు. అనుమానితులను నిశితంగా పరిశీలించి వారిని విడిచిపెట్టడమే కాకుండా గ్రామ గ్రామాన పోలీస్ బలగాలు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎటువంటి ఆవాంఛానీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో అల్లూరి ఏజెన్సీ ప్రాంత గిరిజనులు, అధికారులు, వ్యాపారస్తులు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకున్నారు.

## అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు : నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 3, ప్రభాతవార్త

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. గురువారం నర్సీపట్నం మున్సిపాలిటీ 25వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ప్రతీ గడపకు వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ నిరంతరం పని చేస్తున్నారన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని కొనియాడారు. సంక్షేమ పథకాలు పొందుతున్న వారంతా సీఎం జగన్కు అండగా ఉండాలన్నారు. అనంతరం ఒక వృద్ధురాలు తనకు ప్రభుత్వ పెన్షన్ అందుతుందని, అయితే అనారోగ్యం కారణంగా తన మందులకు నెలకు 4500 ఖర్చు అవుతుందని ఎమ్మెల్యేకు చెప్పడంతో ఇకపై ప్రతినెల రూ.2వేలు తన సొంత డబ్బులు నీకు పంపిస్తానని అబయమిచ్చారు. కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న కర్రీ విజయలక్ష్మి అనే మహిళకు ఈ నెల నుంచి మంజూరైన పదివేల రూపాయల పెన్షన్ను అందజేశారు. మున్సిపల్ చైర్పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు. వార్డు ఇన్చార్జ్ దేవత అరుణ, దేవత కామేష్, నూకాంబిక దేవస్థానం చైర్మన్ దానిమిరెడ్డి నాగు, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమాచినేని జగదీశ్వరి, బేతిరెడ్డి రత్నం, నర్సీపట్నం టౌన్ వైసిపి అధ్యక్షుడు ఏకా శివ, జగనన్న సచివాలయాల కన్వీనర్ తమరాన శ్రీనివాస్, వైసీపీ నాయకులు గుడబండి నాగేశ్వరరావు, శేషు, ఆరుగొల్లు రాజబాబు, వీరమాచినేని శ్రీను, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మళ్ళ గణేష్, డైరెక్టర్ వరపు శారద, దాడి బుజ్జి, ముస్లిం సంచార జాతుల స్టేట్ డైరెక్టర్ చోటి, -23వ ఇన్చార్జ్ కణితి అన్నపూర్ణ, 27వ ఇన్చార్ కొణతాల వరలక్ష్మి, వైసిపి టౌన్ మహిళా అధ్యక్షురాలు గణమ్మ కార్యదర్శి లలిత పాల్గొన్నారు.

## మన్యం బంద్ విజయవంతం



చింతపల్లి, ఆగస్టు 3, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంఘం గురువారం ఇచ్చిన రాష్ట్ర మన్యం బంద్ పిలుపు మేరకు అల్లూరి జిల్లా చింతపల్లిలో విజయవంతమైంది. మణిపూర్‌లో శాంతిని నెలకొలపాలని, ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి రాష్ట్రపతి పాలన విధించాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర మన్యం బంద్ విజయవంతమైంది. బిజెపి గో బ్యాక్ అంటూ స్థానిక డిగ్రీ కళాశాల నుంచి హనుమాన్ జంక్షన్ వరకూ హనుమాన్ జంక్షన్ నుంచి పాత బస్ స్టాండ్ వరకు అఖిలపక్ష నాయకులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా టిడిపి అరకు పార్లమెంటు ఇన్చార్జి చల్లంగి జ్ఞానేశ్వరి, కాంగ్రెస్ పార్టీ పాడేరు నియోజకవర్గం ఇన్చార్జి వంతల సుబ్బారావు, సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్, సిగ్గె కొండలరావులు మాట్లాడుతూ మణిపూర్‌లో 90 రోజులుగా ఆదివాసీలపై జరుగుతున్న అఘాయిత్యాలను, హింసా కాండను కేంద్ర ప్రభుత్వం ఆపాలన్నారు. ఆ రాష్ట్ర ప్రభుత్వం మహిళలను నగ్నంగా రహదారిలో ఊరేగిస్తుంటే కళ్ళు మూసుకుని నిద్ర పోతుందా అని వారు ప్రశ్నించారు. మహిళలను చిత్రం హింసలు చేసి సభ్య సమాజంలో మహిళలు తలదించుకునేలా బిజెపి గుండాలు మహిళలను నగ్నంగా ఊరేగించారని వారు తీవ్రంగా ఖండించారు. బిజెపి మారణ హోమం సృష్టించి అక్కడ ఉన్న అటవీ సంపదను దోచుకోవడానికి కులాలు, మతాల మధ్య వివాదం సృష్టించింద న్నారు. కేంద్ర హోం మంత్రి ఆ ప్రాంతంలో పర్యటించి మరింత రెచ్చగొట్టే చర్యల వల్ల ఆదివాసీ మహిళలను మాన భంగం చేసి హత్య చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన అటవీ హక్కు చట్టాన్ని రద్దు చేయాలని, జివో నెం.3కు చట్ట బద్ధత కల్పించాలని, బోయ వాల్మీకులను గిరిజన జాబితాలో చేరుస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని రద్దు చేయాలని, పోలవరం వరద బాధితులకు పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర మన్యం బంద్ చేపట్టారు. మన్యం బంద్‌ను స్థానిక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి బంద్‌కు సంపూర్ణ మద్దతు పలికారు. ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాలలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. దీంతో విద్యార్థులు బంద్‌లో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎర్రబొమ్మల ఎంపిటిసి సభ్యుడు సత్తిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సాగిన కృష్ణ పడాల్, లకె వెంకటరమణ, గురుమూర్తి, చిరంజీవి, సింహాచలం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కాగా మండలంలోని ఆంధ్రా-కాశ్మీర్‌గా పేరుగాంచిన లమ్మసింగిలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజయ్ ఆధ్వర్యంలో బంద్ ప్రశాంతంగా జరిగింది. మైదాన ప్రాంతం నుంచి వచ్చే అన్ని రకాల వాహనాలను లమ్మసింగిలో నిలుపుదల చేశారు.

## మణిపూర్ ఘటనను నిరసిస్తూ మండలంలో నిరసన జ్వాలలు

### మూతబడిన దుకాణాలు గిరిజన సంఘాలతో సంయుక్తంగా నిరసన వ్యక్తం చేసిన పలు పార్టీల నేతలు -దేశం సిగ్గుపడే ఘటనను ఖండిస్తున్నాం?.. స్వాతంత్ర భారతావనిలో అమానవీయ ఘటనలు దారుణం?.. తక్షణమే కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలి- నిందితులను ఉరితీయాలి



గూడెంకొత్తవీధి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలంలో పలు ప్రాంతాలలో మణిపూర్ ఘటనను నిరసిస్తూ ఆదివాసి గిరిజన ప్రజా సంఘాల పిలుపు మేరకు పలు రాజకీయ పార్టీల సంఘీభావంతో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్ర మన్యం బంద్ విజయవంతంగా పూర్తి చేశారు. మన్యంలో దుకాణాలు పూర్తిస్థాయిలో మూసివేసి వాహన రాకపోకలు నిలిపివేసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలతో ఆదివాసి గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచార ఘటనకు పాల్పడిన కర్కశులను, నరరూప రాక్షసులను తక్షణమే శిక్షించి ఉరిశిక్ష అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎందరో మహానుభావుల పోరాట ఫలితంగా దేశ స్వతంత్రం సాధించుకున్నామని రాజ్యాంగంలో హక్కులను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ఆదివాసి గిరిజనులను ఊచ కోత కోయడం అమానుషమని ఇంత ఘోరం జరుగుతున్న కేంద్ర ప్రభుత్వం పెదవి విప్పకుండా మౌనంగా ఉండడం వెనుక ఆంతర్యమేంటని ప్రశ్నించారు. లౌకిక భారత దేశంలో అందరూ సమానమనే నినాదాన్ని కేంద్ర ప్రభుత్వాలు ఎందుకు అమలు చేయలేకపో తున్నాయో స్పష్టిత ఇవ్వాలని లేకుంటే దేశంలో ఆదివాసి గిరిజన సంఘాలతో పెద్దఎత్తున ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను మతమనే రంగును పూసి వివిధ మతాల వారికి చిచ్చుపెట్టే కార్యక్రమం చేయడానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఇది సమంజసం కాదని మండిపడ్డారు. మన దేశంలో మన మహిళలపై మనమే దాడి చేస్తూ రక్షణ కల్పించలేకపోవడం కేంద్ర ప్రభుత్వాల వైఫల్యమేనని గతంలో ఎన్నడూ లేని విధంగా అనేక రాష్ట్రాలలో తీవ్రస్థాయిలో మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నాయని ఆ ఘటనలన్నింటికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించి సమాధానమివ్వాలని భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులను ఉరితీసి మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పి ఆదివాసి గిరిజనులకు రక్షణ కల్పించాలని పూర్తిస్థాయి చట్టాలను అమలు చేసి గిరిజన ఆదివాసీలకు న్యాయం చేకూర్చాలని పలు సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు సిపిఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు, గిరిజన సంఘం మండల అధ్యక్షులు కొర్ర బాలయ్య, సిఐటియు మండల కార్యదర్శి గడుతూరి సత్యనారాయణ, తెలుగుదేశం మాజీ జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కోన ఎల్లారావు, కొర్ర నారాయణరావు, లకే రామచంద్రుడు, రీమల పాల్, వివిధ ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అరకులోయలో మన్యం బంద్ విజయవంతం

### మణిపూర్‌లో ప్రశాంత వాతావరణం నెలకొల్పాలని, మానవ మృగాలను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘాలు డిమాండ్ : మద్దతు తెలిపిన ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, ఆగస్టు 3, ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో ఆదివాసీలపై కార్పొరేట్, మతోన్మాద శక్తుల పైశాచిక మారణ హోమాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ గురువారం సంయుక్త ఆదివాసి గిరిజన సంఘాలు తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ అరకులోయలో విజయవంతం అయ్యింది. దీనిలో భాగంగా గిరిజన సంఘం, ఎస్ఎఫ్ఐ, డిఎల్ఓ, ఆదివాసీ పరిరక్షణ సమితి తదితర ప్రజా సంఘాల పర్యవేక్షణలో మన్యం బంద్ ప్రశాంతంగా జరిగింది. కాగా అరకులోయలో జరిగిన మన్యం బందుకు వైసిపి, కాంగ్రెస్, ప్రజా సంఘాలు మద్దతునిచ్చాయి. వైసిపి పార్టీ నుండి స్థానిక ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ఒక ఆదివాసి బిడ్డగా బంధులో పాల్గొని తన మద్దతును తెలియజేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కిల్లో సురేంద్ర, పొద్దు బాల్ దేవ్, కిండంగి రామారావు, సుంకరమెట్ట సర్పంచ్ చిన బాబు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న మారన హోమాన్ని ఆపేలా చర్యలు చేపట్టి, అక్కడ ప్రశాంత వాతావరణాన్ని నెలకొల్పి, ఆదివాసీల ప్రాణ, మాన, ఆస్తులను కాపాడాలని, జీఓ నెం.3ను పటిష్టంగా అమలుపరచాలని, ఏపీలో బోయ వాల్మీకులను, బెంతు ఒరియాలను ఎస్టీ జాబితాలో చేర్చకుండా చర్యలు చేపట్టాలని, మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన అటవీ సంరక్షణ చట్టాన్ని రద్దు చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో నిక్షిప్తమై ఉన్న అపార ఖనిజ సంపదను బడ కార్పొరేట్ సంస్థలకు అప్పగించేందుకే ఇటువంటి మారణ హింసకాండను సృష్టించారని వారు పేర్కొన్నారు. మణిపూర్‌లో గోరాతి ఘోరమైన సంఘటనలు జరిగినప్పటికీ, ఆ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. బంద్ కారణంగా అరకులోయలో దుకాణాలు సందర్శిత ప్రాంతాలు మూతపడ్డాయి. వాహనాలు ఎక్కడికి అక్కడే నిలిచిపోయాయి. ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర చైర్‌పర్సన్ పాచిపెంట శాంతకుమారి, బాబురావు, గంగాధర్, దామోదర్, ఆదివాసీ పరిరక్షణ సమితి చైర్మన్ చట్టు మోహన్, డిఎల్ఓ ప్రతినిధులు జాన్‌బాబు, రమేష్, ప్రసన్న కుమార్, సిఐటియు నాయకుడు ఉమామహేశ్వరరావు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఆదివాసి మహిళా సంఘం నాయకులు, గిరిజన పెద్దలు, మేధావులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం

### జగనన్న సురక్షతో ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



అరకులోయ, ఆగస్టు 3, ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రజలు సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయమని స్థానిక శాసన సభ్యులు చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ ఫలాలు అందజేయాలన్నదే సీఎం లక్ష్యమన్నారు. ప్రతి లబ్ధిదారులకు నూటికి నూరుశాతం వైసీపీ ప్రభుత్వం సంక్షేమాలును అందిస్తుందని చెప్పారు. జగనన్న సురక్ష పథకంలో భాగంగా ఇంటింటికి వెళ్ళి సమస్యలను తెలుసుకుంటున్నామన్నారు. దేశ చరిత్రలోనే జగనన్న సురక్ష కార్యక్రమం విన్నూతమైనదని అన్నారు. జగనన్న సురక్షలో భాగంగా నియోజకవర్గంలో 86,499 ఇంటింటి సర్వేను చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగా 64 వేల 608 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 58 వేల 471 మందికి ధృవ పత్రాలను అందించడం జరిగిందని తెలియజేశారు. కాగా ఏజెన్సీలో గిరిజనుల సౌకర్యార్థం తాగునీరు రహదారుల వసతులను కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని, ఒక వెయ్యి 72 కోట్లతో రహదారులు తాగునీటి వసతులను కల్పించడం జరిగిందన్నారు. వీటిలో భాగంగా టిడబ్ల్యూ పథకం కింద 394 రహదారులు, పంచాయితీరాజ్ పథకం కింద 761 రహదారులు, పిఎయు పథకం కింద 105 రహదారులను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, అలాగే జలజీవన్ పథకం కింద 3750 తాగునీటి వసతులను కల్పించినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. ఇదిలా ఉండగా మైదాన ప్రాంతం శృంగవరపుకోట గ్రామంలో ఓ లాడ్జిలో అరకులోయకు చెందిన జనసేన పార్టీ నాయకుడు శ్రీరాములు హత్యకు పాల్పడ్డాడని, ఈ సంఘటనపై ఆ పార్టీ అధినాయకుడు పవన్ కళ్యాణ్ ఎందుకు పెదవి విప్పలేదని ప్రశ్నించారు. మహిళను హత్య చేసిన శ్రీరాములపై పార్టీ పరంగా ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారని, వాటికి సమాధానం చెప్పాలని, నిత్యం వాలంటీర్లపై విరుచుకుపడే పవన్ కళ్యాణ్ ఈ సంఘటనకు సమాధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో అరకు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కిల్లో రాజారమేష్ బోస్, ఎంపీటీసీ ఎల్‌బి భీమరాజు, వార్డు సభ్యులు కిరణ్ కుమార్, వైసీపీ నాయకులు అప్పలస్వామి, ఎం.బాలరాజు, జె.నరసింహం, కో-ఆప్షన్ సభ్యుడు షేక్ రహితుల్లా పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త



మూలబొడ్డవర సచివాలయంకు సంబంధించి వాలంటీర్లకు ఇచ్చిన హామీని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నిలబెట్టుకున్నారు. గత మే నెలకు సంబంధించి 16 మంది వాలంటీర్లకు జీతాలు చెల్లింపులలో టెక్నికల్ సమస్య ఏర్పడటంతో జీతాలు నిలిచిపోయాయి. ఈ విషయం ఎమ్మెల్సీ రఘురాజు దృష్టికి వెళ్లడంతో ఆయన వెంటనే స్పందించారు. ఒకవేళ ఆగస్టు నెలలో మే నెలకు సంబందించి వాలంటీర్ల జీతాలు చెల్లింపులలో మళ్లీ టెక్నికల్ సమస్య ఏర్పడి జాప్యం జరిగితే 16 మంది వాలంటీర్లకు సంబంధించి జీతాలు నేనే స్వయంగా చెల్లిస్తానని ఎమ్మెల్సీ రఘురాజు వాలంటీర్లకు హామ ఇచ్చారు. అయితే ఆగస్టు నెలలో కూడా మే నెలకు సంబంధించి జీతాలు చెల్లింపులలో ఇంకా టెక్నికల్ సమస్య ఉండటంతో ఇచ్చిన హామీ మేరకు 16 మంది వాలంటీర్ల జీతాలు సంబంధించి 90 వేల రూపాయలను వెంటనే వారికి అందజేయాలని ఎమ్మెల్సీ రఘురాజు గ్రామ సర్పంచ్ దేవాపురపు మీనాకు గురువారం అందజేశారు. అనంతరం సర్పంచ్ మీనా ఆధ్వర్యంలో 16 మంది వాలంటీర్లకు జీతాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బుద్దరాజు మురళీమోహన్‌రాజు, దేవాపురపు దేముడు, కేత వీరన్న, కరగాని సత్యనారాయణ, సుంకరి సన్యాసిరావు, దేవాపురపు శ్రీరాములు, శంకర్, సచివాలయ సిబ ంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## సంపూర్ణ పోషణ కిట్లని సద్వినియోగం చేసుకోండి : ఆర్‌జెడి

గజపతినగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త



వైఎస్సార్ సంపూర్ణ పోషణ్ పథకాన్ని గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ ఆర్.జె.డి చిన్మయిదేవి అన్నారు. గురువారం మండలంలోని పురిటిపెంట గ్రామంలోని అంగన్వాడీ -2 కేంద్రంలో ఇన్‌చార్జి అంగన్వాడీ కార్యకర్త సుభాషిణి ఆధ్వర్యంలో చేపట్టిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ పంపిణీ, తల్లిపాలవారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంపూర్ణ పోషణతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని అన్నారు. ప్రభుత్వం దీనిపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఇప్పటి వరకు అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలకు, బాలింతలకు మధ్యాహ్న భోజనం అందించేవారని ఇక నుంచి ఇంటికే టిహెచ ఆర్ పంపిణీ చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. అదేవిధంగా తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమన్నారు. తల్లిపాలు ముద్దు డబ్బాపాలు వద్దనే నినాదంతో శిశు సంక్షేమశాఖ పని చేస్తోందని ఆమె తెలిపారు. స్థానిక ఐసీడీఎస్ సిడిపిఓ నాగమణి మాట్లాడుతూ, గర్భిణీలు బాలింతలు ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస సెక్టార్ సూపర్‌వైజర్ శకుంతలం, మహిళ పోలీసు దేవి, ఐసిడిఎస్ సిబ్బంది, పంచాయతీ వార్డు సభ్యులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణ ధ్యేయంగా విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

పార్వతీపురం రూరల్, ఆగస్టు 3 ప్రభాతవార్త



విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించడం ద్వారా రక్తహీనత ఉన్న విద్యార్థులను త్వరగా గుర్తించి, నివారణ చర్యలు చేపట్టవచ్చని జిల్లా ఇమ్యునేజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ బి.జగన్మోహనరావు అన్నారు.ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వైద్య సిబ ంది నిర్వహించిన హిమోగ్లోబిన్ పరీక్షలను ఆయన గురువారం పరిశీలించారు. రక్త పరీక్షల గణాంకాలను పరిశీలించి విద్యార్థుల హిమోగ్లోబిన్ శాతాన్ని బట్టి మైల్డ్, మోడరేట్, సీనియర్‌గా విభజించి నమోదు చేయాలన్నారు. ఎనిమిది కంటే తక్కువ శాతం ఉన్న విద్యార్థుల జాబితాను సిద్ధం చేసి వైద్య సిబ్బంది, కళాశాల సిబ్బంది ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని ప్రతిరోజూ ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు వీరికి వేయించాలని, అదేవిధంగా హిమోగ్లోబిన్ శాతం సాధారణంగా ఉన్న వారికి వారానిఇ ఒక మాత్ర చొప్పున వేయించాలన్నారు. ముఖ్యంగా కిశోర్ బాలికల్లో రక్తహీనత నివారణపై మరింత శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో డాక్టర్ జగన్మోహనరావు విద్యార్థులకు పలు ఆరోగ్య సూచనలు చేశారు. ముఖం,నాలుక, గోళ్ళు పాలిపోయినట్లు ఉండటం, కాళ్ల వాపులు, నొప్పులు,ఆకలి మందగించడం మొదలగు లక్షణాలు ద్వారా రక్తహీనతను గుర్తించవచ్చని, వెంటనే హిమోగోలబిన్ పరిక్షలు చేయించుకోవాలని, ఐరన్ మాత్రలు షెడ్యూల్ ప్రకారం వేసుకోవాలన్నారు. అదేవిధంగా సమతుల, పోషకామారం సమయానుకూలంగా తీసుకోవాలన్నారు. ఫాస్టఫుడ్స్‌కి దూరంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీరు తాగాలని, హైట్‌కి తగ్గట్టుగా బరువు ఉండాలన్నారు. తద్వారా రోగనిరోధక శక్తి మెరుగుపడి ఆరోగ్యంగా ఉండటారని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.రామారావు, సూపర్‌వైజర్స్ పుష్ప, జయగౌడ్,ఎన్ఎస్ఎస్ పిఒలు తవిటినాయుడు, రవికుమార్, శ్రీనివాసరావు, ఎఎన్ఎం నారాయణమ్మ, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## లాభదాయక పంటలపై రైతులు దృష్టి సారించాలి

### మెగా ప్లాంటేషన్ ప్రారంబించిన జడ్పీ చైర్మన్

గరివిడి, ఆగస్టు 3 ప్రభాతవార్త



వరి, మొక్కజొన్న లాంటి సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా ఆయిల్‌పామ్ లాంటి ఉద్యాన పంటలు, ప్రత్యామ్నాయ పంటల సాగుపట్ల రైతులు దృష్టి పెట్టాలని, జిల్లాపరిషత్ మజ్జి శ్రీనివాసరావు కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం మన్ముందు ఎన్నో అవకాశాలను అందుబాటులోకి తెచ్చిందని, వాటిని వినియోగించుకోవాలని సూచించారు.మండలంలో కొండపాలెం గ్రామంలో ఆయిల్‌ఫాం మోగా ప్లాంటేషన్ కార్యక్రమాన్ని జడ్పీ చైర్మన్ శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఉద్యానశాఖ,రాధికా వెజిటబుల్ ఆయిల్స్ ప్రైవేటు లిమిటెడ్ సహకారంతో రైతులకు శతశాతం రాయితీపై అందిస్తున్న ఆయిల్‌ఫాం మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇటీవల కాలంలో సాగునీటి వనరులు పెరిగాయని చెప్పారు. వాటికి తగ్గట్టుగా కేవలం వరి, మొక్కజొన్న లాంటి పంటలే కాకుండా, ఆయిల్‌ఫాం లాటి పంటలను కూడా సాగుచేయాలని సూచించారు. ఈ పంటకు ధరలో కొద్దిగా హెచ్చుతగ్గులు ఉంటున్నప్పటికీ నిరంతరం డిమాండ్ ఉంటుందని అన్నారు.అంతర్ పంటగా ఇతర పంటలనుకూడా సాగుచేసుకునే అవకాశం దీనిలో ఉందన్నారు. పండిన ఆయిల్‌ఫాం గెలలను, పొలం వద్దకే వచ్చి ఆయిల్‌పాం కంపెనీలు కొనుగోలు చేస్తాయని చెప్పారు.ఆయిల్‌పాం సాగుపై విస్తృత అవగాహన కల్పించాలని, కంపెనీల ఏర్పాటును ప్రోత్సహించాలని అధికారులను కోరారు. ఇటీవల కాలంలో రైస్‌బాస్ ఆయిల్‌కు కూడా డిమాండ్ పెరిగిందని చెప్పారు. మొక్కజొన్నకు కూడా మంచి డిమాండ్ ఉందని, ప్రాసెసింగ్ ప్లాంట్లు కూడా ఏర్పాటు కానుందని తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించేందుకు సచివాలయ సిబ్బంది కృషి చేయాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ గత ఏడేళ్ళుగా ఆయిల్‌పాం సాగుకు రాష్ట్రంలో, దేశంలో ప్రోత్సాహం ఎక్కువ ఉందన్నారు. పామాయిల్‌ను ప్రస్తుతం దిగుబడి చేసుకుంటున్నామని, ఈ రంగంలో స్వయం సంవృద్ధి సాధించాలంటే,ఆయిల్‌పాం సాగు పెరగాల్సి ఉందని చెప్పారు.ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంలో భాగంగా, ఇటీవల ఆయిల్‌పాం సాగు పెంపుదలన్నామని చెప్పారు. అంతరాజతీయంగా కూడా ఆయిల్‌పాంకు మంచి డిమాండ్ ఉందన్నారు. జిల్లాలో 1728 హెక్టార్లలో ప్రస్తుతం ఆయిల్‌పాం సాగు అవుతోందని, మరో 600 హెక్టార్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామని జెసి తెలిపారు. రైతులు ముందుకు వస్తే, ఉచితంగా మొక్కలను ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. నాలుగేళ్ల తరువాత ఆయిల్‌పాం దిగుబడి వస్తుందని ప్రతి 15 రోజులకోసారి ఆదాయం వస్తుందని తెలిపారు. జిల్లా ఉద్యాన శాఖాధికారి ఎవిఎస్‌వి జమదగ్ని మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 19 మండలాల్లో ప్రస్తుతం ఆయిల్‌పాం సాగవుతోందని, మరో ఏడు మండలాలకు విస్తరించనున్నామని తెలిపారు. ఈ పంటను ప్రోత్సహించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆయిల్‌పాం మెగా ప్లాంటేషన్ డ్రైవ్‌ను చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, తహశీల్దార్ తాడ్డి గోవింద, ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, హార్టికల్చర్ ఆఫీసర్ సి.హెచ్. చంద్రశేఖరరావు, వ్యవసాయశాఖ ఎడి కోటేశ్వరరావు, ఏఒ రఘునాథ, రాష్ట్ర ఐరెషిక్ బోర్డు డైరెక్టర్ బమ్మిడి అప్పలస్వామి, జగనన్న సురక్ష కమిటీ చైర్మన్ కుమార్, సర్పంచ్ ప్రమీల, ఎంపిటిసి పల్లెద లక్ష్మి, ఇప్పిలి అనంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో సరికొత్త చరిత్ర

### రికార్డు సమయంలో అత్యధిక సేవలు

### డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వెల్లడి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త



ఏపిలో వైఎస్సార్‌సిపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ఒక చరిత్ర సృష్టించిందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇంత అతి తక్కువ సమయంలో అత్యధిక సేవలు అందించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టలేదని పేర్కొన్నారు. గురువారం సాయంత్రం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన వారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందకుండా మిగిలిపోరాదన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని కేవలం ధృవీకరణ పత్రాలకే పరిమితం కాకుండా ఇతర సమస్యలను కూడా పరిష్కరించే దిశగా నమోదు చేసుకున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ వందశాతం పథకాలను అందించాలన్న వైఎస్సార్ ప్రభుత్వ నిబద్ధతకు జగనన్న సురక్ష కార్యక్రమం నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలనను ఇతర రాష్ట్రాల సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఆయన కొనియాడారు. జవాబుదారీతనం ఉన్న ప్రభుత్వం కాబట్టే ప్రజలు మళ్ళీ వైఎస్సార్ సిపినే కోరుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఫ్లోర్‌లీడర్ ఎస్.వి.వి. రాజేష్, జోనల్ ఇన్‌చార్జులు డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, కోలగట్ల కృష్ణారావు, ముద్దాడ మధు, బంగారునాయుడు, మున్సిపల్ కార్పొరేటర్ అల్లు చాణక్య, పార్టీ నాయకులు యువర్నకుమార్‌స్వామి, ముచ్చు శ్రీనుయాదవ్, కాళ్ల సూరిబాబు, బోడిసింగి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందుస్తు చర్యలు చేపట్టండి

పార్వతీపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



కురుస్తున వర్షాలు, వాతావరణంలో వచ్చిన మార్పులు వలన ప్రజలకు వ్యాధులు రాకుండా ముందుస్తు చర్యలు చేపట్టాలని పట్టణ పౌర సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శులు సంచాన ఉమా, పాకల సన్యాసిరావు అన్నారు. ఈ విషయంపై గురువారం పార్వతీపురం మున్సిపల్ కమీషనర్ అప్పలనాయుడుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా, డెంగ్యూ, మలేరియా, టైపాయిడ్, డయేరియా అనే ప్రాణాంతక వ్యాధులతో చాలామంది చనిపోయారని అన్నారు. చనిపోయిన తరువాత అన్ని డిపార్ట్‌మెంట్లలో హడావుడి చేసి బదులు పార్వతీపురం పట్టణంలో ముందుస్తు చర్యల్లో భాగంగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని, మురుగు కాలువల్లో మురుగులేకుండా చేయాలని, మురుగునీరు, కాలువల్లో రోడ్లపై నిల్వలు లేకుండా చేయాలని, పరిశుభ్రమైన మంచినీరు ఇవ్వాలని, వీధిలో ఖాళీ స్థలాల్లో మొలిచిన పిచ్చిమొక్కలు, తుప్పలు తొలగించాలని, ఎలక్ట్రికల్ పోల్స్ పక్కన ఉన్న చెట్టు కొమ్మలు తొలగించాలని, స్మశాన వాటికలన్నీ బాగుచేయాలని, అన్ని హోటలోని ఈగలు, దోమలు లేకుండా పరిశుభ్రంగా ఉండేటట్లు చేయించి, తాగేందుకు మంచినీరు ఏర్పాట్లు చేయాలని, అనిన హోటల్స్‌ని ఈగలు, దోమలు లేకుండా పరిశుభ్రంగా ఉండేటట్లు చేయించి, తాగేందుకు మంచినీరు ఏర్పాట్లు చేయాలని, ప్రజలందరికీ అవగాహన కల్పించానలి, కల్తీ ఆహార దినసరుకులపై చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరి, శ్రీను, పాండి, పోలి, సుంకరి లక్ష్మణరావు,గణేష్‌లు పాల్గొన్నారు.

## ఫిష్ ఆంధ్ర ఎక్కడ!

గరుగుబిల్లి, ఆగస్టు 3 ప్రభాతవార్త

నిరుద్యోగ యువతికి ఉపాధి కల్పించేందుకే ఫిష్ ఆంధ్ర యూనిట్లు ఏర్పాటు చేసినట్లు సర్కార్ గొప్పలు చెప్పుకున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి లేదు జిల్లాలో చాలా చోట్ల ఆ యూనిట్లు మూత పడుతున్నాయి. ప్రభుత్వం సకాలంలో పరికరాలు, సామాగ్రి ఒదించకపోవడం, వాటి నిర్వహణ పట్టించుకోకపోవడంతో లబ్దిదారులు వాటిపై ఆసక్తి చూపడం లేదు. దీంతో అనేక ప్రాంతాల్లో యూనిట్లకు తాళాలు పడుతున్నాయి. మొత్తంగా మత్స్యకారులు స్వయం ఉపాధి ప్రకటనకే పరిమితమైంది.

## వెంగళరాయ సాగర్ నీరు విడుదల చేసిన డిప్యూటీ సీఎం

మక్కువ, ఆగస్టు 3 ప్రభాతవార్త



మక్కువ వెంగళరాయసాగరం జలాశయం నుంచి పంటలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి పీడక రాజన్నదొర నీటిని విడుదల చేశారు. జలవనరులశాఖ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మక్కువ మండలంలో జలాశయం వద్ద గురువారం నీటిని విడుదల చేశారు. ఈ సందర ్భంగా ఉప ముఖ్యమంత్రి రాజన్నదొర మాట్లాడుతూ ప్రతి ఎకరాకు నీటి సౌకర్యం కల్పించాలని ప్రభుత్వం ఉద్దేశ్యమన్నారు. జిల్లాలో నీటి వనరుల ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుని లాభదాయక పంటలు దిశగా అడుగులు వేయాలని ఆయన పేర్కొన్నారు. ఖరీఫ్ పంటకు నీటిని ఒదంచుటకు వివిధ జలాశయాలు నుంచి నీటిని విడుదల చేశామని ఆయన తెలిపారు. నీటి వనరులలో బంగారు భూములుగా చేయాలని తద్వారా అధిక దిగుబడులు సాధించి ఆదాయం వృద్ధి చెంది కుటుంబాల జీవన స్థితిగతులు మారతాయని అన్నారు. రైతులు తమ భూముల్లో ఏ పంట వేయాలి, ఎటువంటి విత్తనాలు వినియోగించాలి, ఏ విదమైన ఎరువులు వాడాల అని స్పష్టమైన అవగాహన ఉండాలని ఆయన చెప్పారు. రైతుభరోసా కేంద్రాల స్థాయిలో వ్యవసాయ సహాయకులు ద్వారా విత్తనం నుంచి విక్రయం వరకు సమాచారం అందించే ఏర్పాటును ప్రభుత్వం చేసిందని ఆయన పేర్కొన్నారు. కియస్కల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం లబిస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం సకాలంలో విత్తనాలు, ఎరువులు అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. కస్టమ్ హైర్ కేంద్రాలను ఏర్పాటు చసి ఆధునిక వ్యవసాయ పరికరాలు అందుబాటులోకి తేవడం జరిగిందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు. రైతు కుటుంబానికి రైతుభరోసా ద్వారా ఆర్థిక సహాయంను రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహ న్‌రెడ్డి కల్పిస్తున్నారని ఆయన అన్నారు. సుమారు 63.50 కోట్ల రూపాయ జైకా నిధులతో ప్రాజెక్టు ఆధునీకరణ పనులు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. హెడ్‌వర్క్‌లో మట్టికట్ట, రక్షణ గోడ, జనరేటర్ రూమ్ గేట్ల మరమ్మతులు, ప్రదాన కాలువ తూములు మరమ్మతులు చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి చిన అప్పలనాయుడు, జడ్పీటీసీ మావుడి శ్రీనివాసరావు, జలవనరుల శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు ఆర్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ ప్రారంభించిన శ్రీభరత్





శృంగవరపుకోట, ఆగస్టు 3 ప్రభాతవార్త



పేదలకు, శ్రామికులకు పట్టెడు అన్నం అందించే దిశగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం నుంచి చంద్రబాబు అన్న క్యాంటీన్లే నిదర్శనం. గురువారం ఎస్.కోట సెంటర్లో కార్మికులకు పేదవారికి అందుబాటులో ఉండే విధంగా రోజుకు సుమారు 300 మంది వరకు ఉచిత భోజనం సదుపాయం కల్పించే దిశగా కోళ్ల లలితకుమారి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ని ప్రారంబించారు.

## లింగాలవలసలో పాము కాటుకు రైతు మృతి

గజపతినగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త



మండలంలోని లింగాలవలసలో గ్రామంలో ఓ రైతు పొలంలో పని చేస్తున సమయంలో పాము కాటుకు గురై మృతి చెందాడు. లింగాలవలస గ్రామానికి చెందిన మంత్రి రామునాయుడు (56) గురువారం పొలంలో పని చేస్తుండగా, పాము కాటుకు గురయ్యాడు. దీంతో రామునాయుడును ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతి చెందాడు. మృతుడు రామునాయుడుకు ఇద్దరు కొడుకులు, ఒక కూతురు ఉన్నారు.

## గడిగెడ్డ రిజర్వాయర్‌ని సందర్శించి టీడీపీ బృందం

గుర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త



మండలంలో ఏకైక రిజర్వాయర్ గడిగెడ్డను తెలుగుదేశం పార్టీ బృందం గురువారం సందర్శించారు. ఈ మేరకు వచ్చే వారంలో ప్రాజెక్టులపై యుద్ధబేరి అనే కార్యక్రమంతో తోటపల్లి రిజర్వాయర్‌ని సందర్శనకు వస్తున్న జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గడిగెడ్డ రిజర్వాయర్ కూడా సందర్శించనున్నారు. దీంతో తెలుగుదేశం ప్రభుత్వం హయలో సుమారు 14కోట్లు రూపాయలు నిధులతో ఆధునీకరణ పనులు చేపట్టారు. పార్టీ ఆదేశాలు మేరకు పనులు ఎంతవరకు జరిగాయి. పరిశీలించి నివేదికను తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు నివేదించనునా న్నరు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు, విజయనగరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ప్రసాదల ప్రసాద్, చీపురుపల్లి నియోజకవర్గ ఐటీడీపి అధ్యక్షులు నాగులపలి నారాయణరావు, విజయనగరం పట్టణ సీనియర్ నాయకులు విజ్జపు వెంకటప్రసాద్, విజయనగరం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీమోహన్, ఆల్తి బంగారుబాబు, గుర్ల మండల తెలుగుయువ ప్రదాన కార్యదర్శి టి.కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సంపూర్ణ పోషన్ పథకాన్ని సక్రమంగా అమలు చేయాలి

వేపాడ, ఆగస్టు 3 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని కార్యకర్తలంతా సక్రమంగా అమలు చేయాలని చినగుడిపాల సర్పంచ్ బోజంకి రామునాయుడు సూచించారు. గురువారం మండలంలోని చినగుడిపాల, బోజంకి వానిపాలెం గ్రామాలలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర ంగా ఆయన మాట్లాడుతూ తల్లిబిడ్డా ఆరోగ్యంగా ఉండాలని, భవిష్యత్ తరాలు శక్తివంతంగా మారాలన్న గొప్ప లక్ష్యంతో, వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టారన్నారు. అక్కా చెల్లమ్మలను సొంత అనేఆ చూసుకుంటూ, వారి సంక్షేమ కోసం సీఎం నిరంతరం తపన పడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా మూడు కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, రెండు కేజిల రాగిపిండి, కేజి అటుకులు, ఆరకజి నూనె, పావుకేజీ బెల్లం, షావుకేజీ బెల్లం చక్కీలు, పావుకేజీ ఎండి ఖర్జూరం,ఐదు లీదర్ల పాలు, 25 కోడి గుడ్ల మొదలైన పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

## సమస్యలు పరిష్కరించుకుంటే సమర యాత్ర

గజపతినగరం, ఆగస్టు 3 ప్రభాతవార్త



విద్యారంగ సమస్యలను పరిష్కరించుకుంటే తాము ప్రస్తుతం చేపడుతున్న సంగ్రామ సైకిల్‌యాత్ర సమరయాత్రగా మారుతుందని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులు సి.హెచ్.వెంకటేష్ హెచ్చరించారు. గురువారం గజపతినగరం చేరుకున్న సైకిల్‌యాత్రకు విద్యార్థులు బారీగా స్వాగతం పలికారు. అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జరిగిన సభలోఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగ సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు. ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థుల పరిస్థితి కనీస సౌకర్యాలు లేక దయనీయంగా తయారైందన్నారు. అలాగే ప్రభుత్వ కళాశాలలో సరైన మౌళిక వసతులు లేవన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా జిల్లా సహాయ కార్యదర్శి డి.రాము, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## టెక్ హోం రేషన్ కార్యక్రమం

భోగాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



అంగన్వాడీ కేంద్రాలలో టెక్‌హోం రేషన్ కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడి ఎంతో ప్రతిష్టాత్మకంగా గ్రామాల్లో గర్భిణీలు, బాలింతలు ఎంతో ఆరోగ్యంగా ఉండాలని ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని సెక్టార్ సూపర్‌వైజర్ శాంతిలత తెలిపారు. అదేవిధంగా భోగాపురం సర్పంచ్ ఉడికల అప్పయ్యమ్మ, ఎంపిటిసి పబ్బిపాల నాగలక్ష్మి పథకంకాలపై కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎ.యశోద, పి.వరం, హెల్త్ ఎ.ఎన్.ఎం పద్మ, మహిళ పోలీసు ప్రసన్న, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతం

బొబ్బిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త



బొబ్బిలి నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతమైనట్టు బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు తెలియజేశారు. బొబ్బిలి నియోజకవర్గం 9958 హౌస్ హోల్డ్స్‌కి సంబంధించి, సర్వే నిర్వహించి 45,569 సర్టిఫికేట్లను ఉచితంగా ప్రజలకు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. మొత్తం 11 రకాల సర్టిఫికేట్లను ప్రజలకు ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని మంచి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎత్తుబ్రిడ్జి వద్ద ఆధునీకరణకు చర్యలు

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త



విజయనగరం జిల్లా కేంద్రంలోని విశాఖపట్నం- విజయనగరం ప్రదాన రహదారిలో ఎత్తుబ్రిడ్జి వద్ద ఆధునీకరణ పనులు నిమిత్తం సంబంధిత ప్రాంతాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి గురువారం పరిశీలించారు. ఇక్కడ సెంటర్‌లైటింగ్‌తో పాటు సుందరీకరణ పనులు చేపట్టాలని నిర్ణయించారు. ప్రతీ నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని ప్రతిపాదించారు. ఈ మేరకు అధికారులతో చర్చించిన ఆయన పలుసూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ స్పీకర్ ముచ్చులయ, కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కె.శ్రీనివాసరావు, డిప్యూటీ ఇంజనీరు సబ్బవరపు అప్పారావు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ అమ్మాజీరావు తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త



భవిష్యత్ తరాలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి అన్నారు. తల్లి,బిడ్డ శక్తివంతంగా మారాలన్న గొప్ప లక్ష్యంతో వెఎస్సార్ సంపూర్ణ పోషణ్ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. గురువారం 11వ డివిజన్‌లో అంగన్వాడీ కేంద్రంలో తల్లిబిడ్డలకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ వనరులను అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలను తమ సొంత అన్నలా చూసుకుంటూ వారి సంక్షేమానికి ముఖ్యమంత్రి నిరంతరం శ్రమిస్తున్నారని పేరొ ్కన్నారు. గర్భిణీలు, బాలింతలు కోసం ప్రవేశపెట్టిన టేక్‌హోం రేషన్ పంపిణీ కార్యక్రమం ఎంతో గొప్పదన్నారు. ఒక్కొక్కరికి సుమారు 1010 రూపాయల విలువైన పోషణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ పి.వి.వి.డి ప్రసాదరావు, వైఎస్సార్ జోనల్ పార్టీ ఇన్‌చార్జి కోలగట్ల కృష్ణారావు, వైఎస్సార్ సిపి నాయకుడు వెంపడాపు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను పరామర్శించిన ఎస్.టి కమిషనర్ చైర్మన్

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త



విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే నిమ్మక జయరాజును గురువారం ఉదయం ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి. శంకరరావు పరామర్శించారు. రాజేంద్రప్రసాద్ వార్డులో చికిత్స పొందుతున్న జయరాజును పరామర్శించి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. జయరాజుకు అందుతున్న మెరుగైన వైద్యసేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన డాక్టర్ డి.వి.జి శంకరరావు, కేజీహెచ్‌లో ఉన్న ఎస్టీసెల్‌ను సందర్శించి రిజిష్టర్‌లను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు భవిష్యత్‌లో కూడా ఇదేరీతిలో వైద్యసేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కేజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ పాల్గొన్నారు.

## ఏపియుడబ్ల్యుజె జిల్లా మహాసభలకు ఏర్పాట్లు పూర్తి

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త




ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఎపియుడబ్ల్యుజె) 26వ మహాసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పి.ఎస్.ఎస్.వి ప్రసాదరావు అన్నారు. ఈ నెల 6వ తేదీన ఉదయం 10 గంటలకు విజయనగరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్లతో మాట్లాడుతూ ఈ మహసభలకు జాతీయ మీడియా సలహదారు దేవులపల్లి అమర్, ఐజెయు జాతీయ నాయకులు కె.శ్రీనివాసరెడ్డి, సోమసుందర్, రాష్ట్ర యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ఐ.వి.సుబ్బారావు, చందు జనార్ధన్‌తో పాటు సామ్న రాష్ట్ర అధ్యక్షుడు నల్లి దర్మారావు, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుతో పాటు ఉమ్మడి విజయనగరానికి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. మహాసభల అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు నగరంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద ఉన్న జి.ఎస్.ఆర్ (గురాన సాధురావు) హోటల్‌లో ఉత్తరాంధ్ర జిల్లాల జర్నలిస్టుల సదస్సు జరుగుతుందన్నారు. అలాగే జడ్పీలో మధ్యాహ ్నం రెండు గంటల నుంచి కార్యవర్గ ఎన్నికలు జరుగుతాయన్నారు. యూనియన్ నాయకుడు వి.ఎం.పాత్రో మాట్లాడుతూ మహాసభల నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు జి.వి ప్రసాద్, టి.రాధాకృష్ణ, కె.జె.శర్మ, సముద్రాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధి దశ నుంచే పొదుపుపై అవగాహన పెంచుకోవాలి

### ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ప్రభాకరరావు

విజయనగరం కార్పొరేషన్, ఆగస్టు 3 ప్రభాతవార్త

విద్యార్థి దశ నుంచే పొదుపుపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని డీసీసీబీ ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ పి.ప్రభాకరరావు కోరారు. ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమంలో భాగంగా నాబార్డు సౌజన్యంతో డీసీసీబీ ఆధ్వర్యంలో సుజాత డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభాకరరావు మాట్లాడుతూ ప్రతీఒక్కరూ ఖర్చులను నియంత్రించుకుని పొదుపు చేయడం అలవరుచుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో మాత్రమే ఆర్థిక లావాదేవీలను నిర్వహించుకోవాలని సూచించారు. వి.టి అగ్రహారం డీసీసీబీ బ్రాంచ్ మేనేజర్ పూసపాటి సన్యాసివెంకట జగన్నాథరాజు (సతీష్) మాట్లాడుతూ డీసీసీబీలో డిపాజిట్లను వేసినట్లయితే అధిక వడ్డీరేట్లను అందిస్తామన్నారు. డీసీసీబీ విజయనగరం చీఫ్ మేనేజర్ పి.శ్రీనివాసరావు, రామలక్ష్మి మాట్లాడుతూ డీసీసీబీ సేవలను వివరించారు.

4-8Pg 9cheli :Layout 1 1/1/02 6:08 AM Page 1





# గిరిజన మహిళల జీవనోపాధికి..

**కుంబయాని మధ్యప్రదేశ్‌లోని నీమ్‌ఖేడ్ గ్రామ ప్రజలు దేవాలయంలా భావిస్తారు. మహిళలకు ఆర్థిక కష్టాలు, లైంగిక వేధింపుల నుంచి రక్షించిన సామాజిక భవనమిది. దీన్ని ప్రారంభించింది నివేదితా బెనర్జీ. వేల మంది గిరిజన మహిళల జీవనోపాధికి కారణమయిన నివేదిత మనోగతమిది.**

మాది దేవాస్ జిల్లా. ఢిల్లీ జెఎన్‌టియూలో చదువుకున్నా. విద్యార్థినిగా ఉన్నప్పుడే



మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించేదాన్ని. చదువు పూర్తై బయటికి వచ్చాకా. 20 మంది స్నేహితులం కలిసి సామాజ్ ప్రగతి సహయోగ్‌ను (ఎస్‌పిఎస్) స్థాపించాం. 'నర్మదా బచావో' ఉద్యమం జరుగుతున్న రోజులవి. నీటి నిల్వలు, నదుల సంరక్షణ వంటి వాటిపై ఊరూరా తిరిగి ప్రచారం చేసే వాళ్లం. ఆ క్రమంలోనే నీమ్‌ఖేడ్‌ను సందర్శించాం. అక్కడ మహిళల దుస్థితి చూసి నిద్ర పట్టలేదు. ఇంటికి వెళ్లినా అదే ఆలోచన. వాళ్లకు పనులు లేవు. కూలికి వెళ్తే యజమానులు అసభ్యంగా ప్రవర్తించేవారు. అన్నిటిని ఓర్చుకుని రోజంతా కష్టపడితే రూ.14 కూలీ. వ్యసనాలకు బానిసలై మద్యం కోసం ఆడవారిని అంగట్లో అమ్మడానికి సిద్ధమైన మగ వారిని చూశా.

**ఉపాధి చూపించాలని..**

మహిళలకు ఆ దుస్థితి నుంచి బయట పడేయాలను కున్నా. ఏం చేయాలి. నేనేం చేయ గలను? ఇలా ఆలోచిస్తున్నప్పుడే ఒక రోజు కొంతమంది మా ఇంటికి వచ్చారు. పాత, చినిగి పోయిన బట్టలను ఉపయోగించి ప్యాచ్‌వర్క్‌తో కుట్టిన కుషన్లు, బెడ్‌షీట్లు చూపించారు. వారికి ఒక కుట్టు మెషిన్ ఇప్పించమని కోరారు. అప్పుడే ఒక ఆలోచన తట్టింది. దీన్నే వ్యాపారంగా మలచి వారికి ఒక దారి చూపించాలని. అనుకున్నదే తడవుగా మూడు మెషిన్లను అద్దెకు తీసుకున్నాను. ఢిల్లీలో నా స్నేహితుల దగ్గర నుంచి వస్త్రాలు, దారాలు రప్పించాను. మూడు నెలలు శిక్షణ ఇచ్చాం. నలుగురు కాస్తా 20 మందిగా మారారు.

**రాళ్లతో కొట్టారు...** పేదరికం, ఆకలి బాధలు ఉన్నా ఆడవారు బయటికి వచ్చి పనిచేయడానికి చాలా మంది ఒప్పుకోలేదు. వాళ్లని మేం తప్పు దోవ పట్టిస్తున్నామటూ మాపై దాడులకు దిగారు. రాళ్లతో కొట్టారు. వారందరికీ అర్థమయ్యేట్లు చెప్పేవాళ్లం. వీరు చేస్తున్న పనిపట్ల అవగాహన కల్పించాం. మూడు నెలల శ్రమ తర్వాత ప్యాచ్‌వర్క్‌తో అమెరికాకూ ఎగుమతులు ప్రారంభించాం. కుంబయాలో పనిచేసిన మహిళలకు రోజుకు రూ.100 వేతనం వచ్చేది. వీళ్లనే ఉదాహరణగా చూపిస్తూ అవగాహన కార్యక్రమాలు చేశాం. ఇప్పుడు 100 గ్రామాల ప్రజలు ఈ సంస్థలో పనిచేస్తున్నారు. సంవత్సరంలో 300 రోజులు ఇక్కడ పనిని కల్పిస్తున్నాం. ఎంత పని చేస్తే అంత ఆదాయం. ప్యాచ్‌వర్క్‌తో డ్రెస్‌లూ డిజైన్ చేస్తున్నాం. వస్త్రాల వ్యర్థాలు లేకుండా ప్రతిదీ ఇక్కడ వినియోగిస్తాం. వాటితోనూ దుస్తులు కుట్టడం మా సంస్థ ప్రత్యేకత. ❑

# పాలిచ్చే తల్లులకు తగు జాగ్రత్తలు అవసరం

పసి పిల్లలకు తల్లిపాలే ప్రాణాధారం అన్న విషయం తెలిసిందే. అందుకే అప్పుడే పుట్టిన పిల్లల దగ్గర్నుంచి వారికి సంవత్సరం లేదా సంవత్సరంన్నర వయసొచ్చేదాకా తల్లులు పాలిస్తూనే ఉంటారు. ఇది కేవలం బిడ్డకే కాదు.. తల్లి ఆరోగ్యానికీ ఎంతో మంచిది. అయితే ఈ సమయంలో తల్లి చేసే కొన్ని పనులు బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. ఉదాహరణకు.. చిన్న చిన్న అనారోగ్యాలకే మాత్రలు మింగడం, చక్కెరలు అధికంగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవడం.. వంటి వాటివల్ల చిన్నారులకూ పలు ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. అందుకే పాలిచ్చే తల్లులు కొన్ని అంశాల్లో తగిన జాగ్రత్తలు పాటించడం ఇటు తల్లికీ, అటు పాపాయికీ.. ఇద్దరికీ మంచిది. మరి , బ్రెస్ట్ ఫీడింగ్ మదర్స్ ఏయే విషయాల్లో జాగ్రత్త వహించాలో తెలుసుకుందాం..



**ఆ మాత్రలు వద్దు...** బిడ్డకు పాలిస్తున్నంత కాలం మరోసారి గర్భం ధరించే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయనేది చాలామంది తల్లుల భావన. అయితే ఇది వంద శాతం నిజం కాదంటున్నారు నిపుణులు. దీంతో కొంతమంది మహిళలు ఈ సమయంలో గర్భనిరోధక మాత్రల్ని ఆశ్రయిస్తుంటారు. పిల్లలకు పాలిచ్చే సమయంలో గర్భనిరోధక మాత్రలు వేసుకోవడం వల్ల ఇవి పాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం చూపుతాయి. తద్వారా పాల ఉత్పత్తి ఆగిపోయే అవకాశాలూ లేకపోలేదు. కాబట్టి ఈ సమయంలో గర్భం ధరించకుండా ఉండాలంటే ఇలాంటి మాత్రలు ఉపయోగించడానికి బదులుగా ఇతర పద్ధతుల్ని పాటించడం మంచిది.

**నిర్ణీత వ్యవధిలో....** పిల్లలకు ఆకలేసినప్పుడు పాలిద్దాంలే.. ఇపుడేగా వాడు పాలు తాగింది. ఇంకా రెండు మూడు గంటల దాకా పాలివ్వాల్సిన పనే లేదు. ఇలా ఒక్కొక్కరూ ఒక్కోలా అనుకుంటూ ఉంటారు. కానీ పిల్లలు పుట్టినప్పటి నుంచి వారికి ఆరు నెలల వయసొచ్చే వరకు రోజూ కనీసం పది నుంచి పన్నెండు సార్లు పాలివ్వడం మంచిదని చెబుతున్నారు నిపుణులు. తద్వారా తల్లుల్లో పాల ఉత్పత్తి బాగా జరుగుతుందని వారి అభిప్రాయం అలాగే ఇలా చేయడం వల్ల చిన్నారులకు అందాల్సిన అన్ని పోషకాలు తల్లిపాల ద్వారా వారికి అందుతాయి. ఇక్కడ గుర్తుంచ కోవాల్సిన మరో విషయం ఏంటంటే. రాత్రుళ్లు కూడా ప్రతి రెండు గంటలకోసారి బిడ్డకు పాలు పట్టడం తప్పనిసరి. ఎందుకంటే రాత్రంతా పిల్లలకు పాలు పట్టకుండా ఉండడం వల్ల చిన్నారులు ఆకలికి తట్టుకోలేరు. అలాగే తల్లులు కూడా ఎక్కువ సమయం పాలివ్వకుండా ఉండడం వల్ల కొన్నాళ్లకు వారిలో పాల ఉత్పత్తి కూడా తగ్గిపోతుందంటున్నారు నిపుణులు. కాబట్టి పగలులాగే రాత్రుళ్లు కూడా నిర్ణీత వ్యవధిలో తల్లులు బిడ్డలకు పాలివ్వడం మర్చిపోకూడదు.



**ఇవి తింటున్నారా...** గర్భధారణకు ముందు, గర్భం ధరించిన తర్వాత.. ఇలా ప్రసవమయ్యే దాకా తల్లులు కఠినమైన ఆహార నియమాలు పాటించడం తప్పనిసరి. హమ్మయ్య.. బిడ్డ పుట్టింది. ఇక ఎలాంటి ఆహార నియమాలు పాటించాల్సిన పనిలేదు. అనుకొని చేతులు దులిపేసుకుంటే పొరపడ్డట్లే, ఎందుకంటే నిజానికి ప్రసవానంతరం అనుసరించాల్సిన ఆహార నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరింత ఎక్కువగా ఉంటాయి. కాబట్టి ఈ సమయంలో మరిన్ని అంశాలు దృష్టిలో ఉంచుకోవడం తప్పనిసరి. ముఖ్యంగా చాక్లెట్లు, బిస్కట్లు, స్వీట్లు, శీతల పానీయాలు.. మొదలైన వాటిని బాగా తగ్గించాలి. ఎందుకంటే వీటిలో ఉండే కెఫీన్, చక్కెరలు తల్లుల్లో పాల ఉత్పత్తిని తగ్గిస్తాయి. అలాగే పిల్లలు తల్లిపాలు తాగడం వల్ల వారికీ దగ్గు, జలుబు , జీర్ణ సంబంధ సమస్యలు తలెత్తుతాయి. కాబట్టి పిల్లలకు పాలివ్వడం ఆపే వరకు తల్లులు ఇలాంటి ఆహార పదార్థాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది.

**చిన్న చిన్న సమస్యలకు...** కొంతమంది రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. అది గర్భం ధరించిన సమయంలో, ప్రసవం తర్వాత కూడా అలాగే కొనసాగుతుంది. దీంతో వాతావరణంలో కలిగే మార్పులు, ఇతర పరిణామాల వల్ల వారు త్వరగా జబ్బు పడే అవకాశాలుంటాయి. మరి, వీటి బారి నుంచి బయటపడడానికి వారే స్వయంగా ఏవో ఒక మాత్రలు వేసుకుంటూ ఉంటారు. ఇలాంటి మందుల వల్ల పాల గ్రంథులు కుచించుకుపోయి పాల ఉత్పత్తి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. తద్వారా బిడ్డకు సరిపడా పాలు ఉత్పత్తి కాకపోగా.. పాపాయికి లేనిపోని ఆరోగ్య సమస్యలు కూడా ఎదురయ్యే అవకాశాలుంటాయి. కాబట్టి తల్లులు ఏ చిన్న ఆరోగ్య సమస్యతో బాధపడినా.. దానికి స్వయంగా మందులు తీసుకోవడం కాకుండా. ఓసారి సంబంధిత వైద్య నిపుణుల్ని సంప్రదించి వారు సూచించిన మందులు వేసుకోవడమే తల్లీబిడ్డలిద్దరికీ శ్రేయస్కరం.

**ఒత్తిడి అనర్థదాయకం...** బిడ్డకు జన్మనిచ్చిన తల్లుల్లో ఒత్తిడి, ఆందోళనలు సహజం. ఓవైపు బిడ్డ ఆలనాపాలనా చూసుకుంటూనే.. మరోవైపు ఇతర పనుల్ని చక్కబెట్టుకోవాలి. వీటితో పాటు సిజేరియన్ అయిన తల్లుల్లో పలు ఆరోగ్య సమస్యలు తలెత్తడం సర్వసాధారణం. వీటిన్నింటినీ తట్టుకొని ముందుకు సాగాలంటే చాలా ఓపిక అవసరం. కానీ కొందరు మహిళలు ఏకకాలంలో ఇవన్నీ నిర్వర్తించుకోవడానికి తెగ ఇబ్బంది పడిపోతూ టెన్షన్‌కి గురవుతుంటారు. కానీ ఇలా బిడ్డకు పాలిచ్చే సమయంలో ఒత్తిడికి గురవడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. దీనివల్ల తల్లుల్లో పాల ఉత్పత్తి క్రమంగా తగ్గిపోతుందనేది వారి అభిప్రాయం. ఇలా పిల్లలకు సరైన మొత్తంలో తల్లిపాలు అందకపోవడం వల్ల వారి ఎదుగుదలకు అవసరమైన పోషకాలూ లభించకుండా పోతాయి.




కాబట్టి ఇలాంటి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లు, ఆందోళనలకు గురికాకుండా నిరంతరం మనసును ప్రశాంతంగా ఉంచుకోవడానికి ప్రయత్నించాలి. ఇందుకోసం నచ్చిన పుస్తకాలు చదవడం, సంగీతం వినడం, ధ్యానం చిన్న చిన్న వ్యాయామాలు..ఇలా వయసుకు నచ్చిన పనులతో ఆనందంగా ముందుకు సాగాలి. పాలిచ్చే తల్లులు ఎలాంటి విషయాల్లో జాగ్రత్తగా వ్యవహరించాలో! మరి, మీరూ ఇవన్నీ పాటించి ఇటు మీ ఆరోగ్యాన్ని అటు మీ పాపాయి ఆరోగ్యాన్ని సంరక్షించుకుంటారు కదూ ! ❑

# పొట్ట తగ్గాలంటే ఇవి..



వ్యాయామం చేయకపోవడం, జీవనశైలిలో మార్పుల నేపథ్యంలో బరువుతో పాటు పొట్ట కూడా పెరుగుతుంది. అలాంటప్పుడు కొవ్వు పదార్థాలు తగ్గించడం మాత్రమే కాదు. .కొన్ని పదార్థాలను రోజూ తీసుకోవాలి. వాటిలోని పోషకాలు పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోకుండా చూస్తాయి.



**ఓట్స్..** ఉదయం పూట నూనెతో చేసిన అల్పాహారాలకు బదులుగా ఓట్స్‌కి ప్రాధాన్యం ఇవ్వాలి. తద్వారా జీవక్రియల రేటు వృద్ధి అవుతుంది. రక్తంలో చక్కెర స్థాయులు అదుపులో ఉంటాయి. తక్షణ శక్తి అంది ఎక్కువ సమయం ఆకలి వేయదు. దీనిలోని పీచు కూడా జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. ఓట్స్ తీసుకునేటప్పుడు అందులో చక్కెరకు బదులుగా ఏవైనా తాజా పండ్ల ముక్కలు, రసాలు కలిపితే సహజ చక్కెర్లు అందుతాయి. పొట్ట వస్తుందనే భయం కూడా ఉండదు.

**గుడ్డు....** మాంసకృత్తులు అధికంగా అందించే గుడ్డు పొట్ట చుట్టూ ఉండే కొవ్వుని కరిగించడంలో కీలకపాత్ర పోసిస్తుంది. ముఖ్యంగా తెల్లసొన తీసుకోవడం వల్ల బి12, డి విటమిన్లు, ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలు శరీరానికి అధికంగా అందుతాయి. ఇవి బరువు తగ్గడంలో కీలక పాత్ర పోషిస్తాయి. దీనివల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. గుండె పని తీరు కూడా మెరుగవుతుంది.



**బాదం., పండ్లు ..** మోనోశ్యాచురేటెడ్ ఫ్యాట్స్ శరీరంలో కొవ్వును కరిగించే శక్తిని పెంచుతాయని పలు అధ్యయనాలు బెబుతున్నాయి. వీటివల్ల శరీరంలో నీరు కూడా పేరుకోకుండా ఉంటుంది. ఆ పోషకాలు


# ఆన్‌లైన్‌లో ఫౌండేషన్ కొంటున్నారా ..

షాపింగ్ చేసేటప్పుడు ముఖ ఛాయకు సరిపడే ఫౌండేషన్ ను చెక్ చేసుకొని మరీ కొనుక్కో వచ్చు. ఆన్‌లైన్‌లో ఆ అవకాశం ఉండదు. అది సరిపడక పోతే శ్రమ, కొన్ని సార్లు డబ్బూ వృథా. కాబట్టి.. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక ఇది చర్మాన్ని తేమగా ఉంచుతుంది. పొడి చర్మం ఉన్నవారికి లిక్విడ్ ఫౌండేషన్ సరైన ఎంపిక. ఇదిచర్మాన్ని తేమగా ఉంచుతుంది. జిడ్డు చర్మం వారు మ్యాటిఫైయింగ్ లేదా పౌడర్ తరహాది తీసుకొంటే మేకప్‌ను ఎక్కువసేపు తాజాగా ఉంచుతుంది. కొందరికి మొటిమల సమస్య ఉంటుంది. వారికి మైల్డ్ మినరల్ బేస్ట్ ఫార్ములేషన్స్ అయితే ముఖం నునుపుగా కనిపించేలా చేస్తాయి. పరిశీలించి.. ప్రస్తుతం పలు సౌందర్య సాధనాల సంస్థలు ఆన్‌లైన్‌లో కొనుగోలు చేస్తే వినియోగదారులకు వర్చువల్ ట్రై-ఆన్ సర్వీస్




సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ప్రత్యేక సాంకేతికత ద్వారా చర్మవర్ణం తీరులను గుర్తించి తగిన షేడ్స్‌ను ఎంపికచేసి మరీ సూచిస్తున్నాయి. ఈ సౌకర్యాలనూ వినియోగించుకోవచ్చు. ముఖానికి నప్పితే సరిపోదు నాణ్యతకు కూడా పెద్దపీట వేయడం మంచిది. ఉత్పత్తులను ఎంపిక చేసుకొనేముందు వాటి రివ్యూలను పరిశీలించాలి. అలాగే రసాయనరహితమైన వాటిని ఎంచుకొంటే ముఖచర్మం ఎటువంటి చెడు ప్రభావానికీ లోను కాకుండా సంరక్షించుకో వచ్చు. ❑

## చెలిచిట్కా



నెయిల్ పాలిష్ రిమూవర్‌ను తరచూ వాడటం వల్ల గోళ్లు నునుపూ.. మెరుపూ కోల్పోయి రంగుమారినట్లు కనిపిస్తున్నాయా. ఈ సారి గోళ్లకు రంగువేయకంఉడా నాలుగైదు రోజుల పాటు ఆలివ్ అయిల్‌తో గోళ్ల చుట్టూ మెల్లగా మర్దన చేసి చూడండి. ❑

# జొన్న దోసె..

**కావలసినవి :** మినపప్పు-కప్పు, జొన్నపిండి-3 కప్పులు, అటుకులు - పావుకప్పు, మెంతులు-పావుటీస్పూన్, ఉప్పు-అరటీస్పూన్, నూనె లేదా నెయ్యి - టీ స్పూన్లు.



**తయారీ :** మినపప్పు, మెంతులను కడిగి మంచి నీటిలో ఐదారు గంటలు సేపు నానబెట్టాలి. ఆ తర్వాత నీటిని వంపేసి మిక్సీలో వేసి, ఉప్పు, కలిపి మెత్తగా గ్రైండ్ చేయాలి. ఆ పిండిని ఒక పెద్ద పాత్ర లోకి తీసుకుని, అదే జార్‌లో జొన్నపిండి, నీరు వేసి బాగా కలపడం కోసంకొద్దిసేపు గ్రైండ్ చేయాలి. దీనిని మినపప్పు మిశ్రమంలో వేసి బాగా కలిపి గట్టిగా మూత పెట్టి రాత్రంతా ఉంచాలి. ఉదయం పిండిని గరిటెతో కలిపి చూసుకుని తగినంత నీరు, ఉప్పు కలిపి దోసెలు వేసుకోవడమే. ఈ దోసెలు వేరుశనపప్పు చట్నీ లేదా కొబ్బరి-పచ్చిశనగపప్పు చట్నీతో తింటే చాలా రుచిగా ఉంటాయి. ఇవి బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ పేషెంట్‌లకు మంచి ఆహారం. ❑

# మెటబాలిజం రేటు పెంచేద్దామిలా..

ఈ మధ్య ఆరోగ్య ప్రస్తావన వచ్చినప్పుడల్లా.. ఎక్కువగా చర్చకొచ్చే అంశం మెటబాలిజం. తీసుకునే ఆహారంలోని పోషకాలని శరీరం సమర్థంగా ఉపయోగించుకుని వాటితో మనక్కావాల్సిన శక్తిని అందించడమే మెటబాలిజం మారిన జీవనశైలితో చాలామందిలో ఇది మందగిస్తోంది. దాని ఫలితమే ఊబకాయంతో పాటు అనేక అనారోగ్య సమస్యలు. ఇది వేగమందుకోవాలంటే..



**తిండి మానొద్దు..** జీవక్రియ రేటు మందగించడానికి ఆహార వేళలు పాటించకపోవడం, పోషకాహారం తీసుకోకపోవడం వంటివీ కారణలే. ముఖ్యంగా ఉదయం అల్పాహారాన్ని దాటేయడం, డైటింగ్ పేరుతో పొట్ట మాడ్చుకోవడం వల్ల కావాల్సిన పోషకాలు అందవు. దాంతో శరీరం తన అవసరాల కోసం కండర కణజాలంలో ఉండే శక్తిని వాడుకుంటుంది. దీనివల్ల మరింత బలహీనమవుతారు. ఈ పరిస్థితి దాటి జీవక్రియా రేటు బాగుండాలంటే.. ఆకుకూరలూ, కాయగూరలూ, పండ్లూ, గుడ్లు, చేపలూ, నట్స్, చిరు, తృణ ధాన్యాలు.. ఉండే సమతులాహారాన్ని ఎంచుకోవాలి.

**నీళ్లూ తాగాలి..** శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపి జీవక్రియని వేగవంతం చేయడంలో నీటిది కీలకపాత్ర రోజూ కనీసం ఎనిమిది గ్లాసుల నీళ్లు తాగగలిగితే అవయవాలన్నీ వాటి విధుల్ని అవి సక్రమంగా నిర్వర్తిస్తాయి. నిద్రా ముఖ్యమే.. రోజుకి ఎన్ని గంటలు నిద్రపోతున్నారు. ఎంత గాఢంగా కునుకు తీస్తున్నారు వంటివీ మెటబాలిజం రేటు హెచ్చు తగ్గులపై ప్రభావం చూపేవే. అందుకే నిద్రవేళల్ని పాటించాలి. షిప్టుల్లో పనిచేస్తుంటే కనీసం ఎనిమిదిగంటల తప్పనిసరి నిద్ర అవసరమనే విషయం మరిచిపోవద్దు. ఫలితంగా ఒత్తిడి దరిచేరదు. శరీర వ్యవస్థా సరిగా పని చేస్తుంది.

**శ్రమ ఉంటేనే..** అవయవాలన్నీ సరిగా పనిచేయాలంటే వ్యాయామం తప్పనిసరి కానీ, మారిన జీవనశైలితో ఎక్కువ సేపు కూర్చుకోవడం చాలామందికి అలవాటుగా మారింది. దీంతో మన శరీరంలో కొవ్వు కరిగించే ఏంజైమ్‌లు తగ్గిపోతాయి. జీవక్రియల రేటు తగ్గిపోతుంది. ఈ పరిస్థితిని అధిగమించాలంటే రోజూ కనీసం నలభై ఐదు నిమిషాలు వ్యాయామానికి కేటాయించాలి. అప్పుడు ఆహారం సరిగా జీర్ణమవడమే కాదు అదనంగా కొవ్వూ చేరదు. ❑

# యోగముద్రలో అమ్మవారు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో కంచి ఒకటి. కాంచీపురం, కాంజీవరం పేర్లతోనూ పిలుచుకుంటాం. మధురైలోని మీనాక్షి అమ్మవారి ఆలయం, తిరుచిరాపల్లి సమీపంలోని తిరువనైకవిల్ అఖిలాండేశ్వరి అమ్మవారి ఆలయం. కంచి కామాక్షమ్మ దేవాలయం తమిళనాట పేరు పొందిన అమ్మవారి ఆలయాలు. అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచిలో అమ్మవారు పద్మాసనంలో యోగముద్రలో ఉండటం ప్రత్యేకత. ఈ ఆలయం ఐదెకరాల స్థలంలో ఉంది. ఆవరణలో పెద్ద తటాకం కూడా ఉంది. ఈ ఆలయ సమీపంలో వరాహ దేవాలయం (తిరు కాల్వనూర్ దివ్యదేశ) ఉండేది. గుడి శిథిలమవటంతో మూల విగ్రహాన్ని అమ్మవారి ఆలయంలో పునఃప్రతిష్ఠించారు.



గర్భగుడి ఎదుట గాయత్రీ మండపం, అరూపలక్ష్మి, స్వరూపలక్ష్మి విగ్రహాలున్నాయి. అమ్మవారి ఉగ్రరూపాన్ని శాంతపరచటానికి, ఆదిశంకరాచార్యులు స్థాపించిన శ్రీచక్ర యంత్రం ఉంది. కామాక్షి అమ్మవారిని పరబ్రహ్మ స్వరూపిణిగా పూజిస్తారు. చేతుల్లో చెరకుగడ, చిలుక, పాశ, అంకుశాలను ధరించి దర్శనమిస్తుంది. అమ్మవారు ఇసుకతో చేసిన శివలింగంతో మామిడిచెట్టు కింద తపస్సు చేయగా శివుడు ప్రత్యక్షమై కామాక్షి దేవతను వివాహం చేసుకున్నాడు.కంచిలో ఏటా రథోత్సవం, తెప్పోత్సవం, శంకర జయంతి, వసంత ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

## అంగన్వాడీ రేషన్ సరుకులు బాధ్యతగా పంపిణీ చేయాలి



ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

అంగన్వాడీ రేషన్ సరుకులు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బాధ్యతగా పంపిణీ చేయాలని 22వ వార్డు కౌన్సిలర్ కాళ్ల దిలీప్ యాదవ్ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఇంటికి రేషన్ సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్త కోమలి, మహిళా పోలీస్ సుమిత్ర, హెల్పర్ హేమలత పాల్గొన్నారు. పురుషోత్తపురం 2వ వార్డు అంగన్వాడీ కేంద్రంలో కౌన్సిలర్ చాట్ల పుష్ప చేతుల మీదుగా సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ సూర్యకుమారి, కౌన్సిలర్ ప్రతినిధి చాట్ల తిరుపతి, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, ఆశ కార్యకర్తలు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు. తేలుకుంచిలిట జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్‌రెడ్డి,ఎంపీటీసీ ప్రతినిధి మేరుగు సీత, సూపర్‌వైజర్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు. హరిపురం సెక్టార్ పరిధిలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

## మానవాళి మనుగడకు మొక్కలు నాటాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త



మానవాళి మనుగడకు మొక్కలు నాటాలని ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నెయ్యిల విశ్వనాథం అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ గణేష్, సైన్స్ టీచర్ కూర్మారావు,మురళీపండా, పొట్నూరు శంకర్, పల్లంటి చిరంజీవి, పాలేపు దివాకర్, బొండాడ శంకర్, సూర్యనారాయణ, పిలక కృష్ణతేజ, శ్రీను, మాదవ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌లో ఖాళీల భర్తీకి ధరఖాస్తులాహ్వానం

ఇచ్ఛాపురం, ఆగస్టు 3 ప్రభాతవార్త

పురుషోత్తపురం ఏపీ మోడల్ స్కూల్‌లో 6వ తరగతిలో ఐదు సీట్లు ఖాళీగా ఉన్నాయని ఈ నెల 5లోగా ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శివప్రసాద్ చెప్పారు. ఇంటర్మీడియెట్ గ్రూప్‌ల్లో మిగిలిన సీట్లుకు ధరఖాస్తులు కోరుతున్నట్లు చెప్పారు. ధృవపత్రాల్లో కార్యాలయంలో సంప్రదించాలని పూర్తి వివరాలకు 7382669499 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

## కొత్త పెన్షన్లు మంజూరు ఎప్పుడో?

గార, ఆగస్టు 3 ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రతి ఏటా జూన్, డిసెంబర్‌లో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రకటించిన విషయం విధితమే. అయితే ఈ ఏడాది జూన్‌లో కొత్త పెన్షన్లు మంజూరు కాకపోవడంతో కొత్తగా ధరఖాస్తు చేసుకున్న వారి ఆశలు నిరాశలయ్యాయి. వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఈ రోడ్డుపై ప్రయాణం ఎలా?

గార, ఆగస్టు 3 ప్రభాతవార్త



మండలంలోని సిఎస్‌పి రోడ్డు నుంచి కొమరవానిపేట వద్దకు వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వాన్నంగా ఉంది. వాహనదారులు వాహనాలు నడపడం కష్టంగా ఉంది. ఈ రోడ్డు గుండా కొర్ని, కొర్లాం, కొమరవానిపేట గ్రామస్తులు, విద్యార్థులు నిత్యం ప్రయాణిస్తుంటారు. దీనితో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఆర్అండ్‌బి జెఇ హరనాథ్‌ను వివరణ కోరగా రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని టెండర్లు ఖరారైన వెంటనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

## లక్ష్మీపురంలో 84 పశువులకు టీకాలు



సంతబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలం సంతబొమ్మాళి పంచాయతీలోని రైతు భరోసా కేంద్రం 2 పరిధిలో గల లక్ష్మీపురం గ్రామంలో గురువారం ముద్దచర్మవ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. సంతబొమ్మాళి పశువైద్య శాఖ ఎల్ఎస్ఎ వీరాస్వామి, ఓఎస్‌డి తిరుపతిరావు 84 పశువులకు ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలు వేశారు. స్థానిక సర్పంచ్ ప్రతినిధి కళింగపట్నం అప్పారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కావడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా రైతులందరూ ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ వ్యాధి నిరోధక టీకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఒకే గదిలో అన్ని తరగతులు

నందిగాం, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలం ఆనందపురం పంచాయతీ మాదిగాపురం మండల పరిషత్ పాఠశాలలో సుమారు 25 మంది పిల్లల వరకు ఉంటున్నారు. ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ఒకే గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించడం చాలా ఇబ్బందికరంగా ఉందని ప్రధానోపాధ్యాయుడు ఆర్.శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాడు నేడు నిధుల నుంచైనా మాకు వేరే బిల్డింగ్ కట్టడం వల్ల పిల్లలకి ఎంతో ఉపయోగపడుతుందని అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఎవరూ పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల చుట్టుప్రక్కల కాంపౌండ్‌వాల్ లేకపోవడం వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని సిబ్బంది పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఓటరు సర్వే సమన్వయంతో కలిసి పని చేయకపోతే చర్యలు తప్పవు : ఈఆర్ఓ వెంకట్రామన్

కొత్తూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త



ప్రస్తుతం గ్రామాల్లో జరుగుతున్న ఓటరు సర్వే బిఎల్ఓలు మరియు బిఎల్ఏ కలిసి పని చేయాలని లేని యెడల చర్యలు తప్పవని పాతపట్నం నియోజకవర్గ ఈఆర్ఓ ఆర్.వెంకట్రామన్ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన సమన్వయ సమావేశంలో బిఎల్ఓలు, బిఎల్ఏలను ఉద్దేశించి మాట్లాడుతూ ఓటరు సర్వే కార్యక్రమంలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా పనిచేయాలని ఆయన సూచించారు. సర్వేలో ఎవరిపైన అయినా ఎటువంటి ఆరోపణలు వచ్చినా చర్యలకు వెనుకాడేది లేదని ఆయన తెలిపారు. ఓటరు సర్వేలో సిబ్బంది తీసుకోవల్సిన జాగ్రత్తలు విధానాలు గురించి ఆయన గుర్తు చేశారు. ప్రధానంగా 18 ఏళ్లు నిండిన యువతీ యువకులు ఓటరు నమోదు, చనిపోయిన వారిని తొలగింపులు, ఆధార్‌కార్డులో సవరణలు తదితర అంశాల గురించి వెంకట్రామన్ అవగాహన కల్పించారు. సమన్వయ సమావేశానికి గైర్హాజరైన బిఎల్ఓలపై చర్యలు చేపట్టాలని రెవెన్యూ డీటీ బాణం వెంకటరమణను ఆయన ఆదేశించినట్లు తెలిసింది. సర్వే సమయంలో విధిగా యూనిఫారం ధరించాలన్నారు. ఓటరు సర్వే టీం గ్రామ వాలంటీర్లకు దూరంగా ఉండాలని సూచించారు. తొలగింపులు సమయంలో సరైన ఆధారాలు లేకుండా తొలగించరాదని స్పష్టం చేశారు. ఇంతవరకు జరిగిన సర్వేపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేస్తూ పారదర్శకంగా సర్వేను వేగంగా పూర్తి చేయాలని సిబ్బంది సూచనలు చేశారు. పాతపట్నం నియోజకవర్గ డిటిపిఎ ఎ.శైలజ, రెవెన్యూ డిటి బాణం వెంకటరమణ, ఈఓపిఆర్‌డి కె.కృష్ణారావు, బిఎల్ఓలు, బిఎల్ఏలు, సూపర్‌వైజర్లు అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యం : పిరియా విజయ సాయిరాజ్

కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త



పేదల అభ్యున్నతే లక్ష్యంగా అర్హులందరికీ సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని చేపట్టారని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయ సాయిరాజ్ అన్నారు. ఎంపీపీ పైల దేవదాసురెడ్డి చాంబర్‌లో విలేకర్ల సమావేశంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిరియా సాయిరాజ్, ఎంఎల్‌సి నర్తు రామారావుతో కలిసి మాట్లాడారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో జగనన్న సురక్ష కార్యక్రమం చేపట్టిన కార్యక్రమం ఎంతో విజయవంతమైందని అన్నారు జూలై 1 నుంచి 31వ తేదీ వరకు 30 రోజుల పాటు నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించిందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందకుండా మిగిలి ఉన్న అర్హులు నష్టపోకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు అవసరమైన సేవలు అందించేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జూన్ 23న ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి ఇంటింటికి వెళ్లి సమస్యలకు పరిష్కారం చూపించారన్నారు. రాష్ట్రంలోని 15వేల క్యాంపులతో 1.46 కోట్లు పైగా కుటుంబాలకు చేరువై 93.5లక్షల సర్టిఫికేట్లును ప్రభుత్వం జారీ చేసిందన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కంచిలి, కవిటి, సోంపేట, ఇచ్ఛాపురం మున్సిపాలిటీతో కలిపి 91,576 కుటుంబాల్లోని 49,949 సర్టిఫికేట్లు జారీ చేసి ఇతరత్రా ప్రభుత్వ సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ఈ జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎంతో అంకితభావంతో కూడిన ప్రభుత్వ యంత్రాంగం, వాలంటీర్లు, గృహసారధులు సహయ సహకారాలు అందించడంతో విజయవంతమైందని అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, రైతు సంఘం అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, మండల జెసిఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు,కొల్లి ఈశ్వరరావు, పలికల జయరాం, డొక్కరి బలరాం, గొనప సింహాచలం, మడ్డు వెంకటరావు, జోగేశ్వరచౌదరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే జగనన్న ధ్యేయం



కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని పిరియా సాయిరాజ్ అన్నారు. కంచిలి మండలం బూరగాం గ్రామంలో 40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం భవనాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్‌పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావులు కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నిరంతరం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. భారతదేశంలో ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలకు అందిస్తున్న పథకాలకు దేశ స్థాయిలో చర్చ జరుగుతుందని అన్నారు. ఒక పక్క అభివృద్ధి పనులు చేపడుతూ మరోపక్క రాష్ట్ర ప్రజలకు పథకాలు అందిస్తూ ప్రజల మనసులో చిరస్థాయిగా నిలుస్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా పథకాలు అందించిన మహానాయకుడని చెప్పారు. గతంలో ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతూ కాలం వెల్లదీసారని కాని సచివాలయం వచ్చిన తర్వాత ప్రతి సమస్య నిమిషాల్లో పరిష్కారమవుతుందని అన్నారు. సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు రాష్ట్ర ముఖ్యమంత్రి వలె ప్రజలకు సేవలందిస్తున్నారని, సచివాలయ వ్యవస్థకు భారతదేశంలో మంచి గుర్తింపు లభించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు, పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాందాసు, రైతు సంఘం అధ్యక్షులు లడ్డుకేశ్వరపాత్రో, మండల జెసిఎస్ అధ్యక్షులు కొనపల సురేష్, దుర్గాశి ధర్మారావు,కొల్లి ఈశ్వరరావు, పలికల జయరాం, డొక్కరి బలరాం, గొనప సింహాచలం, మడ్డు వెంకటరావు, జోగేశ్వరచౌదరి, అభి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ చాంబర్ ప్రారంభించిన బొడ్డు రాజేష్



కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలం బూరగాం గ్రామంలో ప్రారంభమైన సచివాలయంలో బూరగాం సర్పంచ్ బొడ్డు రాజేశ్వరి చాంబర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బూరగాం అభివృద్ధికి ఎంతో కృషి చేశారని చెప్పారు. కార్యక్రమంలో పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, జెడ్పీటీసీ లోలాక్షి కృష్ణారావు పాల్గొన్నారు.

## మంచినీటి పథకాలు ప్రారంభించిన జెడ్పీ చైర్‌పర్సన్



కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త

కంచిలి మండలం బూరగాం గ్రామంలో మంచినీటి పథకాలను జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం బూరగాం 5వ వార్డులో ఎంపీపీ నిధులు 2.4 లక్షలతో నిర్మించిన మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. అలాగే ఎస్‌సి వీధితో పాటు పెద్దవీధిలో జెడ్పీటీసీ ఇప్పిలి లోలాక్షి కృష్ణారావు మంజూరు చేసిన 4లక్షలతో మరో రెండు పథకాలను ప్రారంభించారు.

## బొలేరో పికప్ చోరీ

కంచిలి, ఆగస్టు 3 ప్రభాతవార్త

కంచిలి మెయిన్‌రోడ్డులో బుధవారం అర్ధరాత్రి బొలేరో పికప్ మినీ వ్యాన్ చోరీకి గురైనట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. ఫిర్యాది కొనపల సోమేశ్వరరావు ఇచ్చిన ఫిర్యాదులో ఎపి 05 టిఎస్ 7618 మినీ వ్యాన్‌ను డ్రైవర్ కుటియా కూర్మారావు రెడ్డి ఆసుపత్రికి ఎదురుగా మెయిన్‌రోడ్డుపై పార్కింగ్ చేసి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకుపోయారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### మోటార్ సైకిల్ వేలం...

కంచిలి పోలీస్‌స్టేషన్‌లో శుక్రవారం ఉదయం 11 గంటలకు రెండు మోటార్ సైకిళ్లు వేలం వేస్తున్నట్లు ఎస్సై బాలరాజు తెలిపారు. యాక్ట్ 2020 కేసులో దర్యాప్తు కాలమందు స్వాధీనపర్చుకున్న మోటార్ సైకిల్, హిరోహోండా స్ప్లెండర్, హిరో గ్లామర్ వేలం వేస్తున్నట్లు తెలిపారు. వేలం పాటలో పాల్గొనేవారు వెయ్యి రూపాయలు ధరావత్తు చెల్లించి వేలంపాటలో పాల్గొనవల్సిందిగా కోరారు.

## విద్యుత్ షాక్‌తో ముగ్గురు బలి



సంతకవిటి, ఆగస్టు 3 ప్రభాతవార్త

సంతకవిటి మండలం సోమన్నపేట గ్రామంలో విద్యుత్‌షాక్‌తో ముగ్గురు చనిపోవడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. పాండ్రింకి రామినాయుడు ఇల్లు నిర్మాణం చేస్తుండగా ఇనుప చువ్వ కాళ్లకు అడ్డంగా ఉందని పాండ్రింకి రామినాయుడు కొడుకు ఆ గజాన్ని ముందుకు తోశాడు. అది కాస్త వీధిలైను వైర్లపై పడి పాండ్రింకి కేసరినాయుడు (26)కు విద్యుత్ షాక్ తగిలి కేకలు వేస్తుండగా పక్కనే ఉన్న గండ్రెడ్డి చంద్రశేఖర్ (15) అనే వ్యక్తి ఆయన్ని పట్టుకోగా చంద్రశేఖర్‌కు కూడా విద్యుత్‌షాక్ తగిలింది. మా మనవుడికి ఏమైందని దూబ రేయమ్మ (55) మనవన్ని పట్టుకుని లాగింది. ఈవిడకు కూడా విద్యుత్ షాక్ తగిలడంతో దీంతో ముగ్గురు అక్కడికక్కడే చనిపోయారు. పోలీసులు వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వీరఘట్టంలో ఐటిడిఎ పిఓ విస్తృత పర్యటన

### -నలుగురుకి షోకాజ్ నోటీసులు -ఐటిడిఎ పిఓ కల్పనకుమారి



వీరఘట్టం, ఆగస్టు 3 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలో ఐటిడిఎ పిఓ కల్పనకుమారి గురువారం విస్తృత్తంగా పర్యటించారు. ఓటరు సర్వేలో లోపాలపై ఒక సూపర్‌వైజర్‌తో పాటు ముగ్గురు బిఎల్ఓలకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. పనస నందివాడ, రేగులపాడు హౌసింగ్ లే అవుట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి లబ్ధిదారులతో మాట్లాడారు. లేఅవుట్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గృహనిర్మాణాలను వేగవంతం చేయాలని సంబంధిత ఏఈ వినోద్‌కు సూచించారు. అనంతరం బీటీవాడ గ్రామంలోని రైతు భరోసా కేంద్రం భవన నిర్మాణాన్ని పరిశీలించారు. పనుల్లో నాణ్యత లోలపించకూడదని అన్నారు. ఈ నెలాఖరుకు భవన నిర్మాణాన్ని పూర్తి చేసి అప్పగించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. తూడి గ్రామంలో 265, 266 పోలింగ్‌స్టేషన్లను పరిశీలించారు. హుస్సేన్‌పురంలోని 261 పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మాట్లాడారు. ఇంటింటికి వెళ్లి చేపడుతున్న ఓటరు సర్వేను వేగవంతం చేయాలని అన్నారు. సర్వే పారదర్శకంగా జరగాలని అన్నారు. ఓటరు సర్వేలో లోపాలపై 261 బిఎల్ఓ రామారావు (హుస్సేన్‌పురం), 265, 266 బిఎల్ఓలు పైల శ్రీహరి, ఎ.చిన్నారావు (తూడి) పోలింగ్‌స్టేషన్ల బిఎల్ఓలకు మరియు సంబంధిత సూపర్‌వైజర్ ఎస్.మారుతీరావులకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ వినోద్, పిఆర్ ఏఈ కళ్యాణి దుర్గ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వీరఘట్టంలో తాగునీటికి అంతరాయం



వీరఘట్టం, ఆగస్టు 3 ప్రభాతవార్త

మేజర్ పంచాయతీ వీరఘట్టంలో ఈ నెల 4వ తేదీ అనగా శుక్రవారం తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని గ్రామపంచాయతీ ఈఓ వి.రామచంద్రరావు గురువారం విలేకర్లకు తెలిపారు. మెయిన్ పైపులైన్ మరమ్మతులకు గురైనందున తాగునీటి సరఫరాను నిలుపుదల చేయడమైందన్నారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయించడం జరుగుతుందన్నారు. ఈ అంతరాయానికి గ్రామపెద్దలు మరియు ప్రజలు సహకరించవల్సిందిగా ఆయన కోరారు.

## అన్నా క్యాంటీన్‌కు రూ.3వేలు వితరణ



కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

మండలం కొత్తపేట గ్రామానికి చెందిన వ్యాపారి వైశ్యరాజు మురళి కుమార్తె చిరంజీవి ప్రఙ జన్మదినం సందర్భంగా స్థానిక ఎన్‌టిఆర్ భవన్ టీడీపీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్‌కు కావల్సిన సామాగ్రి నిమిత్తం శుక్రవారం 3వేల రూపాయలు నిర్వహణకు అందజేశారు. దీనికి గాను కుటుంబ సభ్యులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుధ్యం మెరుగుకు సహకరించాలి

కోటబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త



గ్రామంలో పారిశుధ్యం మెరుగుకు ప్రజలంతా సహకరించాలని జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు కోరారు. మండలం కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ ప్రతినిధి బొమ్మాళి రాము ఆధ్వర్యంలో జరుగుతున్న తడిచెత్త, పొడిచెత్త ప్లాస్టిక్ చెత్త డబ్బాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటిలోని చెత్తను బయట పారేయకుండా చెత్త డబ్బాల్లో వేయాలని ఆయన కోరారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి పంకు లక్ష్మి రాము, సచివాలయ కన్వీనర్ దుబ్బ సింహాచలం, కార్యదర్శి కె.కృష్ణారావు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నవారిలో ఉన్నారు.



# శ్రీకాకుళం వార్త

25 Glorious years

## డిగ్రీ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తా

### -విద్య హబ్‌గా ఆమదాలవలస -ఏపీ శాసనసభాపతి తమ్మినేని



ఆమదాలవలస, ఆగస్టు 3 ప్రభాతవార్త

విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని శాసనసభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. తొగరాం డిగ్రీ కళావాల ప్లానింగ్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశాన్ని గురువారం నిర్వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సీతారాం మాట్లాడుతూ కళాశాల నూతనంగా ఏర్పాటు చేసిన కమిటీ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. విద్యారంగాన్ని నియోజకవర్గంలో విద్యహబ్‌గా తయారు చేయనున్నామని వివరించారు. అందులో భాగంగానే వ్యవసాయ పాలిటెక్నిక్, వెటర్నరీ పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. విద్యార్థులు దూరంగా వెళ్లి చదువు కోసం కష్టపడే అవసరం నియోజకవర్గానికి ఉండబోవని వెల్లడించారు. విద్యార్థులకు అనుకూలమైన అన్ని రకాల చదువులు అందుబాటులోకి తీసుకు రావడం జరుగుతుందన్నారు. విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దగలమని అన్నారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు తమ్మినేని శ్రీరామ్మూర్తి ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రైతులు నారును శుద్ధి చేస్తూ లైన్‌షోయింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి

కొత్తూరు, ఆగస్టు 3 ప్రభాతవార్త



ప్రస్తుతం వరినాట్లు విస్తారంగా జరుగుతున్న నేపథ్యంలో రైతులతో బీజామృతంతో నారును శుద్ధి చేసి లైన్ షోయింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చేలా సిబ్బంది పని చేయాలని ఎస్ఆర్‌పి దేవుళ్లు జిల్లా అడిషనల్ డిపిఎం ధనుంజయరావులు అన్నారు. గురువారం కొత్తూరు మండలం స్థానిక వెలుగు అసోసియేషన్ స్వచ్ఛంద సేవా సంస్థలో ఎస్ఆర్‌పి దేవుళ్లు, జిల్లా అడిషనల్ డిపిఎం ధనుంజయరావు ఆధ్వర్యంలో ఐటిడిఎ మండలాల సిబ్బందితో జరిగిన సమావేశంలో వీరిరువురూ మాట్లాడుతూ ఈ యేడాది అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా పరిగణించినందున ప్రతి ఒక్క సిబ్బందిచే 0.30 సెంట్లులో గులిరాగి విధానం చేపడుతూ రైతులతో కూడా గులిరాగి సాగు చేయించేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించడం జరిగింది. అలాగే మండలాల వారీగా ఎంత విస్తీర్ణంలో ఎంత మందితో గులిరాగి చేస్తారో ప్రస్తుతం అంత మందితో ఎన్ని ఎకరాల్లో నాట్లు వేశారన్న సమాచారం సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎలు బాబాజీ, తిరుపతిరావు, మాస్టర్ శిక్షకులు సూర్యనారాయణ, సింహబలుడు, గులిరాగి ఈసీఆర్‌పి సంజీవరావు, వెలుగు సంస్థ ప్రతినిధి కామేష్ పి.శ్రీనివాసరావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రూ.200 కోట్లు మూలధనం పెంపుతో రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ ఆర్థిక బలం పెంపు

ఎచ్చెర్ల, ఆగస్టు 3 ప్రభాతవార్త

భారతదేశపు ప్రముఖ ఇన్సురెన్స్ సంస్థలలో ఒకటైన రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఆర్‌జిఐసిఎల్) గురువారం వ్యూహాత్మక ఎత్తుగడలో భాగంగా, తన గౌరవ ప్రదమైన ప్రమోటర్, రిలయన్స్ క్యాపిటల్ లిమిటెడ్ ఈక్విటీ షేర్స్ జారీ ద్వారా రూ.200 కోట్లు మూలధనాన్ని పెంచిందని రిలయన్స్ జనరల్ ఇన్సురెన్స్ సీఈఓ రాకేష్ జైన్ తెలిపారు. ఈ మూలధన పెంపుతో ఆర్‌జిఐసిఎల్ ఆర్థిక బలానికి బీమా రంగంలో వస్తున్న అవకాశాలను క్యాపిటలైజ్ చేసేందుకు సిద్ధంగా ఉన్న తన అంకితభావాన్ని పునరుద్ఘాటించిందన్నారు. సంస్థ వాటాదారులు 29 జూలై 2023 నాడు నిర్వహించబడిన తమ అసాధారణ జనరల్ సమావేశం (ఈజిఎం)లో ప్రైవేటు ప్లేస్మెంట్ ప్రతిపాదికన ఈక్విటీ షేర్స్ జారీ ద్వారా రూ.200 కోట్లు వరకు మూలధనాన్ని సంస్థలో పెట్టుటకు ఆమోదం తెలిపారు.

## విద్యాప్రమాణాలు మెరుగు పర్చండి : డెప్యూటీ డీఈఓ పగడాలమ్మ



సంతబొమ్మాళి, ఆగస్టు 3 ప్రభాతవార్త

విద్యార్థులలో అకడమిక్ విద్యాప్రమాణాలు మెరుగు పర్చాలని టెక్కలి డెప్యూటీ డీఈఓ జి.పగడాలమ్మ అన్నారు. మండలంలో సంతబొమ్మాళి, డిజీపురం ఉన్నత పాఠశాలలను గురువారం ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేక సమావేవం పెట్టి తగు సూచనలు అందించారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న కస్తూరిభా బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. బాలికలలో విద్యాప్రమాణాలను మెనూ ప్రకారం విద్యార్థుల భోజనాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు ఎంఈఓలు చిన్నవాడు, అర్జునుడు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వైద్యాధికారిణి మృతి



సోంపేట, ఆగస్టు 3 ప్రభాతవార్త

సోంపేట మండలం బట్టిగళ్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ భవ్య (25) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. విశాఖపట్నంలోని షీలా నగర్ దగ్గరలో డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌కు వెళ్లిన డాక్టర్ భవ్య టెస్ట్ అనంతరం గాజువాకలోని తన బంధువులు ఇంటికి స్కూటీపై వెళ్తుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందారు. డాక్టర్ భవ్య మృతి విషయం తెలుసుకున్న జిల్లా డిఎం అండ్ హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి, డాక్టర్ భవ్య ఆత్మకు శాంతి కలగాలని భవ్య కుటుంబీకులకు తన ప్రగాడ సానుభూతి తెలిపారు.



## రూ.50లకే కేజీ టమోటా

### -మార్కెట్ యార్డు వద్ద బారులు తీరిన జనం

పలాస, ఆగస్టు 3 ప్రభాతవార్త

ఇదేదో కొత్త సినిమా టిక్కెట్లు కోసం జనం తోపులాట అనుకునేరు. టమోటా లేకుండా ఎటువంటి కూర అయినా రుచి ఉండదు. అలా ప్రతి కూరలోనూ టమోటా కలపాల్సిందే కానీ దేశ వ్యాప్తంగా టమాటాల ధర 220 రూపాయల వరకు చేరుకోవడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు కొని తినే పరిస్థితిలో లేకపోవడంతో ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల ద్వారా టమాటాలను కిలో 50 రూపాయలకు అమ్ముతుండడంతో పలాసలో ఇలా పబ్లిక్‌గా తోపులాడుకుంటూ టమాటాల కోసం ఎగబడ్డారు. అమ్మకం ప్రారంభించిన 2 గంటల్లోనే 1000 కిలోల టమాటాలు అమ్ముడు పోగా టమాటాలు అందనివారు మాత్రం నిరాశతో వెనుదిరిగారు. టమాటాల కోసం పోటెత్తిన జనాలతో వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం కిటకిటలాడగా పబ్లిక్‌గా కంట్రోల్ చేయడం సిబ్బందికి పెద్ద తలనొప్పిగా మారింది. ఏది ఏమైనా టమాటా ధర ఎప్పుడు దిగి వస్తుందో, ఎప్పుడు సంతృప్తిగా తింటామో అని జనాలు వాపోతున్నారు.

## మొక్కలు భవిష్యత్తుకు తరగని నిధులు

పలాస, ఆగస్టు 3 ప్రభాతవార్త



జెడ్పీ హెచ్ఎస్ సొండిపూడిలో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం అనిల్‌సాల్మన్ రాజు మాట్లాడుతూ మొక్కల తాలుకా ఆవశ్యకతను తెలియజేశారు. మొక్కలు ఇచ్చిన గ్రీన్ ఆర్మీ సభ్యులు ధన్యవదాలు తెలిపారు. గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బి.గోపాల్ మాట్లాడుతూ మానవాళికి మొక్కలు అవసరం ఎంతో ఉందని తెలిపారు. గ్రీన్‌ఆర్మీ ప్రధాన కార్యదర్శి బి.తిరుమల, అమ్మ రామకృష్ణ, సతీష్, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది ఎస్.అప్పారావు, ఎన్.కరుణాకర్, ఎస్.నారాయణరావు, పి.చంద్రశేఖర్, కె.వెంకటరమణ, ఆర్.చంటిబాబు, ఎస్.విజయ్, వై.తులసీదాస్, ఇందిరా, జయరాం, తారకేశ్వరరావు గ్రామస్తులు పాల్గొన్నారు.

## వైసీపీ వారు మోసం చేయవచ్చు... ఓటరు వెరిఫికేషన్‌లో జాగ్రత్త వహించండి : గౌతు శిరీష



పలాస, ఆగస్టు 3 ప్రభాతవార్త

పలాస నియోజకవర్గ కార్యాలయంలో వజ్రపుకొత్తూరు, పలాస మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. టీడీపీ ఓట్లు తీయడమే లక్ష్యంగా వైసీపీ పని చేస్తుందని ఓటరు వెరిఫికేషన్‌లో జాగ్రత్త వహించాలని కోరారు. ఎప్పటికప్పుడు బూత్‌స్థాయిలో సమస్యలను పార్టీ కార్యాలయానికి తెలియజేయాలని, వాటిని ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున కార్యకర్తలు హాజరై గౌతు శిరీషను కలిసారు. ఆమె పాటు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి విఠల్‌రావు, సూరాడ మోహనరావు, దువ్వాడ సంతోష్, అవుగాన దశరధుడు మొదలైన వారు పాల్గొన్నారు.

4-8Pg10:Layout 1 1/1/02 7:22 AM Page 1



# వద్దంటున్నా నాన్న సిలిండర్లు మోస్తూనే ఉన్నారు!

## పేదరికం నుంచి వచ్చిన క్రికెట్‌స్టార్ రింకూసింగ్



న్యూఢిల్లీ: ఐపిఎల్ 2023 సీజన్‌లో ప్రపంచక్లాస్ క్రికెటర్‌గా ఎదిగిన టీమిండియా యువప్లేయర్ రింకూసింగ్ అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రంచేసేందుకు సిద్ధం అవుతున్నాడు. ఐర్లాండ్ పర్యటనలో భారత్‌జట్టులో చోటు సాధించిన రింకూ సింగ్ ఈసిరీస్‌లో టీమిండియా క్యాప్ అందుకుంటున్నాడు. పేదరికంలో పుట్టిన రింకూసింగ్ తనకు ఇష్టమైన ఆటకోసం ఎన్నో కష్టాలుపడ్డాడు. ఒకప్పుడు గ్యాస్ డెలివరీ బాయ్‌గా స్వీపర్‌గా కాలం వెళ్లదీసిన ఆతడు ఇపుడు ఐపిఎల్ స్టార్‌గాకోట్లు ఆర్జిస్తున్నాడు. కోట్ల ఆదాయం వస్తున్నా తనతండ్రి ఇంకా గ్యాస్ సిలిండర్లు డెలివరీచేస్తున్నట్లు రింకూసింగ్ ఆవేదన చెందాడు. నాన్నను విశ్రాంతి తీసుకోమని చెప్పాను. కానీ ఆయన ఇప్పటికీ ఇంటింటికీ గ్యాస్ సిలిండర్లువేసే పనులు మానుకోలేదు. ఆయనకు ఆపనిచేయడం ఇష్టం. ఇంట్లోనే కూర్చుంటే బోర్‌కొడుతున్నదని చెపుతున్నాడని చెప్పాడు. చిన్నవయసులనుంచే కష్టం అలవాటైన వ్యక్తి కావడంతో ఖాళీగా ఉండలేదని రింకూ సింగ్‌చెప్పాడు. కెకెఆర్ ఆకాడమీతో రాటుదేలిన రింకూసింగ్ ఆరంభ సీజన్లలో గాయాలతో ఇబ్బందిపడినా ఐపిఎల్ 2023సీజన్‌లో చెలరేగిపోయాడు. ఒంటిచేత్తో విక్టరీ సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌తోజరిగిన మ్యాచ్‌లో చివరి ఐదు బంతులకు ఐదు సిక్స్‌లు బాది అందరి దృష్టిలోపడ్డాడు. మొత్తం 14 ఇన్నింగ్స్‌లో 149.56 స్ట్రైక్‌రేట్‌తో 474 పరుగులుచేసాడు.

# డబ్ల్యుటిసి పాయింట్లలో భారీ కోత




## మ్యాచ్‌ఫీజులోను తగ్గింపే.. యాష్‌సిరీస్‌లో ఇరుజట్లపైనా ఐసిసి గుస్సా

లండన్: ఇంగ్లండ్ ఆస్ట్రేలియా మధ్య జరిగిన యాషెస్ 2023 క్రికెట్ అభిమానులకు మంచి మజా అందించింది. హోరాహోరీ సాగిన సిరీస్ సమం అయింది. తొలిరెండు టెస్టుల్లో ఆసీస్ విజయం సాధించింది. బలం పుంజుకున్న ఇంగ్లండ్ మూడు, ఐదు టెస్టుల్లో గెలిచింది. వర్షం అంతరాయం కలిగించడంతో నాలుగోటెస్టు డ్రాగాముగిసింది. ఇక ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ భారత్ ఆస్ట్రేలియాజట్లమధ్య జరిగింది. ఆమ్యాచ్‌లో గెలిచి ఆసీస్ టెస్టుఛాంపియన్‌గా నిలిచింది. అయితే యాషెస్ సిరీస్‌నుంచి వరల్డ్‌టెస్ట్ ఛాంపియన్‌షిప్ 20న23-25 ప్రారంభం అయింది.
ఈ సైకిల్‌లో టాప్2లో నిలిచిన జట్లమధ్య ఫైనల్ మ్యాచ్ జరగనున్నది. అయితే యాషెస్ సిరీస్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఆటగాళ్లకు మ్యాచ్‌ఫీజులో జరిమానా విధించడంతోపాటు రెండు జట్లకు డబ్ల్యుటిసి పాయింట్లలోను భారీ కోత విధించింది. ఓల్డ్‌ట్రఫోర్డ్ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో స్లోఓవర్ రేట్‌నమోదుచేసింది. టెస్టుల్లో ఒకరోజుకు ఇన్నింగ్స్‌లో 90 ఓవర్లువేయాలి. కానీ నిర్ణీత సమయంలో పది ఓవర్లు తక్కువ వేసింది. ఓవర్‌కు ఐదుశాతం చొప్పున జరిమానాతోపాటు డబ్ల్యుటిసి పాయింట్ కోత విధిస్తారు. ఈ లెక్కన ఆసీస్ పది ఓవర్లు చొప్పున పది పాయింట్లను నష్టపోయింది. ఇక ఇంగ్లండ్‌పరంగా అయితూప భారీ కోట పడింది. తొలిటెస్టులో రెండు ఓవర్లు,
రెండో టెస్టులో తొమ్మిది ఓవర్లు, నాలుగో టెస్టులో మూడు ఓవర్లు చివరి టెస్టులోఐదు ఓవర్లు మొత్తంగా 19 ఓవర్లు తక్కువేసింది. ఫలితంగా ఓవర్‌కు ఒక పాయింట్‌చొప్పున 19 ఓవర్లకు 19 డబ్ల్యుటిసి పాయింట్లుకోతపడ్డాయి. ఆటగాళ్ల మ్యాచ్‌ఫీజులోనూ జరిమానా పడింది. ఇంగ్లండ్‌సాధించిన మొత్తం 28 పాయింట్లలో 19 పాయింట్లు నష్టపోయి ప్రస్తుతం తొమ్మిది పాయింట్లతో పట్టికలో ఐదోస్థానంలో నిలిచింది. ఆసీస్ పది పాయింట్లు నష్టపోయి 18 పాయింట్లతో మూడోస్థానంలోనిలిచింది. పాయింట్లలోకోతపడటం ఇంగ్లండ్, ఆసీస్‌లకు భారీ దెబ్బ. 2023-25 సైకిల్‌లోఫైనల్‌చేరేందుకు ఇవే కీలకం అవుతాయి. ఐసిసి తీసుకున్న నిర్ణయంపై ఆసీస్ ప్లేయర్ ఖవాజా సహా పలువురు మాజీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

# శిక్షణ నుంచి ముందే వచ్చేసిన రెజ్లర్స్

న్యూఢిల్లీ: ఒలింపిక్స్ పతక విజేతలు భజరంగ్‌పునియా వినేష్ ఫొగాట్‌లు ఆసియాగేమ్స్ కోసంకిర్గిస్థాన్‌లో శిక్షణ పూర్తిచేసుకుని భారత్‌కు తిరిగి వచ్చారు. అయితే బజరంగ్ తనకు నిర్ణయించిన తేదీలకంటేముందుగానే తిరిగి రావడం గమనార్హం. ఈనెల 12వ తేదీ రెజ్లింగ్ సమాఖ్యకు ఎన్నికలు జరగనున్నాయి.



హర్యానాకు చెందిన రెజ్లర్ అనిత షియోరాన్ అధ్యక్షపదవికోసం పోటీలో నిలిచారు. అనిత 2010 కామన్వెల్త్‌గేమ్స్‌లో బంగారుపతకం సాధించారు. అధ్యక్షపదవికోసం నలుగురు పోటీపడుతున్నారు. మొత్తం 15 పోస్టులకు 30 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. అధ్యక్ష పదవికి నలుగురు సీనియర్ వైస్‌ప్రెసిడెంట్‌పదవి కోసం ముగ్గురు. ఉపాధ్యక్షపదవికి ఆరుగురు, ప్రధానకార్యదర్శి పదవికోసం ముగ్గురు అభ్యర్థులు బరిలోనిలిచారు. అయితే వినేష్‌ఫొగట్, భజరంగ్‌పూనియాలు ముందే భారత్ రావడం అంటే కేవలం ఎన్నికల కోసమేనని స్పష్టం అవుతోంది. రెండురోజుల ముందే భారత్‌కు చేరుకున్న వీరిరువురూ రెజ్లింగ్‌సమాఖ్య ఎన్నికల్లో కీలక పాత్రపోషిస్తారని సమాచారం.





# ఫామ్‌లోకి వచ్చిన సింధు

## ఆస్ట్రేలియా టోర్నీలో క్వార్టర్స్‌కు చేరిక

సిడ్నీ: ఆస్ట్రేలియన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల జోరు కొనసాగిస్తున్నారు. మహిళల సింగిల్స్‌లో పివిసింధు, పురుషుల సింగిల్స్‌లో కిడాంబి శ్రీకాంత్, హెచ్ఎస్ ప్రణయ్‌లు క్వార్టర్స్‌లో ఆడుగుపెట్టారు. మహిళల సింగిల్స్‌లో భాగంగా గురువారం జరిగిన రెండో రౌండ్ మ్యాచ్‌లో పివిసింధు మన దేశానికే చెందిన ఆకర్షి కశ్యప్‌ను 21-14, 21-10 తేడాతో ఓడించింది. కేవలం 28 నిమిషాల్లోనే మ్యాచ్‌ను ముగించిన సింధు క్వార్టర్స్‌లోప్రవేశించింది. సింధు ఆడిన గత మూడు టోర్నీల్లో తొలిరౌండ్‌లోనే వెనక్కివచ్చింది. తాజాగా క్వార్టర్స్‌కు చేరుకోవడంతో ఫామ్‌లోకి వచ్చినట్లు తెలుస్తోంది ఇక క్వార్టర్స్‌లో సింధు అమెరికాకు చెందిన నాలుగోసీడ్ బీవెన్‌జాంగ్‌తో తలపడుతుంది. ఇక పురుషుల సింగిల్స్ విభాగంలో కిడాంబి శ్రీకాంత్ ఆస్ట్రేలియన్‌ఓపెన్‌లో క్వార్టర్స్‌లోకివచ్చాడు. వరుసగా మూడోసారి క్వార్టర్స్‌లోకి వచ్చాడు. రెండోరౌండ్‌లో శ్రీకాంత్ చైనీస్ తైపీకి చెందిన సూలీ యాంగ్‌ను 21-10, 21-17 తేడాతో ఓడించి క్వార్టర్స్ చేరాడు. మరోగేమ్‌లో హెచ్‌ఎస్‌ప్రణయ్ చైనీస్ తైపీకి చెందిన వైచీని 21-19, 19-21, 21-13 తేడాతో ఓడించి క్వార్టర్‌ఫైనల్స్‌లోకి ప్రవేశించాడు. ఇక మరో షట్లర్ ప్రియాన్షు రజావత్ రెండో రౌండ్‌లోచైనీస్ తైపీకి చెందిన వాంగ్ జూ వెయ్‌పై 21-13, 13-21, 21-19తో కష్టపడి గెలిచి క్వార్టర్‌ఫైనల్‌కు చేరాడు. ఇక ప్రియాన్షు రజావత్ క్వార్టర్స్‌లో కిడాంబి శ్రీకాంత్‌తోపోటీపడుతున్నాడు.

# మరోసారి తెరపైకి సానియా, షోయబ్ డైవోర్స్ టాపిక్!

ముంబయి: టెన్నిస్‌స్టార్ సానియా మీర్జా పాకిస్థాన్‌క్రికెటర్‌షోయబ్ మాలిక్‌లు విడాకుల వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. ఇద్దరు విడిపోతున్నారంటూ గత ఏడాదిగాప్రచారంజరుగుతోంది. ఈ వార్తలను సానియా, షోయబ్‌లు కూడా ఖండించలేదు. పట్టించుకోలేదు. ఇద్దరూ విడాకులకు దరఖాస్తుచేసుకున్నారని వ్యాపార ఒప్పందాల్లో భాగంగా ఈ అంశం బహిర్గతం చేయడంలేదని పాకిస్థాన్ మీడియా వెల్లడించింది. ఇన్‌స్టా వేదికగా షోబయ్‌మాలిక్ తన బయోను మార్చడంతోమరోసారి ఈ వ్యవహారం చర్చకు వచ్చింది. షోయబ్ తన బయోలో అథ్లెట్, సూపర్‌వుమన్ సానియా మీర్జాకు భర్త, ప్రేమకు ప్రతిరూపమైన ఒకరికి తండిని అని ఉండేది. అయితే ఇపుడు దాన్ని మాలిక్ మార్చేసాడు. సూపర్‌వుమన్‌సానియా మీర్జాకు భర్తను అన్న పదాన్ని తొలగించి ఓ బిడ్డకు తండ్రి అన్న పదం మాత్రమే ఉంచాడు. దీనితో వీరు విడాకులు తీసుకున్నారన్న పుకార్లువచ్చాయి. పాక్ క్రికెటర్‌మాలిక్‌ను సానియా మీర్జా ప్రేమించి పెళ్లిచేసుకుంది. 2010లో హైదరాబాద్ వేదికగా వీరి పెళ్లిజరిగింది. 2018లో వీరికి ఒక కుమారుడున్నాడు. వీరి వైవాహిక బంధం షోయబ్ అఫైర్ దెబ్బతీసిందన్న ప్రచారం ఉంది. పాకిస్థాన్ మోడల్ ఆయేషాతో మాలిక్ రహస్య బంధం కలిగి ఉన్నాడని, సానియా కు తెలిసి ఆతనికి చెప్పకుండా భారత్‌కు వచ్చేసిందని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. ఓ యాడ్‌షూటింగ్‌లోభాగంగానే మాలిక్ ఆయేషాతో బోల్డ్‌ఫోటోలు దిగాడని అప్పట్లో సర్దుబాటుజరిగింది. అప్పటినుంచి ఇద్దరూ వేరుగా ఉంటున్నట్లు తేలింది. హైదరాబాద్‌లోజరిగిన సానియా వీడ్కోలు మ్యాచ్‌కు మాలిక్ హాజరుకాలేదని ఈ అంశాలే వీరినిడైవోర్స్ వరకూ తీసుకెళ్లినట్లు పాకిస్తాన్ మీడియా కోడైకూసింది. వీటిలో వాస్తవం ఎంత ఉందనేది ఈ స్టార్‌కపుల్ మాత్రమే స్పష్టంచేయాల్సిన అవసరం ఎంతో ఉంది.





# బాలీవుడ్ సింగర్‌తో స్మృతి ప్రేమాయణం!

ముంబయి: మహిళాక్రికెట్‌జట్టులో స్మృతి మంధాన ప్రత్యేక పరిచయం అవసరం లేదు. భారత మహిళా టీమ్ వైస్‌కెప్టెన్ ఆటకంటే అందానికే ఫ్యాన్స్ ఎక్కువ. యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. స్మృతి మంధాన ఇపుడు ఓ సింగర్ తమ్ముడితో డేటింగ్‌చేస్తున్నదన్న వార్తలు కుర్రాళ్లకు షాక్ ఇచ్చింది. బాలివుడ్ ఫేమస్ సింగర్ పలక్ ముచ్చల్ తమ్ముడు పలాష్ ముచ్చల్‌తో స్మృతిప్రేమాయణం నడుపుతోందని బాలివుడ్ కోడైకూస్తోంది. దీనికి తగ్గట్టు ఇద్దరూ బాహాటంగానే చెట్టపట్టాలేసుకుని తిరుగుతున్నారు. ఇద్దరూ ఇప్పటికీ స్పష్టంచేయకపోయినావీరిపై లవ్‌ప్రచారం మాత్రం భారీగా ఉంది. ముచ్చల్ ఒక మ్యూజిక్ కంపోజర్, మహారాష్ట్రవాసి అయిన ఆతనికి సోషల్‌మీడియాలో మంచి ఫాలోయింగ్ ఉంది. బాలివుడ్ హీరోను తలపించే ఆతనిఆహార్యానికి మంచి ఫ్యాన్స్ ఉంది. పలాష్ ముచ్చల్‌చేతిపై ఎస్ఎంఅనే టాబూ ఉంది.

# ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌ల దిగుమతులపై ఆంక్షలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3: విదేశాల నుంచి ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, పర్సనల్ కంప్యూటర్ల దిగుమతులపై కేంద్ర ప్రభుత్వం ఆంక్షలు విధించింది. తక్షణమే ఇవి అమల్లోకి వస్తాయని వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ గురువారం ఓ ప్రకటన విడుదలచేసింది. అయితే దీనికి కొన్ని మినహాయింపులు కూడా ఇచ్చింది. సరైన అనుమతులు ఉంటే, వాటిని దిగుమతి చేసుకునేందుకు వీలు కల్పించనున్నట్లు తెలిపింది. 'హెచ్ఎస్ఎన్ 8742 కింద దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు, వ్యక్తిగత కంప్యూటర్లు, అల్ట్రా స్మాల్ ఫామ్ ఫ్యాక్టర్ కంప్యూటర్లు, సర్వర్లపై ఆంక్షలు విధిస్తున్నాం' అని వాణిజ్య, పరిశ్రమల శాఖ వెల్లడించింది. అయితే, బ్యాగేజీ రూల్స్ కింద చేసుకునే దిగుమతులకు ఈ ఆంక్షలు వర్తించబోవని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. బ్యాగేజీ రూల్స్ అంటే దేశంలోకి ప్రవేశించే ప్రతి ప్రయాణికుడి లగేజీని కస్టమ్స్ అధికారులు తనిఖీలు చేస్తారు. దీని ప్రకారం విదేశాల్లో ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు కొనుగోలు చేసి కస్టమ్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు చూపిస్తే వాటిని అనుమతిస్తారు. ఇక ఇ-కామర్స్ పోర్టల్స్‌లో కొనుగోలు చేసి పోస్ట్ లేదా కొరియన్ ద్వారా దిగుమతి చేసుకునే ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్‌లు, కంప్యూటర్లకు ఈ ఆంక్షల నుంచి మినహాయింపు కల్పించినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అంతేకాకుండా, రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, బెంచ్‌మార్కింగ్, మరమ్మత్తులు, రీ-ఎక్స్‌పోర్ట్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్ కోసం దిగుమతి చేసుకునే వాటికి కూడా ఈ ఆంక్షలు వర్తించబోవని పేర్కొంది. అయితే ఇలా దిగుమతి చేసుకునే వాటిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించకూడదని స్పష్టం చేసింది.



# 'ఓవర్‌వెయిట్'లో భారత్ మోర్గాన్ స్టాన్లీ రేటింగ్


న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఆసియా దేశాల ఆర్థిక వ్యవస్థల రేటింగ్‌లలో ప్రముఖ బ్రోకరేజీ సంస్థ 'మోర్గాన్ స్టాన్లీ' కీలక మార్పులు చేసింది. భారత్ రేటింగ్‌ను మరింత మెరుగుపర్చి 'ఓవర్‌వెయిట్'గా పేర్కొంది. దేశ ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల అజెండా మూలధన వ్యయాలు, లాభాల విషయంలో సానుకూల దృక్పథంలో పయనిస్తుందని మోర్గాన్ స్టాన్లీ ఈ సందర్భంగా భారత్ పై విశ్వాసం వ్యక్తం చేసింది. ఇక ఇదే సమయంలో చైనా రేటింగ్‌ను 'ఈక్వల్ వెయిట్'కు కుదించింది. 'సంస్కరణలు, స్థూల ఆర్థిక స్థిరత్వానికి భారత్ కట్టుబడి ఉంది. దీంతో భారత్‌లోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, పోర్ట్‌ఫోలియోలు పెరిగేందుకు అనుకూల పరిస్థితులు, యువ జనాభా మరింత ఉపయోగపడుతున్నాయి. దీర్ఘకాల అభివృద్ధి దిశగా భారత్ అడుగులు వేయడం ప్రారంభించింది' అని మోర్గాన్ స్టాన్లీ తన నివేదికలో వెల్లడించింది. భారతస్థూల ఆర్థిక వ్యవస్థ సూచీలు స్థిరంగా ఉన్నాయని, ఆర్థిక వ్యవస్థ 6.2 శాతం వృద్ధి అంచనాలను అందుకునే దిశగా పయనిస్తోందని పేర్కొంది. కొద్ది నెలల క్రితమే మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్‌ను 'అండర్‌వెయిట్' నుంచి 'ఈక్వల్ వెయిట్'కు పెంచగా, తాజాగా దన్ని మరింతి పెంచి 'ఓవర్‌వెయిట్' కేటగిరిలోకి చేర్చింది. చైనాలో ఆర్థిక వ్యవస్థ మందగిస్తుండడం, అమెరికా రుణ రేటింగ్‌ను ఫిట్చ్ తగ్గించిన సమయంలో మోర్గాన్ స్టాన్లీ భారత్ రేటింగ్ పెంచడం ప్రాధా న్యం సంతరించుకుంది. 'ఓవర్‌వెయిట్' రేటింగ్ అంటే భవిష్యత్తులో భారత్ ఆర్థిక వ్యవస్థ మెరుగైన పరితీరు కనబర్చేందుకు సిద్ధంగా ఉందని, అంచనా వేస్తూ మోర్గాన్ స్టాన్లీ ఈ రేటింగ్ ఇస్తుంది.




# వాణిజ్యం

## యుపిఐ రికార్డు బ్రేక్

ముంబై, ఆగస్టు 3: యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) దేశం బ్యాంకింగ్ రంగ రూపురేఖలను మార్చేసింది. జులైలో 9.96 బిలియన్ల లావాదేవీలు యూపిఐ ద్వారా జరిగాయి. జూన్‌లో ఇది 9.43 బిలియన్లుగా ఉండగా, ఏకంగా ఏడు శాతం అధిక లావాదేవీలు నమోదయ్యాయి. జులైలో ఈ లావాదేవీలన్నీ కలిపి మొత్తం రూ.15.34 లక్షల కోట్లుగా నమోదైంది. ఇదే జూన్ నెలలో అయితే రూ.14.75 లక్షల కోట్లుగా నమోదు కాగా, ఇప్పుడు 4 శాతం అధికంగా లావాదేవీలు సాగాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) షేర్ చేసిన డేటా ప్రకారం, గత యేడాది ఇదే నెలతో పోలిస్తే లావాదేవీ పరిమాణం 58 శాతం, విలువ 44 శాతం పెరిగింది. జులై 2022లో రూ.10.63 లక్షల కోట్ల విలువతో 6.3 బిలియన్ లావాదేవీలు యుపిఐ ద్వారా జరిగాయి. మే 2023లో దాదాపు 9.41 బిలియన్ల విలువతో రూ.14.31 లక్షల కోట్ల లావాదేవీలు జరిగాయి. అలాగే జులై 2023లో ఇమ్మిడియెట్ పేమెంట్ సర్వీస్ (ఐఎంపిఎస్) లావాదేవీలు వాల్యూమ్‌లో 468.1 మిలియన్ల నుంచి 5 శాతం పెరిగి 490 మిలియన్లకు చేరుకున్నాయి. విలువపరంగా ఇది జూన్‌లో రూ.5 లక్షల కోట్ల నుంచి 2.4 శాతం పెరిగి జులైలో రూ.5.12 లక్షల కోట్లకు చేరుకుంది. జులై 2022తో పోలిస్తే, ఇది వాల్యూమ్‌లో 7శాతం, విలువలో 15 శాతం పెరిగింది. మేలో ఇది విలువపరంగా రూ.5.26 లక్షల కోట్లు, పరిమాణంలో 500 మిలియన్లు. ఏప్రిల్ 2023లో ఇది వరుసగా రూ.5.21 లక్షల కోట్లు, 496 మిలియన్లు. ఫాస్టాగ్ లావాదేవీల విషయానికి వస్తే, జూన్‌లో 316మిలియన్లుగా ఉన్న వాల్యూమ్ పరంగా ఈ నెల 7శాతం క్షీణతతో జులైలో295 మిలియన్లకు చేరుకుంది. జూన్‌లో రూ.5,196 కోట్ల నుంచి జులైలో రూ.4,981 కోట్లకు 4శాతం తగ్గింది. జులై 2022తో పోలిస్తే ఈ విభాగంలో 11 శాతం వాల్యూమ్ వృద్ధి, 20శాతం విలువ పెరుగుదల కనిపించింది. ఆసక్తికరంగా మేలో పోలిస్తే జులై గణాంకాలు వాల్యూమ్‌లో 12శాతం, విలువలో 8శాతం తగ్గాయి. మేలో రూ.5,437 కోట్లతో 335 మిలియన్ల లావాదేవీలు జరిగాయి. ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్ జూన్‌లో 96మిలియన్ల నుంచి 109 మిలియన్లకు 14శాతం పెరిగింది. విలువపరంగా ఇది 11 శాతం పెరిగింది.




# క్షీణించిన స్టాక్ సూచీలు

ముంబై, ఆగస్టు 3: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం కూడా నష్టాల్లోనే ముగిసాయి. ఫిట్చ్ రూపంలో మార్కెట్లకు తగిలిన షాక్ కొనసాగుతోంది. దీంతో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు దేశీయ మార్కెట్లూ భారీగా నష్టపోయాయి. దీనికి తోడు అమెరికా బాండ్ రాబడులు పెరగడం, విదేశీ పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిణామాలు నెగటివ్ సెంటిమెంట్‌కు కారణమైంది. ప్రముఖ బ్రోకరేజీ సంస్థ మోర్గాన్ స్టాన్లీ భారత్ మార్కెట్ల రేటింగ్‌ను ఓవర్ వెయిట్‌గా మార్చి, చైనా రేటింగ్‌ను ఈక్వల్‌వెయిట్‌కు కుదించింది. అయినా ఇవేవీ ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని నింపలేకపోయాయి. వరుసగా రెండ్రోజుల్లో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర క్షీణించింది. దీంతో ఇన్వెస్టర్ల సంపద రూ.5లక్షల కోట్లు ఆవిరైంది. చివరికిసెన్సెక్స్ 542.10 పాయింట్లు క్షీణించి 64,963.08 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 144.90 పాయింట్లు నష్టపోయి 19,381.65 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 గా ఉంది. ఇన్ఫోసిస్, ఎన్‌టిపిసి, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు స్వల్ప లాభాల్లో ముగిసాయి. టైటాన్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# 'సివిఎస్ హెల్త్'లో లేఆఫ్స్

వాషింగ్టన్, ఆగస్టు 3: అమెరికాకు చెందిన ప్రముఖ రిటైల్ ఫార్మా, హెల్త్ కేర్ సొల్యూషన్స్ కంపెనీ 'సివిఎస్ హెల్త్ కార్పొరేషన్' తన ఉద్యోగులకు బ్యాడ్ న్యూస్ చెప్పింది. మొత్తం వర్క్ ఫోర్స్‌లో 5వేల మందికి ఉద్వాసన పలకనున్నట్లు వెల్లడించింది. తద్వారా ఖర్చులు తగ్గించుకుంటూ, ఆరోగ్య సంరక్షణ సేవలపై ఎక్కువగా ఫోకస్ పెట్టాలని చూస్తోంది. హోమ్ కేర్ ప్రొవైడర్ సిగ్నిపై హెల్త్, ప్రైమరీ-కేర్ కంపెనీ ఓక్ స్ట్రీట్ హెల్త్‌ను సివిఎస్ ఇటీవల అక్వైర్ చేసింది. తద్వారా తన రిటైల్ బిజినెస్ నుంచి హెల్త్ కేర్ దిశగా మరింత విస్తరించడంపై దృష్టిసారించింది. ఇందులో భాగంగా ఇప్పుడు ఉద్యోగాల కోత విధించింది. తమ క్లినికల్ ట్రయల్స్ యూనిట్‌ను కూడా వచ్చే యేడాది చివరి నాటికి పూర్తిగా మూసివేయనున్నట్లు మేలోనే ప్రకటించింది. అయితే స్టోర్స్, ఫార్మసీలు, క్లినిక్స్ లేదా కస్టమర్ సర్వీస్ సెంటర్లలో కస్టమర్-ఫేసింగ్ పొజిషన్ లను ఈ లేఆఫ్స్ వల్ల ప్రభావితం కావని కంపెనీ ప్రతినిధి తెలిపారు. ప్రత్యర్థి సంస్థ వాల్‌గ్రీన్స్ బూట్స్ అలయన్స్ ఇంక్ కూడా ఇటీవల రిటైల్ ఫార్మసీ కార్యకలాపాల నుంచి వైదొలిగే సమయంలో ఇదేవిధంగా ఉద్యోగాల కోత విధించింది. దాని కార్పొరేట్ వర్క్ ఫోర్స్‌లో 504 మందిని తొలగించగా, ఇప్పుడు సివిఎస్ కూడా అదే బాటలో నడుస్తోంది.




# సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై క్లారిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 3: వేతన జీవులు సంపాదిస్తున్న ఆదాయానికి అనుగుణంగా యేటా టాక్స్ కట్టాల్సి ఉంటుంది. అయితే ఈ పన్ను పోటు నుంచి సెక్షన్ 80సి ద్వారా కొంత మేర లబ్ధి పొందేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అయితే పెరుగుతున్న ఖర్చులు, మెరుగవుతున్న జీవన విధానం వల్ల ఈ మొత్తం ఏ మాత్రం సరిపోదని, ఈ లిమిట్ పెంచాలనే డిమాండ్ ఎక్కువగా వినిపిస్తోంది. సెక్షన్80సి పరిమితిని పెంచాలని ట్యాక్స్ పేయర్స్, టాక్స్ నిపుణులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఐసిఎఐ కూడా తన ప్రీ బడ్జెట్ 2023 సిఫార్సుల్లో సెక్షన్ 80సి కింద పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ (పిపిఎఫ్)కు సంబంధించిన మినహాయింపును 1.5 నుంచి 3 లక్షలకు పెంచాలని ప్రభుత్వానికి సూచించింది. అయితే కేంద్రం మాత్రం అందుకు బదులుగా తక్కువ పన్నురేట్లతో న్యూటాక్స్ రెజీమ్‌ను ప్రవేశపెట్టింది. అయితే సెక్షన్ 80సి లిమిట్ పెంపుపై తాజాగా కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని స్పష్టం చేసింది. దీనిపై లోక్‌సభపై లేవనెత్తిన ఓ ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. మినహాయింపులు, ప్రోత్సాహకాలను తొలగించి, పన్ను రేట్లను తగ్గించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. అందువల్ల 80సి పరిమితి పెంచే ప్రతిపాదన ఏదీ పరిశీలనలో లేదని చెప్పారు.




# కాగ్నిజెంట్ లాభాల్లో 20% క్షీణత

చెన్నై, ఆగస్టు 3: చెన్నైలో ప్రారంభమై అమెరికా కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ఐటి సేవల సంస్థ కాగ్నిజెంట్ తాజాగా జూన్ త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుతం కంపెనీలో మొత్తం గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 463 మిలియన్ డాలర్లుగా నిలిచింది. గత యేడాది ఇదే కాలంతో నికర లాభం 577 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఈ సారి 20 శాతం మేర క్షీణించింది. ఇదే సమయంలో యేడాది ప్రాతిపదికన ఆదాయం 0.4శాతం మేర క్షీణించి 4.9 బిలియన్ డాలర్లుగా నమోదైంది. గడచిన త్రైమాసికంలో కంపెనీ ఆర్థిక సేవలు, కమ్యూనికేషన్స్, మీడియా అండ్ టెక్నాలజీ రంగాల నుంచి రాబడుల్లో క్షీణతను చూసింది. అయితే హెల్త్ కేర్, ప్రొడక్ట్స్ అండ్ రిసోర్సెస్ రంగాల నుంచి ఆదాయం మాత్రం వృద్ధిని నమోదు చేసింది. జూన్ త్రైమాసికం ముగిసే నాటికి మొత్తం కంపెనీ ఉద్యోగుల సంఖ్య 3,45,600 గా ఉంది. ఇది అంతకుముందు త్రైమాసికం కంటే 5,900 తక్కువ. ఇదే సమయంలో అట్రిషన్ రేటు 19.9 శాతానికి తగ్గింది. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ కంపెనీ మెరుగైన పనితీరును కనబరిచిందని సిఇఒ రవికుమార్ వెల్లడించారు. 2022 చివరిలో ఇన్ఫోసిస్ నుంచి కాగ్నిజెంట్‌కు మారిన రవికుమార్ కొద్ది రోజుల్లోనే సిఇఒగా బాధ్యతలు చేపట్టారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.